E—177

శ్రీ విచిత్ర నవలా గ్రంథమాల,
ద్వితీయ పుష్పము

మాయామయి

(రెండవ భాగము.)

కోసూరి రంగయ్యచే
రచియింపఁబడినది,

మొదటి కూర్పు.

ప్రకాశకులు,
కోసూరి రంగయ్య అండ్ సన్సు.
శ్రీ విచిత్ర నవలా గ్రంథమాల,
నరసాపురం.

1928

సర్వస్వామ్య సంకలితము.

పోస్టేజీ గాక,
చందాదారులకు 1—0—0] [ఇతరులకు 1—8—0

పుస్తకములు కావలసినచో
కోసూరి సుబ్బారావు అండ్ సన్స్,
సరస్వతి బుక్ డిపో

(1)

కోసూరి రంగయ్యచే

రచియింపఁబడినవి.

సుకేశి

శశికళ

ప్రేమ

మాయామయి (మొదటిభాగము.)

మాయామయి.

రెండవ భాగము.

* * *
* *
*

IV

సంపాదకుఁడు:—

కోసూరి రంగయ్య

నర్సాపురం, పశ్చిమ గోదావరిజిల్లా.



PRINTED AT THE SITARAMA PRESS, NARSAPUR.

సంపాదకీయ భూమిక.

పూర్వకాలంబున నుత్తరహిందూస్థానమందలి రాజసంస్థానములయందు ఐయారులు (ప్రతారకులు) మిగుల నాదరింపంబడుచుండెడివారు. వారలకపు డుండెడి గౌరవాధిక్యములు సాధారణముగ నొక సచివునికైనను గలిగియుండుటలేదు. వారలు సమస్తకళలయందు దనరఁగా, రూపములను మార్చుకొనుట — పెక్కు యోషధుల నెఱింగి యుండుట — పాడుట — నాట్యమాడుట — పరుగెత్తుట — మున్నగు విషయములందే కాక రాజనీతియందును యుద్ధకళా కౌశల్యమునందు సద్వ్రతీయులయి యుండెడివారు. అక్కాలమందలి సంస్థానాధీశులు పరరాజులపయి దాడివెడలునపు డికటకులయందుఁ గల ఐయారులు సాధారణముగ యుద్ధము జేయకయే — సైనికుల ప్రాణములు బోకుండగనే — రక్తపాతము గాకుండగనే — తమతమ చతురతవలన — మాయోపాయము వలన నెదిరి రాజులను బంధించికొనిపోవుటకుఁ బ్రయత్నింతురు. అందు సఫలత నొందినవారు విజయులయినట్లు భావింపఁ బడుచుండెడివారు. ఐయారులకుఁ గొన్ని నియమము లేర్పడియున్నవి. వారలా నియమముల నెన్నఁడు నుల్లంఘించెడివారు కారు. ఈ కాలంబున గూడ ఐయారితనమును మనము గాంచుచునే యున్నాము. కాని యిపుడాకళను బోషించు సంస్థానాధిపులు లేకుండుటచే నా విద్య కృష్ణపక్ష క్షపాకరుని భంగి క్షీణించుచుఁ బోయి నామమాత్రావశిష్టమై పగటివేషముల రూపమున నిప్పటికిని నిలిచియున్నది. ఇట్టి రూపకంబులగు నవలలను జదువుటవలన నమాయకులగు వారలు ధూర్తశిఖామణుల మాయాజాలముల యందుఁ జిక్కుకొనక సావధానముగా మెలంగగలరని మా మనోనిశ్చయము. ఇట్టి యద్భుతకల్పనా పరిభవములగు నవలలను బత్రిం

చుచుండుటవలన బాలుర బుద్ధి వికసించి చాకచక్యము గలిగి యుండఁ గలరు.

"ఉ తభక్తి" సామెతగా భాషాసేవ సేయుటకై ప్రయత్నించుచున్న మా యుద్యమమును నిర్విఘ్నముగఁ బ్రోత్సాహ మొసంగుటకుఁ బాఠక మహాశయులను బ్రార్థించుచున్నాము.

శ్రీ జ్ఞానప్రకాశినీ గ్రంథమాల (నరసాపురం) యందు ద్వితీయ పుష్పముగ వెలువడియున్న మాయామయి (మొదటి భాగము) రసికజనాగ్రగణ్యులగు పాఠక మహాశయుల కమందానంద మొనరింపఁ గలిగినందుల కెంతయో సంతసించుచున్నాము. ఇపుడు మాయామయి (రెండవ భాగము) యీ గ్రంథమాల యందు ద్వితీయ పుష్పముగ వెలువడినది. ఈ గ్రంథమాల వలనఁ బ్రచురింపఁ బడిన ప్రథమ పుష్ప మెయ్యదియని మా పాఠక మహాశయులు సందేహింపకమానరు. మాయామయి (మొదటి భాగము) ద్వితీయ ముద్రణ మీ గ్రంథమాల యందుఁ బ్రథమ పుష్పముగఁ బూర్తి చేసుకొనుచున్నాము. ఆ గ్రంథము యొక్క మొదటి కూర్పు 1000 ప్రతులకు మాత్రమే శ్రీ జ్ఞాన ప్రకాశినీ గ్రంథమాలవారి కధికార మొసంగి యుండుటచే కాపీరైటు హక్కు తద్గ్రంథకర్తయే కలిగియున్నారు.

"ప్రమాణ మంతఃకరణ ప్రవృత్తయః" అను వాక్యామృతము ననుసరించి మా గ్రంథమాలా ప్రథమ కుసుమరసాస్వాదులగు పాఠక మహాశయు లనేకభ్రమరములకు మా ద్వితీయ కుసుమ మద్వితీయానందరసము నొసంగి తనియింపఁ జేయఁ జాలునని మా దృఢ విశ్వాసము.

నరసాపురం.
1—9—28

సంపాదకుఁడు.

శ్రీ రామచంద్ర.

మాయామహల్

రెండవ భాగము.

మొదటి ప్రకరణము.

యోగీంద్రనాథ జ్యోతిష్కుఁ డారాత్రి యాతయు నా ప్రా మెటుల ఖండింపఁబడునని నాలోచనా సముద్రమున మునిఁగి యుం ను. కుమార విజయేంద్రాభయమోహనసి హులు సున్నాహ సమీపముననే కూర్చుండి యుండిరి. యోగీంద్రనాథుఁడు నిజవ్యో సామర్థ్యంబు మెఱయ నన్నివిషయములను బాగుగ గణించి యి "యీ తిలస్మమును ఖండించు విధానమా నిపాతగృహమందలి యొ శిపలక పయిఁజెక్కఁబడి యుండినటుల హృగ్గోచరమగుచున్నది. తో మనము దానిని వెదకి కనిపెట్టవలయును. అప్పుడద్దానివలన నీ ము ఖండించు విధమంతయు బోధపడఁగలదు. మనము నిత్యో కలాపంబు లెల్ల నిర్వర్తించుకొని యానల తిలస్మమందుఁబ్రవేశింప లయును. మన మొక్కింత నిదానంబుతోఁ గార్యక్రమంబునుఁ గ ను దుమేని యారాతిపలక జాడఁదీయగలమను దృఢవిశ్వాసముగలద," పలికెను.

తెల్లవారఁగనే పింఛ వారలా నిశాతగృహమునందుఁ జొచ్చి యందలి సమస్తవిషయములను బాగుగ నవలోకించుచు రాతిమనుజుఁడు పసుండి యున్న తిన్నె సమీపమునకుఁ జేరి యామనుజుఁ డెప్పటియట్లుఁ బనుండి యుంటను గాంచిరి.

యోగీంద్రనాథ జ్యోతిష్కుఁ డభయసింహు నవలోకించి:—

"ఇటుఁ జూడుము. ఇచట నిటికెల గుట్టయొకటి కలదు. వీని నిచటికి నా చాతుర్యమే చేర్చియుండును. నీవిపుడీగుట్ట పయి నెక్కి యారాతిమనుజుని చేతియందలి పుస్తకమందేమి వ్రాయఁబడి యున్నదో నిదా చూడుము" మనెను.

అభయసింహుఁ డిటికెల గుట్టపయి నెక్కిచూడ నా పుస్తక డటుల వ్రాయఁబడి యుండెను.

8 చౌకములు — 5 వ యంకము.

6 మూరలు — 3 అంగుళములు.

ముఖ్యపదార్థము పాతిపెట్టఁబడెను.

సరిగ కొలిచి ఖనింపుఁడు.

ఆపుస్తకమం దిట్టుల వ్రాయఁబడి యుండుటను యభయసింహుఁడు యోగీంద్రనాథ జ్యోతిష్కున కెఱిగించెను. "ఏమియు నీ వ్రాతయందు భావ మెయ్యది? ఏమియుఁ దెలియ కున్నది!" అనెను.

అంత నా జ్యోతిష్కుఁడు వానితో, "దాని భావము నా వలన నెఱుంగవచ్చు. ఆపుస్తకమున వ్రాసియున్నదంతయును ముందుగా నీవొక కాగితముపైని వ్రాసికొనుము" అనెను.

అభయసింహుఁడు తన దుస్తులోని జేబులనుండి కలము, సిరాబుడ్డి కాగితములను దీసికొని యారాతిమనుజహస్తకరస్థపుస్తకలిఖితవిషయసర్వస్వమ్ము తు, చ, తప్పకుండ నొక్క కాగితముపై వ్రాసికొనియె.

పిదప యోగీంద్రనాథజ్యోతిష్కుఁడు తక్కినవారితో, "యిపుడీ గృహము నందెచటనేనియు నెనిమిది చౌకములు గలతిన్నగాని స్తంభముగాని కలదేమో చూడుఁడని పలికెను.

అందఱా నిపాతగృహంబున సంచరించుచు నట్టి స్తంభముకొఱకు వెదక దొడంగిరి. పెక్కుతావులయందుఁ గుమ్మరుచు వార లంత ర్భవనముండిన చావడిలోనికిఁ జేరిరి. మున్ను సౌదామిని తన వితంసము తో నొకకొన నాయంతర్భవనకవాటమునకును మఱియొక కొన నొక స్తంభమునకును గట్టియుంచిన సంగతి మా పాఠకమహాశయులు మఱచియుండరు. ఆ కంబమే యెనిమిది చౌకములు కలిగియుంట వారు గాంచిరి. ఆ స్తంభముపయిని కప్పులేక విడిగానుండెను.

అంత నా యోగీంద్రనాథజ్యోతిష్కుఁడు తక్కినవారితో, "మీ రీ స్తంభమును కొలువుఁడని" పలికెను.

తొలుత మోహనసింహుఁడు తనచేతంగొలిచి యాఱుమూరలై దంగుళంబుల పరిణామంబు గలదని చెప్పె. పిదప యోగీంద్రుఁడు కొలువ నాఱుమూరల పదియంగుళములు పొడవు వచ్చెను. కుమారవిజయేంద్రసింహుఁడు కొలువ నాఱుమూరల మూఁడంగుళములు పరిమాణము వచ్చెను.

అంత నా జ్యోతిష్కుఁడు మిక్కిలి సంతసించుచు, "చాలును. మనము వెదకుచుండిన కంబమిదియే. దీనిజాడయే యారాతిమనుజుని చేతియందలి పుస్తకమున వ్రాయఁబడి యున్నది. ఈస్తంభము దిగువ ననే యీతిలస్మమును ఖండించు విధమును వ్రాసియుండిన రాతిపలక యుఁగలదు. మఱియు నాపుస్తకమున వ్రాసియుండిన పరిమాణము మన రాకుమారుని చేతికొలతకుఁ సరిపడె గావున, నీ తిలస్మము కుమారవిజయేంద్రసింహుని వలననే జయింపఁబడుననియుఁ దెల్లమగుచున్నది. ఇపుడీస్తంభమునకును గవాటమునకును గట్టియుండిన వితంసముఁ విప్ప

వలయు" ననెను.

అభయసింహుఁడా వితానమును విప్పివేఱుపఱచెను.

అంత యోగీంద్రనాథజ్యోతిష్కుఁడభయసింహుని దెసఁగాంచి, "ఇపుడంతయు బోధపడెను. ఈస్తంభ మెనిమిది చౌకములు కలది. దీనిపైని నైదవ యంకెయుఁగలదు. ఇంక మిగిలియుండినది-సరిగ్గ కొలచి ఖండింపుఁడనునది. అయ్యదియుఁ గుమార విజయేంద్రసింహుని చేతికొలఁతకు సరిపోయినది. కావున నిపుడు దీనిని గుమార విజయేంద్ర సింహుఁడు ఖండింపవలయు" ననెను.

కుమార విజయేంద్రసింహుఁ డస్థానమునఁ బడియుండిన నొక దృఢంబగు శిలను జేఁబూని దానితో నా స్తంభముపయి సత్తువ కొలఁది మోద నారంభించెను. అవ్విధంబునఁ బెక్కుమాఱులు మోద నా స్తంభము బాగుగఁ గదల దొడంగెను. పిదప నా రాకుమారుఁడా స్తంభమును బాహుమూలంబుల నదిమిపట్టి శక్తికొలఁది పైకిలాగ నది భూమినుండి వెడలివచ్చెను. ఆస్తంభము క్రింద నొక పెద్దమందసము వాకిటఁ దానికి వెలుపల నొక బీగము బిగింపఁబడి యుండెను. వా ష్టంబున నా తాళమును వ్రక్కలుచేసి యా పెట్టెను దెఱచి చూడ, నందు మఱియొక మంజూషము కానుపించెను. ఇవ్విధంబున నాఱు పెట్టెలొకదానినుండి మఱియొకటి వెడలివచ్చెను. ఏడవ పెట్టెయందొక రాతిపలకగలదు. దానిపయిఁ గొన్ని యక్షరములు చెక్కఁబడియుండెను. కుమార విజయేంద్రసింహుఁ డా రాతిపలకను వెడలించి దానిపయిఁ జెక్కఁబడి యుండిన విషయముల నిటులఁ జదువఁ దొడంగెను.

"మెలకువతోఁ గార్యసాధన మొనరింపవలయు. తిలస్మమును ఖండించుటయందు వేగిరపడరాదు. నీనామము విజయేంద్రసింహుఁ డయిన నీ కొఱకు సంఖ్యాకమగు ధనమిందుఁ జేర్పఁబడి యున్నది. బకను న కెట్టయెదుట భూమిపై నొక చలువరాయి పాతిపెట్టఁబడి యున్నది.

అదియొక విధంబగు మసాలాతో నిర్మింపఁబడినది. ఆద్దాని వెడలించి సిరకాయందు మెత్తగనూతి యాబకపు దేహమంతటను లేపనము సేయవలెను. మీ రెపుడారాతిని వెడలింతురో యప్పుడాబకము చలనముఁజెఁగి యుండును. మఱియు నాబకము గూడ నొకవిధంబగు మసాలా వలననే నిర్మింపఁబడి యున్నది. కావున రెండుగంటల కాలములో నది కరఁగిపోవును. దాని క్రిందిభాగమున దీగెలు చక్రములు మున్నగునవి చూపట్టును. వానిని ఖండించివేయుఁడు. అపుడుమీకొకగది కానుపించును. బకముకరఁగిపోవుటవలన నా గదియందు వెలుతురు బాగుగనుండును. ఆ గదినుండి యొకమార్గము తూర్పువైపు చావడిలోనున్న బావి సమీపమునకుఁ బోవును. అచట మసాలాతో నిర్మింపఁబడిన యొక వృద్ధుఁడు చేతియందొక పుస్తకమునుబట్టుకొని కూర్చుండియుంట దృష్టిపడును. వానిచేతియందలి పుస్తకమును దీసికొనుఁడు. కాని యొక్కమాఱుగ దానిని లాగుకొనరాదు. అట్లొనరించిన మోసపోవుదురు. తొలుత వాని దక్షిణభుజమును బట్టుకొనుఁడు అంతె నా వృద్ధుఁడు నోరు తెఱచును. వాని నోటినిండ కర్పూరమును నింపుఁడు. కొంతకాలమునకా వృద్ధుఁడుద్రవించిపోవును. అపుడాపుస్తకమును దీసికొనుఁడు. దానియందలిపత్రములు భోజపత్రములయి యుండును. ఆపుస్తకమందు లిఖించియుఁడిన ప్రకారము సంచరింపుఁడు"

"విక్రమ"

కుమార విజయేంద్రసింహుఁడు చదువుచుండెను. తక్కినవారందఱు వినుచుండిరి. అటుపిమ్మట వారిటుల నిశ్చయించుకొనిరి.

"నేఁడు గుడారములకుఁజని విశ్రమింతము. రేపటి యుదయముననే నిత్యకృత్యములను దీర్చుకొని తిలస్మఖండనమున కుద్యమింతము."

"కుమారిగడపరిసరారణ్యంబున నొక తిలస్మము కలదనియు, దానియందుఁ గుమారి కరుణాదేవి సౌదామినులు చిక్కియుండిరనియు, నా

తిలస్మగృహమును ఖండించి వారిని విడిపించు నభిలాష గుమార విజయేంద్రసింహుఁడు సేనాసమేతుఁడయి యా తావున విడిసి యుండెననియు” యీ సమాచార మాదేశమందెల్లెడల వ్యాపించెను.

“తిలస్మమని దేనిఁ బిలిచెదరు. అదియెట్టిపదార్థము? దాని యందు మనుష్యులెటులఁజిక్కుకొనియెదరు? కుమార విజయేంద్రసింహుఁడా తిలస్మము నెటుల ఖండించును?” యీ విషయంబుల నెఱుంగుటకును జూచుటకును దూరగ్రామములనుండి ప్రజలు తండోప తండములుగ నరుదెంచి కుమార విజయేంద్రసింహుని సేనవిడిసిన తావునకు వచ్చిచేరిరి. కాని భీతికారణంబున నెవ్వరునానిపాలగృహమునందడుగిడ సాహసింపకైరి. వెలుపల నుండియే వీక్షించుచుండిరి.

కుమార విజయేంద్రసింహుని సైనికు లావింతను గనవచ్చిన జన సముదాయమునందు “నకాబుపోషులను” ధరించిన కొందఱాశ్వికులను గాంచి యా సమాచారము దమ ప్రభువున కెఱింగించిరి.

పండిత జగన్నాథుఁడు దావూత్ ఖా నిబ్రహీములను వెంటనిడికొని విక్రమసింహుని బంధనావిముక్తునిగ నొనరించుటకుఁ జనియుండిన విషయము మా పాఠకమహాశయు లెఱింగినదే. వారటులఁజని తఖ్ఖానాద్వారమందలి సింగము నాలుకను వెలుపలకులాగి యాద్వారమును దెఱచుటకుఁ బ్రయత్నించిరికాని, యుభయసింహుఁడు దానిని మఱియొక విధంబునగూడ బంధించియుండుటచే వారి ప్రయత్నములన్నియు విఫలములయ్యెను. అచట దమ కార్యమెద్దియుఁ గొనసాగకుండుటచే వారలచటినుండి గొరిగడమునకు వెడలిపోయిరి. మఱియు నచట నైయారితసమును గావింపఁ దలంచుచుండ, కుమార విజయేంద్రసింహుఁడు తిలస్మమును ఖండించుటకుఁ గుమారిగడమునకుఁ జనియుండిన సమాచారమునాలించి వారును నచటికేగిరి. రమేశజాలిమవిఠ్ఠలులును నచటికి వచ్చిచేరియుండిరి. వ రందఱు నొక తావునఁ జేరుకొని కుమార విజయేం

నృసింహులు తిలస్నానదినమున విఘ్నము గలిగించుట కొఱకు తగు యుక్తుల దలఁచుకొని యుండిరి. మఱియు వారలట్టి యభిప్రాయమును దాచి తమ రూపములను మార్చుకొని కుమార విజయనరసింహులను సేవించుచు సంచరింపఁ దొడంగిరి.

మూడవ ప్రకరణము.

మఱునాఁడు ప్రాతఃకాలమున సర్వకృత్యంబులను సర్వాంగ [illegible]ని కుమార విజయనరసింహుఁడు భయ మోహన యోగీంద్రుల వెంట నానిపాతి గృహములోని కేగెను. మఱియు వారిరువురును సి[illegible]కాయను దీసికొని వచ్చిరి. గతదినంబున మొదటనుండి వెతలువిను రాతిఫలకయందలి విషయములను మఱల జదివి జ్ఞప్తికిఁ దెచ్చికొని దానియందు వ్రాసియుండిన విధంబున కార్యానుకూలంబగు సామగ్రులను [illegible]గిరి. మఱియు నానిపాతగృహ ద్వారము నొద్దను దాఁచియుంచి పచ్చిపొత్తులఁబోలు వీరిఁగాపుంచిరి.

పిదప వారందఱు బకము సమీపమునకుఁ జని యేదలుపడు రాయి యాబకమున కెట్టయెదుట భూమిపైఁ దాపింపఁబడి యుండెనో, దేని పై పాదమిడిన మాత్రముననే యాబకము నోరుతెచ్చుచుండెనో యా రాతిని ద్రవ్వి భూమినుండి వెడలిచిరి. దానిక్రింద నుక్కుమొక రాయి తీగెలపయి నమర్పఁబడి యుండెను. పిదప వారు వెలిగించిన చుఱుక రాతిని నలఁగఁగొట్టి నరకాయంబు ముక్కగినూలి నా నా బకము దేహముం తటను లేపనము జేసిరి. కొంతసేపటి కాబకము కరఁగి నాశంబు పొందెను. అద్దానినుండి యొకవిధంబగు సుగంధము వెడలసాగెను. కొండగంటల కాలములో నా బకమంతయుఁ గరఁగి నీరైపాఱెను. ఏస్తంభమునను నా

ఒకను కూర్చుండియుండెనో యద్దియు భ్రమించిపోయెను. అంత దాని యడుగుభాగమున నొకగది వారికిఁజూపట్టెను. దానిలోనికి దిగిపోవుటకు మెట్లు కట్టఁబడి యుండెను ఆ గదియంతయుఁ దీగెలు చక్రములు మున్నగు వానితో నావరింపఁబడి యుండెను. వాని నన్నింటిని ఖండించుచు వారలోనికి దిగిపోయి చేతియందు పుస్తకమునుగాని కావియందు గూర్చుండియుండిన వృద్ధుని యొద్దకుఁబోయి చేరిరి. వాని యెదుట నుండిన యాసనముపయిఁ బలురంగుల పూవులుంచఁ బడియుండెను అంతఁగుమార విజయేంద్రసింహుఁ డావృద్ధుని దక్షిణభుజమును బట్టికొనన నతఁడు తననోరు దెఱచెను. తోడనే విజయేంద్రసింహుఁ డభయసింహుని యొద్దనుండి కర్పూరము నందుకొని వాని నోటియందు నింపెను. ఒకగంటసేపువఱకు వారలచటఁ గూర్చొని యిష్టాగోష్ఠిఁ బ్రసంగించుచుండిరి. అభయసింహుఁడొక కరదీపికను దొలుతనే వెలిగించి యుంచెను. ఆవృద్ధుఁడు కరఁగిపోయిన పిదప నా పుస్తకము భూమిపయిఁబడెను. కుమార విజయేంద్రసింహుఁడు దానిని తీసికొనెను. రాతిపలకపయి లిఖించియుండినటు లాపుస్తకమందలి కాగితములు భోజపత్రములయి యుండెను. ఆ పుస్తక ముఖపత్రముపయి "తిలస్మపుస్తక" మని బంగరు సిరాతో వ్రాయఁబడి యుండెను. దానిమొదటిపుటయం దీదిగువ వ్రాసినవిధంబున లిఖింపఁబడి యుండెను.

"ఇచట యాసనముపయి నుంచఁబడియున్న పుష్పములను దీసికొనుఁడు. అవి మీ మనోహారుల కుపయోగించును. ఈ పుస్తకమును మీ శిబిరములోనికిఁ గొనిపోయి యచటఁ జదువుకొనుఁడు. నేఁడు మఱి యేకార్యమును గావింపరాదు".

అభయసింహుఁడు పరమానందభరితుఁడయి యాపుష్పములు కుమార విజయేంద్రసింహుని యొద్దనుండి గైకొని తన కక్షపాలయందు పదిలపఱచెను. అవి గులాబిపుష్పములు. పిదప వారలా బావిసమీప

ము నుండి గదిలోని తెరుదెచ్చి మెట్లపయినుండి పైకెక్కిని నెమ్మదినెమ్మదిగా దమగుడారములను జేరుకొనిరి.

కుమార విజయేంద్రసింహుడు మున్నుగువారలు తమ శిబిరములను జేరుకొనినను కొలదిగ వెలుతురుగలదు. విజయేంద్రసింహుడా పొత్తమునందలి విషయములను రాత్రికాలమందు జదువుట కిచ్చగించెను గాని యభయసింహుని కాపుష్పగుణములను వినుట కధికాతురము గలిగియుంట నతఁడు కుమార విజయేంద్రసింహునితో, “మిత్రమా! ఇపుడు పుష్పములయొక్క గుణాతిశయములను గూర్చియు వినవలె వినిపింపుము తక్కినవిషయంబులను రాత్రికాలమునందు జదువవచ్చును” అనెను.

అంతఁ గుమార విజయేంద్రసింహుడు నవ్వుచు “[illegible]ము ముగియుదనుక నేనీ పుష్పంబుల గుణములను జదువ” ననిపల్కెను.

అభయసింహుఁడు పెక్కురీతులందన్ను బతిమాలుటం జేసి నిరుపాయుఁడయి కుమార విజయేంద్రసింహుఁ డా పుస్తకమును జదువ మొదలిడెను. ఆసమయంబున కుమార విజయేంద్రాభయమోహనసింహ యోగీంద్రనాథులు దక్క నితరులెవ్వరు నాగుడారమునందు లేరు.

రెండవపుటయందిటుల వ్రాయఁబడియుండెను.

(1) గులాబిపూవు:— దీనిని నీటియందలుగఁదీసి త్రాగిన, మానవునకు నేడుదినములువరకు నే యితరపదార్థములు మూర్ఛను గలిగింపఁజాలవు.

(2) మల్లెపూవు:— దీనిని జలమునందు గొంచెముగ నలుగఁదీసి యేబావియందుగాని మడుగునందుగాని కలిపిన వానియందలి జలము రెండుజాములవరకు మూర్ఛను గలిగించును. మఱియు నా జలమును గ్రోలిన పిదప నరగంటకు గాని దాని ప్రభావము కనిపింపకుండును.

ఈపుష్పద్వయము గుణంబుల నాలించి సభవారు లమితానందభరితులైరి. అంతఁ గుమార విజయేంద్రసింహుఁ డాపుస్తకమును మూసివైచి "చాలును. ఇపుడింకఁ జదువవ" ననెను.

అంత సభయసింహుఁడు కరములను జోడించి కుమార విజయేంద్రసింహునకు నమస్కరింపఁదొడంగెను. వాని చుబుకమును బట్టి బతిమాలఁ దొడంగెను. వాని పాదములఁ బయింబడి బాసలు సేయుచు "మిత్రమా! భగవంతుని విషయమై తక్కిన పూవులగుణవర్ణనను గూడఁ జదివి వినిపింపుము. తుద కివియన్నియు మీకార్యములయందే యుపయోగపడుఁగదా! మేము మీ యనుచరులము. సేవకుల" మని పెక్కు భంగుల వానిని వేడికొనెను.

కొంతసేపటికతఁడు వానికి పరిహాసోక్తులయాడి గతించెను. పిదప కుమార విజయేంద్రసింహుఁ డిట్లుఁ జదువ నారంభించెను.

(3) బొగడపూవు:— వేరి యందఱుగఁదీసి జలమునందుఁ గలిపి గ్రోలిన, మనుజునకు నాలుగుదినములవఱకు క్షుత్పిపాసలు బాధింపకుండును.

(4) గన్నేరుపూవు:— ఉదకమందఱుగఁదీసి జలమునందుఁ గలిపి యాజలముతోఁ బాద ప్రక్షాళనము గావించిన మార్గాయాసమును బడలికయుఁ దొలఁగిపోవును.

(5) సంపెఁగపూవు:— నీరమందఱుగఁదీసి నేత్రముల కంజనంబిడిన చీకటి యందలి సమస్త పదార్థములు పగటి వేళవలె స్పష్టముగఁ జూపట్టును.

(6) మొగలిపూవు:— నువ్వులనూనె యందఱుగఁదీసి దేహమునకు లేపనమొనరించిన చలి బాధింపకుండును. జలమునందఱుగఁ దీసి పట్టించిన సూర్యతాపము నుపశమింపఁ జేయును. పోకచెక్కల కషాయమందఱుగఁదీసి త్రావించిన మూర్ఛఁగొల్పి

య్యేడు దినములవఱకు చలనముడిగి శవముభంగి పడియుండు నట్లొనరించును.

ఆపుష్పంబుల యద్భుతగుణాతిశయంబుల నాలించి సైయ్యారు లాడఱు నానందపరవశులయి యభయసింహుని యొద్దకు డిన నా పుష్పంబులను జూడఁగోరిరి. కాని యతఁడా పుష్పములను జూచుటకయిన వారికొసంగఁడయ్యె.

మూడవ ప్రకరణము.

అభయసింహుఁడా సుగంధబంధురప్రసూనవితానంబు వడసి పొందిన సంతసమునకు మేరలేదు. ఐయ్యారితనమునం దతఁడగ్రగణ్యుఁ డని యధికప్రఖ్యాతిని బడసియే యుండెను. మఱియు నిపుడీ సుమములింకను వాని నధికునిగఁ జేసివైచెను. ఐయ్యారి తనమునం దిపుడు వాని నెదుటఁ దలయెత్తి నిలువ నెవ్వఁరికి సామర్థ్యంబు కలదు? ఆహా! వానికిపుడొక పదార్థము మాత్రము లభింపవలసి యున్నది! ఎవ్వాని ప్రభావంబున నతఁడొరుల దృష్టిపథమునుండి మఱుఁగుపడి యుండఁగలఁడో యట్టి లోపాంజనముగాని యదృశ్యగుళికగాని, వాని కాతిలస్మమందు లభింపలేదు. పో! అటుల లభింపకుంటయే మేలయ్యె. కానిచో నత సైయ్యారి తనమున ప్రఖ్యాతిఁబడయఁ జాలఁడు. పరుల దృష్టి కగోచరుఁడగుట కెవ్వనికే ప్రక్రియ లభించిన నాతఁ సైయ్యారి తనమును నేర్చుకొను నగత్యమేమి కలుగు? అదృశ్యుఁడయి తానొనరింపఁబూనిన కార్యమవలీలఁ జేయఁ జాలును గదా?

వారికి నాఁటి రాత్రియంతయు జాగరమునందే కడచిపోయెను వారలా తిలస్మమును నగ్గించుటయందును పూవుల ప్రభావములను దల

పోయుటయందును దిలస్మపుస్తకమును జదువుటయందును బొరిపడ్డప్పు చ్చి, పిదప దిలస్మమందుఁ దా మొనరింపవలసిన కార్యనిర్ధారణ విషయ మును బ్రసంగించిరి. తెల్లవాఱిన తోడనే వారలు ప్రాతఃకాల కృత్యము లను దీర్చుకొని భుజించి తిలస్మములోని కేగుటకు సంసిద్ధుల యిరి.

కుమార విజయేంద్రసింహుఁడు తిలస్మములోని కేగుటకుఁ దన యుపకారికనుండి వెడలివచ్చి యభయసింహుని గాంచి, "మిత్రమా! నీవరుదెంచునపుడు నాశయ్యపయినుండిన తిలస్మపుస్తకము వెంటఁగొని తెచ్చుట మఱచిపోకుము" అనెను.

అంత నభయసింహుఁ డాపుస్తకమును గొనితెచ్చుటకుఁ గుమా ర విజయేంద్రసింహుని గుడారములోని కేగెను. కాని, శయ్యపయి నా పుస్తకము కనిపింపదయ్యె. ఆశయ్యకు నలువైపులను క్రిందను తుదకా గుడారమంతయు వెదకి చూచెను. కాని, యాపుస్తక మెచటను జూపట్ట కుండెను. తుదకతఁడధిక సంభ్రమముతోఁ గుమార విజయేంద్రసింహు నియొద్దకుఁ బరుగిడుచుఁ బోయి, విన్నదనంబు మొగంబున దోప, "తిల స్మపుస్తక మదృశ్యమయ్యె నిదియేమి?" యని పలికెను.

అవ్వాచన మాలించినంతనె కుమార విజయేంద్రసింహుని ప్రా ణములు పైకెగసి పోయినట్లయ్యె. హృదయము తడతడ కొట్టుకొనఁదొ డంగె. ఆతఁడు పరుగిడుచుఁ దన శయ్యదాపునకుఁ బోయెను. ఆశయ్య పయి వెదకెను. నలువైపుల నెమకెను గాని, యచట నాపుస్తకముండిన గదా యది వానికిఁగనిపించుట! అంత విజయేంద్రసింహుఁడు "హా" యని యఱచి శయ్యపయిఁ గూలెను. ఇపుడు వాని యాశాలతకు ప్పించిపోయె. కుమారి కరుణాదేవిని గలిసికొను విశ్వాసము తొలఁగి పోయె. ఇపుడా తిలస్మపుస్తక మెచటఁగలదని యభయ మోహానయో గీంద్రనాథులు నివ్వెఱపడఁ దొడంగిరి. నిశ్చేష్టితులయి నిలిచియుండిరి. రెండు గడియలదనుక నెవరినోట నేశబ్దమును వెడలలేదు. పిదప నా

మూడవ ప్రకరణము.

పుస్తకమును వెదకు ప్రయత్నములు కావొడంగెను. కుమార విజయేంద్రసింహుని గుడారమునుండి తిలస్మపుస్తక మదృశ్యమయ్యెనను వార్త సైనికులెల్లరకుఁ దెల్లమయ్యెను. పహరావాండ్రు విచారింపఁబడిరి. చోరుని కనిపెట్టుటకుఁ బలువురు పలుప్రయత్నములు జేయసాగిరి.

అభయసింహుఁడు కుమార విజయేంద్రసింహునితో, "మిత్రమా! నీమానసమును దుఃఖపెట్ట వలదు. నేనా చోరుని బట్టి తెచ్చెద. ఇదే ప్రతిన జేయుచున్నాఁడ. నీవిటుల దైన్యముతోనుండిన మా మానసంబు లెటులుండునో కొంత యోజించి చూడుము. మేమే కార్యమొనరించుటకు నుత్సాహము కలుగకుండునని పెక్కు సంగతుల నుగ్గడించెను. కొంతకాలమగుడు కుమార విజయేంద్రసింహుఁడించుక యూరటఁజెంది లేచి కూర్చుండెను.

అంత నొక చోబుదారుఁడరుదెంచి, కరములను జోడించి, "ప్రభూ! తిలస్మద్వారమునొద్ద కావలియందు నియమింపఁబడిన సేవకులలో నొకఁడరుదెంచి, "తిలస్మములోఁ గొందఱు మనుష్యులు సంచరించుచుండినటుల నలికిడి వలనఁ దెలియుచున్న" దని విన్నవించుచున్నాఁడు. దాని నిజస్థితి నారసివచ్చుట కా తిలస్మము లోనికేగుట కెవరికి నధికారము లేదుకదా?" యని విన్నవించుకొనెను.

ఈవిచిత్ర సమాచారము నాలించినంతనె యభయసింహుఁడా వృత్తాంతమారసి వచ్చుటకు నేఁగుచు, మోహనసింహునితో, "నీవు నా వెంటరమ్ము" అనెను. జ్యోతిష్కుఁడు "నేనును నీ వెంటవచ్చెద" ననెను. కుమార విజయేంద్రసింహుఁడును లేచి నిలిచెను. తుదకా నలువురా తిలస్మము లోనికేగుటకు బయలుదేరిరి. మార్గమధ్యంబున ప్రభాకరసింహదళవాయియు వారిని గలిసికొనెను. కుమార విజయేంద్రసింహుఁడు వానిని గూడ వెంటఁబెట్టుకొనెను. అటుల వారలా తిలస్మ ద్వారమునొద్దకు సమీపించినంత లోపలినుండి వారికి సద్దు వినిపించుచుండె

ను. కొంత ముందునకేగ దానియందుఁ గొందఱు మనుష్యులుండినటు
ల వారికిఁ దెలియవచ్చెను. ధ్వని వెడలుచుండిన దెసకు సూటిగాఁబో
యి తుదకు వారలు రాతి మనుజుఁడు తిన్నెపయిఁ బసుండి పుస్తకమును
జదువుచుండిన చావడియొద్దకుఁ బోయిచేరిరి. మఱియు నారాతిమనుజు
డు లేచికూర్చుండి పండిత జగన్నాథుని తన రెండు చేతులతో నదిమిప
ట్టియుంటయు జగన్నాథుడు విలపించుచుంటయు వారు కాంచిరి.

రమేశజాలిమవిఠ్ఠలు లాజగన్నాథు నారాతిమనుజుని చేతులనుం
డి విడిపించుటకుఁ బెక్కు ప్రయత్నములాచరించుచుండిరి. కాని వారి
ప్రయత్నము లన్నియు నిరర్థకము లగుచుండెను.

తిలస్మపుస్తక మదృశ్యమగుటచేఁ గుమార విజయేంద్రసిం
హుఁడు మున్నగువారలు కడు జింతాతురులై యుండిరి. కాని, జగన్నా
థుని యట్టిస్థితిఁ దిలకించి యందఱు నొక్కసారిగ పకపక నవ్విరి.
ఆధ్వనివలన నైయారులు వెనుకకుఁ దిరిగి కుమార విజయేంద్రసింహుఁ
డు మువ్వురైయారులతోడను బ్రభాకరసింహదళవాయితోడను నచట
నిలిచియుంటను గాంచిరి.

అంత నభయసింహుఁడు గంభీరస్వరంబున, "ఎవఁడెట్టి నడత
యలవడునో వానికట్టి ఫలితమే లభించుచుండును. మీరు కుమార విజ
యేంద్రసింహుని నిర్నిమిత్తముగ బాధించుచున్నారు. దానికిఁదగిన దం
డన మీకు లభించినది. పరమేశ్వరుఁడు న్యాయాధిపతియని పలుకుచు;
విఠ్ఠలుని దెసఁగాంచి ఏమి! విఠలుఁడా! మీరలెఱింగియుండియు నిందేల
చిక్కుకొనియెదరు? మిమ్మిపుడెవరును బంధించియుండరు కదా? జగ
న్నాథు నితోపాటు మీరును ప్రాణముల నేల కోల్పోయెదరు? మీ
ప్రాణములు దక్కించుకొనుచు నెందేనియుఁ బారిపొండు" అనెను.

అంత విఠలుఁడు వానితో, "బాగు! జగన్నాథు నిట్టిస్థితియందు
విడిచి మేమెందేనియు బోఁజాలుదుమా? ఇపుడు మీ యిష్టానుసారము

గ నొనర్చింపుము. మేము సంసిద్ధులము యుంటిమి" అని బదులుపలికెను.

అటుపిమ్మట నభయసింహుండు పండిత జగన్నాథుని సమీపించి, "పండితవర్యా! నమస్కారములు. మీ దేహస్థితి యెటులున్నది? మీరీ తిలస్మమును ఖండింపనెంచి యుంటిరి కాబోలు. తొలుత మీ భూపాలుని విడిపించుకొనవలయుంగదా? ఆఁ: ఆఁ: తెలిసినది. మీరు స్వయముగ నీ తిలస్మమును ఖండించి యిందలి సంపదనంతయుం గొనిపోయి కుమారిగడమునకు మీరే ప్రభువులయ్యెదరు కాంబోలు" అని వానిని పరిహాసించెను.

మోహనసింహుండు కొంతముందునకుఁ జని, "పండితులుగారు! ఈ తిలస్మమును ఖండించినయెడల నాకును గొంత పాలొసంగవలయుంజుమా! మీరొక్కరే యాధనమంతయుం గొనిపోఁగూడదు" అనెను.

యోగీంద్రనాథజ్యోతిష్కుఁడు:–"జగన్నాథా! నీగ్రహమిపుడు చెడియున్నది. గత రాత్రి మీరు ముద్రించిన పుస్తకమెపుడు నా స్వాధీన పఱుతురో యపుడు నీగ్రహపాటు తొలఁగి పోవు" ననెను.

పండిత జగన్నాథుఁడీపలుకులన్నియు వినుచు నేల బొట్టనవ్రేల వ్రాయుచు మాఱాడఁ జాలకుండెను. రమేశ్వరీమవిఠ్ఠలులు జగన్నాథుని విడిచి దర్వాజకుఁ దొలఁగి నిలిచి కుమార విజయేంద్రసింహుని తో, "రాకుమారా! భగవంతుని హితవునకై యీ జగన్నాథుని నీవి పత్తునుండి తప్పింపుఁడని వేడికొనిరి.

కుమార విజయేంద్రసింహుఁడు వారితో, "బాగు! నేనేమి సేయగలను? ఈ తిలస్మ రహస్యంబులు నాకుఁ దెలిసియుండినగదా? ఏ పుస్తకము మాకీ తిలస్మమందు లభించి యుండెనో దేని సాయంబున మేమీ తిలస్మమును ఖండింప దుంటిమో యద్దానిని మీరు ముద్రించి యుండిరి. ఆపుస్తకము నాయొద్దనుండిన దానియందలి సంగతులను జదివి తెలిసికొని యేయుపాయాంతరమునైనను నేను వానిని విడిపింపఁజాలు

డు. మీరా పుస్తకమును నాకు దిరిగియిచ్చిన యెడల జగన్నాథుని నీ విపత్తునుండి తప్పకఁ దప్పించెదనని ప్రతినఁజేయఁజాలుదు" ననెను.

విఠ్ఠలుఁడు కనుబొమలు విఱుచుచు జగన్నాథుని వెనఁగాంచెను. అతఁడును నేదియో యొక సన్నఁజేసెను. పిదప విఠ్ఠలుఁడు కుమార విజయసింహునితో, "రాకుమారా! మేమా పుస్తకము దొంగిలించి యుండిన నిట్టి విపత్స్థితియందుఁ దప్పక మీకు నొసంగుదుము. లేదా, మే మెటులైన నెట్లైన జగన్నాథుని విడిపించికొని పోవుదుము. మీకు తిలకపుస్తకము లభించు దనుక తిలస్థానమునను నిలిచియుండుము. గాన జగన్నాథునకు విముక్తి లాభముగలుగునటుల మాలో నెవ్వరేని యు వానికి భోజన పదార్థములను గొని తెచ్చి యిచ్చుచుండుటకు నను మతింప వలయునని వినయమొప్ప వేడుకొనెను.

మోహనసింహుఁడు వానితో, "బాగు! విఠ్ఠలుఁడా! కొన్ని దినంబుల వఱకు జగన్నాథుఁడిట్టి విధంబున వివశుఁడయి యుండిన వానికై యన్నపానీయంబులకుఁ దగు కట్టుపాటులను మీరు కావించుకొని యెదరు. కాని యతఁడు మా విసర్జనము జేయవలసి యుండిన మీరలేమి సేయుదురు? అనెను.

మోహనసింహుని వచనంబులకు విఠ్ఠలుఁడేమియుఁ బ్రత్యుత్తరమొసఁగలేదు. అంత నభయసింహుఁడు వానితో, "ఇటు నాలింపుము. ఇయ్యెడల సైన్యాధికారులు బాగుగ గుర్తెఱుంగుదురు. మీరలిచటికి వచ్చినప్పుడే నా ప్రభువగు కుమార విజయసింహుఁడనుజ్ఞ నొసంగకుండెను నే నొసఁగుచుంటిని నైకొనుడు. మఱియు మీ కనుకూలంబగు విధంబున జగన్నాథున కుపచరింపుఁడు. తిలకపుస్తకము నపహరించి మీరు మాకధికముగ నెగ్గొనరించి యుండిరి. ఇపుడు మీరందఱు మాయపకారము సేయఁగలరు. మేము తలంచిన విధంబున మిమ్ములను దండింపఁజాలుదుము. మఱియు మీరు మంచివిధంబున నాపుస్తకము మా

కు నొసంగకుండిన మిమ్ములను బాధించి యీ పుస్తకమును బడయకయే మిమ్మెన్నటికి విడువకుందుము. కాని నాప్రతిజ్ఞాతిశయంబును మీకుఁ జూపుటకయి మీర లాపుస్తకము నతి గూఢముగ భద్రపఱచుకొనుటకు హెచ్చరించుచున్నాను. మిమ్మెట్టి విధంబునను బాధింపకయే, బంధింపకయే, నే నాపుస్తక మేవిధము చేతనైనను సంపాదించక విడచువాఁడను గానని, యిదే ప్రతినఁ జేయుచున్నాఁడ" ననెను.

అభయసింహుని పలుకుల నాలించి జగన్నాథుఁడు మహోగ్రుఁడయి వాని దెసఁ బరికించి, "ఓ మేమియీ! మేమీ సమయంబున విపన్నలమయియుంట నెఱింగి ప్రల్లదములను బలుకుచుంటివిగా? నే నెట్టులుంగున్ననైన విడుదల నొందినఁ బిదప నీవే మైయారితనము నయినను గావించి బ్రతికియుండిన, నప్పుడు నీదురంతాహంకారము మెచ్చఁదగియుండును. నీవును నెక మైమూఁకవని నే తలంచుచుంటివి కాఁబోలు! నాప్రతిజ్ఞను వినుము. మేమే యీ తిలస్మపుస్తకమును ముద్రించితిమి. కాని మాలో నెవరినైనఁ జెఱఁబెట్టకగాని బాధింపకగాని నీ వద్దానిని బడయనేరవు. నా యనుచరులను బాధింపకయు, నే విడుదల నొందుదనుక నా కాహారపదార్థములను గొని తెచ్చి యొసంగుటకు నీ తిలస్మము లోనికి రాటంకముగ వచ్చిపోవుట కనుజ్ఞ నిచ్చియుఁ దిలస్మపుస్తకము సంపాదించెదనను నీపలుకు లెన్నటికిఁ దుదముట్టనేరవు. నీవట్టుల నే కావించిన, నాఁటినుండియు మేమందఱము నీకు దాసులము. విక్రమసింహమహారాజు కొలువును త్యజించి కుమార విజయేంద్రసింహుని సేవకుల మయ్యెదము. మీ కా తిలస్మపుస్తకము నొసంగకయె మేము చెఱనుండి విడిపించుకొని పోయెదము. చూడుము! మాప్రతిజ్ఞావిశేషము!" అని పలికెను

అంత నభయసింహుఁడు వానితో, "ఇట్లు వినుము. మిమ్ములను జెఱఁబెట్టకగాని బాధింపకగాని నేనా తిలస్మపుస్తకమును సంపాదింపఁజాలనిచో మైమఱచి నామమునయిన నోటఁ బలుకువాఁడను గాను. మఱి

యు నా శిరము ముండనము గావించుకొనినే గీ దేశమునుండి వెడలిపో వుదును. నాకును మీవలన నీజగడము దెంపు జేసికొన వలసియే యున్న" దనెను.

ఇవ్విధంబున జగన్నాథాభయసింహులు ప్రతిజ్ఞాబద్ధులయిరి. పాపమా కుమారవిజయేంద్రసింహుడు వారి మోములవంక నెగదిగఁ జూచుచు నేమియుఁ బలుకఁజాలఁడయ్యెను.

పిదప నభయసింహుఁడు మోహనయోగీంద్రనాథులను గొంత దూరమునకుఁ గొనిపోయి వారితో రహస్యముగ నేదియో చెప్పెను.

అంత వారిరువురు నపుడే యానిపాత గృహమునుండి వెలుపలకు వెడలిరి. మరల నభయసింహుఁడు జగన్నాథుని సమీపించి వారితో "మేమిపుడు వెడలిపోవుచున్నారము. రమేశజామిత్రులకు నీ యిష్టము వచ్చిన శాపునకుఁ బనుపుకొనుము. మఱియు నీవిడుదలకయి తగు ప్రయత్నములను గావించికొనుము. నీ యనుచరులీగృహములోనికి వచ్చిపోవుట యందెట్టి యాటంకమును గలుగకుండునట్టుల పహరావాండ్రను దిట్టపఱచెదనని" పలికెను.

పిదప నతఁడు కుమారవిజయేంద్రప్రభాకరసింహులతో నా నిపాతగృహమునుండి వెడలి తమగుఱ్ఱములను సమీపించి యోగీంద్రనాథజ్యోతిష్కుఁడచటఁ గూర్చుండియుండుటఁ దిలకించి వానితో, "జ్యోస్యులుగారు! మోహనసింహుఁడు వెడలియుండెనా?" యని ప్రశ్నించెను.

"ఔను. అతఁడు వెడలియున్నాఁడు"

"మీ రిపుడేమయినను యోజించి యుంటిరా?"

"జాడ తెలిసెగాని యాపదపై నాపదలు చూపట్టుచున్నవి"

"అదియేమి?"

ఇపుడా "ఆపుస్తకము వారి చేతినుండియు దాఁటి పోయినది. మఱియు నిప్పటివఱకా పుస్తక మేస్థానమందు నుంపఁబడలేదు. మోహనసింహుఁ

డేమి కావించి వచ్చునో శాంతము కదా? నేనును వెడలి యుండిన మేలగ నుండెడిది."

"అటు లయిన వాని రాక కేలఁ బ్రతీక్షించు చుంటిరి? మీరును బోయి చూడుఁడు. నేను నా ప్రయత్నమం దుండెదను!"

అభయసింహుని పలుకుల నాలించి నంతనె యోగీంద్రనాథ జ్యోతిష్కుఁ డచటనుండి లేచి యెటకో వెడలెను.

అంతఁ గుమార విజయేంద్రసింహుఁ డభయసింహుని దెసఁ గాంచి:- "మిత్రమా! మీ రిపుడేమి యోజించుచుంటిరో నాకుఁ గొంత విశదము రాదా? నీవేమి తలంచి చేఁజిక్కిన పగతుఁజను విడచి పుచ్చితివో తెలియఁ జాలకుంటి. మఱియు నీ వాసమయంబున గర్వవశీభూతుఁడవయి కార్యమును జెఱచితివి. అటుకానిచో, వారలిప్పటికి మన చేఁజిక్కియే యుందురు కదా?"

"నీ వింత దనుక నా యభిప్రాయమును గ్రహింపఁ జాలవైతివి. ఆ పుస్తకము నేవిధము చేతనైనఁ బడయఁ జాలుదుము. కాని, సాధ్యమగు నంత త్వరలో వారి నందఱను నాశిష్యులుగ నొనరించు కొనవలసియున్నది. అటుకానిచో, వారలనుదినముఁ గావించుచుండెడి మైమూరి తనము నుండి యెంతవరకు మానము మెలఁకువఁ గలిగి యుండఁగలము? శత్రు ప్రవీణుల వలనఁగాని మైమూరులెపుడు నొకరి దాస్యమునకు నొడంబడరు. ప్రాణములు పోయినను సమ్మతింతురు. కాని, తమ యజమానుని నెట్టఁబడరు"

"ఇందు నాకొక శంక జనించుచున్నది. భగవంతుఁ డట్టుల నొనర్పకుండుఁ గాక! నీ వీవిషయమున నోడిన మఱియు జగన్నాథుఁడే వీరందఱను విడిపించుకొని పోయిన, ఏమి! నిశ్చయముగ నీవు నా సంగాతమును విడిచి పోదువా?"

"తప్పక విడిచి పోదును. మరల నా మొగము మెప్పుడును జూప

కుందురు”

“అగుచో, నీవును బోలివి. నన్నును జంపితివి. మంచిసెయ్య ముచే నన్నిచ్చితివి! హా! ఇపు డేమి సేయుదును?” కానిమ్ము! మోహన సింహ యోగీంద్రనాథు లెచటి కేగి యుండిరి?

“ఆ విషయ మింకను దెలుపను. శీఘ్రమును. భగవంతుని యను గ్రహము మనపయి నుండిన నన్నియు సఫలంబు లగును మఱియు మన మిరువురకు నెమ్మదిబాటు కలుగకుండును. నీవు కొంత సేపు కూర్చుండియుం డుము. నే నిపుడేగి మఱల రెండు గంటల కాలములో మగిడి వచ్చె దను ”

“మంచిది. పోయి రమ్ము”

అభయసింహుండచటనుండి వెడలి పోయెను. ప్రభాకరసింహాద ళవాయిని కూడ కుమార విజయేంద్రసింహుండు వీడ్కొల్పెను.

పాఠక మహాశయులారా! అభయసింహజగన్నాథులలో నెవరు విజయ మందుదురో మన మిపుడు పరికింప వలసి యున్నది.

నాల్గవ ప్రకరణము.

అభయ మోహన యోగీంద్రనాథులు వెడలిన పిదప కుమార విజయేంద్రసింహుండు చాల సేపటివఱ కచటనే కూర్చుండి యు తాను పలువిధంబులగు దలంపులు వాని మానసంబునం బుట్టుచుండెను. అంత నొక యలికిడి వాని చెవులకు సోకుటంజేసి యభయసింహుండో లేక మోహనసింహుండో వచ్చుచుండ వలయు నని తలంచి కుమార విజయేం ద్రసింహుండు ద్వారము వైపునకుం జూడం దొడంగెను. కాని యెవరి జాడయుఁ దెలియకుండుటచేఁ జెక్కిటం జేయిం జేర్చి మరల యోజనా

సాగరమున మునిఁగిపోయెను. జాము ప్రొద్దుమాత్రముండినను సైయా
రులు ముప్పదిలో నొకరును మగిడి రాకుండుటచేఁ గుమార విజయేంద్ర
సింహుని స్థితి మఱియుఁ జెఱుపొంద సాగెను. ఇఁక నతఁడచటఁ గూర్చుం
డ నేరక గుడారము వెలుపలకు వెడలివచ్చెను.

కుమార విజయేంద్రసింహుఁడు గుడారమును వీడి వెలుపల
నిలిచియుంటను గాంచి కొందఱు భటులు పరుగిడుచు బోయి వానియెదు
టఁ జేతులఁ జోడించుకొని నిలువఁబడిరి. ఆ సమీపముననే ప్రభాకర
సింహుని గుడారమును గలదు. కుమార విజయేంద్రసింహుఁడు గుడా
రము వెలుపల నిలిచి యుంట నతఁడెఱింగి వడివడి దుస్తులను మార్చు
కొని వాని సమీపమునకు వచ్చి నిలిచెను. అంతఁ గుమార విజయేంద్ర
సింహుఁడు ప్రభాకరసింహ దళవాయితో, "నడువుము. మనము కొంత
దూరమేగి విహరించి వత్తము. కాని, మన వెంట నితరులెవ్వరు రా
కూడదని పలికి ముందునకు సాగిపోయెను. ప్రభాకరసింహుఁడు తన
వెంట నరుదెంచుచుండిన పరివారము నచట నిలిపి తాను కుమార విజ
యేంద్రసింహుని గలిసి కొనెను. వారిరువురు నెమ్మది నెమ్మదిగా నడ
యాడుచుండఁగ శిబిరములనుండి యొక్కింత దవ్వరిగినపిదపఁ గుమార
విజయేంద్రసింహుఁడు ప్రభాకరసింహుని జేయిని బట్టుకొని, "ప్రభాకర
సింహా! వినుము. నీవు నా మిత్రబృందములోని వాఁడవు. మన మిరు
వురము సహపాఠకులము. మనయిరువురు యుక్తవయస్సుగల వారమైతి
మి. నీ కెఱుకుట నా కెట్టి రహస్యమును గలుగదు. అభయసింహుఁడు నన్ను
నిన్నధికముగఁ గోరుచుండును. నేను నా కధికముగ నుదాసీనత గలు
గుచున్నది. ఇక నా జీవితము గష్టమని తలఁతును. నేఁడభయసింహు
న కేమి తోఁచెనో కాని జగన్నాథునితోఁ బ్రతిన బట్టియుండెను. చేఁజి
క్కిన పగతుఱను విడిచి పుచ్చెను. ఆ తిలస్మపుస్తకము మాకు లభించు
నో లేదో, తిలస్మము ఖండింపఁబడునో, పడకుండునో కుమారి కనకా

దేవి విడుదల నొందునో లేక తిలస్మమందే చిక్కియుండి పరితపించుచుఁ బరితపించుచు మరణించునో, మఱియేమి కానున్నదో నెవ్వరెఱుంగుదురు?" అని విచారింపఁ దొడంగెను.

అంత ప్రతీకారసింహదళపాయి వానితో, "మీరు చింతింపఁ బనిలేదు. అభయసింహుఁడంత వెఱ్ఱివాఁడుకాఁడు. అతడు పన్నిన యుక్తులే మేలయ్యె, ఆ మైమూరులందఱొక్కసారిగ మీసేవకులు కాఁగలరు. నేటి వృత్తాంత మంతయు నేను బాగుగ నెఱుంగుదును. మనవారును నాపుస్తకమును దగురీతిని వెదకుచుండిరి. నాకును వారొక కార్యము నియమించి యుండిరి. అద్దియు మంచి విధంబుననే నెఱవేఱినది. ఇపుడేమి కానున్నదో చూచెదము కదా?" అని పలికెను.

ఇవ్విధంబున వారిరువురు సంభాషించుచుఁ గడుదూరము వెడలి యుండిరి. అంతవారి దృష్టులు సమీపమార్గమునుండి యరుదెంచుచున్న యొక స్త్రీ సమూహము పయిఁ బడెను. పిదప వారు తమ సంభాషణమ్ము నిలిపియుంచి యొక వృక్షము చాటుననుండి యా స్త్రీలపంక్తిఁ జూడఁ దొడంగిరి.

ఆ సమూహమునందు దాదాపు పరువది యువతీమణు లుండిరి. వారు తమతమ తేజీల కళ్లెములను జేతధరించి నెమ్మదినెమ్మదిగా నడచుచుఁ బోవుచుండిరి. ఒక యువతి చేతియందు రెండు గుఱ్ఱముల కళియములు కలవు. ఆ సమూహమునకు ముందుగ సౌందర్యరాశియగు వనిత యొకర్తుక యరుదెంచుచుండెను. ఆమె వయస్సు దాదాపు పదునాఱేండ్లుండును. ఆమె కైసేసిన దుస్తులను దొడవులను గాంచ నామె యొక రాకుమారిత యని దోఁపక మానదు. ఆ సుందరీమణి నఖశిఖ పర్యంతము స్వర్ణాలంకారముల ధరించి యుండెను. ఆమె ప్రత్యంగము సుందరముగను సుపుష్టముగను జూపట్టుచుండెను. ముఖవర్ణము

చంపకకుసుమము ననుకరించు చుండెను. ఆమె వెంట వచ్చియు చుండిన లలనామణులును మిక్కిలి విలువగల దుస్తులను ధరించి మిగుల సొంపుగఁ జూపట్టు చుండిరి.

కుమార విజయేంద్రసింహుఁడా స్త్రీ సందోహమునకు ముందుగ నరుగుచున్న కాంతారత్నము వైపున కనిమిషానల దృష్టిఁ జూడఁదొడంగెను. అట్టి విచార సమయమందునను తేజోరాశియగు నా యబలామణిని గాంచి నంతనె, "అయ్యారే! ఏమి యీసౌందర్యము! అనేక విషయంబుల నీమెను కరుణాదేవితో సరిపోల్చనగును. వహ్వా! ఏమి! అమందగమనము! అహా యొయ్యారములు! ఆలావణ్యము! ఆనాగరికత!" యని కుమార విజయేంద్రసింహుని నోట నప్రయత్నముగ వెడలి వచ్చెను. ఆమె చేతియందొక పుస్తకము గలదు. అందువలన నా యన్నులమిన్న విద్యాగంధము గలదనియుఁ దేటపడు చుండెను.

ఇపుడా యువతీసంఘము మిక్కిలి దాపించుటచే కుమార విజయేంద్రసింహుఁడు మంచివిధంబున వారిని వీక్షించుట కనువు గలిగెను. ఏస్థానము మఱుగున కుమార విజయేంద్రప్రభాకరసింహులు నిలిచి యుండిరో యాచెట్టు మిక్కిలి పెద్దదగుటచే వారు పయి నెవరి దృష్టియుఁ బడఁజాలదు. ఏసుకుమారి—కుసుమకోమలాంగి యా స్త్రీ సమాజమునకు ముందుగ నరుదెంచుచుండెనో—ఏ పికవాణిని రాకుమారితగ మనము తలంచుచుంటిమో ఆచంద్రవదన నెమ్మదినెమ్మదిగా నడచుచుఁ కుమార విజయేంద్రప్రభాకరసింహులు మఱుగుపడియున్న వృక్షసమీపమున కరుదెంచి యచట నిలిచి తన కరమునందలి పుస్తకమును విప్పి పరికింపఁ దొడంగెను. తోడనే యామె కనుదోయి నుండి కన్నీరు జాలువాఱఁ దొడంగెను.

ఆమె చేతియందలి పుస్తకపు ముఖపత్రముపయి "త్రిలస్య పుస్తక" మని బాగుగ నీటితో లిఖింపఁబడి యుండుటచే కుమార వి

యేంద్రసింహుఁడా పుస్తకమును గాంచి యది తిలస్మపుస్తకమని తెలిసికొనెను. ఆపుస్తకమును విక్రమసింహుని వైయారులు మ్రుచ్చిలించి యుండిరి. దాని నెమకుటకయి యుభయసింహుఁడు మున్నగు వారలేగి యుండిరికదా? ఆపుస్తక మీసుందరీమణి చేతనెటులఁ జిక్కుపడెను? ఈ కాంతారత్నమెవ్వరు? ఈమె పుస్తకమును బఠించి పఠించి యేల దురపిల్లుచున్నది?" అని కుమారవిజయేంద్రసింహుఁ డాశ్చర్యనిమగ్నమానసుఁడయి యోజింపఁ దొడంగెను.

ఐదవ ప్రకరణము.

ఆ స్త్రీ సమాజమునకు ముందుగఁ జేతఁ బుస్తకముఁ బూని యరుదెంచుచుండిన నా సౌందర్యరాశియగు బాలామణి యెవరు? ఆమె నివాసస్థానమెయ్యది? ఈ విషయంబులు తెలియుదనుక మేమామెను వనకన్యకయను నామముతో వ్యవహరించెదము.

వనకన్యక యటులా పుస్తకంబుఁ దెఱచి చూచి కన్నుల నీరుఁ జింపుచు వెనుకకుఁ దిరిగి చూచెను. ఆమె వెనుక నొకదీర్ఘకాయయుఁ జాచల నేత్రయునగు నొక సుందరీమణి చేతియందొక ఛాయాపటమును దీసికొని వచ్చుచుండెను. వనకన్యక యటులఁ దన దెసఁ బరికించుటఁ గని యామె ముందునకు నెడలివచ్చి వనకన్యకను గలసికొనెను.

అంత వనకన్యక తనహస్తమందలి పుస్తకము నామెకొసంగి యామె చేతియందలి ఛాయాపటమును దాను దీసికొనెను. మఱియు నా పటమువంక వీక్షించి యొక నిట్టూర్పుఁ బుచ్చెను. ఆమె కనుదమ్ములశ్రుపూరితంబులయ్యెను. మఱియుఁ గొన్ని యశ్రుబిందువులు జొట జొటజారి క్రిందఁబడెను. ఆసమయంబునఁ గుమారవిజయేంద్రసింహుని

దృష్టి యా ఛాయాపటముపయిం జిక్కుకొనెను. అతఁడా పటము వంక తదేక దృష్టిని జూడఁ దొడంగెను. అట్టి యదనున వనకన్యకయు నచటినుండి వెడలి ముందునకు సాగిపోయెను.

పిదపఁ గుమారవిజయేంద్రసింహుఁడు ప్రభాకరసింహునితో నిటుల సంభాషించెను.

“ప్రభాకరసింహా! ఆపువ్వుఁబోఁడి యెవరయినదియు నీ వూహింపఁజాలుదువా?”

“ఆమె యెవరో నేనెఱుంగఁజాలనుగాని, యామె రూపురేఖా విలాసంబులంబట్టి యామెయొక రాకుమారితయని తోఁచుచున్నది.

“ఆమె కరమందలి పుస్తకము నాకు తిలస్మమందు లభించినదే యగును. దానిని విక్రమసింహుని మైయారులు ముచ్చిలించి యుండిరి. దేనికతమున నభయసింహజగన్నాధులకు వాదప్రతివాదములు జరిగెనో దేనిని నెమకుటకయి మన మైయారులు చనియుండిరో యాపుస్తకమయ్యదియే. ఇసుమంతయు సందియములేదు.”

“అగుచో, నాపుస్తకమామె కెటుల లభించియుండును?”

“అయ్యదియే వింతగనున్నది. మఱియు దీనికిమించిన విచిత్రము వేఱొకండు కలదు. బహుశః నీవు దానిని గమనించియుండవు”

“లేదు. అదియెట్టి విచిత్రము?”

“ఆసుందరాంగి కరమందలి ఛాయాపటమును నాప్రతిబింబమే సుమా!”

“అటులనా? ఇది మిక్కిలి యాశ్చర్యకరంబగు విషయము,”

“నేనిపు డధికాశ్చర్య శంకాతంక మనస్కుఁడనైతి. ఇది యెట్టి విషయమో యెక్కింతయుఁ దలఁపునకు రాకున్నది. మనమును వారి వెనువెంటఁ జని వారెచటికేగుచుండిరో కొంత వీక్షింతము.”

“చిత్తము.”

కుమార విజయేంద్ర ప్రభాకరసింహులు లాస్త్రసమూహము చనిన వైపునకు నేగుచుండిరి. వా రట్టుల నధిక దూరము చని యుండరు; అంత వారికి వెనుకనుండి యొక కేక వినబడెను. కుమార విజయేంద్ర ప్రభాకరసింహులు వెనుకకు మరలి కాంచునంత నభయసింహుఁడు తమ వైపున కరుదెంచుచుంట వారికిఁ జూపట్టెను. మఱియు వార లా తావుననే నిలిచి యుండిరి. పిదప నభయసింహుఁడు వారిని సమీపించి విన్నవోయిన మోముతోడను గలవరపాటుతోడను వారి వైపునకు వెఱ్ఱివానివలెఁ జూడఁ దొడంగెను.

కుమార విజయేంద్రసింహుఁడు వాని స్థితిఁ బరికించి, "మిత్రమా! అటులుంటివేమి?" అని ప్రశ్నించెను.

అభయసింహుఁడు వానితో, "ఇఁక నేమి కలదు? నా జీవితాంతము దనుక నిన్నెడఁబాసి —— " యనెను. వాని కంఠము రుద్ధమయ్యెను. అతఁ డధికముగ నెద్దియుఁ బలుకఁజాలఁడయ్యె. కన్నుల నుండి యశ్రుబిందువులు జొట జొట రాలఁ దొడంగెను.

అభయసింహుని నా యర్ధోక్తవచనంబుల నాలించియు వాని యట్టిస్థితిని బరికించియుఁ గుమార విజయేంద్రసింహుఁడును విలపింపఁ దొడంగెను. అభయసింహుఁ డట్టుల విన్నవోయి యుండుటకును, బొగులుచుండుటకును గారణము కొంచెమైనను గుమార విజయేంద్రసింహుఁడు వానిని బ్రశ్నించి తెలిసికొనఁడయ్యె.

ప్రభాకరసింహుఁడు వాని యట్టిస్థితిఁ జూడ నోపక, తన కరవస్త్రముతో నా యిరువురి నేత్రముల నొత్తుచుఁ బిదప నభయ సింహునితో, "నీకిట్టి స్థితి యేలఁ గలుగుచున్నది? జీవితాంతము దనుకఁ గుమార విజయేంద్రసింహుని వీడిపోవుటకుఁ గతంబేమి? కొంచెమైనను నుడువవలదా?" అని ప్రశ్నించెను.

పిదప నభయసింహుఁడు కొంత తెలివిఁదెచ్చుకొని యిటులఁ

జెప్పఁ దొడంగెను.

"తిలస్మపుస్తకము మాచేఁ జిక్కలేదు. మఱియు నది లభించు ననెడి యాశయును లేదు. అందువలనఁ బ్రతిజ్ఞాను సరణి నా శిరము ముండనము గావించికొని నే నీ దేశమునుండి వెడలిపోవలసియే యున్నది."

అభయసింహుని పలుకులకుఁ గుమార విజయేంద్ర ప్రభాకర సింహులు మాఱెద్దియో పలుకుటకు నుద్యుక్తులయి యుండిరి అంత మోహనసింహ యోగీంద్రనాథులు కొంత దూరమునందుండి తమ వైపున కరుదెంచుచుంట వారికిఁ జూపట్టెను. యోగీంద్రనాథజ్యోతిష్కుఁడు బిగ్గఱగా నఱచుచు, "అభయసింహా! భీతిల్లకుము. నీ కాపుస్తకము లభింపకుండిన నది మన పగతుల యొద్దనుగూడ లేదు. నేను దొలుత ప్రచియించినటులనే జరిగినది. ఆ పుస్తక మిపు డెవరో మూఁడవవారిచేఁ జిక్కియుండె" ననెను.

ఇపు డభయసింహుని ప్రాణములు కొంత నిలుకడ నొందెను. అంతఁ గుమార విజయేంద్రసింహుఁ డభయసింహునితో, "బాగు! నీ వేడ్చితివి. నన్ను నేడ్పించితివి. ఆ పుస్తక మెవరిచేతియందుఁ జిక్కియుండెనో వారిని మేము గాంచి యుంటిమి. మే మీసమాచారము లింగించుట కెడమీయకయే నీవు దొలుతనుండియు విలపింపఁ దొడంగితివి" యని పలికి కుమార విజయేంద్రసింహుఁడా యువతీ సమూహ మేగినదెసఁ గాంచెను. కాని, వాని కెవ్వరును గాన్పింపకైరి.

అంత నభయసింహుఁ డతి సంభ్రమముతో, "నీ వెవరి చేయం దాపుస్తకమును దిలకించితివి? ఆ మానిసి యెచట గలఁడని" కుమార విజయేంద్రసింహుని బ్రశ్నించెను.

"వా రిచట నుండినఁగదా చూపించుట. నమ్ముము. వా రింకొకటన్నైనఁ జూపట్టఁ గలరు. ఆహా! ఆపదలపై నాపదలు సంభవించుచున్న

వి కదా!” యని కుమార విజయేంద్రసింహుఁడనెను.

మున్ముందుఁ గుమార విజయేంద్రసింహుఁడును వాని వెనుక సైనికులును బ్రభాకరసింహుఁడును నా యువతీమణులు చనిన వైపునకుఁ బోఁదొడంగిరి.

మోహనాభయసింహయోగీంద్రనాథులు కుమార విజయేంద్రసింహుఁ డెవరిని వెదకుచుండెనని కలఁత నొందసాగిరి. “ఆపుస్తకము నీ వెవరిచేతియందుఁ గాంచితివి? కనినపు డాపాత్రమును వాని యొద్ద నుండి యేల లాగుకొనవైతివి?” యున్నగు విషయములను గుమార విజయేంద్రసింహుని బ్రశ్నించి తెలిసికొనుట కభయసింహుఁ డెన్నియో మాఱులు బ్రయత్నించెను గాని, యాతఁ డటులఁ దొట్రుపాటుతో నిటు నటుఁ గాంచుటయు, నిట్టూర్పులఁ బుచ్చుటయుఁ గాంచి యభయసింహుఁ డేమియుఁ బ్రశ్నింపఁ జాలకుండెను. ఒక గంటకాలము దనుకఁ గుమార విజయేంద్రసింహుఁడు నలుదెసలఁ బరికించెను గాని, మరల నా యువతీయూథము వాని కంటఁబడదయ్యెను. పిదప నతఁడు కన్నుల నీరు నింపుచు నొక చెట్టునీడను నిలువఁబడెను.

అంత నభయసింహుఁడు విజయేంద్రసింహునితో, “మిత్రమా! వృత్తాంతమెయ్యదియో సవిస్తరముగ నెఱింగింపు” మనెను.

“ఇపు డిచ్చోట నేమియుఁ దెలుపను. మన శిబిరమును జేరిన పిదప నంతయు వివరింతు” నని, కుమార విజయేంద్రసింహుఁడు బదులు పలికెను.

పిదప వారందఱు నచటినుండి బయలుదేరి స్కంధావారమును జేరుకొనిరి. అంతఁ గుమార విజయేంద్రసింహుఁడు దన యనుచరులతో “మనము తొలుత నా నిషాలగృహము లోనికిఁ జని జగన్నాథుని స్థితిఁ గొంత యరసి వచ్చుట యావశ్యక” మని పలికి, యావైపునకు బయలుదేరెను. అభయసింహ యోగీంద్రనాథుఁడు మున్నగు వారును గుమార విజ

యేంద్రసింహుని వెన్నంటి పోఁదొడంగిరి. అవ్విధంబున వార లాని పాతగృహ సింహద్వారమును దాఁటుసరికి జగన్నాథుఁడు తన యనుచరులతోఁ ద్వారము వైపునకు వచ్చుచుండుటను గాంచిరి.

విజయేం:— అభయసింహా! అటుచూడుము! జగన్నాథుఁడు మున్నగు వా రిటులనే వచ్చుచున్నారు. అతఁ డెటుల విముక్తిఁ బడసెనో కదా!

అభయ:— ఇయ్యది మిగుల నాశ్చర్యకరంబగు విషయము.

మోహన:— ఆ పుస్తకము వారిచేఁ జిక్కియుండదు కదా? అట్లయిన నధిక యాపదయే సంభవించును.

ప్రభాక:— అవ్విషయంబున మీరు నిశ్చింతులరయి యుండుఁడు. ఆ పుస్తక మింతదనుక వారిచేఁ జిక్కియుండదు. ఇఁక ముందు దొరకునేమో నే వచింపఁ జాల. ఏలయన, నింతకుఁ బూర్వమే మే మాపుస్తక మొరుల చేతియందుఁ గాంచియుంటిమి.

అంత జగన్నాథ విఠ్ఠల రమేశ జాలిమసింహులు వానిని సమీపించిరి.

విఠ్ఠలుఁడు బిగ్గఱగా నఱచుచు, "అభయసింహా! నీ వోడితివి కదా" అనెను

అభయ:— నే నెటుల నోడితిని?

జగన్నా:— ఏందుచేఁ గాదు? శిలసన్మ పుస్తకమును మీ కొసంగకయే నేను విడుదల నొందితిని.

అభయ:— శిలసన్మ పుస్తకమును మేము సంపాదించితిమి. నీ వెటుల విడిపించుకొన్నను బుస్తకమును బడయుట చేతనే నాకు గెలుపు కలిగినది. దాన మీ రిపుడు కుమార విజయేంద్ర సింహుని కొలువును స్వీకరింపవలసి యున్నది.

జగన్నా:— మా కాపుస్తకమును జూపింపుము. మే మిపుడే కొలువు

ను స్వీకరించెదము.

అభయ:— మీ కెందులకుఁ జూపవలయును? ఎవు డా పుస్తకము మీ యొద్ద లేదో యది మా యొద్దఁ గలదనుట తేటపడుచునే యున్నది కదా?

జగన్నా:— చాలుఁజాలు! మే మిపుడు సిశ్శ్రాంతుల మైతిమి. నీ పలుకుల వల్లనే యా పుస్తక మింతదనుక మీ కును లభించియుండ లేదని తెల్లమగుచున్నది. దానిని మూఁడవవా రెవరో కొనిపోయి యుందురు. ఇంత దనుక మేము భీతిల్లుచునే యుంటిమి.

మోహన:— అటులయిన, నిపు డోడిన వారెవరు?

జగన్నా:— ఎవరును నోడ లేదు.

విజయే:— పండిత జగన్నాథుగారు! మీ రెటుల విడుదల నొందితిరో కొంత వెల్లడింప రాదా?

జగన్నా:— భగవంతుఁడు విడిపించెను. మే మెట్టిదియుండి యే కార్యమును జేయ లేదు. కర్తలుఁ డారాతి మనుజుని శిరము పయి నొక కట్టె నునిచెను. అంత నా రాతి మనుజుఁడు నన్ను విడిచి యా కట్టెను బట్టుకొనెను. నే విడుదల నొందితిని.

విజయే:— మే లేయయ్యెను. ఇపుడిరువురి ప్రతిజ్ఞలు నిలిచి యున్నవి.

జగన్నా:— రాకుమారా! మీ కొలువునందుఁ జేరుటకు నా మానసం బెంతయు నభిలాషించుచున్నది. అటు లొనరించుటకుఁ దగు హేతు వుండ వలయును గదా? ఇపుడు మా కనుజ్ఞ నొసఁగుఁడు. పనివినియెదము.

విజయే:— మంచిది. పోయిరండు.

మోగిందవ్రి:— జగన్నాథుఁడా! మా మండలి యందు మీరు చేరకుండిన నుసరియే ఇక నైన నైయాయికతనమును గట్టి పెట్టుఁడు.

అభయ:— నహో! జోస్యులుగారు! తుదకు వేదపఠనమే మిగిలినది. ఐ యూరి తనమున కేల భీతిల్లెదరు? వారి వారి యిచ్ఛచొప్పు నఁ గావించుకొనవలెను.

విఠలు:— కానిండు. చూచెదము గాక! మే మిపుడు వెడలుచున్నాము. జయ్ మాయకు జయ్.

అభయ:— జయ్ మాయకు జయ్.

పండిత జగన్నాథ విఠలులు ముక్కుగుడారలచటి నుండి వెడలి రి. కుమార విజయేంద్రసింహుఁడు మొదలగు వారలును నాటిలసము లోనికిఁ బోవక యచటినుండి మగిడి తమ గుడారముల యొద్దకుఁ బోయి చేరిరి.

రాత్రి కాలంబునఁ గుమార విజయేంద్రసింహుని గుడారునందై యారు లండఱును ప్రభాకరసింహ దళవాయియుఁ గూడుకొనిరి. లోని కితరు లెవరును రాకుండ గానలివాండ్రను దిట్టపఱచి యభయసింహుఁ డు కుమార విజయేంద్రసింహునితో.—

"మిత్రమా! నీ వెవరి చేతియందు దిలసమపుస్తకమును గంటి వో యది యిపు డెఱిఁగింపుము. నీ వాపుస్తకమును గాంచినపుడు దాని ని వాని యొద్దనుండి తీసికొనుట కేలఁ బ్రయత్నింప నైతివి?"

"ఆమె యెవతెయో నే నెఱుంగను. కాని, రూప సంపదలయం దామె కుమారి కరుణాదేవిని మించకుండినను నే విధంబునను నామెకుఁ దీసిపోదని మాత్రము చెప్ప నొప్పు. నా కార్యమహాసముద్రమున కామె సౌందర్యగరిమ చెలియలికట్టైనది. దానం జేసి యామె చేతియం దలి పుస్తకమును దీసికొను కోరిక యంతరించెను.

"(ఆశ్చర్యముతో) కుమారి కరుణాదేవి తోడను నా పుస్తకము తోడను సంబంధ మేమి కలదు? నా కేమియు బోధపడుటలేదు. బా గుగఁ దేటపడ నెఱింగింపుము?"

"నే నేమి వివరింపఁ గలను! నా కొక యాశ్చర్యకరంబగు స్థితి యొదవి యున్నదని" పలికి కుమార విజయేంద్రసింహుఁడు నిట్టూర్పుఁ బుచ్చి యూరకుండెను.

అంత నభయసింహుఁడు వానితో, "నీ స్థితి మఱియొక విధముగఁ బొడకట్టుచున్నది నా కేమియుఁ దలంపునకుఁ జిక్కుట లేదని" పలికి, ప్రభాకరసింహుని దెసఁ గాంచి వానితో, "నీ వాసంగతులన్నియు వివరించి తెలుపుము. ఇతఁడు పలుమాఱులు నిట్టూర్పులఁ బుచ్చుటచే మఱియొండు విధంబునఁ దెలుపఁగలఁడు. వీని కడు గడుగునకు వలపు పుట్టుచుండును. ఇపు డింకను నొక విపత్తునుండి తెఱపి నొందలేదు. మఱియొకటి క్రియము జేయుటకు సంసిద్ధుఁడయి యున్నాఁడు." అనెను.

ప్రభాకర సింహుఁ డావృత్తాంతమంతను సవిస్తరముగఁ జెప్పి విరమించెను. అంత నభయసింహుఁడు గగ్గోలు పడుచు "ఆమె యెవరు? కుమార విజయేంద్రసింహుని దొలుత నెచటఁ గాంచి యున్నది. ఎప్పుడు వీనిని మోహించినది. వీని ఛాయాపట మెటులామెకు లభించినదని "తలపోయఁ దొడంగెను.

పండిత యోగీంద్రనాథ జ్యోతిష్కుఁడు తన శాస్త్ర సాహాయ్యమున యోజించి చూచెను. కాని, వాని కావిషయమున నెద్దియు మంచి విధంబున గోచరింపదయ్యెను. ఆమె యొక రాకొమరిత యని మాత్ర మతఁడు తెలిసి కొనెను. అర్ధరాత్రము వఱకు నందఱును గూర్చుండి యుండిరి. కాని, వారి కే యోజనయు స్థిరపడదయ్యెను. తుదకే విధంబుచేతనైన నా యువతులను వెదకి జాడ నెఱుంగుటకుఁ గృతనిశ్చయులయిరి.

పిదప వారందఱు నచటనుండి లేచి తమ తమ గుడారములకుఁ జని విశ్రమించిరి. ఆ వనకన్యక యందలి వ్యామోహము విజయేంద్రసింహు నా రాత్రియంతయు నిద్దుర పోనీయలేదు. ఒక మాఱామె

సాధుత్వ సౌందర్యములను దలంచు. ఒక తఱి నాపె మందయానమును జ్ఞప్తిఁ గొనును. మఱియొకసారి యామె నయనంబుల నుండి దొరఁగిన నశ్రుబిందువులఁ దలంచి వ్యథితుఁడగు. మఱియు నతఁ డిటునటుఁ దన ప్రక్కను మార్చుకొనుచుఁ బెద్దపెద్ద నిట్టూర్పులను విడచుచు నా రేయి యంతయుఁ గడపెను. క్రమముగఁ దెల్లవాఱి యొక గంట కాలము గడచెను. కాని, కుమార విజయేంద్రసింహుఁడు దన శయ్యనుండి లేవఁ జాలకుండెను.

అభయసింహుఁ డాగుడారములోని కరుదెంచి కాంచునంతఁ గుమారవిజయేంద్ర సింహుఁ డొక శాలుతో ముఖమును గప్పుకొని పరుండి యుండెను. తలఁగడ వైపు, శయ్యయంతయుఁ గన్నీటఁ దోగి యుండెను. వాని యట్టి స్థితిఁ బరికించి యభయసింహుఁడు తనలోఁ దానిటులఁ దలంచెను."

"ఇపుడు వీనికి వనకన్యక యందలి వ్యామోహము పూర్ణ రూపంబునఁ దలకెక్కి యున్నది. మన మిపుడేమి బోధించినను బ్రయోజనము గలుగదు."

పిదప నభయసింహుఁడు "మిత్రమా! నిదురించు చుంటివా?" యని వానిని బలుకరించెను.

అంత విజయేంద్రసింహుఁడు తన మొగముపయిఁ గప్పుకొని యున్న శాలువను దొలఁగించి, "లేదు. మెలఁకువగనె యుంటి" ననెను.

"అగుచో, నీ వింత దనుక శయ్యనుండి యేల లేవనైతివి? నీ వనుదినము సత్వరమ స్నాన సంధ్యాది కృత్యంబులఁ దీర్చుకొనుచుందువు కదా? నే డిది యేమి?" యని యభయసింహుఁడు వానిని బ్రశ్నించెను.

"ఏమియుఁ లేదని" పలికి, కుమార విజయేంద్రసింహుఁడు లేచి కూర్చుండెను. మఱియు నచటినుండి వెడలి సత్వరముగ నిత్యకృత్యములను నిర్వర్తించుకొని యారగించెను. అభయసింహుఁడు మున్నగు

వారలందఱుఁ దొలుతనే యన్ని కార్యముల నుండియు నిశ్చింతితులగుట వారును గొంత భుజించిరి.

పిదప నైయారులందఱు నా స్త్రీల జాడ నరయుటకయి పోవ సంసిద్ధులయిరి. అంతఁ గుమార విజయేంద్రసింహుఁడు వారితో, "నేనును మీ వెంట నేతెంచెద" ననెను.

"నీ వరుదెంచి యేమి చేసెదవు? మేమేగి యా యువతీమణుల జాడ నరసి వచ్చెదము. నీవు మా వెంట నరుదెంచుట వలన మా కార్యముల యందుఁ గొంత బాధకము గలుగఁ గలదని" వాని కందఱును బోధించిరి.

"నా రాక వలన మీ కెట్టి బాధయుఁ గలుగదు. నేను బ్రభాకర సింహుని వెంట నిడికొని పోయెదను. మీరు మీ యిష్టము గలిగిన తావునకుఁ బోదగును. నేను వాని వెంటఁ గొంత దూరము వాహ్యాళి కేగి వచ్చెద" నని, కుమార విజయేంద్రసింహుఁ డనెను.

అంత నభయసింహుఁడు వానితో, "మిత్రమా! అటుల వలదు. విక్రమసింహుని మైయారులు మిమ్ము వంచింపఁదలంతు" రనెను. కాని, కుమార విజయేంద్రసింహుఁడు వాని పలుకొక్కటియుఁ జెవిఁబెట్టఁ డయ్యెను. తుదకు వారలు చేయునదిలేక కుమార విజయేంద్ర ప్రభాకరసింహులతో నొక యడవి మార్గమును బట్టి యేగిరి.

అవ్విధంబున వార లొకదట్టంబగు విపినమందుఁ బ్రవేశించి, కుమార విజయేంద్ర ప్రభాకరసింహుల నొక చోటఁ గూర్చుండఁ జేసి, మైయారు లందఱుఁ దమ కార్యమునకై బయలుదేరిరి.

పిదపఁ గుమార విజయేంద్రసింహుఁడు ప్రభాకరసింహునితో సంభాషింపఁ దొడంగెను అతఁ డెంతవఱకుఁ బ్రసంగించినను వనకన్యకను గూర్చి ముచ్చటించుటయే కాని రెండవపలుకు వాని నోట వెడల దయ్యెను.

ఆఱవ ప్రకరణము.

కుమార విజయేంద్రసింహుఁ డిటులఁ బ్రభాకర సింహునితో సంభాషించుచుండ సౌందర్యవతియగు నొక మాలాకారిణి కొన్ని వన్య పుష్ప గుచ్ఛంబులను జేతఁ బూని వారిరువురుఁ గూర్చుండియున్న దెస కరుదెంచుచుండెను. మఱియు నా త్రోవన నొకరు కూర్చుండియుండుటయు నెఱుంగని దానింబోలి, కుమార విజయేంద్ర ప్రభాకరసింహుల యెదుటనుండి పోవుచు "అయ్యో! నేఁడు పుష్పములు మాలకట్టుటయందుఁ దడవయ్యెను. రాకుమారి కోపించక మానదు. నే నేమి సేయుదును? నేఁడు నా కెట్టి దుర్దశ గలుగనైయుండెనో కదా!" యని మనసులోఁ దాన నుకొనుచుఁ బోవుచుండెను.

కుమార విజయేంద్ర ప్రభాకరసింహు లాపలుకుల నాలించిరి. కుమార విజయేంద్రసింహుఁడు ప్రభాకరసింహునితో, "ఆ పొలఁతి వనకన్యక మాలాకారిణిగఁ దోఁచుచున్నది. దానిని మన సమీపమునకుఁ బిలిచి ప్రశ్నింపు" మనెను.

ప్రభాకర సింహుఁ డామాలాకారిణి కేకలిడి పిలిచెను. అంత నది త్రుళ్ళిపడి వెనుకకుఁ దిరిగిచూచెను ప్రభాకరసింహుఁడు మరలఁ జేసన్నఁ జేసి తమ సమీపమునకు రాఁ బిలిచెను ఆ మాలాకారిణియు బెదురు చూపుల వారి వంక వీక్షించుచు, వారి సమీపమున కరుదెంచెను.

అంతఁ బ్రభాకరసింహుఁడు దానితో, "నీ వెవతెవు? ఈ పుష్ప గుచ్ఛంబుల నెవరి కొఱకుఁ దీసికొని పోవుచుంటి" వని ప్రశ్నించెను,

ఆ మాలాకారిణి వణఁకుచుఁ దన చేతి యందలి పుష్పగుచ్ఛంబుల వారి మ్రోలనిడి, "అయ్యలారా! నే నొక మాలాకారిణిని. నే నెవరయి నదియు నీ పూలగుత్తు లెవరి కొఱకుఁ గొని పోవుచున్నదియుఁ జెప్పఁ జాలను. మీరు నన్ను బోనిండు. నేను మిక్కిలి బీదదానను. నన్ను

బాధించుట వలన మీ కెట్టి లాభమును గలుగదు. చేతులు జోడించి వేఁడికొనుచున్నాను. నన్ను హింసింపకుఁడని" పలుకుచు, విలపింపఁ దొడంగెను. ఆ పుష్ప గుచ్ఛములనుండి సుగంధము బాగుగ వెడలుచుండెను.

అంత నకాబుపోషును ధరించిన యాశ్వికుఁ డొకఁడు నారిని సమీపించి కుమార విజయేంద్రసింహ ప్రభాకరసింహుల దెసఁ గాంచి "మీ టక్కరి పలుకులకుఁ జిక్కి మోసపోకుఁడు. ఇతఁ డొక ఖైయ్యారుఁడు గాని, నిక్కమగు మాలాకారిణి కాదు. కొంత సేపటి కాపుష్ప సౌరభము, మీ మెదడు నందుఁ బ్రవేశించి మిమ్ముల మూర్ఛాగతులనుగ నొనరించు" నన్నను.

ఆ యాశ్వికుఁ డిటులఁ జెప్పుటకు నారంభించిన తోడనే యా మాలాకారిణి పారి పోవుట కుద్యమించెను. ప్రభాకరసింహుఁడు దాని మనోగతభావమును గుర్తించి తత్క్షణము దాని చేయిఁ బట్టుకొని నిలిపి యుంచెను. ఆ యాశ్వికుఁడును దోడనే యచటినుండి వెడలి యదృశ్యుఁడయ్యెను.

పిదపఁ గుమార విజయేంద్రసింహుఁడు ప్రభాకర సింహునితో "ఆ యాశ్వికుఁ డెవ్వఁడో తెలియఁజాలము. మఱియు మనపయి వాని కిట్టి యకారణ దయ గలుగుటకు గతంబెయ్యదియో తెలియదనెను."

"ఆ విషయ మెఱుంగుట కష్టసాధ్యము. అతఁడు స్వయముగఁ దన్ను మెఱుఁగు పఱచుకొనియే తిరుగుచున్నాఁడు. ఎయ్యది యెటు లుండినను మన మిచటఁ దడయరాదు. చూచుఁడు? ఆ యాశ్వికుఁ డరుదెంచనిచో మన మీపాటికి వీని చేఁజిక్కి యుందుముగదా యని, ప్రభాకరసింహుఁ డనెను.

"నీ పలుకులు వాస్తవములు. ఇఁక నడువుము. నీవు వీనిని వెంటఁగొని రమ్ము. "మనము శిబిరమునకుఁ జనిన పిదప వీని వృత్తాంత

మరయుఁ దగు" నని పలికి, కుమార విజయేంద్రసింహుఁ డచటి నుండి లేచి నడువసాగెను.

ప్రభాకర సింహుఁడును నా మాలాకారిణిని వెంటఁగొని వాని వెనువెంటఁ బోదొడంగెను. కుమార విజయేంద్రసింహుఁడు తన గుడారమును జేరి యొక యాసనముపయి నాసీనుఁడయి ప్రభాకర సింహునితో, "వాని పేరునడుగు మనెను" "బాగు! అతఁడు తన నిజ నామ మెటుల నెఱిఁగించును? చూడుఁడు. నే నిపుడే తెలిసికొనియెద నని" పలికి, యొక భటునిఁ బిలిచి వేడి నీటిని గొని రా వాని కాజ్ఞాపించెను మఱియు నా నీటితో నా మాలాకారిణి మొగమును బాగుగఁ దోమించెను

కొన్ని నిమిషములలో నా మాలాకారిణి రూపము మాఱిపోవుటచే నతఁడు పండిత జగన్నాథుఁడని యందఱకు స్పష్టముగఁ దెలియ నయ్యెను.

అంతఁ గుమార విజయేంద్రసింహుఁడు జగన్నాథునితో, "మే మిపుడు మీ యెడల నెటులఁ బ్రవర్తింప వలసి యుండు"నని ప్రశ్నించెను. "మీ యిష్టము చొప్పున గావింపుఁ" డని జగన్నాథుఁడు బదులు పలికెను.

పిదపఁ గుమార విజయేంద్రసింహుఁడు ప్రభాకర సింహుని దెసఁ గాంచి "వీనిని నీ కావలియం దుంచుకొనుము. అభయసింహుఁ డరుదెంచి కొనవలసిన కార్యములను జక్కఁబఱచు" నని పలికెను

అటుపిమ్మటఁ బ్రభాకరసింహుఁడు జగన్నాథుని వెంటఁగొని తన గుడారము లోనికిఁ బోయి చేరెను. రాత్రి కొంత కాలము గడచిన పిదప నభయ మోహన యోగీంద్రనాథు లరుదెంచి స్కంధావారమును జేరుకొని కుమార విజయేంద్రసింహుని గుడారములోని కేగిరి.

వారిని గాంచినంతనే "జాడ తెలిసెనా?" యని కుమార విజ
యేంద్రసింహుఁ డభయసింహుని బ్రశ్నించెను

"జాడ యెద్దియుఁ దెలియలేదు. దినమంతయు శ్రమనొందితిమి
కాని, యేకార్యమును గొనసాగ లేదు"

"అగుచో, నిపుడేమి సేయవలయు" నని పలికి కుమార విజ
యేంద్రసింహుఁ డొక నిట్టూర్పు విడిచెను

"రేపో మాపో వారి జాడ తెలియఁగలదు"

"మే మీ యడవియందొక సైనికుని బంధించి తెచ్చితిమి"

"ఎవరిని? అతఁ డిపుడెచటఁగలఁడు?"

"అతఁడిపుడు ప్రభాకరుని వశమందున్నాఁడు. వానిని బిలువనం
పి యతఁడెవరో వీక్షింపుము"

అంత మోహనసింహుఁడు వెడలి జగన్నాథుని సహితముగఁ
బ్రభాకరసింహు నచటికిఁ బిలుచుకొని వచ్చెను. అభయసింహుఁడు
జగన్నాథుని గాంచి నంతనె యమితానందభరితుఁడై వానితో నివ్వి
ధంబున సంభాషించెను.

"పండితులు గారు! ఇపుడు మీవాంఛితం బెయ్యది?"

"తొలుత నేకోరిక గలదో యిపుడును నదియే"

"ఇప్పుడయినను విక్రమసింహుని కొలువును బరిత్యజింపరాదా?"

"విక్రమసింహుని కొలువు నేల విడువవలయును?"

"అటుకానిచో, మీరు కారాగృహబద్ధులయ్యెదరు"

"మీ యిష్టము"

"మీ యనుచరులరుదెంచి యేవిధముచేతనయిన మిమ్ము వి
డిపించుకొని పోవుదు రని మాత్రము తలంపకుఁడు. ఆ చెఱసాల సా
మాన్యమయినది కాదు."

"ఆ చెఱసాలసంగతి నే నెఱుంగనిదికాదు. నన్నచటనే బంధిం

పుఁడు"

అంత మోహనసింహుఁడు వానితో "వహ్వా! ఏమి! ఈతని ధైర్య" మనెను.

పిదప నభయసింహుఁడు ప్రభాకరసింహుని దెసఁ గాంచి, "నీవు వీనిపయి కఠినంబగు పహరా నియమించి యుంచుము. ఇప్పుడు రాత్రి యధికముఁగ గడచి పోయినది. రేపటి దినమున వీనికిఁ దగు దండన విధింపనగు" ననెను.

ప్రభాకరసింహుఁడు తన విశ్వాసపాత్రులగు భటులను బిలువనంపి జగన్నాథుని వారి స్వాధీనము చేసెను.

అంతనొక చోబుదారుఁ డరుదెంచి యభయసింహుని కొక జాబు నొసంగి, "అయ్యా! నకాబుపోషును ధరించిన సవ్వారుఁడొకఁడు వెలుపల నిలిచియున్నాఁడు. అతఁ డీలేఖను మన రాకుమారునికొసంగుఁ డనుచున్నాఁడు" అని విన్నవించు కొనియెను.

పిదప నభయసింహుఁ డాలేఖపయి వ్రాసియుండిన విలాసమును జదువుకొనెను. దానిపయి నిట్లధంబున వ్రాయఁబడి యుండెను.

"శ్రీ కుమార విజయేంద్రసింహుల చరణ సన్నిధికి"

అభయసింహుఁ డాలేఖను గుమార విజయేంద్రసింహున కొసంగెను.

కుమార విజయేంద్రసింహుఁ డద్దానిని విప్పి చదువుకొనెను.

దాని యందిట్లుల వ్రాయఁబడి యుండెను.

రాకుమారా! నీ యందాసక్తనయి మాతాపితరులను శుద్ధాంతమందిరములను సుఖారామంబులనుద్యజించి భవదీయ ప్రేమపయోనాపమును గ్రోలఁ దత్తరపడుచుంటిని గాని, ప్రయోజన మేమిఁకలదు? ఎవరిని నా సర్వస్వముగఁ దలంచుచుంటినో, యెవరి దర్శనమాత్రమున నా జీవితము ధన్యతమము కాఁగలదని దలంచుచుంటినో, యెవరి పదకమల సేవయే నా

జీవనసారముగఁ దలంచుచుంటినో, యట్టి నీవు నా యెడల విముఖుఁడవయి యుంటివి. అకటా! నే నేమి సేయుదు? నాకు శరణ్య మెయ్యది? నే నెంత దనుక నిబ్భంగి పరితపించుదాన!

ఇట్లు,

భవదీయ కృపాకాంక్షిణి.

ఒక వియోగిని.

కుమార విజయేంద్రసింహుఁడు కన్నుల నీరు నింపుచు రుద్ధకంఠంబుతో, "ఈ జాబును గొని తెచ్చిన వాని నిటకుఁ బుత్తెంపు మని" యొక చోబుదారున కాజ్ఞాపించెను.

అంత నా చోబుదారుఁ డచటినుండి వెడలి వెంటనే మగిడివచ్చి "ప్రభూ! ఆ సవ్వారుఁ డెచటికేగెనో తెలియదు. అతఁ డిపు డచట లేఁడని" మనవి జేసికొనియెను.

ఈ సమాచారము నాలించినంతనె కుమార విజయేంద్రసింహుని కెంత దుఃఖము జనించెనో యతఁడే యెఱుంగును. పిదపఁ గుమార విజయేంద్రసింహుఁ డాకమ్మను సభయసింహున కొసంగెను. అతఁ డా జాబును జదువుకొని వానితో, "మిత్రమా! ఎవరి జాడ నరయుటకయి మేము పగలంతయు శ్రమనొందితిమో, యామెయే యీ లేఖను బనిచిన టులఁ దెల్లమగుచున్నది. మఱియు నామెయు నీ మోహాబ్ధియందు మునిఁగి యుండుట దీన స్పష్టమగుచున్నది. నీ వావిషయమ్మున వెతనొందఁ బనిలేదని" పలికెను.

మిత్రమా! ఈ లేఖ యాజ్యము వోసిన యగ్ని చందంబున నా హృదయ సంతాపమును నినుమడింపఁ జేయుచున్నది. మఱియు నామె యందలి జప్తియు వృద్ధి నొందుచున్నది. నా శరీరతాప ముపశమించు తెర వెయ్యది—?" కాసింహ. మీరిపుడేగి విశ్రమింపుఁడు. రేపటి దినమున నేమి తోడరునో కాంచెదము గదా?" యని కుమార విజయేం

ద్రసింహులకు నడిచెను.

ఏడవ ప్రకరణము.

ఘన కార్యాసక్తులకు రేయింబవళ్ళు కడుంగడు దీర్ఘంబులుగఁ దోఁచుట నైజంబుకదా! నాఁటిరేయి కుమార విజయేంద్రసింహున కధిక దైర్ఘ్యముగఁ దోఁచెను. మాటి మాటి కాజాబును విప్పి చదువుచునే యుండెను. తెల్లవాఱినంతనే లేచి స్నానపూజాది నిత్యకృత్యంబుల నిర్వర్తించుకొని వనకన్యక జాడ నరయఁ బోవుటకయి యభయసింహుని బిలువ నంపెను. అతఁ డరుదెంచి నేఁడును గుమార విజయేంద్రసింహునకుఁ దమ వెంట రావలదని పెక్కుభంగుల బోధించెను గాని, యతఁడు వాని పలుకొక్కటియుఁ జెవిఁ బెట్టఁడయ్యెను. అభయసింహుఁడు నిరుపాయుఁడయి తిలస్మమందుఁ దనకు లభించిన గులాబీపువ్వును నీటియం దరుగఁదీసి త్రావుండని, కుమార విజయేంద్రప్రభాకరసింహుల కొసంగె. మఱియు వారితో, "ఇపుడు మీ యిష్టము గలిగిన తావునకుఁ బోయి సంచరింపుఁడు. మిమ్మెవ్వరయిన బలాత్కారముగఁ బట్టికొని పోయిన నుడువఁజాలను గాని, మూర్ఛితులనుగ నొనరించి మాత్రము గొనిపోఁజాల" రని పలికెను.

తదనంతర మాయైయారులు మువ్వురును గుమార విజయేంద్రప్రభాకరసింహులు నొక యరణ్యమార్గము ననుసరించి పోఁ దొడంగిరి. కొంత దవ్వేగిన పిదప నా యైయారులు విజయేంద్రప్రభాకరసింహుల నచట విడిచి వేఱు వేఱు మార్గంబుల వెడలిపోయిరి.

పిదపఁ గుమార విజయేంద్రసింహుఁడు ప్రభాకరసింహునితో నా విపినమందు సంచరింపుచుఁ గొంత దవ్వరిగిన పిదప సమీపమార్గ

మునుండి నకాబుపోషులను ధరించినయాశ్వికులిరువురు దెంచుచుండుటను గాంచెను. ఎపుడా రౌతులు కుమార విజయేంద్ర ప్రభాకరసింహుల సమీపమునకు వచ్చి చేరిరో, యపుడాక యాశ్వికుఁడు గుఱ్ఱముపైనుండి క్రిందికి దిగి భూమిపై నద్దియో యునిచి మరలఁ దన గుఱ్ఱముపై నెక్కి కొంత దూరమునకుఁ దొలఁగి యచట నిలువఁబడెను.

కుమార విజయేంద్రసింహుఁ డదిగాంచి యానైపునకు వెడలివచ్చెను. అతఁ డాయాశ్వికులను సమీపించినతనే, "రాకుమారా! ఆ లేఖయుఁ బుస్తకమును దీసికొను" మని పలికి యా రౌతులు మఱికొంత దూరము వెనుకకునొదిగి నిలఁబడియుండిరి.

కుమార విజయేంద్రసింహుఁ డా స్థానమును సమీపించి, కాంచునంత నది తిలస్మపుస్తకమయి యుండెను. అంత నతఁ డాపుస్తకమును బరమానందముతోఁ గైకొని ప్రభాకరసింహునిదెసఁ గాంచి, "ఈ పుస్తకము నిచట నునిచి యా రౌతు లిరువురు దొలఁగి పోవుటకుఁ గతంబెయ్యదియో తెలియఁ జాలకుంటిని. మఱియు నన్నీపుస్తకమును దీసికొనుటకుఁ దెలిపిన వారి కంఠస్వరములవలన నా యాశ్వికులు స్త్రీలుగాఁ దోఁచుచున్నారు——" కానిమ్ము. ఈ జాబునందేమి వ్రాయఁబడి యుండెనో చదివిచూచెద" నని పలికి యతఁ డాలేఖను విప్పి యిట్టులఁ జదువఁ దొడంగెను.

"నా మనస్సు మీ యందుఁ బూర్ణముగా లగ్నమయి యున్నది. మీ రెవ్వరిని బ్రాణముల కంటె మిన్నగఁ దలంచు చుంటిరో, పాప మా నిస్సహాయ తిలస్మమందుఁ జిక్కుకొని యున్నది. ఆమె కెట్టి కష్టము సంభవించినను మీ మనస్సు మిగుల దుఃఖించును. మఱియు మీ దుఃఖమువలన నాకుఁ బరితాపమును, మీ సంతోషమువలన నాకానందమును గలుగును. దానంజేసి యిపు డీతిలస్మపుస్తకమును మీ చెంతకుఁ జేర్చితిని. మీరిపు డతిముదంబున దిలస్మమును ఖండించి కు

మారి కరుణాదేవిని విడిపింపుఁడు. మీరు నన్ను మఱువకుండుటకు నిరంతరము మీ రీప్రపంచమందలి సకల ప్రాణులకంటె నెవ్వరి నధికముగఁ దలంతురో యట్టి వారిపయి నాన పెట్టుచుంటిని. ఈ లేఖకుఁ బ్రత్యుత్తరము వ్రాసి యెచటినుండి యీ కమ్మను మీరు తీసికొనిరో యదరో యా తావుననే యుంచవలెను.

ఇట్లు,

ఒక వియోగిని.

కుమార విజయేంద్రసింహుఁడటు లాలేఖను జదువుకొని దానికిఁ బ్రత్యుత్తరం బిటుల వ్రాసి ముగించెను.

"తిలస్మపుస్తకమును జేతఁ గొనియున్న నిన్నెపుడు పట్టెదనో యా గడియనుండియు నిన్నుఁ గలిసికొనుటకు నా ప్రాణము తల్లడిల్లుచున్నది. ఎపుడు నా నేత్రద్వయం బను ప్రియురాండ్రు గాంచి చల్లపడునో యానాఁడు నే నధిక భాగ్యశాలినని తలంతును.

ఇట్లు,

నిరంతరము నీ ప్రేమనభిలషించు,

"విజయేంద్రసింహుఁడు"

ఇట్టి విధంబున బ్రత్యుత్తరమును వ్రాసి కుమార విజయేంద్రసింహుఁడాకమ్మను మరల నా తావుననే యునిచెను. ఆ యశ్వారోహకులిరువురుఁ గడుదూరంబున నిలిచి యుండిరి. కుమార విజయేంద్రసింహుఁడు కొంత సేపటివఱకు నచట నిలిచి వారి రాకకయి ప్రతీక్షించుచుండెను. కాని, వారు సమీపమునకు రాకుండుటచే యచటనే నిలిచి యుండిరి.

పిదపఁ గుమార విజయేంద్రసింహుఁడచటనుండి కొంత దూరమునకుఁ దొలఁగిపోయెను అంత నొక యాశ్వికుఁడరుదెంచి యా ప్రత్యుత్తరమును దీసికొనెను. మఱియు నా యశ్వికులిరువురు నచటినుండి

వెడలి యదృశ్యులయిరి. తదనంతరము కుమార విజయేంద్రసింహుఁడు ప్రభాకరసింహుని వెంటఁగొని తన శిబిరమునకుఁ బోయిచేరెను.

కొంతసేపు గడచిన పిదప నభయసింహుఁడు మున్నగు సైయారులును మగిడి వచ్చి కుమార విజయేంద్రసింహుని గుడారమందుఁ బ్రవేశించిరి. పిదప నభయసింహుఁడు విజయేంద్రసింహునితో:—

"మిత్రమా! నేఁడును మాకెట్టి జాడయుఁ దెలియదయ్యెను. కాని, కొందఱు నకాబుపోషులను ధరించిన యాశ్వికులు మాత్రమిటు నటు సంచరించుచుఁ జూపట్టిరి. నేఁడు వారిజాడఁ గనిపెట్టుటకయి పలు విధంబులఁ బ్రయత్నించితిమి కాని, వార లతిమెలఁకువతో సంచరించుట వలన మా ప్రయత్నములన్నియు విఫలంబులయ్యెను. రేపటి దినమున వారి జాడ తప్పకఁ దెలియఁగలదు."

"మీ వలన నొక కార్యమును గొనసాగుటలేదు. నేఁడు నేనెట్టి యైయారితనము గావించి కోల్పోయిన పుస్తకమును మరల సంపాదింపఁ గలిగితినో చూడుఁ" డని, పలికి యా తిలస్మపుస్తకము నభయసింహుని ముందిడెను.

"మీ యైయారితనము మేమెఱుఁగనిది కాదు. కాని, మీకీపుస్తకమెట్టుల చేఁజిక్కెనో వచియింపుఁడు. ఇది మిక్కిలి యాశ్చర్యకరంబగు విషయము!"

కుమార విజయేంద్రసింహుఁ డావిధంబంతయుఁ దేటపడ నెఱింగించి వానికా లేఖను జూపించెను. మఱియుఁ దాను వ్రాసిన ప్రత్యుత్తరమునుఁ గూడఁ జెప్పి వినిపించెను.

అంత యోగీంద్రనాథ జ్యోతిష్కుఁడు వానితో, "ఎయ్యది యెటులుండినను నామె యొక గొప్ప యింటి పడుచనుట నిర్వివాదాంశము. మఱియు నేవిధంబునను కుమార విజయేంద్రసింహునకు దుఃఖముఁ గలిగించుట కామె యెన్నఁడు నిచ్ఛగింపదు. ఆమె లేఖను జదువ నుండఁగ

నే కుమార విజయేంద్రసింహుని యావద్వృత్తాంత మామె యెఱిఁగి యుండినటుల విశదమగుచున్నది. ఆమె యెవరయినదియు మన మించు కేనియు నెఱుంగఁ జాలకుంటిమి" అనెను.

"ఇందులకయి యభయసింహునకు లజ్జ కలుగ వలసియున్నది. తానంత గొప్ప వైయారుఁడయి యుండియుఁ గాలఁదిపాటి స్త్రీల జాడ తెలియఁజాలకుండె" నని కుమార విజయేంద్రసింహుఁడు పలికెను.

అంత నభయసింహుఁడు వానితో, "మిత్రమా! నీవు సంతసించునటుల వాని జాడ తెలిసికొనఁజాలుదును. ఇపుడు తిలస్మపుస్తకము దొరకెఁగదా? తొలుత తిలస్మ కార్యములనుండి మన మేల తీరికఁబడ యరాదు?" అనెను.

"అంత దనుక నా స్త్రీ లిచటనే కూర్చుండి యుందురా?"

"అగునో, కుమారి కరుణాదేవిని తిలస్మము నుండి విడిపించు కోరిక నీ మానసము నుండి తొలఁగి యుండవలెను"

'అటు లెన్నటికిఁ దలంపవలదు. కరుణాదేవి యందలి వ్యామోహము నా సర్వాంగములయందు వ్యాపించి యున్నది. కాని, వనకన్యకను నా యందుఁగల మక్కువ యెంత నిక్కువమయినదో దానిని నీవును దలంపవలదా? నా యందలి కూర్మి నొంపునఁ గుమారి కరుణాదేవిని నాకంటె నధికముగఁ దలఁచుచుంటివి."

'నీ వామె యందలి ప్రేమను మఱచితివని నే బలుకుటలేదు. కాని, తిలస్మ ఖండనమును జ్ఞప్తి గలుగ వలయును"

"అటులయిన, నీ రెండు కార్యములు నొక్కమాఱుగ నెరవేర్చువిధమును నీవే యోజింపవలయును."

"అటులనే జరుగఁగలదు. పగటి వేళ తిలస్మఖండనమును రాత్రికాలంబున నా యువతీమణుల జాడ నరయుటయు జరుగవలయును"

నేఁటి రాత్రియు వనకేళి వినంబుననే గడచిపోయెను. తెల్ల

వ్రాసిన పిదప నిత్య కృత్యములనుండి తీరిక నొంది కుమార విజయేంద్రా భయ మోహనసింహులు తిలస్మమందుఁ బ్రవేశించిరి. మఱియు నా తిలస్మ పుస్తకమందు లిఖింపఁబడి యున్న రీతిని వారు కార్యావలంబన మొనరింపసాగిరి.

ఆ తిలస్మ పుస్తక మందిటుల వ్రాయఁబడి యుండెను.

“తిలస్మమును ఖండించు వారి కర్తవ్యాంశ మెద్దియన, జాము ప్రొద్దుండగనే తిలస్మమునుండి వెడలి పోవలయును. అటుపిమ్మటఁ దిలస్మమును ఖండించు నేకార్యమును జేయరాదు.”

ఎనిమిదవ ప్రకరణము

వారటుల తిలస్మముందుఁ బ్రవేశించి యే చావడి యందలి తిన్నెపయి రాతిమనుజుఁడు పరుండి యుండెనో యచ్చోటునకుఁ దొలుతఁ బోయిచేరిరి. మఱియు నా తావు నుండియే తిలస్మ ఖండనమును బ్రారంభించిరి.

రాతి మనుజుఁడు పరుండియున్న తిన్నెకుఁ దూర్పువైపున నైదు మూరలు దూరము వెనుకకుఁ దొలఁగి కుమార విజయేంద్రసింహుఁ డచట స్వయముగఁ ద్రవ్వనారంభించెను. ఒక గజము లోఁతు ద్రవ్వినపిదపఁ బైకెత్తుట కనువగునటుల నినుప కడియము లమర్పఁబడియుండిన నొక రాతి పలక వారికిఁ గాన్పించెను. కుమార విజయేంద్రసింహుఁ డా కడియములందుఁ జేతులఁ జొనిపి యా రాతి పలకను వెడలింప నంధాక యాంతర్భవనము వారికిఁ బొడకట్టెను. మఱియు దానిలోనికి దిగి పోవుటకు మిగుల దృఢంబగు మెట్లు కట్టఁబడి యుండెను.

అంత నభయసింహుఁ డొక కరదీపికను వెలిగింపఁ దత్సహాయ

మున నందఱు లోనికి దిగి యచట నొక విశాలమగు గది యందుఁ బ్రవేశించిరి. ఆ గది మిక్కిలి పరిశుభ్రముగ నుండెను. దాని మధ్య భాగమున నొక చంద్రకాంత శిలావిగ్రహము కుడిచేతి యందొక సుత్తెయు నెడమచేతి యందొక శానమును ధరించి నిలిచి యుంట వారలు గాంచిరి.

పిదపఁ గుమార విజయేంద్రసింహుఁ డాప్రతిమ చేతుల నుండి సుత్తెయు శానమును దీసికొని యా విగ్రహపు టెడమ చెవియం దా శానము నునిచి సుత్తెతోఁ గొట్టెను. తోడనే యా ప్రతిమ పెదవు లదరఁదొడంగెను. మఱియు నా విగ్రహము పాడుచుండినటుల దాని నోటి నుండి యొక విధంబగు ధ్వని వెడలఁ నారంభించెను.

కొంత సేపటివఱ కావిగ్రహ మట్టి స్థితియందే యుండెను. పిదప నా విగ్రహపు కుడి యెడమ భాగములు రెండు తునియలయి భూమి పయిఁబడెను. దాని యుదరమునం దెనిమిది యంగుళములు నిడివి గల గులాబీ మొక్క యొకటి కానుపించెను. దాని యందుఁ గొన్ని పూవులును గలవు. దాని కొమ్మకొక తాళపుఁజెవి వ్రేలాడు చుండెను. కుమార విజయేంద్రసింహుఁ డా తాళపుజెవినిఁ దీసికొనెను. మఱియు దాని యందొక తామ్రపత్రము కూడ లభించెను. దాని యందేమియో చెక్కఁబడియుండుటఁ గని కుమార విజయేంద్రసింహుఁడు దాని నిటులఁ జదివెను.

“ఈ గులాబీ మొక్కను మా భిషగ్మణి యజమానుఁడు దస్తుఁ డొక విధంబగు నోషధులతో నిర్మించి యుండెను. దీని పుష్పముల నుండి గులాబీ వాసన వెలువడి బహుదూరము వఱకు వ్యాపించును. దర్బారునందు సొగసునకయి యుంచుట కీనూతనంబగుఁ గానుక మా భిషగ్వరుఁడు నీ కొఱకు నిర్మించి యుంచెను.”

ఇవ్విధంబునఁ జదివి కుమార విజయేంద్రసింహుఁ డధిక సంతు

ప్రాంతరంగుడై యోగీంద్రనాథ జ్యోతిష్కుని వైపునకుఁ దిరిగి, "యిక శ్రేష్ఠంబగు పదార్థము నాకు లభించినది. ఇది యెట్టి సౌరభమును వె దజల్లుచున్నదో పరికింపు"డనెను.

యోగీంద్ర:— సందేహ మేమి?

మోహన:— పరిమళసమూహం బొకటి విడిచి మఱియొకటి కన్పించుచున్నది.

వారలింక నిటుల సంభాషించుచునే యుండిరి. అంత నా గదికి నొక వైపుననున్న ద్వారము దానంతటనె తెఱవఁబడెను. ఆ గది యందొక ద్వారము గలదని కాని, యెట్టి చిహ్నమును గాని, యంతదనుక వారు చూచియుండలేదు. ద్వార మటుల నాకస్మికముగాఁ దెఱువఁబడిన తోడనే యా గదియందు బాగుగఁ బ్రకాశము వ్యాపించెను. అభయసింహుఁడు తన చేతి యందలి కరదీపిక నార్పివైచెను. పిదప వారందఱు ద్వారమును దాఁటి యావలికిఁ బోయిరి. మఱియు నచట నొక సుందరోద్యానవనమును గాంచి సంతసిల్లిరి. మున్ను సౌదామిని యరుదెంచిన పూఁదోఁటయు నిదియే. ఈ యుద్యానవనమును గూర్చి మేము మొదటి భాగమందలి ద్వితీయపరిచ్ఛేదమందు వర్ణించి యుంటిమి.

తిలస్మ పుస్తకమందు లిఖించి యున్న తెఱంగున కుమార విజయేంద్రసింహుఁ డాప్రతిమ యక్షరంబున లభించి యుండిన తాళపుఁ జెవి భూమికిఁ దాఁకు నటులఁ బట్టుకొని తన యనుచరులతో నా శృంగార వనమునందు సంచరింపఁ దొడంగెను. అవ్విధంబున వారలు చెట్ల వరుసల యందుఁ దిరుగుచుఁ బోవుచుండ జలయంత్రము సమీపమున నా తాళపుఁజెవి భూమితో నంటుకొని పోవ. వార లచట నిలచిరి.

పిదపఁ గుమార విజయేంద్రసింహుని యానతి చొప్పున నందఱు నచటి భూమిని ద్రవ్వ నారంభించిరి. వార లటుల రెండు మూరలు లోఁతుగఁ ద్రవ్వి యుందురు. అంత యోగీంద్రనాథుఁడు తక్కిన వారితో

"ఇంక నిపుడొక జాము ప్రొద్దుమాత్రము గలదు. మన మిపుడీ తిల సన్నము నుండి కదలి పోవలయు". ననెను.

కుమార విజయేంద్రసింహుండా తాళపుంజెవిని దీసి భద్రపఱచెను. పిదప వారలాగది మార్గమునుండి చని మెట్లపయి నెక్కి రాతి మనుజుండు పరుండి యున్న చావడి లోనికిం జేరిరి. ఆ రాతిపలక యినుప కడియము లున్నవైపున గాక మఱియొక వైపునకుం ద్రిప్ప యా సారంగము పయి మూతవైచి యా రాతిపలక కావైపున బీగము కట్టంబడి యుండుటచేం బ్రతిమ యుదరమున లభించిన తాళపుంజెవితోం గుమార విజయేంద్రసింహుండా బీగమును బంధించివైచెను.

పిదప వారలా నిపాత గృహము నుండి వెడలి కుమార విజయేంద్రసింహుని గుడారములోనికిం బోయి చేరిరి. కొంత సేపచట విశ్రమించిన పిదప నభయ మోహన యోగీంద్రనాథులు వనకన్యక జాడ నరయుటకయి చనుచోటి మని విజయేంద్రసింహుని కెఱింగించి యరణ్య మార్గమును బట్టిపోయిరి. అపుడు సూర్యాస్తమాన సమయమై యుండెను.

అట్లు లామైమూరులు ముప్పురుం గొంత దూరము చనిన పిదపం దమకు ముందుగం గొంతదూరమున నొక యాశ్వికుండు పోవుచుండుటను దిలకించిరి. వాని వెన్వెనుక మన మైమూరులును జెట్ల మఱుంగున బోందొడంగిరి. ఆ యాశ్వికుండు సరాసరిగం గుమారిగడమునకు దక్షిణ దిశగా నేగుచుండెను. మఱియు నతండు పలుమాఱులు మార్గ మధ్యంబున నిలుచుచు వెనుకకుం దిరిగి చూచుచుం బోవుచుండెను.

సూర్యుం డస్తమించెను. క్రమముగ చీకటి తన యధికారమును నలుగడల విస్తరింపం జేయుచుండెను. ఇపుడా యాశ్వికుండు మన మైమూరులకుం గనిపించుట లేదు. కాని, యెండు టాకుల పయింబడు గుఱ్ఱపు గిట్టల చప్పుడుననుసరించి మన మైమూరులు ముప్పురు వాని

వెంటఁ జనుచుండిరి. అటు లాకాళరాత్రి గతించుసరికి వారలా యడవి చివరకుఁ బోయిచేరిరి.

ఆ యాశ్వికుఁడు తన గుఱ్ఱము నుండి క్రిందకు దిగెను. ఆ తావుననే కొన్ని గుఱ్ఱములు చెట్లకుఁ గట్టఁబడియుండెను. అతఁడు తన గుఱ్ఱము నొక మ్రానునకుఁ గట్టి సమీపముననే కుప్పగ వేయఁబడియున్న పచ్చిక నుండి కొంత దీసి యా గుఱ్ఱము ముందు వైచి తానచటినుండి పాదచారియై బయలుదేరెను.

జాము రాత్రి గడచినంత నా మైయూరులు మువ్వురా యాశ్వికుని వెనువెంట గంగానదీ తీరమునకుఁ బోయిచేరిరి. ఆ నదీజలమందుఁ గొంతదూరమున రెండు ప్రకాశములు గనిపించుచుండెను ఆ ప్రకాశములనుగాంచ నేఁ డిరువురు చంద్రులుదయించి యాజాహ్నవియందు విహరించుచుంటిరా యను నటులఁ దోఁచుచుండెను.

ఆ ప్రకాశములు క్రమ క్రమముగాఁ దమ వైపున కరుదెంచుచుండుటచే మన మైయూరులా ప్రకాశములందు బాగుగ సింగారించి కొని యొక నావ పయిఁ గూర్చుండి యుండిన యొక స్త్రీ సమాజమును గాంచిరి. ఆ యువతీజనంబుల మధ్య నొక యున్నతాసనంబునఁ దేజోరాశి యగు నొక యోషామణి యాసీనయై యుండెను. మన మైయూరులా ప్రకాశములను వెలుతురు నిమిత్తము నావకు రెండు వైపుల వెలిగించఁబడిన మతాబులని తెలిసికొనిరి. ఆ మతాబుల వెలుతురున నా యువతీ సమాజమునకు శిరోభూషణంబగు నా నాయికామణి వదన బింబము శరద్రాత్రి శశాంక బింబమును బోలి దళుకొత్తుచుఁ జూపఱుల మానసంబుల నాకర్షించుచుండెను.

అశ్వికుఁ డానదీతీరమునకుఁ జేరి గట్టిగా సీల వైచెను. వెంటనే వాని యీలకుఁ బ్రత్యుత్తరం బొసంగినటుల నా నావలో నుండి మఱియొక యీల వారికి వినిపించెను. మఱియు నా తరణిపయిఁ గూర్చుండి

యుండిన తరుణులలో నిరువురు తమ స్థానముల నుండి లేచి యా నావకుఁ బ్రక్కను గట్టియుంచిన చిన్న దోనెను విప్పి దాని పయి నెక్కి యా నదీ తీరమునకు దానిని నడిపించి తీసికొని వచ్చిరి. తోడనే యాశ్వికుఁడు దానిపయి నెక్కి వెడలి పోయెను.

ఇపుడు మన మైయారు లానదీతీరమున గూర్చుండి సంభాషింపఁ దొడంగిరి.

అభయ:- అహో! ఆ నావపయి ప్రకాశించుచున్న మతాబుల వెలుతురునం దాయువతీమణు లెంత సొగసుగఁ జూపట్టు చుండిరి!

యోగీంద్ర:- గంధర్వ స్త్రీలవలెఁబోలి కన్నుల పండువ నొనరించుచుండిన యా సుందరీమణుల సౌందర్య మెంత వర్ణించినను దనివి తీరదు కదా! నడువుఁడు. మనమును నీటి యందు నీఁదులాడుచుఁ బోయి వారిని గలసి కొందము.

మోహన:- జోస్యులుగారు! ఆ గాంధర్వ స్త్రీలు మిమ్మెత్తుకొని మొగసి పోవుదు రేమో కదా! అటులగుచో మా మండలి యొక మిత్రునిఁ గోల్పోవుదుము.

అభయ:- నే నెన్నివిధంబుల యోజించినను వీరలు కుమార విజయేంద్ర సింహుఁడు కాంచియుండిన యువతీమణులనియే నాకుఁ దోఁచుచున్నది.

మోహన:- సందియ మేల?

యోగీంద్ర:- అటులయిన మన మీజలమునఁబడి యీఁదులాడుచుఁబోయి వారి నేల కలసికొనరాదు? మీరు నల్లమందునువలెను వ్యర్థ నింబోలె జలమునుగాంచి భీతిల్లుచున్నారు!

మోహ:- మేము మీ వెంటవచ్చుటవలనఁ బ్రయోజన మేమి? జోస్యులు గారింతటి వా రంతటి వారు-దైవజ్ఞులు-పయారులు-తాంత్రికులు వేదాంత వేత్తలని మీ ప్రఖ్యాతి నాలించుచుంటిమి. కా

ని, నేఁడు స్త్రీ సమాజమునం దర్ధభాగమునైన మీ శాస్త్రబలిమి నరయఁజాలకున్నారు.

యోగీంద్రః:- నా ముఖము! నే నేమి యరయఁజాలుదును? వారు నా కంటె దిట్టలుగఁ జూపట్టుచున్నారు. వారందఱుఁ దమ నామములను మార్చుకొని యున్నారు. వారు సరియగు నామములతో నొకరి నొకరు పిలుచుకొనుట లేదు. వారి నిజనామములు తెలిసినఁగదా, శాస్త్రపటిమచే వారి వృత్తాంతములను దెలిసికొనుట? మన మధిక శ్రమనొంది వారి నామములను గనిపెట్టిన ప్రయోజనమేమి కలిగె? ఒకతె వియోగిని. మఱి యొకతె యోగిని-ఢాకిని యని కదా మనకుఁ దెలియుచున్నవి. కానిండు. వారి నిజ నామము లివ్వియే యగునా? నీవును గొంత యోజించి చూడుము!

అభయః:- మొన్నటి దినమున వారు తమ నామము లట్లేలఁ దెలిపియుంటిరి?

యోగీంద్రః:- మనలను వెఱ్ఱివాండ్రనుగను దెలివిహీనులుగ నొనరించుటకు.

మోహనః:- కానిండు. వారి నామముల మాట యట్టుల నుంచుఁడు. వారి వాసస్థానమేలఁ దెలుపరాదు?

యోగీంద్రః:- వాసస్థానమును గూర్చి నా శాస్త్రమువలన యోజింప వారి యునికి జలమునం దుండినట్టులఁ బొడకట్టుచున్నది. అటులయిన, వారిని జలవాసులని గాని మత్స్యములని గాని నుడువవలయునా?

అభయః:- అయ్యది యనిశ్చయమే యయ్యెను. వారిపుడు జలవాసులగుదురో కారో, చూడుఁడు!

యోగీంద్రః:- మిత్రులారా! ఇటు వినుఁడు. జ్యోతిశ్శాస్త్రమునఁ ఇ

తుష్పదార్థములనఁగా, "అగ్ని-వాయువు-జలము-మృత్తిక" యి వి నిరంతరము విఘ్నముల నాపాదించుచుండును. ఈ చతుష్పదార్థముల పరివర్తనమువలన నెట్టి జ్యోతిశ్శాస్త్రజ్ఞుఁడేనియుఁ జకితుఁడగుచుండును. పాప మావైద్యుఁడేమి సేయఁజాలును? తుదకు శాస్త్రములన్నియు భారములుమాత్రమే యగుచున్నవి.

అభయ:- అదియెటులు? మేమును దేశసేవకొసమేదము. పని గలిగినపు డుపయోగపడుదుము.

యోగీంద్ర:- ఆ విషయము మఱియొక సమయంబునఁ దెలిపెదను గాని, మన మిపు డేకార్యమునకయి యరుదెంచితిమో దాని నొనరింపుఁడు. మనము జలమునందుఁ దేలిపోవుదము, నడువుఁడు.

పిదప మన మైనరుగారలు తమ కట్టుపుట్టంబుల నా నదీతీరంబున నుంచి కౌపీనములను బాగుగ సవరించుకొని మైయాచ్ఛాదనములను నడుములకు బిగించికట్టి యా నీటియందుఁ జొచ్చిరి. వార లింకను బది బారలు దూరమయిన నీఁది యుండరు. అంత వారి వెనుకనుండి యొక కూఁత వినిపించెను. తోడనే యా యువతీమణులు కూర్చుండి యుండిన పడవ పయి వెలుఁగొందుచుండిన మతాబులు నీటి యందుఁ ద్రోసివేసి నటుల నారిపోయెను. ఇపుడు చీఁకటి దట్టముగ వ్యాపించెను. ఆ నావయు వారి దృష్టిపథమున లేకుండెను. అంత మోహనసింహుఁడు జ్యోతిష్కునితో, "సరియే! ఇఁక మీరొక్కఁడే యీఁదులాడుచుఁబోవుఁ" డనెను.

అభయ:- వీరు పెనుభూతములువలెఁ గాపట్టుచున్నారు.

యోగీంద్ర:- వీరలందఱు మిగుల దిట్టరులని నేఁ దొలుతనే చెప్పియుంటిని గదా? నేను నిజము వక్కాణించితినని యిపుడయినను మీకు విశ్వాసము గలుగక మానదు. వీరు మన ప్రతాపములను మంటిపాలుచేసిరి.

మోహన:- చాలును ఇంక తీరమునకు నడువుఁడు. వీరు మనలను బాగుగ వంచించిరి. గట్టున నెవఁడో కావలివాఁడు నిలిచియుండనోపు. మనము నీటఁబ్రవేశించి యీఁదులాడుచుండ వాఁడీలవైచెను. వారు తొలుతనుండియు నీ నన్నేర్పులు చూపియే యుందురు.

యోగీంద్ర:- అయ్యయ్యో యీ గ్రువవ కేమి తోఁచెనో? మనము జలములోనికిఁ దిగిన పిదప వీల వైచినాఁడు. తొలుతనే వాఁడీలవైచియుండిన మనము జలమునం దేల తడిసియుందుము?

ఇవ్విధంబున సంభాషించుచు మన మైయారులు తీరమునకుఁ జేరి ధరించుకొనుటకుఁ దమ తమ వుట్టంబులకయి వెదకసాగిరి కాని, యవి యదృశ్యములయి యుండెను.

మోహన:- సోస్యులుగారు! చూచితిరి కదా? మన వస్త్రములుకూడ మాయమై పోయినవి. ఇపుడు వారిలో నొకరైనను నాచేఁ జిక్కిన నమలకయే మ్రింగివేయుదును.

అభయ:- వార లొనరించిన మాయాచేతనము సగ్గింపవలయునే కాని కోపింపరాదు.

మోహన:- ఔను వారిని బాగుగఁ బొగడుచుండుఁడు. వారు మీ స్తోత్రపాఠంబుల నాలించి మీ పయి దయదలంచి యిఁక ముందైనను మిమ్ము బాధింపకుందురు.

యోగీంద్ర:- ఇపు డేమి లోకము గలిగించియుండిరి? తుదకుఁ గట్టువుట్టంబులను గూడ నపహరించిరి కదా?

అభయ:- ఇంక నడువుఁడు మన స్కంధావారమునకేగుదము. ఈ సమయంబున మన మేకార్య మొనరించుటకును వలను పడదు.

ఇవ్విధంబున మనమైయారులు ప్రతిపక్షుల వలనఁ బరాభవము నొంది వస్త్రవిహీనులయి చలి బాధకు వడఁకుచు నచటినుండి మఱలు

సరి కర్తరాత్రము గడచియుండెను.

తొమ్మిదవ ప్రకరణము.

అభయ మోహన యోగీంద్రులు వెడలిన పిదపఁ గుమార విజయేంద్రసింహుఁడు వారలెపుడు మగిడివచ్చెదరా యని, వారి రాకకయి ప్రతీక్షించుచు నాఁ డేయి యంతయు మేల్కొనుచ గలిగియుండెను. రాత్రి గడచుచుండిన కొలఁది వాని కలవరపాటుగను హెచ్చుచుండెను. తెల్లవారవచ్చెను. అట్టి తరుణంబున మన నైయాయికులట్టి రూపంబుల తోడనే కుమార విజయేంద్రసింహుని గుహాముఖంబున జేరిరి.

కుమార విజయేంద్రసింహుఁడు మేల్కొనుచ గలిగియే యుండెను గదా? వాని గుహారమందలి దివ్వెయు వెలుగుచుండెను. ఆ దీపపుబ్రకాశమందా నైయాయికుల విచిత్రరూపములను దిలకించి, సంభ్రమచిత్తుఁడయి "ఇదియేమి? ఇవి యెట్టి రూపము"లని కుమార విజయేంద్రసింహుఁడు వారిని బ్రశ్నించెను.

"ఇపుడు మా రూపములను మాత్రమవలోకింపుము. కొమున సమాచారము తెలుపుటకుఁ గొంత యలసట తీరిన పిదప వివరింతు"నని యభయసింహుఁడు బదులు పలికెను.

పిదప నైయాయికులు తమ వస్త్రముల నచటకుఁ దెప్పించికొని ధరించిరి. అంతఁ బూర్ణముగఁ దెల్లవారెను. కుమార విజయేంద్రసింహుఁడభయసింహునితో, "మీ రెట్టి వెతలకుఁ బాల్పడితిరి? వస్త్రవిహీనులయి యరుదెంచుటకుఁ గతంబేమి"యని ప్రశ్నించెను.

"మా జీవితాంతముదనుక జ్ఞప్తి కలిగి యుండునట్టుల వంచింపఁబడితిమి."

"ఎవరి వలన?

"నీ వేలలనామణికిఁ బ్రాణము లర్పించియుంటివో, మే మేకాంతా రత్నము జాడనరయ విధివిరామము లేకఁ గ్రుమ్మరుచుంటిమో, యామె వలన. ఆమెకు నీ యెడల నధికప్రేముడి గలదనుటకు సందియము లేదు కాని, వారిటులఁ బ్రచ్ఛన్నభావంబుతో నేల చరియించుచుండిరో, 'దాని యందెట్టి ఫలితమును వారు యూహించి యుండిరో తెలియఁజాలకుంటిమి"

"వారి జాడ యొక్కింతయుఁ దెలియదు కదా"

"జాడ తెలియుటకేమున్నది? వారిని మా కన్నులతోఁ గాంచివచ్చితిమి. అందువలననే యీ కట్టిదండన లభించినది. వారి యొద్దను నతి ప్రవీణులగు నైయారులు కలరు. మే మావిషయ మెఱింగియుండినఁ దొలుతనుండియు జాడ మూకలతోడనే మెలంగి యుందుము"

పిదప నభయసింహుండా యుదంతమంతయుఁ బూసగ్రుచ్చినట్టుల వర్ణింప నాలించి కుమార విజయేంద్రసింహుండు కడుపుబ్బ నవ్వుచు, జ్యోతిష్కుని దెసఁ గాంచి, "జోస్యులుగారు! నేఁడు మీరు జ్యోతిశ్శాస్త్రమును గూడ వమ్ముపఱచితిరి కదా" అనెను.

యోగీంద్రుఁ:- నన్నేమియుఁ బ్రశ్నింపకుఁడు.

విజయే:- వారి వృత్తాంతము చేటగఁ దెలియనపుడు విక్రమసింహుని మైయారులే యీ మైయారితనమును గావించియుందురని యేల తలంపరాదు?

యోగీంద్ర:- కాదుకాదు. విక్రమసింహుని మైయారులకును వారికి నెట్టి సంబంధము లేదని నేను బాగుగ నెఱుంగుదును. మఱియు వారలు విక్రమసింహుని మైయారుల యుదంతమే యెఱుంగరని యుఁ దలంచెదను. ఈ విషయము నేను బాగుగ యోజించి

యుంటిని.

మోహన:- నేఁడు మనము పగటి వేళ జని వారి జాడ నరయవలయును.

అభయ:- మనము పగటి వేళ జనిన తిలస్మఖండనము నిలిచిపోవుఁగదా?

విజయే:- ఒకవాఁడు పని నిలిపియుంచిన మాత్రమున జెఱుపేమి కలదు?

అభయ:- అందువలననే కుమారి కరుణాదేవియందు నీకుఁగల వాక్కు వడిందువడనని తెలుపుచుంటిని.

విజయే:- నీ తలంపు మిక్కిలి ప్రశంసనీయమైనది. నే నీప్రపంచమునఁ గరుణాదేవికంటె నధికముగ నెవరినిఁ బ్రేమించియుండలేదు. కాని, వనకన్యక వృత్తాంత మరయుటకయి నా మానసంబేల పరితపించుచుండెనో తెలియఁజాల.

అభయ:- పండిత జగన్నాథుఁడు దప్పించుకొని పారిపోకుండా మొదట వాని నా తఖఖానాయందుఁ జెఱఁబెట్టి రావలయును. పిదప నేకార్యమునైనఁ గావింపనగు.

విజయే:- నేఁడే వానిని గొనిపోయి బంధించిరమ్ము.

అభయ:- ఔను. నే నిపుడే వానిని గొనిపోయి యా తఖఖానాయందు బంధించి వచ్చెదను. పదునైదు క్రోసుల దూరమేగుట గొప్పకార్యము గాదు. అంత దనుక మోహనసింహ యోగీంద్రనాథులు వనకన్యక జాడ నరయనేగవలెను.

అభయసింహుని యోజనకందఱు సమ్మతించిరి. ఎల్లరు స్నానసంధ్యాదికృత్యములనుండి తీరికఁగని తమ తమ కార్యసాధనములకయి బయలుదేరిరి. భోజనపదార్థములయందు మచ్చుమందునుగలిపి పండిత జగన్నాథునకుఁ గుడువఁబెట్టిరి. అతఁడు మూర్ఛనొందిన పిదప వాని నొక పచ్చడమున మూటఁగట్టి భుజముపయి వైచుకొని యభయసింహుఁడు తఖఖానా వైపునకు దారి పట్టెను. పిదపఁ గుమార విజయేంద్రసింహుఁడు మోహనసింహ యోగీంద్రనాథులతో "వనకన్యకను గవేషిం

చుటకుఁ బొందవలె” ననాజ్ఞాపించెను.

అభయసింహుఁడు పండితజగన్నాథుఁ డుంచిన ముల్లియను దీపె
కొని సాయంకాలమగుసరి కతఁడా తఖ్ఖానాను సమీపించి సింగము
నోటనాలుకను వెలుపలకులాగి పిదప రెండవతాళమునుకూడఁ దెఱచె
ను. కాని, యా ద్వారము తెఱవఁబడదయ్యెను. అభయసింహుని యా
పిరి యెగిసిపోయెను. అతఁడు పలుమాఱులు ప్రయత్నించి చూచెనుగాని
లాభము గలుగదయ్యెను. వాని కేమియుఁ జాలుపోలేను. తుదకు నిస
పాయుఁడై జగన్నాథుఁడుంచిన ముల్లియను మరల భుజముపయినైచు
కొని తిలస్మసమీపముననున్న తన శిబిరమునకుఁ గ్రమ్మఱిపోయెను.

పదియవ ప్రకరణము.

మోహనసింహయోగీంద్రులు వనకన్యక జాడ నరయుటకై
యరణ్యమార్గమునఁ గొంత దవ్వఱిగి యుండిరి. అంత నొక కేక
వారికి వినిపించెను. తోడనే వారు వెనుకకుఁదిరిగి చూడ నొక నకాబు
నుధరించిన యాశ్వికుఁడు గొలఁదిదూరమున నిలిచియుండుటను గాంచిరి

అంత నా యాశ్వికుఁడు బిగ్గఱగా నిటులఁ బలికెను:—

“మోహనసింహా! మీ రెచటికేగుచుంటిరి? మా ముందు మీ
యాటలు సాగిరావు. నిన్నటి దినముననేకదా, మిమ్ములను బా
గుగ సన్మానించి పంపితిమి. మరల నేల మోసపోవుటకుఁ గోరు
చున్నారు? మఱికొన్ని దినములు తాళుఁడు. మేము మీకై
యొంటిననమును నేర్పి పాపిష్ఠ్యులరుగ నొనరింతుము. అపుడ
న్ని కార్యము లనాయాసముగా నడుపఁగలవు.”

ఆ యాశ్వికుని వచనంబుల నాలించి మోహనసింహుఁడు గలఁత

నొందసాగెను. 'మఱియు యోగీంద్రనాథ జ్యోతిష్కుని దెస(గాంచి, జోస్యులుగారు! వింటిరి కదా, వీని పలుకులు! ఒరుల మొగములను గాంచనేరక సిగ్గుచే(దన మోమును మఱు(గుపఱచుకొను తిరుగుచుండి న యీ యాశ్వికుఁడు తన కైయారితనమును నేర్పువాఁ డఁట?

ఆశ్వికుడు:- జోస్యులుగారేమి వినిరెదరు? తమ జ్యోతిషమును మేము నమ్మకపుచ్చుటవలన వారును దమ మనస్సునందు లజ్జించు చుందురు. పెక్కుమాఱులు గణనఁజేసిరి కాని, తుదకు ఫలిత మేమి కలిగెను.

మోహన:- మీ రీదేశమునందే యుండిన మీ యునికి నెఱుంగకయే విడచువారము గాము.

ఆశ్వికుడు:- మే మీ దేశమునయుండక మఱియెచటికిఁ బోవుదుము? అను దినము మిమ్ముల్లను గలసికొనుచునే యుందుము. కాని, మా యునికిమాత్రము మీకుఁ దెలియనీయ కుందుము.

ఇవ్విధంబున సంభాషించుచుండ మోహనసింహుఁ డతినేర్పుమె అయ నా యాశ్వికుని సమీపమునకు దుమికి, ముఖముపయి వ్రేలాడు చుండిన నకాబుపోషును దొలఁగించి వాని ముఖమును బరిశీలించెను. ఈ యాశ్వికుఁడు మొదటనే తన రూపమును మార్చుకొని యుండుటచే మోహనసింహుఁడు వానిని గుర్తింపఁజాలఁడయ్యెను.

అంత నా యాశ్వికుఁ డతి నిపుణతతో మోహనసింహుని తల పాగను లాగుకొని వాని మూందాక జాబును ఒడమైచి తన గుఱ్ఱమును బర్వెత్తించుచు వెడలిపోయెను. మోహనసింహుఁడు లజ్జించుచు నా లే ఖను గైకొని దాని పయి నిటుల లిఖించియుండిన విలాసమును జదువు కొనెను.

"శ్రీ కుమార విజయేంద్రసింహుల చరణ సన్నిధికి"

అంత జోతిష్కుఁడు మోహనసింహునితో:—

"వారి నివాసస్థాన మెద్దియో తెలియఁ జాలకుంటిమి. ఈ యడవి యందు నివసించువారలందఱు నైయారులనియే తోఁచుచున్నది"

"సందేహమేమి కలదు? వారు ప్రతి పర్యాయము మనలను నవమానించుచునేయున్నారు. నకాబును దొలఁగించిన వాని నిజరూపము తెల్లడికాఁగలదని తలంచితిని. కాని, వాని నేర్పెట్టిదియో చూచుఁడు! లోలుతఁ దన మొగమునకు రంగువైచుకొనియే నకాబును ధరించియుండెను!"

"మంచిది చూచెదము గాక! మన మిపుడు శిబిరమునకు మగిడి పోవలయును. మన మీ జాబును కుమార విజయేంద్రసింహున కందఁజేయుట యావశ్యకము. దీని యందేమి వ్రాయఁబడి యుండెనో తెల్లము కాఁగలదు. ఈ జాబుపయి కుమారుని విలాసము లిఖింపఁబడి యుండుటచే మనము దీనిని విప్పి చదువుట కధికారములేదుకదా"

"మంచిది. నడువుఁడు మొదట నీ లేఖయందలి వృత్తాంతముల నాలించి పిదప నేకార్యమునయిన యోజింపనగు."

మోహన యోగీంద్రనాథు లివ్విధంబున నిశ్చయించుకొని స్కంధావారమునకుఁ గ్రమ్మఱి, కుమార విజయేంద్రసింహుని గుడారములోనికేగి, కల తెఱంగంతయు నెఱింగించి, వాని కాలేఖ నొసంగిరి. కుమార విజయేంద్రసింహుఁ డాలేఖను విప్పి చదువుకొనెను.

దాని యందిటుల వ్రాయఁబడి యుండెను:—

"ఏదియెటులుండినను నీ దిగువ నుదహరించిన విషయములను స్థిరపఱచుకొనకయే మీ సన్ముఖమునకు రాఁజాలను"

(1) కుమారి కరుణాదేవితోడను నాతోడను నొక దినమున నొక ముహూర్తమందే వివాహ మొనరించుకొనవలయును.

(2) ఆదర సన్మానములందు నన్నుఁ గరుణాదేవి కంటె న్యూనతగఁ దలంపరాదు. నే నన్నివిషయములందును నామెతో సమమైన

దానను.

ఈ రెండు నియమములు మీ రంగీకారము గాని యెడల రేప
టి దినముననే నేను మా గృహమునకు వెడలి పోవుచున్నాను. ఇంతియ
కాక, నా సాహాయ్యములేనిదే మీరు వేయిసంవత్సరము లుద్దండప్రయ
త్నములను గావించినను గరుణాదేవిని బడయఁజాలరు. నిశ్చయము. ని
శ్చయము.

ఇట్లు
"ఆ వియోగినియే!"

కుమార విజయేంద్రసింహునకు వనకన్యక యందుఁగల ప్రేమ
సామాన్య మైనదికాదు. కుమారి కరుణాదేవియందలి కోరికకంటె వ
నకన్యకయందలి మక్కువ యేవిధముచేతను దక్కువమైనదికాదు. కు
మార విజయేంద్రసింహుఁడా జాబును జదివినంతనే పలువిధంబులగు ద
లంపులు వాని నాక్రమించి ముట్టడించెను. మఱియు నతఁ డిటులఁ
జింతింపఁ దొడంగెను.

"కుమారి కరుణాదేవ్యాలోకనను నీపె తోడను నొక ముహూర్త
మున నే నెటుల వివాహమాడఁ జాలుదును? అందుల కామె యెటుల
యంగీకరించును? ప్రతాపభాను మహారాజందులకు సమ్మతించునా? ఎ
న్నటికిని సమ్మతింపఁడు. ఇద్దియుఁగాక నా సాహాయ్యముగలుగనిదే కు
మారి కరుణాదేవి నెప్పటికిఁ గలసికొనఁ జాలరని యు లిఖించియున్నది.
ఇది యెట్టి విషయము! ఏది యెటులుండినను వనకన్యక లేనిదే నా
జీవితము సుఖమయముగాఁ జాలదు. ఆమె కోరినట్టుల నా యంగీకారం
పత్రమును దప్పక వ్రాసి పంపెదను. పిదపఁ గరుణాదేవికి బోధింపనగు.
ఆమె నా పలుకులకు సమ్మతించునేకాని, యన్యథా తలపోయ" దని తన
లో దాననుకొనెను.

మోహనసింహ యోగీంద్రనాథులకును కుమార విజయేంద్రసిం

హుఁడా లేఖను జూపించెను. "ఆమె యిటులేల లిఖించియున్నది? దీని కేమి ప్రత్యుత్తరం బిడవలయు నని" వారును దొట్రుపడసాగిరి.

ఆ పగలును రేయియు నా లేఖకేమి ప్రత్యుత్తర మొసంగవలయునని కుమార విజయేంద్రసింహుఁడు దలపోయుచుండెను. తెల్లవాఱుసరి కభయసింహుఁడు జగన్నాథుఁ డుండిన ముల్లియను వెన్నున నిడుకొని యచటికి వచ్చిచేరెను. అంతఁ గుమార విజయేంద్రసింహుఁడు వానిఁగని,

"మిత్రమా! ఇదియేమి? జగన్నాథునేల తిరిగి తెచ్చితి" వనిప్రశ్నించెను.

"ఏమి తెలుపుదును! కార్యము చెడినది"

"అది యేమి?"

"తఖఖానా ద్వారము తెఱువఁబడుట లేదు."

"కారణంబేమి? ఎవ్వరేనియు లోపలి భాగమున బంధించి యుండరు కదా?"

"లేదు. లోపలి వైపున తాళము లెవ్వియు లేవు"

అంత యోగీంద్రనాథ జ్యోతిష్కుఁడు వారితో, "నాకు రెండు విషయములు దోఁచుచున్నది. అచ్చటికిఁ గ్రొత్త వాఁడెవఁడేనియుఁ జని యా ద్వారమును తెఱచుటకుఁ బ్రయత్నించి తాళములను జెఱచి యుండవలెను. లేదా, విక్రమసింహుఁడు లోననుండి యేకార్యమునైన గావించి యుండవలెను.

అభయ:- బాగు! విక్రమసింహుఁడు లోననుండి బంధించుకొని తన్నింకను విపత్తునందుఁ జిక్కఁజేసికొనునా? దానివలన వానికిఁ జెడుగే కాని లాభ మిసుమంతయుఁ గలుగదు కదా?

విజయే:- వనకన్యక యేయుపాయమునైనను జేసియుండను కదా?"

అభయ:- ఆఁ! నీవును జేయుదువు. ఆ వనకన్యక యెక్కడ? ఈ తఖ

ఖానా యెక్కడ?

విజయే:- ఆమె నా కొకజాబు వ్రాసినది. అది నీ వెఱుంగవు. నా సాయములేనిదే కరుణాదేవిని గలిసికొనఁ జాలరనియు, మఱి రెండు విషయములను వ్రాసియున్నది. దానికిఁ బ్రత్యుత్తర మేమి వ్రాయవలయునా యని తెలపోయుచుంటిమి. నాకు వనకన్యక సాహాయ్యమావశ్యకమఁట. ఇది యెట్టిసంగతి? ఇపుడు నీవు మ గిడి వచ్చుటచే నాకుశంక జనించుచున్నది.

మోహన:- నాకిది యామె యుపద్రవమని యే తోఁచుచున్నది.

అభయ:- వనకన్యక మనల నిద్దుములఁ గుడుపదలంచినఁ దిలసమ్రపుస్తకము దిరిగి యేలయొసంగి యుండును? మఱియు నా తిలసమ్రపుస్తకము వెంట వచ్చిన జాబునం దేమి వ్రాయఁబడియున్నదో కొంత పరికింపుము.

యోగీంద్ర:- నీ పంక్తులు నిక్కువములు.

అభయ:- నా సాయము గలుగనిదే కరుణాదేవిని బడయఁ జాలరని వ్రాసిన వనకన్యక జాబు నిట్టు తెండు!

కుమార విజయేంద్రసింహుఁ డాలేఖ నభయసింహున కొసంగెను. అభయసింహుఁడు దానిని జదువుకొని "ఇది యెట్టి సంగతి. నామెద నేమియుఁ బనిసేయకున్నదని" తనలోఁ దాననుకొనుచు యాలోచనా నిమగ్నమానసుండయ్యెను. అంతఁ గుమార విజయేంద్రసింహుఁడు వానితో, "మిత్రమా! వనకన్యక యందలి మమత నా హృదయమం దెంత గాఢముగ నాటుకొనియున్నదో నీ వెఱుంగని విషయము గాదు. ఆమెను గాంచకుండిన నాకు గడియ యొక యుగముగఁ దోఁచుచున్నది. దానం జేసి యామె వ్రాసిన ప్రకారము నా యంగీకార యుత్తరమును వ్రాసి పంపుటయే సముచితము. ఆమె సంతుష్టాంతరంగయైన నామె వలనఁ గుమారికరుణాదేవి వృత్తాంతము గొంత తెలియఁ

గలదు.

అభయు:- సరియే! నీ యిష్టానుసారము గావింపుము. పాప మాళకరుణా దేవి కుమారి యేమియుఁ బలుకదు. కాని, ప్రతాపభాను మహారాజు మాత్ర మొక ముహూర్తమునందిగవురి పాణిగ్రహణమునకు సమ్మతింపఁడు. ఆపె యెవతెయో యెచట నివసించునదియో యెవని పుత్రికయో యెవరెఱుఁగుదురు!

విజయే:- ఆమె తన జాబునందు, "నే నీవిషయమునను గరుణాదేవికిఁ దీసిపోవుదానను గాననియు" వ్రాసి యున్నది కదా?

ఇవ్విధంబుల వారలు సంభాషించుచుండ నొక చోటుదారుఁ డరుదెంచి, ప్రభూ! ఎచ్చటి నుండియో యొక సిపాయి యరుదెంచి ద్వారముకడ నిలిచియున్నాఁడు. మఱియు నతఁడు తమ సమ్ముఖమున నేదియో విన్నవించుకొనుటకుఁ గోరుచున్నాఁడని" మనవి జేసికొనెను.

"వానిని లోనికిఁ బత్తెంపుమని" కుమార విజయేంద్రసింహుఁ డాజ్ఞాపించ నతఁడేగి యా సిపాయిని గుడారములోనికిఁ బనిచెను.

అతఁ డొక మఱుగుజ్జు. వాని దేహచ్ఛాయ యమవసినాఁటి కాఱుచీఁకటితో విద్యుమందుచుండెను. అతఁడు జరీయంగరఖాయయు పాయజామయుఁ దొడిగి శిరముపయిఁ బట్టెకనుబోలు వెదురుటోపి నొక దానిని దగిలించుకొని కేడెము దలవారియు ధరించియుండెను. అతఁడు కొంచెముగ వంగి కుమార విజయేంద్రసింహునకుఁ జేలుమోడ్చి నిలువఁబడెను.

వాని విచిత్ర రూప వేషంబులఁ గని యచటి వారందఱు కిలకిలనవ్వ దొడంగిరి. అభయసింహుఁడు పొరలి పొరలి వచ్చుచుండిన నగవు నెట్టకేలకు నాపుకొని వానితో, "నీవెవడవు? ఎచటి నుండి యరుదెంచితివి? అని ప్రశ్నించెను.

అంత నా గూనివాఁడు వానితో, "నే నొక దేవతను. దేవ లోక

మునుండి వచ్చుచున్నాను. మోహనసింహ యోగీంద్రనాథుల కొఱ యాశ్రితుఁడొసఁగిపోయిన లేఖకుఁ బ్రత్యుత్తరమును గుమారవిజయేంద్ర సింహుల నొద్దనుండి కోరుచుంటి" ననెను.

అభయ:- బాగు! నీవు మోహనసింహ యోగీంద్రనాథుల నామము లెటుల నెఱుఁగుదువు?

గూని:- జ్యోతిష్కుఁడు భూలోకమునఁ బుట్టిననాఁటి నుండియు నెఱుఁగుదును. ఇఁక మోహనసింహుఁ డన్ననో, యతఁడు నా శిష్యుఁడే కదా.

మోహన.- ఏమిరా! పిశాచపుఁడా! నే నెప్పటినుండి నీకు శిష్యుఁడనైతినిరా తులువా! నోరు కొంచెము పదిల పఱచుకొని మాట్లాడుము.

గూని:- ఆఁ! ఆఁ!! గురువునగు నన్ను నీవే 'రా' యని సంబోధించుచు నగౌరవముగఁ బలుకుచున్నావు. కాలఁదిగ మన్నించి పిలువవలదా?

మోహన:- నీ మిత్రియే నిన్నితావునకుఁ గొనివచ్చెనని తలఁచుచున్నాను.

గూని:- నేనే మృత్యువును.

మోహన:- అగుచో, నీకుఁ దగిన శాస్తి యిపుడే లభింపవలసియున్నది.

గూని:- నీ వనుదినము పదునైదు వందలమాఱులు శిరమును వంచి యెవరికి నమస్కరించుచుందువో యట్టివారి పనుపున వచ్చితినిగాని సామాన్యుల కార్యమునకయి వచ్చినవాఁడనుగాను.

మోహనసింహుఁడు మరల నెద్దియోపలుక నుంకించుచుండెను. అంత నభయసింహుఁడు వాని పలుకులకు నడ్డుగా, నితఁడెవఁడో మైయారుఁడు గాని పరిహాసకుఁడు గాని యయియుండనోపు. నీ వొక మైయారుఁడవై యుండియు నించుక పరిహాసోక్తులకుఁ గోపించుట పాడికాదని" మోహనసింహునితో ననెను.

అంత నా గూనివాఁ డభయసింహునితో, “ఇతఁ డింకను దెలియఁ జాలకుండిన బోధింపుటకు సరోజినికిఁ గొనివచ్చెద” ననెను.

ఆ గూనివాని పలుకుల కందఱు కడుపుబ్బి నవ్వఁ దొడంగిరి. కాని, వనకన్యకయొక్క పరిచితమనుజుఁడు తన యావద్వృత్తాంతముల నెఱుంగును. వార లెవరయినదియు మనము గొంచెమేనియుఁ దెలియఁజాలకుంటిమని నివ్వెఱపడఁదొడంగిరి.

అభయసింహుఁ డాగూనివాని రూపమును బాగుగ నిదానించి చూడఁదొడంగెను. అంత నా గూనివాఁ డభయసింహునితో, “నారూప మటు లేలఁ బరీక్షించుచుంటివి? నే నైయారుఁడను గాను. దేహమునకు రంగు పూసికొనలేదు. మీకు సంశయము గలిగియుండిన వేఁడి నీటిని దెప్పింపుఁడు. నామోము కడిగి చూపించెదను. నేను నేఁడే యిట్టి విధంబున నుండలేదు. దాదాపు నాల్గువందల సంవత్సరముల నుండియు నా దేహచ్ఛాయ యిటులనే కలదని” పలికెను.

అభయసింహుఁడు నవ్వుచు, “నీ దేహచ్ఛాయ మేలైనదే యగు నే నధికముగఁ బరీక్షించు నగత్యములేదు. నీ వొక వగతుని గూనిసివై యుండిన నిటులఁ జూచుటకూడఁగలుగునా? నీతో మా కేమి పని. నీ వొక మైయారుఁడవు గాని పరిహాసకుఁడవు గాని మఱియేమైనను మా మిత్రబృందములోని వాఁడవగుట నిర్వివాదాంశము” అనెను.

ఇటు విని నంతనె యా గూనివాఁడు తన శిరమును వంచి నమస్కరించెను. మఱియుఁ గుమార విజయేంద్రసింహుని దెసఁగాంచి రాకుమారా! నాకుఁ బ్రత్యుత్తరమును దయసేయుఁడు. నే నధికదూర మేగవలసియున్న” దనెను.

కుమార విజయేంద్రసింహుఁ డాలేఖకు వెనుకతట్టున, “నీ లేఖయందలి ప్రతియంశమును నా ప్రాణ మనో ధనంబుల స్వీకరించుచుంటి నని” లిఖించి పిదపఁ దన ముద్దుటుంగరమును దీసి దాని పయి మొహ

రుగుద్ది యా లేఖ వాని కొసంగెను. ఆ గూనివాఁ డాకమ్మను గైకొని యా గుడారమును దాఁటి వెడలి పోయెను.

పదునొకండవ ప్రకరణము.

నేఁ డభయసింహుఁ డాతఖఖానాయొద్దనుండి జగన్నాథునిబంధించి కొనిపోయిన మాటను దిరిగి కొనివచ్చిన ప్రసంగమందును యాం గూనివానితో సంభాషించుట యందును, వనకన్యకకుఁ బ్రత్యుత్తరము వ్రాయుటయందును పగలు రెండుయామములు గడచిపోయెను. పిదప నభయసింహుఁడు జగన్నాథునిమూర్ఛను బోఁదోలి వాని పయి కఠినంబగు కావలి నియమించియుంచెను. కుమార విజయేంద్రసింహుఁడభయసింహుని దెసఁగాంచి, "మిత్రమా! ఇపుడు స్నాన సంధ్యాది కృత్యములనుదీర్చికొని భుజింపుము. పిదప నన్నియు యోజింపనగు. రెండుదినముల నుండి తిలసమ్మకార్యమెద్దియుఁ గొనసాగుట లేదుకదా" యనిపలికెను.

తదనంతరము కుమార విజయేంద్రసింహుఁడు కొలువుఁ జాలించి లేచి స్నాన సంధ్యాది కృత్యములను నిర్వర్తించుకొని యారగించి గుడారమునందుఁ గూర్చుండియుండెను. క్రమ క్రమముగా సైయారులు మువ్వురును ప్రభాకరసింహ సేనానియు నచటికి వచ్చిరి. ఇంకను వార లెట్టి ప్రసంగమందును బ్రవేశించి యుండలేదు. అంత నొక చోబుదారుఁ డరుదెంచి, "ప్రభూ! ఎచ్చటినుండియో యొక ముదుసలి యరుదెంచి ద్వారముకడ నిలిచియున్నది. నీ విటువేళ వచ్చితివని మే మా ముదుసలిని బ్రశ్నింప, "కుమార విజయేంద్రసింహులతో సంభాషింప నేతెంచితిననియు నా విషయ మొరులకుఁ దెలుపరాదనియు నది యొక యావశ్యకమగు రహస్యవిషయమనియుఁ దెలుపుచున్నదని" విన్నవించి

కొనెను.

"మంచిది. దానిని వెంటనే లోనికిఁ బుత్తెంపుము" ని కుమార విజయేంద్రసింహుఁ డాజ్ఞాపింప నా చోబుదారుఁడు వెడలి యా ముదుసలిని లోనికిఁ బనిచెను.

ఆ ముదుసలిని గాంచినంతనె, "ఏమి! పిశాచములు—ఢాకినీలు గుంపులు వీడి విచ్చలవిడి వచ్చిపడుచున్నారే" యను బలుకు లప్రయత్నముగ నభయసింహుని నోట వెడలివచ్చెను.

ఆ వృద్ధురాలు వాని పలుకుల నాలించినదగుటచే నభయసింహునిదెసఁ గన్ను లెఱ్ఱజేసి చూచుచు, "చాలును! ఇఁక నిపుడేమియు దెలుపను. వెడలి పోవుచున్నాను. నాకేమి చెడును? ఏ స్వల్పాధిక్య యనర్థములు వాటిల్లఁగలవో యయ్యవి కుమార విజయేంద్రసింహునకుఁ గలుగు" నని పలికి గుడారమునుండి వెలుపలకు వెడలి పోఁ దొడంగెను.

అంతఁ గుమార విజయేంద్రసింహుని కైసన్న నెఱింగి ద్వారముకడ నిలిచియున్న చోబుదారుఁడు తగురీతి నా ముదుసలికి బోధించి మరల లోనికిఁ గొనివచ్చెను.

ఆ వృద్ధురాలొక విచిత్రరూపము గలది. వయస్సు దాదాపు డెబ్బది యేండ్లుండును. శిరోజములు నెరసి ముగ్గుబుట్టవలెఁ జూపట్టుచుండెను. సాధారణముగ పండ్లన్నియు నూడియుండెను. కాని ముందటి పండ్లొకటి రెండు ముందునకొక యంగుళము పొడవుగ బెఱిగి మొలికలుదిరిగి యుండెను. అందు కశ్మల పదార్థము దట్టముగ నిండియుండి చూచుట కసహ్యముగఁదోఁచుచుండెను. ఆ ముదుసలి కట్టిన పుట్టము మిగుల దట్టముగనుండి కసుమాసి దుర్గంధయుక్తంబయి రోత జనింపఁ జేయుచుండెను. పెద్ద యిత్తడి నత్తొకటి దాని ముక్కుతమ్మెయందు వ్రేలాడుచుండెను. రెండిత్తడి కడియములు దానికాళ్లయందుఁగలవు.

అభయసింహుఁడా ముదుసలితో, "నీ వేమి కోరుచుంటివి" అని ప్రశ్నించెను.

ముదుస.- కొంచెము ఊపిరి సరదుకొని చెప్పెదరా లేదా! నీ వెందులకు మాట్లాడుచుంటివి? నేను జెప్పదలంచిన దేదియో కుమార విజయేంద్రసింహునకె తెలియజేసెదను.

విజయే:- మంచిది. నాతోడనే వచియింపుము. నీ వేమి కోరుచుంటివి?

ముదుస:- ఔను. మీ తోడనే చెప్పెదను. అది మీకు మిక్కిలి యావశ్యకమగు విషయము (దగ్గుటకు నారంభించెను)

మోహన:- ఈ ముదుసలి యొక్క గంటకాలమువఱకు దగ్గి గాని విరమింపను కాఁబోలు.

ముదుస:- రాకుమారా! చూడుము. మఱియొక మూసి మాట్లాడుచున్నాఁడు!

విజయే:- లేదు లేదు. ఎవరు నేమియుఁ బలుకకుందురు.

ముదుస:- ఒక మాట కలదు. నే నిపుడేమి వివరింపఁ బోవుచుంటినో యయ్యది మీకు మిక్కిలి యావశ్యకమయిన విషయము. దానిని వినినంతనె మీ రమితానందభరితులు గాకమానరు కాని దానికి బదులుగ నేను గొంత పారితోషికమును గోరుచున్నాను

విజయే:- సరియే:- నిన్ను సంతోషపెట్టెదనులే.

ముదుస:- నా పలుకులనాలించి మీరుగాని మీ సైనికులుగాని పరివారముగాని నన్నేమియుఁ బలుకరాదు. కొట్టకూడదు. బాధింపరాదు. చెఱయందుంచు విషయమైనను దలఁపరాదు.

విజయే:. బాగు! మాకు క్షేమకరంబగు సమాచారమును దెలుపు వానికి నిన్నేల కొట్టెదరు? బాధింతురు? చెఱపెట్టుదుము?

ముదుస:- ఆఁ! అయ్యది నిక్కువమే యయినను నాకు భీతి జనించుచున్నది. ఏలయనఁ మీ సైనికులు వేలు సహస్రములు కల

క్రిందుగఁ దపం బాచరించినను సాధింపఁ జాలనట్టి మీ కార్య మొకటి నేఁజేసియుంటి. అందువలన మీ మైయారులు కోపించి నన్ను బాధింతురని శంకించుచున్నాను.

ఆ ముదుసలి పలుకుల నాలించి యచటనుండిన వారందఱు ని వ్వెఱపడఁ దొడంగిరి. మఱియు నీ ముదుసలి యట్టి ఘన కార్యమేమి కావించి వచ్చినది? ఆకసముపై నెక్కి కూర్చుండుచున్నదే యని యోజింపసాగిరి.

తుదకుఁ గుమార విజయేంద్రసింహుఁ డాముదుసలితో, "నీ వెట్టి సంగతులను వివరించినను నేనుగాని నాపరివారముగాని నిన్నేమియు బాధింపకుందు" మని ప్రతిజ్ఞఁ జేసెను.

అంత నా ముదుసలి వారలఁగని, "నేను వనకన్యక యొక్క సమస్త వృత్తాంతములు మీకుఁ దెలుపఁగలను. మఱియు నొకగడియకాలములో తిలస్మమును ఖండించి కుమారి కరుణాదేవిని వెడలించుటకుఁ దగు నుపాయమునుగూడ నెఱింగింపఁ జాలుదు" ననెను.

ఆ వృద్ధవనిత పలుకుల నాలించి యందఱు మిగులఁ బరితోషించిరి. అంతఁ గుమార విజయేంద్రసింహుఁడు దానితో, "అటులయిన నా వనకన్యక యెవరు? గడియకాలములోఁ దిలస్మమును ఖండించు విధానమెయ్యది? వేగమే వచియింపు" మనెను.

ముదుస:- తొలుత నా పారితోషిక విషయమును స్థిరపఱచుకొనవలయుంగదా?

విజయే:- నీ పలుకులు దబ్బరలు కాని యెడల నీవు కోరిన బహుమాన మిప్పింతు.

ముదుస:- అందును గుఱించియు బాససేయుఁడు!

విజయే:- మంచిది. నీ కేమికావలయునో కోరుకొనుము.

ముదుస:- నే నదక మెద్దియుఁ గోరను. మీరు నన్ను వివా

హాపూడిన నంతియ చాలును. కరుణాదేవి యనకన్యకల నెపుడు వివాహమాడినను నన్ని దినముననే పెండ్లియాడవలెను. ఏలయన, నే ననేక దినముల నుండి మీ యందలి వ్యామోహమున జిక్కి యుంటిని. మఱియు మిమ్ము బడయుట కయి తగు నుపాయంబుల నరయుచు, వృద్ధురాలను గూడ నైతిని. మీకు నాచేఁ జిక్కియుండుటచే నేఁడు నాకు మంచితరుణము లభించినది. ఇఁక నాలసింప వలదు. అటు కానిచో, నా యౌవనమంతయుఁ గడచిపోవును. పిదపఁ బశ్చాత్తాపము నొందక మానను.

ఆ ముదుసలి పలుకుల నాలించినంతనె కుమార విజయేంద్రసింహుని మోము క్రోధముచే నెఱ్ఱబాఱెను. ఐదూరలందరుఁ దమ తమ పండ్లు పటపటఁ గొఱుకసాగిరి. కాని వారేమి సేయఁజాలుదురు? కుమార విజయేంద్రసింహుఁడు ప్రతిన బట్టి యుండనిచో వారలా ముదుసలికి బాగుగ దుర్గతి గలిగించి యుందురు.

అంత నభయసింహుఁడు జ్యోతిష్కుని దెసఁ గాంచి, జోస్యులుగారు! ఏ మైమోరు దేనియు నీ ముదుసలి రూపమును దాల్చి యుండెనా లేక నిక్కముగ నిది యిట్టి రూపముగలదియే యగునా? మీ శాస్త్రసాహాయ్యమున యోజించి తెలుపుఁడు. కుమార విజయేంద్రసింహుఁడు బాస సేసి యుండనిచో మన మే యుపాయాంతరమునైన దీని నిజస్థితి నెఱింగియుందు" మనెను.

యోగీంద్రనాథ జ్యోతిష్కుఁడు తనముక్కుపుటంబులఁ జేయి నునిచి శ్వాసను విచారించి, "ఇది మైమూరి కాదు. మనము గాంచుచుండు నట్టి రూపము గలదియే యని" బదులు పలికెను.

అపు డభయసింహునకుఁ గలిగిన క్రోధమునకు మేరలేదు. అతఁడా ముదుసలినిఁ గాంచి, "చాలును. ఇచ్చటనుండి త్వరితముగ వెడలిపొమ్ము. కుమార విజయేంద్రసింహుఁడు బాస సేసి యుండుటం బట్టి బ్రి

లేకపోలేవి. ఇంక నా అసంతృప్తి కక్షను తీర్పించుటకు నిన్ను తీర్పించెదను. ఇది యెంతటి వింత యనుకొంటివా? నిరంబోలు కు చూపి - వృద్ధరాక్షసాంగనలు కూడ రాకుమారుని గాంచి మోహించు చుండిరిగా!" యనెను.

"నా పలుకు లంగీకరించని యెడలఁ బశ్చాత్తాపము నొందక మానవు. నేను మీ కార్యము లన్నిటియందును విఘ్నముల నాపాదించుచుందును. ఆ తఖ్ఖానాను నే నెట్టిబీగమును వైచియుంచితినో చూడుఁడు. నీ వామార్గమును దెలిసికొనజాలక నిరుపాయుఁడవై తుదకు జగన్నాథుని బంధించిగానిపోయిన మాటను దిరిగి కొనిరావలసిన వాఁడవైతివికదా? నే నిపుడేగి విక్రమసింహునిగూడ బంధనా విముక్తునిఁ గావించెదం జూడుమని" పలికి కనుసైగజేయుచు నా ముసలి యా గుహారము నుండి వెడలిపోయెను.

అభయసింహుని కనుసన్న నెఱింగి మోహనసింహుఁడు దాని వెనువెంటనే పోవసాగెను.

విజయ:- మిత్రమా! అభయసింహా! అదియొక పెనుభూతమువలెఁ బొడకట్టుచున్నది. తఖ్ఖానాను నేనే బంధించి యుంచితినని తెలుపుచున్నది.

అభయ:- ఇది యెట్టి యింద్రజాలమో నా కేమియుఁ దోఁచకున్నది.

యోగీంద్ర:- దాని పలుకులు నిక్కములే యయిన నది యొక గొప్పపిశాచమువలె జన్మించినదనియే తలంపవలయును.

అభయ:- దాని పలుకుల యందలి సత్యాసత్యములు విక్రమసింహుని విడిపించుటయందు దెలియఁబడును. అట్లయ్యెదియే నిక్కమయ్యెనేని దాని ప్రాణములను గొనకయే విడుచువాఁడనుగాను.

యోగీంద్ర:- అట్టి రక్కసిని దుదముట్టించుటయే శ్రేయోదాయకము.

అభయ:- ఇట్టియు మేలే యయ్యెడు. దాని జీవితాంతము దనుక నెవరు

ను నిన్ను బాధింపకుందురని కుమార విజయేంద్రసింహుఁడు బాసఁజేసి యుండఁడవ్వె

విజయే:- (నిట్టూర్పుఁబుచ్చి) ఆహా! నేఁడెట్టి దుర్దినమును గన నయ్యె.

అభయ:- నీ వి చుకే యుఁ జింతిల్లఁగలదు. మే మెట్టి కార్యముల నాచరించెదమో కొంచెము చూచుచుండుము. మోహనసింహుఁ డాముదుసలి వెన్నంటిపోయి యుండెను. అతఁడు దాని జాడ దెలియకయే మగిడి రాఁడు

విజయే:- ఇక్కాలంబున మీ మైత్రీరతనముసంచుఁ గలంక మొదవుచున్నది. వనకన్యకజాడ నరసితిరి కదా! ఇఁక నా ముదుసలిజాడయు గనుఁగొనియెదగు.

కుమార విజయేంద్రసింహుని పలుకులు సాయకంబుల పగిది నభయసింహ యోగీంద్రనాథుల డెందంబులందు నాటుకొనిపోయెను. కాని, వారు బదులెద్దియుఁ బలుకక నచటినుండి లేచి యాగుడారమును వీడి పోయిరి.

అభయసింహ యోగీంద్రనాథులు వెడలినపిదపఁ గుమార విజయేంద్రసింహుఁ డొంటిగ నా గుడారమందుఁ గూర్చుని యుండెను. వాని మానసవీధియం దనేక యోజన లొక్కుమ్మడిగ నుదయించి కయ్యములాడఁ దొడంగెను. ఒకపరి కరుణాదేవి వివశస్థితిఁ దలంచి వెతఁ జెందు. ఒకతఱి నట్టి యద్భుత కౌశల్యసమన్వితంబగుఁ దిలస్మమం దామె చిక్కియుంటఁ దలంచి యుస్సురను. ఒకతేపఁ దిలస్మఖండనమున వ్యవధిగలుగుటను దలంచి వ్యథితుఁడగు. ఒక పర్యాయము వనకన్యక జాడ దెలియమికి వగచు. మఱియొకతఱిఁ దన్నుఁ బొడ్లాడ వచ్చిన యా ముదుసలి పలుకులఁ దలంచి చీకాకుపడి కోపించు. ఇట్టి విధంబులగుఁ బెక్కుతలంపులఁ జిక్కి యధికదైన్యముతో నా పగలం

తయుఁ గడచెను. క్రమముగ సంధ్యాసమయం బయ్యెను.

అట్టి తరుణంబునఁ గుమారవిజయేంద్రసింహుఁ డొకచోబుదారునిఁ జేరఁబిలిచి "ప్రభాకరసింహు నిచటికిఁ గొని రమ్మని" యాజ్ఞాపించెను. ప్రభాకరసింహుఁ డరుదెంచినపిదపఁ గుమారవిజయేంద్రసింహుఁడు వానితో "నభయసింహుఁ డెచట గలఁడని" ప్రశ్నించెను.

"అభయసింహుఁ డెచటికేగినదియు నే నెఱుఁగనుగాని, యభయసింహ యోగీంద్రులిరువురుఁ గలిసి పోవుచుండుట మాత్రము గాంచితి"నని ప్రభాకరసింహుఁడు బదులు పలికెను.

పండ్రెండవ ప్రకరణము.

మోహనసింహుఁ డాముదుసలి వెనువెంట నడవియందలి వృక్షముల మఱుఁగున డాఁగుచుఁ బోవుచుండెను. పగలంతయు నా ముదుసలి నడిచిపోవుచునే యుండెను. మోహనసింహుఁడు దాని వెన్నువిడువకుండెను. కొంతరేయి గతించుసరి కాముదుసలి యొక కొండ కనుమయందుఁ బ్రవేశించెను. ఆ కనుమమార్గమున నా ముదుసలి కొంతదూర మరిగి తుద కొకగుహయందుఁ జొచ్చెను.

ఆ గుహయే యా ముదుసలికి నునికిపట్టుగఁ దలంచి మోహనసింహుఁ డొకమ్రాను క్రిందను గూర్చుండి యా రేయియంతయుఁ గడపెను. కాని, యా ముదుసలి యా గుహనుండి మరల వెలుపలకు రాదయ్యెను. తెల్లవాఱిన పిదప మోహనసింహుఁడును నాకొండ గుహయందుఁ బ్రవేశించెను.

ఆ గుహయందుఁ జీఁకటి మిగుల దట్టముగ నుండెను. మోహనసింహుఁ డాకటికచీఁకటిలో నిటునటుఁ జేతులను జాపి తడవులాడుచు

నా గుహ యొక సొరంగము విధంబున నుండుటయు, దానియందు నిలిచి నడచిపోవుటకుఁ దగువిశాలము లేకుండుటయు నెఱింగెను. పిదప నతఁడు ప్రాఁకులాడుచు దాదాపు రెండు మైళ్లదూరమేగినపిదపఁ గొంచెము గొంచెముగ వెలుతురు వానికిఁ గాన్పింపసాగెను. అతఁడు ముందునకు సాగిపోవుచున్నకొలఁది నా వెలుతురు వృద్ధిగాఁ దొడంగెను. తుదకు మోహనసింహుఁ డాసొరంగమును దాఁటి యొక ప్రవాహతీరమునఁ జేరుకొనెను.

తదనంతర మతఁడిటునటు దృష్టిసారించి యది యొకఘనారణ్యంబని తెలిసికొనెను. తా నపుడెచటనుండినదియుఁ స్కంధావారమున కేమార్గమునఁ బోవలసియుండినదియు నెఱుంగఁజాలకుండెను. అప్పటి కొక జాము ప్రొద్దెక్కియుండెను.

పిదప మోహనసింహుఁడు తనలోఁ దా నిటులఁ దలపోయఁ దొడంగెను:—

“ఆ ముసలి యీ మార్గమున నెచటికేగినదియు నెఱుంగుట కష్టసాధ్యము. అన్నా! ఆ ముసలి నన్నెంతగా వంచించినది? ఈ యడవినుండి స్కంధావారమున కెటులఁ జేరఁగలుగుదును? దారి తప్పితినేని కడు నిడుమల గుడువ నగుఁ గదా? అయ్యో! నేను బొరపడితిని. నే నా ముసలివెంటనే యీ సొరంగమందేల ప్రవేశింపనైతిని? ఔను! ఈ గుహకు రెండవ వైపున మార్గముండుట నెవరెఱుంగుదురు?

ఇవ్విధంబునఁ బెక్కుసంగతులను దలపోయుచుఁ గ్రోధావేశుఁడయి పండ్లుకొఱుకసాగెను. కాని యతఁ డేమిసేయఁగలఁడు? దాని రసము పిండి వడియఁగట్టుటకా ముదుసలి వానిచేఁ జిక్కియుండలేదుకదా? తుద కతఁడు నిరుపాయుఁడై యా సొరంగమార్గముననే స్కంధావారముం జేరఁదలంచి యా వైపునకు దారిపట్టెను. మఱియు సాయం

కాలమనుసరించి కతఁడు శిబిరమునఁ బ్రవేశించి కుమార విజయేంద్రసింహుని గుడారములోని కేగెను. అపుడచటఁ గుమార విజయేంద్రసింహుఁడు ప్రభాకరసింహుని తోడను మఱికొందఱతోడను గూర్చుండి ముచ్చటించుచుండెను.

మోహనసింహునిఁ గాంచి నంతనె యచట నుండిన వారందఱు వెలుపలకు వెడలిరి. ఇపుడా గుడారమునందుఁ గుమారవిజయేంద్ర మోహన ప్రభాకరసింహులు మాత్రము గలరు. పిదప విజయేంద్రసింహుఁడు మోహనసింహునిదెసఁ గాంచి:—

"నీ వాముదుసలి వృత్తాంతమేమి యారసి వచ్చితివి?"

"అది నన్ను బాగుగఁ గనుబ్రామినది."

"(నవ్వుచు) అదియెటుల?"

మోహనసింహుఁడాముదుసలి వెనువెంటఁజని తాను బొందిన శ్రమనంతయు నెఱింగించెను. కుమార విజయేంద్రసింహుఁ డాపలుకుల నాలించి యుదాసీనుఁడయ్యెను. పిదప మోహనసింహుఁడు ప్రభాకరసింహునితో, "మా గురువుగారును జోస్యులుగారును నిచట గనిపించుటలేదు. వా రెచటి కేగి యుండిరని" ప్రశ్నించెను.

ప్రభాక:— ఆ ముదుసలి వచనంబులకుఁ గుమారవిజయేంద్రసింహులు రోషాకలితచిత్తులయి వారలఁ గని యీ నడుమ మీ మైయారితనమునందు గలంక మొదవుచున్న" దని వచియించిరి. అంత నభయసింహుఁడు క్రోధావేశుఁడయి యోగీంద్రనాథ జ్యోతిష్కుని వెంట నిడుకొని యెచటికి వెడలియుండెనో తెలియఁజాలము. వా రింతదనుక మగిడి రాకైరి.

మోహన.— వారు వెడలి యెంతకాలమయ్యెను?

ప్రభాక:— నీ వేగిన కొంత తడవునకే.

మోహన:— అట్టి రోషావేశంబున గురువుగారు చనుట వ్యర్థముగఁ బోదు

వారు తప్పక నెడ్డియో యొక్క ఘనకార్యమును గావించియే వ
చ్చెదరు.

విజయః- చూచెదము గదా?

అట్టి తరుణంబున నభయసింహ యోగీంద్రనాథులచట్టికి వచ్చి చేరిరి. వారి ముఖ మండలముల యందు సంతోష చిహ్నములు చూపట్టు చుండెను. అచటి వారందఱు నభయసింహ యోగీంద్రనాథులెడ్డియో యొక్క ఘన కార్యమును సాధించి వచ్చియుందురని తలంచిరి. మఱియుఁ గుమార విపయేంద్రసింహుఁ డభయసింహుని జూచుఁగాంచి, "సమాచారంబేమి?" యని ప్రశ్నించెను.

"శుభ వార్తయే"

"కొంచెము వివరించి చెప్పెదవా, లేక నిట్టి విధంబున గూఢ మే నా?"

"నీవు విని యేమి సేయుదువు?"

"ఏమి! నేను వినుట కయ్యది యోగ్యమయినది కాదా?"

"ఏల కాకుండును? కాని, నే నిపుడద్దాని నెఱింగింపను."

"మిత్రమా! కొంచెము వివరింపుమా."

"ఏమియు లేదు"

"గురువర్యా! నా కయిసను వివరించెదరా లేదా?" యని మోహనసింహుఁడనెను.

"నీవు నన్ను గురువర్యాయని మన్నించి పిలిచితివి గాన నీకుఁ దెలిపెదను."

"[illegible]జను పక్షమున్నించెదరా, తమకు నన్ను గూడ వంచించెదరా?"

"నీ వాముదుసలి వృత్తాంతమును [illegible] వచ్చితివి? తొలుత దాని నెఱింగింపుము. పిదప నేనును వివరించెదను."

"నేను మీ శిష్యత్వమునందుఁ [illegible]కము నా [illegible]చితిని"

"చాలును. అయినది."

ఇవ్విధంబున వారలు సంభాషించుచుండ నా గుడారములోని యొక చోబుదారుఁ డరుదెంచి, "ప్రభూ! విక్రమసింహభూపాలుని ప్రధానసచివుఁడు కొంత పరివారముతో నరుదెంచి తమ దర్శనము నపేక్షించుచున్నాఁ"డని విన్నవించుకొనెను. అంతఁ గుమార విజయేంద్రసింహుఁ డభయసింహుని మోమువంకఁ బరికించి యా చోబుదారునితో, "వాని వెంట నరుదెంచిన పరివారమును వెలుపల విడిచి విక్రమసింహుని సచివుని మాత్రమిచటికిఁ గొనిరమ్మని" యాజ్ఞాపించెను.

విక్రమసింహుని ప్రధానుఁ డాగుడారములోనికరుదెంచి కుమార విజయేంద్రసింహునకుఁ జేమోడ్చి యమూల్యరత్నాభరణంబుల ను వానిముందిడి, "రాకుమారా! నే నీకానుకను మా భూపాలుని యాజ్ఞానుసారముగ దమకు సమర్పింప వచ్చితిని. పరమేశ్వరుని కరుణాతిశయంబునను దమ యనుగ్రహవిశేషంబునను మా భూపాలుఁడు బంధనావిముక్తి లాభమును బడసెను. మఱియు నతఁడు తన రాజ్యంబునఁ బ్రవేశించిన తోడనే యొక సభను గావించి నేఁటి నుండి నేను గుమార విజయేంద్రసింహున కంకితుఁడ నగుచున్నాను. ఇపుడు నా కొలువునఁ గల సర్దారులు-ఉమ్రావులు-శూరాగ్రేసరులు-ఐయాగులు మున్నగు వారలందఱుఁ గుమార విజయేంద్రసింహుని దమ ప్రభువుగాఁ దలంపవలయునని యాజ్ఞాపించెను. పిదప నీకానుకయు స్వహస్తలిఖితంబగు నీలేఖయు నాకొసంగి దేవర వారి సముఖమునకుఁ బనిచిరని" సవినయముగా విన్నవించి కొనియెను.

కుమార విజయేంద్రసింహుఁ డాకానుకను స్వీకరించి యభయసింహుని స్వాధీనపఱచెను. పిదప విక్రమసింహుని ప్రధానునివైపునకుఁ బరికించి "కూర్చుండుము పుని" తలనాడించి సన్నజేసెను. అంత నతఁడు

తన భూపాలుని లేఖ వాని కొసంగి వినయము గదురఁ గూర్చుండెను.

కొంత రాత్రియయిన పిదపఁ గుమార విజయేంద్రసింహుఁడు కొలువుదీర్చెను. దర్బారంతయు జనులచే నిండిన పిదపఁ గుమార విజయేంద్రసింహుఁడు విక్రమసింహభూపాలుని లేఖ సభయసింహున కొసంగి వానితో "నీ వీలేఖను జదివి సభాసదులకు వినిపింపుమని" యాజ్ఞాపించెను.

అంత సభయసింహుఁ డా లేఖ యందలి విషయముల సుస్పష్టంబుగఁ జదువ నారంభించెను.

"నే నొక రహస్యకారణంబునను మీ యనుగ్రహ విశేషంబునను జెఱనుండి విముక్తి నొందితిని. నాయమీరులు నన్ను [illegible] బెట్టియుంచిరి కదా? నా దయాకారణంబున నాతఁడెట్లు బంధనావిముక్తుఁ డయ్యెనని" మీరు తలంచుట సహజము. కాని, నేను విడుదలనొందిన సంపూర్ణ వృత్తాంతమును గొండొక కారణంబున వర్ణింపఁజాలను. అట్టి సమయము తటస్థించినపుడు నే నెటుల విముక్తి లాభమును బడసినదియు మీరు స్వయముగ నెఱుంగఁ జాలుదురు. ఇపుడు నా యపరాధము లన్నియు మన్నించి కానుకను స్వీకరించి నన్ను గృతార్థునిగఁ జేయఁ గోరుచున్నాను. నేఁటి నుండి నా ఐమీరులు గాని తదితరోద్యోగస్థులుగాని మీ యెడల నిష్టవంచనయుఁ దలఁపకుందురు. మీరును నీ విషయమును ధ్యానమందుంచుటకుఁ బ్రార్థించుచున్నాను.

ఇట్లు,
తమ విధేయుఁడు
"విక్రమసింహుఁడు"

లేఖ యందలి సమాచారముల నాలించి సభాసదులందఱు సంతుష్టాంతరంగులైరి. పిదపఁ గుమార విజయేంద్రసింహుఁడు జగన్నా

ధునచటికి రావించి వాని కర పాదములకుఁ దగిలియున్న శృంఖలములను సడలింపఁజేసి వాని కొక గొప్ప మస్తు కసదనమిప్పించి వానిని విక్రమసింహుని ప్రధానునకు వశపఱచెను. మఱియు వారలఁగని "మీరిచట రెండుమూడు దినములుండి మఱి పోవలయునని" తెలిపి వారిని సన్మానించుటకుఁ బ్రభాకరసింహుని కాజ్ఞాపించి కుమార విజయేంద్రసింహుడు కొలువు చాలించెను.

పదమూఁడవ ప్రకరణము.

కుమార విజయేంద్రసింహుఁడు కొలువు చాలించి లేచుసరి కర్ధరాత్రము గడచియుండెను. ప్రభాకరసింహుఁడు పండితజగన్నాథ ప్రధానుల వెంట నిడికొని తన గుడారములోనికి వెడలెను. కొంత సేపయిన పిదపఁ గుమార విజయేంద్రసింహుని గుడారములోని కభయమోహన యోగీంద్రనాథులు మరలఁ జేరుకొనిరి. ఆ సమయంబున నా నలువురుదక్క నా గుడార మందితరు లెవ్వరునులేరు.

విజయే:- మిత్రమా! అభయసింహా! తుద కామాదుసలి పలుకులే నిక్కవము లయ్యెఁ గదా!

అభయ:- ఔను. దాని పలుకులు నిక్కవములే యయ్యెను గాని, విక్రమసింహుని లేఖవలన మఱియొక విధంబుగఁ దోఁచుచున్నది.

మోహన:- వాని లేఖను మాత్రము మన మెటుల విశ్వసింపనగును? మనలను వంచించుట కటుల వ్రాసియుండెఁడు గదా?

జ్యోతిష్కు:- ఇయ్యది యే బాగుగ యోజించి కార్యమొనరింప వలసిన సమయము. విక్రమసింహుఁడెంత నిష్కపట్యముతో లేఖ వ్రాసియుండినను శత్రువుల యెడల విశ్వాస మెన్నటికి నిడరాదు.

అభయ:- జోస్యులుగారు! విక్రమసింహుఁడు నాలేఖను నిర్మల మానసంబున లిఖించి యుండెనో లేక దుశ్చింతాయుతుఁడై వ్రాసి యుండెనో మీ శాస్త్రపద్ధతిని యోచించి తెలుపుఁడు!

జ్యోతిష్కు:- (కొంచెముసేపు యోజించి) ఈ లేఖ నతఁడు నిర్మల మానసంబుతోడనే వ్రాసి యుండెను అందు సందియ మిసుమంతయుఁ గలుగదు. కాని, ముందుఁ గూడ వాని హృదయ మిట్టి తీరుననే యుండునని నే నుడువఁజాలను.

అభయ:- ఈ మధ్య ప్రతికార్యము తుదిమొదలు లేకయే తటస్థించుచున్నది. ఆతఁడా జాబును సదుద్దేశ్యము తోడనే వ్రాసి యుండిన దాను విడుదల నొందిన విషయమేల స్పష్టీకరింపరాదు?

జ్యోతిష్కు:- దానికి మఱియొండు కారణ ముండవచ్చును.

విజయ:- విక్రమసింహుఁ డెవ్విధంబున విడుదలనొందెనో మీ శాస్త్ర సాహాయ్యమున నెఱింగింపఁ జాలరా?

జ్యోతిష్కు:- లేదు. తిలస్మ వృత్తాంతములను దెలిసికొనుటయందు నా శాస్త్రమేమియుఁ బనిసేయఁజాలదు. విక్రమసింహుని బంధించి యుండిన తఖఖానాయు నొక తిలస్మమునకు సంబంధించినదే కదా.

అభయ:- నా మెదడేమియుఁ బనిసేయకున్నది

మోహన:- ఆ ముదుసలియు నొక గడ్డు మైయారివలెఁ దోఁచుచున్నది

జ్యోతిష్కు:- కాదు. నేను బాగుగ యోజించియుంటిని. అది మైయారి నామమునైన విని యెఱుఁగదు.

విజయ:- మంచిది. ముందేమిజరుగఁగలదో చూచెదము గదా! రేపటి నుండి తిలస్మఖండనమును మరలఁ బ్రారంభింపవలెను.

అభయ:- రేపు తప్పక తిలస్మకార్యంబుల దొరఁకొనవలయును.

విజయ:- మంచిది. ఇఁక మీరలేగి విశ్రమింపుఁడు.

ఐమ్యాకులు మువ్వురుఁ గుమార విజయేంద్రసింహుని వలన వీడ్కొల్పఁబడి తమతమ గుడారములలోని కేఁగిరి. మఱునటి దినంబున నైయాయికులు మువ్వురను వెంట నిడికొని కుమార విజయేంద్రసింహుఁడు తిలస్మమందుఁ బ్రవేశించెను. తిలస్మపుస్తకమును తాళపుజెవియు వారి వెంటఁ గొనిపోయిరి. తొలుత వారలా రాతి మనుజుఁడు పరుండియుండిన చావడిలోనికేగి యా యంత్రభవనమునకు వైచిన తాళమును దెఱచి రాతిపలకను దొలఁగించి క్రిందికి దిగిపోయిరి. పిదప నా గది మార్గముగుండా మున్నువారెచటఁ గొంతభూమినిఁ ద్రవ్వియుంచిరో యా పూఁదోఁటలోనికిఁ జేరిరి.

అచటి భూమి నందఱుఁ గలసి త్రవ్వఁదొడంగిరి. అవ్విధంబున వా రెడనిమిది మూరలు లోఁతుగఁ ద్రవ్విన పిదప వారి కొక పెద్ద మందసము చూపట్టెను. దాని కొక బీగము బిగింపఁబడి యుండెను.

ఆ పెట్టెను వెలుపలకు వెడలించుటకుఁ గుమార విజయేంద్రసింహుఁడు తలంచెను. కాని యటులఁ గాఁజాలదయ్యెను. ఆ మందసమునకు నలువైపుల నెంత లోఁతుగఁ ద్రవ్వుచుఁ బోయినను దాని యడుగు భాగము గాన్పింపకుండెను. భూమియం దామంజూష మెంత లోతుగఁ బాదుకొని యుండెనో దాని పరిమితియే తెలియకుండెను. తుదకు వారలు నిరుపాయులై తిలస్మ పుస్తకము జదివి దాని మర్మము నెఱుంగుటకు నిశ్చయించుకొనిరి. పిదపఁ గుమార విజయేంద్రసింహుఁడా పుస్తకమును దెఱచి దాని యందలి విషయముల నివ్విధంబున జదువఁదొడంగెను.

“శిలావిగ్రహపు టుదరమున లభించిన తాళపుజెవికొక దారమునుగట్టి దానిని భూమికిఁ దాఁకునటుల వ్రేలాడవైచి యుద్యానవనంబునఁ గుమ్మరుచుండిన నొక చోట నది భూమితో నంటుకొనిపోవును. అచటి కొంతమట్టిని ద్రవ్వి తాళపుజెవి దీసి కొనవలయును. పిదప నా

తావుననే నొక మందసము గనిపించు దనుకఁ ద్రవ్వ వలయును. ఆ పెట్టె పయిభాగము దృష్టి గతంబయిన తోడనే త్రవ్వుట నిలిపి వేయవలయును. అది యొక యంతర్భవనమునకు ద్వారమయి యున్నది. ఉద్యానవనము మధ్య నొప్పుచుండిన జల యంత్రమునకుఁ బూర్వ దిశగా నేడు మూరలు వెనుకకు నడచి యచటి భూమినిఁ ద్రవ్వవలెను. అందొక కడవ చూపట్టును. దానియందు తాళపుచేగుత్తి యొకటి లభించును. దాని వలన నా పెట్టెను దెఱవవలెను. అందు లోనికి దిగి పోవుటకు సోపానములు దృగ్గోచరంబగును. ఆ మార్గమున లోనికి దిగి పోవలయును.

ఆ యంతర్భవనము దట్టంబగు చీఁకటి తోడను బొగ తోడను నిండి యుండును. జాగ్రత్త! అచ్చటికిఁ బ్రకాశము కొఱకు దీపము వెలిగించి కొని పోరాదు. ఆ పొగకు నిప్పు తాఁకినమాత్రముననే యది యంతయు నగ్ని జ్వాలలుగ మాఱి మిక్కిలి యనర్థములను గలిగింపఁజాలును. మఱియు మీ ప్రాణములకు ముప్పు వాటిల్లఁగలదు. మీ ముఖముల పయి వసనములను గట్టుకొని యంతర్భవనము లోనికి దిగి తడుము లాడుచు నే వైపునకు మార్గము లభించిన నా మార్గము ననుసరించి వేగముగ వెడలి పోవలయును. ఆవ్విధంబునఁ గొంత దూరమేగిన పిదప బాగుగఁ బ్రకాశముగల యొక గదియందు మీరు ప్రవేశింతురు. ఆ ప్రకాశము వలన మీకు దాని యందలి సమస్త పదార్థములు బాగుగఁజూపట్టును. మఱియు నా గది యంతయుఁ దీఁగెల వలన నావరింపఁ బడి యుండును. మీర లేమియుఁ జంతింపక నా తీగెలను ఖండించుచుఁ ద్వరితగతి ముందునకు సాగి పోవలయును.”

ఇంత దనుకఁ జదివి కుమార విజయేంద్రసింహుఁ డాపుస్తకమును మూసి వైచెను. మఱియు నా పుస్తకమందు వ్రాయఁబడి యున్న తెఱఁగున నా తోఁట మధ్య నొప్పుచుండిన జల యంత్రమునకుఁ దూ

ర్పుదిశగా నేఁడు మూరలు వెనుక కొందిఁగి యచటి భూమిని ద్రవ్వి క డవను వెడలించి పిదప నా కడవలోని తాళపుజేగుత్తిఁ దీసికొని దానితో నా యంతర్భవన కవాటమును దెఱచిరి. అంత మోహనసింహుడు తక్కిన వారితో, "ఇపుడు మీ ముఖముల పయి గుడ్డను జుట్టుకొని నడువుఁడు. తిలసమ్మనఁగా ప్రాణాపాయకర మగునది. దీపము వెలిగింప వలను పడదు. చీకటిలోఁ దడుముకొనుచుఁ బోవలయును. ఆ పొగ తలల కెక్కకుండ శీఘ్రముగ పోవుఁడు. నేత్రములకు గలిగి యుండియు నేఁడు మన మంధులము గావలసివచ్చెఁగదా" యనెను.

మోహనసింహుని తుది పలుకునకుఁ గుమార విజయేంద్రసింహుఁడు మున్నగు వారెల్లరు నవ్వఁదొడంగిరి. పిదప నందఱుఁ దమతమ మొగములపయి వసనములను గట్టుకొని యా యంతర్భవనంబునఁ బ్రవేశించి వెలుతురు గలిగి యుండిన గదిలోనికిఁ జేరిరి. తదనంతరము దమకు సాధ్యమగునంత వేగముగ నా తీగెలను ఖండించుచు వార లా యంతర్భవనమును దాఁటి వెడలిపోయిరి.

వారు తమ మొగములపయి వసనములను గట్టుకొన్నను కొంతఁదిగ పొగ వారి మెదడునందుఁ బ్రవేశించుట వల్ల వారి దేహము లందొక విధంబగు వికారము జనించి తుదకు మూర్ఛాగతులయి రెండుగంటలకాలము దనుకఁ దమ దేహములను మఱచిపడియుండిరి.

వారికిఁ దెలివివచ్చిన పిదప నభయసింహుఁడు జ్యోతిష్కుని దెసఁగాంచి, "జోస్యులుగారు! ఇపుడింక బగలెంత కలదని" ప్రశ్నించెను.

"ఇఁకను రెండు జాముల కాలము మాత్రము గలదని" జ్యోతిష్కుఁడు బదులు పలికెను.

అంతఁ గుమార విజయేంద్రసింహుఁడు వారితో, "మన మిపుడే కార్య మొనరించుటకును బ్రొద్దుచాల" దనెను. యోగీంద్రనాథ జ్యో

ఆసాగసులాఁడి తన పేరెంత యందముగఁ బెట్టుకొన్నదో" యనెను.

జ్యోతిష్కు:- ఏది యెటులుండిన నా యందకత్తె కుమార విజయేంద్రసింహుని కట్టి చెఱుగును గలిగింప నిచ్ఛగింపదు. మీ రా వార్తత పయిఁ దృష్టినిడఁ బనిలేదు.

విజయే:- మీ పలుకులు నిక్కవములు. కాని యారక్కసి తెలుపుచుండినటులనే కార్యములను గూడ నొనరించుచున్న దని పలికి ముందునకు సాగిపోయెను.

అవ్విధంబున వారలు సంభాషించుచు సంచరించుచుండ - మఱియుఁ గొన్ని వృక్షంబుల కట్టి విధంబుననే కాగితములు వ్రేలాడుచుండుట వారికిఁ జూపట్టెను. జ్యోతిష్కుని పలుకుల వలన కుమార విజయేంద్రసింహుని మానసమునకుఁ దృప్తిగలుగదయ్యెను. అతఁడు సదాసీనుఁడయి మైయాకుల వెంట స్కంధావారమునకుఁ గ్రమ్మఱి తన గుడారము నొద్దకుఁ బోయి చేరుకొనెను.

కొంత సేపటివఱకు వారలా యిందువదనను గూర్చి సంభాషించుచుండిరి. అప్పటికి నొక జాము రేయి గడచియుండెను. అంత నభయసింహుఁడు కుమార విజయేంద్రసింహునితో, మిత్రమా! మే మిపుడైయారి తనమున కేగుచుంటిమి. నూతన సమాచారం బద్దిమేని దెలియునేమో" యని పలికి మోహనసింహ యోగీంద్రులను వెంట నిడికొని గస్తీతిరుగుటకయి వెడలిపోయెను. కుమార విజయేంద్రసింహుడును గొంత భుజించి పర్యంకముపయి మేను వాల్చె. కాని వాని కెటుల నిద్రపట్టును? ఒక తఱి కుమారి కరుణాదేవి విపన్నస్థితిని దలంచి దుఃఖించు. ఒక మాఱు వనకన్యక యందలి మక్కువచేఁ దల్లడిల్లు. మఱియొక తడవ నాముదుసలి చెయువులను లేఖలను దలంచి వ్యథితుఁడగు. అపు డర్ధరాత్రము గడచియుండెను. అంత గుడారములోని కెవ్వరో వచ్చుచుండినటుల సవ్వడి వానికి వినిపించెను. కుమార విజ

నరేంద్రసింహుఁడు ద్వారమువైపునకుఁ గాంచునంత నభయసింహుఁడ రుదెంచుచుండుట వానికి దృష్టిగోచరంబయ్యెను. మఱియు వానితో “అభయసింహా! నూతన సమాచారం బెద్దియేని గొనితెచ్చి యుండవు కదా?” అని ప్రశ్నించెను.

“ఒక గొప్ప వింత నేఁ కన్పట్టుచున్నది.

“అది యెట్టిది?”

“గుడారము నుండి వెలుపలకు వచ్చిన జూపింతును.”

“మంచిది. నడువుము.”

కుమార విజయేంద్రసింహుఁ డభయసింహుని వెంట నా గుడారమునుండి వెలుపలకుఁ జని కొంత దూరమున నొక ప్రాకారమును గాంచెను. మఱియు నచటఁ బెక్కుజనులు గుమిగూడి యుంటయు దిలకించెను.

“ఆ జన సమూహమేమి?” యని కుమార విజయేంద్రసింహుఁ డభయసింహుని బ్రశ్నించెను. “అది యెట్టి విషయమో నీవును గాంచెదవు కదా? ముందుకు నడువు” మని అభయసింహుఁడు బదులు పలికెను.

కుమార విజయేంద్రసింహుఁ డాజనసమూహమును సమీపించినంత నా గుంపు విడిపోయెను. అచట నొకటి రెండు కాగడలు వెలుగొందుచుండెను. ఆప్రాకారమందు, క్షత సింహుఁడు మృతప్రాయుఁడయి నెత్తురునందు జొత్తిల్లి పడియుంటఁ గుమార విజయేంద్రసింహుఁ డవలోకించెను. వాని వక్షస్థలమున నొక కైజారు నాటుకొని యప్పటివఱ కటులనే యుండెను. అట్టి విచిత్ర హత్యావిషయము దిలకించి కుమార విజయేంద్రసింహుఁ డభయసింహునితో, “మిత్రమా! తుదకు వీనిని తుదముట్టించితివి కదా? అనెను.

“బాగు! నే మిటుల నొక్కమాఱుగ నెవరినైన మడియింతువా”

"అగునో, వీని నెవరు మట్టుపెట్టిరి?"

"నే నెఱుఁగను."

"ఇతఁ డిచటి కెటులవచ్చెను?"

"మేము గస్తీ దిరుగుచుఁ దిలస్మము వెనుకకుఁ బోయితిమి. అచ్చోటఁ గొందఱు మనుష్యులు కలహించుచుంట దవ్వుననుండి గాంచితిమి. మేము వారిని సమీపించునంత నచట శ్వేతసింహుఁడు మాత్రము భూమిపయిఁ బడి గిజ గిజ తన్నుకొనుచుండెను. తక్కిన వారలు పారిపోయిరి. పిదప మోహనసింహుని స్కంధావారమునకుఁ బనిచి యచటనుండి యొక డోలికను రప్పించి దానియందు వీని నాకృతినే యిచటికి గొని వచ్చితిమి.

"ఇది మిగుల నాశ్చర్యముగ నున్నది. అటులయిన వీనిం బిలుకు మార్చిన వారెవరు? బాగు! వీని ఱొమ్మున నాటియుండిన కైజారునైనను వెడలింపవలదా? ఇంతటి కాఠిన్యమా!"

అంత నభయసింహుఁడు శ్వేతసింహుని వక్షస్థలి నాటి యుండిన కైజారు వెడలలాగి నీటియందు గడిగి శుభ్రపఱచి దానిని కుమార విజయేంద్రసింహుని యొద్దకుఁ దీసికొనివచ్చెను. ఆ కాగడాల వెలుతురున నా కైజారు పిడి యందు సన్నని లిపితో, "సౌదామిని" యని చెక్కఁబడి యుండుట నభయసింహుఁడు గాంచి కుమార విజయేంద్రసింహునితో, "మిత్రమా! ఇటు చూడుము. దీనిపయిని సౌదామిని నామము చెక్కఁ బడియున్నది. ఈ కైజారు నేను బాగుగ నెఱుంగుదును. ఇయ్యది నిరంతరము సౌదామిని కటి ప్రదేశమున బంధింపఁ బడియుండును. ఈ కైజా రిటకేల వచ్చెనో తెలియఁజాలము. సౌదామినియే వీని హత్యగావించి యుండునా? కడు వింతగ నున్నదే?" యనెను.

మోహన:- పాపమా సౌదామిని కుమారి కరుణాదేవితో నా కొండ

గుహయందు పరితపించుచున్నను. నారి కచటఁ బ్రకాశమున
కై యొక దివ్వెయేనియుఁ గలుగదు కదా?

విజయే:- అగుచో, నీ కైజా యిచటికెటుల వచ్చి యుండును?

అభయ:- ఇద్దియుఁ గాక ఖేతసింహుఁ డిచటికేల వచ్చినదియుఁ దల
పోయ వలసియున్నది. ఇతఁడు విక్రమసింహుని కొలువునందుఁ
జేరి యున్నాఁడు. మఱియు విక్రమసింహుని సచివుఁ డిచటి క
రుదెంచి మన సఖ్యత నర్థించియుండెను గదా! ఇది మిగుల న
సందర్భముగఁ దోఁచుచున్నది.

విజయే:- విక్రమసింహుని సచివుని నిచటికిఁ బిలిపింపుము!

అంత నభయసింహుఁడు మోహనసింహుని దెసఁగని, "నీ వేగి
వాని నిచటికిఁ గొనిరమ్ము" అనెను

మోహనసింహుఁ డచటినుండి వెడలి విక్రమసింహుని
ప్రధానుని నిద్దురనుండి మేలొల్కొల్పి కుమార విజయేంద్ర
సింహుని పనుపు వాని కెఱింగించెను. పాప మతఁడు తొ
ట్రుపాటుచుఁ ద్వరితముగఁ గుమార విజయేంద్రసింహుని చెంతకు వ
చ్చి నిలిచెను. ప్రభాకరసింహుఁడు నచటికి వచ్చిచేరెను.

విక్రమసింహుని ప్రధానుఁ డచట మృతప్రాయుఁడై పడియుండి
న ఖేతసింహుని గాంచి నతనే, "చాలును. ఈ దురితాత్మునకుఁ ద
గిన శిక్షయే లభించినది. ఇఁక వీని యనుచరులగు దాపురాత్ ఖా నిబ్రి
హీములు మిగిలియున్నారు. వారికి నిట్టి స్థితియే సంభవించిన నా హృ
దయ సంతాపాగ్ని చల్లారును." అనెను.

విజయే:- (విక్రమసింహుని ప్రధానితో) ఇతఁడు మీ కొలువును ద్య
జించి యుండెనా?

ప్రధాని:- ఔను. మా భూపాలుఁడు బంధనావిముక్తుఁడయి రాజ్య
మున కరుదెంచిన తోడనే కుమార విజయేంద్రసింహుని మెడ

ల ద్వేష భావము గల వారెల్లరు నా కొలువు విడిచి పోవల యునని శాసించెను. అంత నితఁడు తన పరివారముతోడను దావూత్ ఖా నిబ్రహీముల తోడను గుమారి గడమునుండి వెడలి పోయెను. పిదప భూపాలుఁడు వీరికై వెదకించెనుఁగాని జాడ తెలియదయ్యెను.

ఇవ్విధంబున వారలు సంభాషించుచుండ శ్వేతసింహుఁడు రెండు మూఁడుమాఱు లుద్గారములను వెడలించి తోడనే యూపిరి విడిచి పెట్టెను. కుమార విజయేంద్రసింహుఁ డభయసింహునితో, నిత డిపుడు మృతినొందినాఁడు. కొదువ కార్యములను గూడ నెఱపింపుము. మఱియు నీ కైజాతుకూడ నీ యొద్దనే యుండనిమ్ము. రేపటి దినమున గాంచనగు” ననెను.

అభయసింహుఁడు శ్వేతసింహున కగ్ని సంస్కారము నెఱపుటకయి తగు గట్టుబాటుల నొనరించెను. పిదప నందఱు దమతమ గుడారములను జేరి విశ్రమించిరి.

పదునాల్గవ ప్రకరణము.

తెల్లవాఱిన పిదపఁ గుమార విజయేంద్రసింహుఁడు స్నాన సంధ్యాది నిత్యకృత్యంబుల నిర్వర్తించుకొని తిలస్మమును ఖండించుట కుపక్రమించెను. మఱియు నైయారుల నందఱను వెంట నిడికొని తిలస్మ మందిరమునఁ బ్రవేశించి నిన్నటి విధంబుననే యంతర్భవన మార్గమున యా యుద్యానవనమందుఁ జొచ్చి కాఱురాళ్లతో నిర్మింపఁబడి యున్న బారహదరీలోని కేగి యందుఁ గూర్చుండిరి. పిమ్మటఁ గుమార విజయేంద్రసింహుఁడు తన వెంటఁ గొనిపోయిన తిలస్మపుస్తకమును

తెఱచి యిటులఁ జదువ నారంభించెను.

"మీ రెపు డుద్యానవనమందలియంతర్భవనమునఁ బ్రవేశించి యందలిపాగనుండి తప్పించుకొనుచుఁ దీఁగెలను ఖండించివైచెదరో, యటుపిమ్మటఁ గొంత సేపటికాపాగయంతయుఁ ఖలుమార్గంబుల వెడలిపోవును. నల్లని రాళ్లతో నిర్మింపఁబడిన బారహదరీయందలి చంద్రకాంతశిలావినిర్మితంబగు సింహాసనముపయి నొప్పుచుండు నీలంపురాతిపైఁ గొంత లిఖించియుంట మీరు గాంచెదరు. ఆ రాతిని తాఁకిన మాత్రముననే మానవుని దేహమం దొక విధంబగు వికారమును జనింపఁజేసి మూర్ఛాగతునిగ నొనరించును. కాని యిప్పు డంతర్భవనములోని తీఁగెలు ఖండింపఁ బడియుండుటచే నా ప్రభావమంతయు నడుగంటిపోవును. కారణం బేమన, భూమిలో నుండి యీ యంతర్భవనము బారహదరీ వఱకు వ్యాపించియుండెను. మఱియు బారహదరీ యందలి సింహాసనమున కంతర్భవనంబునఁ గల తీఁగెలతో సంబంధము గలదు. ఆ తీఁగెలొక విధంబగు మసాలాల తోడను మందుల తోడను నిండియుండెను. మఱునటి దినమునఁ దొలుత పాగనిండియుండిన గదిలోనికేగవలయును. నేఁడు పాగ యేమియుఁ గాన్పింపకుండును. ప్రకాశమునకయి కరదీపికలను వెంటఁగొనిపోవనగును. మఱియు, దాని లోనికి నిర్భయముగ నేగి నీ కొఱకచట నెంత ధనము భద్రపఱుపఁబడియుండెనో పరికింపుము. ఆ ధనమంతయు వెలుపలకుఁ గొనిపోయి మీ యిష్టానుసారము జాగ్రత్త పఱచుకొనవచ్చును. కాని, యెంత దనుక నీ ధనమంతయు వెలుపలకుఁ గొనిపోబడదో యంతదనుక తిలస్మమును ఖండించు కార్యమెద్దియుఁ జేయరాదు. బారహదరీయందుఁ జలువరాల గద్దియపయి నే నీలంపురాయి స్థాపింపఁబడియుండెనో దానిని కూడ వెడలించి కొనిపోవుఁడు. అయ్యది వాస్తవముగ నీలంపురాయి కాదు. అది యొక మంజూషము. దాని తాళపు చెవియు మీ కా

తిలస్మమందే లభింపఁ గలదు."

కుమార విజయేంద్రసింహుఁ డావిధంబంతయు మఱియొకమాటు చదివి యామాటలందఱకు వినిపించెను. పిదప వారందఱానాగదిలోని కేగుటకు సంసిద్ధులయిరి. అభయ మోహనసింహ యోగీంద్రనాథులు కరదీపికలను వెలిగించుకొని కుమార విజయేంద్రసింహుని వెంట నా యంతర్భవనములోనికిఁ జనిరి. ఆ కరదీపికల ప్రకాశమందా ఖండింపఁబడిన తీఁగెలు యిటునటు వ్రేలాడుచుండుటయు నా గది మిగుల విస్తీర్ణము గలిగియుండుటయుఁ గనుగొనిరి. అందు వేలకొలఁది యినుప పెట్టెలు రౌప్యమంజూషములు నలువైపుల నిండియుండెను. ఆ గది యందొక వైపున గోడకు తాళపుజేగుత్తులు వ్రేలాడుచుండెను.

కుమార విజయేంద్రసింహుఁ డా తాళపుజేగుత్తులను గాంచి యివియే యీ పెట్టెలకు దెఱచు తాళపుచెవులయి యుండునని తలంచి వానిని దీసి యొక పెట్టెను దెఱచి చూచెను. దాని యందు మిక్కిలి వెలపొడుగు పచ్చలతోఁ బొదుగఁబడిన స్త్రీ జనోపకరంబులగు బంగరు తొడవులు నిండియుండెను. తోడనే దానిని బంధించి వైచి మఱియొక పెట్టెను దెఱచెను. దాని యందమూల్య మరకత స్థాపితంబులగు కరవాలములు కైజారులు మున్నగు యుద్ధోపకరణములు పెక్కు గలవు. కుమార విజయేంద్రసింహుఁ డాపెట్టెను గూడ బంధించివైచి యభయసింహునితో, "మిత్రమా! ఈ గది యందే మిక్కిలి గొప్పసంపద గలదు. ఇపుడు వీనన్నింటిని దెఱచి చూచు నగత్యమేమియుఁ గలుగదు. ఈ పెట్టెలన్నింటిని సాధ్యమగునంత శీఘ్రముగ వెలుపలకు వెడలింపవలయును. మన మొకటొకటిగ పెట్టెలను దెఱచిచూచి దేవీస్థానమునకుఁ బుత్తెంచుచుందము" అనెను.

"మన మెంత తొందరగ కార్యమునొనరించినను నీ పెట్టెలన్నింటిని వెడలించుట కనీస మొకపక్షమయినను బట్టును. మఱియు మ

న మొక టొకటిగఁ బెట్టెలను దెచ్చి గాంచుచుండినఁ బెక్కుదినములు గతించిపోవును. అంతదనుక శేషించియుండిన తిలస్మఖండనము నిలిచి పోవును. కావునఁబెట్టెలను దెచ్చి చూడకయే వానిని దేవీగడమునకుఁ బుత్తెంచు చుంట మంచిది. మన మన్నికార్యములఱ్యుండి తీరికఁ గనిన పిదప వానిని దెచ్చి చూడ నగును. వాని యందెంత సంపద నిండి యుండెనో యెవరెఱుంగుదురు? వాని సంరక్షణార్థమై యింటటి గొప్పతిలస్మమును నిర్మింప వలసివచ్చె" నని యభయసింహుఁడనెను

ఈ యాలోచన కుమార విజయేంద్రసింహునకు యుక్తముగ దోచెను. మోహనసింహ యోగీంద్రనాథులు నదియే యుత్తమ మనిరి. పిదప వారలా యంతర్భవనమునుండి చావడిలోనికిఁబోయి రాత్రి పలకతో నా మార్గమును మూసివైచి తాళముబిగించి యా నిశాత గృహము నుండి తమ శిబిరమును జేరుకొనిరి.

పదునేనవ ప్రకరణము.

తిలస్మము నుండి ఖజానాను వెడలించి దేవీగడమునకుఁ బుత్తెంచుటయం దభయసింహునకుఁ గొన్నిదినములు పట్టెను. కారణం బేమన, వాని వెంట పహారామున్నగుఁ గట్టుబాటులను గావింపవలసి వచ్చెను. వార లనుదినము తిలస్మములోనికేగి జాము పగలుండగనే వెలుపలకు వెడలి వచ్చుచుండిరి. ఆ సంపద నంతయు దేవీ గడమునకుఁ జేర్చువఱకు దిలస్మఖండనము నిలిచియుండెను.

ఒక నాటిరాత్రి కుమార విజయేంద్రసింహుఁడు దన పర్యంకము పయిఁ బవళించియుండెను. కుమారి కరుణాదేవి వనకన్యక లందలి జ్ఞప్తి వానికి నిద్దురఁగలిగింపకుండెను. ఇవ్విధంబున నతఁ డర్ధరాత్రిము

వలెనుఁ గడపె తుదకు గాఢనిద్రయందుఁ జొక్కియుండెను. తెల్లవాఱిన పిదప రెండు గడియలు ప్రొద్దెక్కినను నతఁడు దన కన్నులను దెఱవఁ జాలకుండెను.

పిదపఁ గొంతసేపటికి కుమార విజయేంద్రసింహుఁడు బాగుగ మెలఁకువఁబొంది గాంచునంత, దిలసద్మసమీపమునఁ దాను నిదురించుచుండిన గుడారమును గానక, సర్వవిధాలంకార పరిశోభితంబగు నొక సుందర మందిరముం గాంచి, నివ్వెఱపడఁ దొడంగెను. ఆ మందిరమునకుఁ బయిభాగమునఁ బెక్కు గులోబులు, కాంచదివ్వెలు మున్నగునవి వ్రేలాడుచుండెను. కుమార విజయేంద్రసింహుఁడు నలు దెసలాశ్చర్యముగూడిన చూపులతోఁ జూచుచు నది యొక పెద్ద దివానుఖానా యని తెలిసికొనెను. ఆ మందిరమునకు మూఁడు తట్టులఁ జంద్రకాంతశిలావినిర్మిత కుడ్యంబులును నాల్గవవైపున మిగుల సొబగులీను పెద్ద పెద్ద ద్వారములును గలవు. అవి యిపుడు బంధింపఁబడియుండెను. కాంచదివ్వెలయందుఁ గొన్ని మైనపువత్తు లింతదనుక వెలుగుచుఁ బ్రకాశము నిచ్చుచుండెను. ఆ గోడలకుఁ బయిభాగంబున నలుపార్శ్వంబుల మిగుల సుందరులగు యోషామణుల చిత్రపటములు వరుసలుదీర్చి కట్టఁబడియుండెను. మఱియు నా మందిరమున నిలువులెత్తుగల నొక స్త్రీవిగ్రహము దన సమీపమునన్న మేజాబల్లపయి నొక చేతినునిచి గోడను నానుకొని నిలిచియుండెను.

కుమార విజయేంద్రసింహుని చూడ్కు లాచిత్రపటములపయినుండి పరుగిడుచు నా స్త్రీ విగ్రహముపయిఁ జిక్కుకొనెను. తోడనే పెక్కు తలంపులు వాని హృదయాంతరాళమునుండి వెడలివచ్చెను. అతఁడు తన సమీపమునఁ గూర్చుండి యున్న నొక మిత్రునితో సంభాషించు చుండినటుల సన్నని యెలుంగుతో:-

“అహో! ఈ విగ్రహమునకు మించి యధిక దర్శనీయంబగు బ

దార్ఢ్య మెద్దియు నీ దివానుఖానా యందు గలుగదు. నే నెవరి యందలి మోహాతిశయంబున నిరంతరము బరితపించుచుంటినో, యీ విగ్రహ మామె ప్రతి స్వరూపమనుట కెట్టి సంశయమును గలుగదు. ఆహా! ఏమి యీ మనోహరమూర్తి యని" పలుకుచుఁ దెప్పున లేచి కూర్చుండెను. పాల్కియు నా ప్రతిమను సమీపించి నిలువఁబడెను. ఆ ద్వారము లన్నియు మూసి యుండెను గాని, ప్రతి ద్వారముపయినను చిన్న చిన్న కాంచ గవాక్షములు నిర్మింపఁబడి యుండుటచే నా గవాక్షములనుండి లోన ప్రవేశించుచుండిన ప్రకాశము సరాసరిగ నా యువతీ విగ్రహముపయిఁ బడుచుండెను.

ఏ విగ్రహరాజమును గాంచుటకయి కుమార విజయేంద్రసింహుఁడు తన శయ్యనుండి లేచెనో యా ప్రతిమ వాస్తవముగఁ గుమారి కరుణాదేవి ప్రతి స్వరూపమయి యుండెను. కుమార విజయేంద్రసింహుఁ డా ప్రతిమను బాగుగ నవలోకించుచు, దనలోఁ దా నిటులఁ బలుకఁ దొడఁగెను.

"ఆహా! ఈ విగ్రహ మెంత మనోహరముగ నున్నది. దీని నిర్మాణమం దా శిల్పికారుఁ డెంత పాటుపడెనో కదా? ఈ విగ్రహము కుమారి కరుణాదేవి ప్రతికృతి యనుట యం దెట్టి సంశయమును గలుగదు. అటులనే సోగలగు కనుదోయి. వాని యందలి కనురెప్ప లెంత స్పష్టముగఁ గనుపించుచుండెను! అయ్యారే! నును చెక్కులలపయి గులాబీరం గెటుల నీటుఁగుల్కుచున్నది! వహ్వారే! మృదులాధరమందలి తాంబూల రాగమును జిఱునగవు రేఖ లెంత స్వభావసిద్ధముగ నున్నవి! భళిరే! చెవులయందుఁ గర్ణభూషణములును నవరత్నఖచిత స్వర్ణ శిరోభూషణంబులును నాశికాభరణంబులగు వజ్రంపు పుడకలును గంఠమం దలంకరించిన యమూల్య కంఠమాలయు స్వర్ణాలంకారములును నెంత బాగుగను స్వచ్ఛముగను దృష్టి పడుటలేదు! కంఠహార

మునకు మధ్య దళముకొన్న మాణిక్యములకుఁ జుట్టుఁ గల కుందనంపు పనితనంబున నా శిల్పికారుఁడు తన నేర్పంతయు వెచ్చించి యుండెను గదా! కంఠమాలయే యననేల? చేతుల యందలి కంకణములు, పోచీలు, వ్రేళ్లయందలి బట్టువు లెంత సొగసుగ నుండలేదు!"

హా! కరుణాదేవి! నీ వీపు డిచట నెట్టి స్థితియందుంటివి? యని పలికి కుమార విజయేంద్రసింహుఁ డాప్రిమను దదేకదృష్టిఁ జూడ దొడంగెను. అంత నా మందిరోపరిభాగమం దెచటనో పాఁజేబుల చప్పుడు వానికి వినవచ్చెను. వెంటనే కుమార విజయేంద్రసింహుఁడు త్రుళ్లిపడి నలుదెస్సలం బరికించి యిటుల యోజింపఁ దొడంగెను.

“బాపురే! నే నీతావున కెటుల వచ్చితిని? నన్నెవరు కొనివ తెచ్చిరి? నా బహిఃప్రాణమగు కరుణాదేవి స్వరూపమును జూపించి నా కతఁడు సుఖమునే కలిగించెను. అన్నా! నే నివియన్నియు స్వప్నమందు గాంచుట లేదుకదా? ఆఁ! ఇయ్యది స్వప్నమే యగును. పరియంకము పయిఁ బరుండెదను గాక” యని తలంచి కుమార విజయేంద్రసింహుఁ డటుల నొనరించెను. అతఁడు పరుండి కనులు మూసికొనెను గాని, నిద్ర యెటుల పట్టును? అంత పాఁజేబులసవ్వడి మరల వానిని తొట్రుపఱచెను. ఈ మాఱు కుమార విజయేంద్రసింహుఁడు శయ్యనుండి లేచి తిన్నగా ద్వారములున్న వైపునకేగి వరుసగ నేడు ద్వారములను దెఱచిచూచెను. అంత నొక పచ్చని పూఁదోట వానికి దృష్టిపడెను. అపుడాసమయ మొక జాముప్రొద్దెక్కియుండెను.

ఆ శృంగార వన మడవి పూవులతోడను బహువిధంబులగుఁ దీవెలతోడను నయనోత్సవముగనుండెను. ఆ యుపవనమునకు మధ్య నొక కమలాకరము నిర్మలవారిపూరితంబయి చెన్నలరారుచుండెను. కుమార విజయేంద్రసింహుఁ డాకొలని యొద్దకుఁ బోయి చేరుకొనెను. దాని లోనికిఁ దిగిపోవుటకు సుందరంబులగు సోపానములు కాఱురాళ్ల

త్తో నిర్మింపబడి యుండెను. ఆ మెట్లకుఁ బయి భాగమున రెండు వటవృక్షములు గుబురుగాఁ బెరిఁగి యుండెను. ఆ సోపానము లన్నింటి యందును తటాకజలముఁ గొంత భాగము దనుకను నా పాదపంబుల ఛాయ వ్యాపించియుండెను. మఱియు నా రెండు చెట్లక్రిందను జలువరాళ్లతో నిర్మింపఁబడిన రెండు వేదికలు కలవు. ఎడమ వైపు తిన్నెపయి నతిమృదులంబగు నొక రత్నకంబళము పఱువఁబడియుండెను. దాని పార్శ్వంబున జలముతో నిండిన యొక రౌప్యకలశమును నొక వైపున గొంత చీరఁబడిన పలుదోము పుడకయు నుండెను. మఱియు నొక రౌప్యాసనము పయి నొక పట్టుధోవతియు నంగవస్త్రమును ధరించుటకు రాజోపయుక్తంబగు విలువపాడవుదుస్తులును గలవు.

కుడివైపు జగతి పయి నొక రౌప్యాసనముఁ బూజా ద్రవ్యంబులు గలవు. మఱియు నచట నవరత్నఖచితంబులగుఁ గొన్ని స్వర్ణపాత్రలు నుద్ధరిణి మున్నగు నవి పరిశుభ్రముగ దోమఁబడి యుంచఁబడి యుండెను. అచట నొక మెత్తని చిత్రాసనమును గలదు.

"ఇవి యన్నియు నెచటినుండి వచ్చెను? వీనిని గొని తెచ్చి యిచట నుంచిన వారెవరు? ఈ స్థానమునకుఁ బేరేమి? ఈ భవనమున కధికారి యెవరు?" యిట్టి విధంబులగుఁ బెక్కుసంగతులను గుమార విజయేంద్రసింహుఁ డక్కజపడుచుఁ దలపోయఁ దొడంగెను. అంత వాని దృష్టి పూజా ద్రవ్యములుంచఁ బడిన తిన్నెకు సమీపమున నున్న చెట్టుకొమ్మకు వ్రేలాడుచుండిన నొక కాగితము పయిఁ బడెను. మఱియు దాని పయి నేదియో లిఖించి యుండుటయుఁ గనుగొనెను. కుమార విజయేంద్రసింహుఁడు దాని సమీపమునకుఁ జని దానిని జదువుకొనెను. ఆ కాగితమునం దిటుల వ్రాయఁబడి యుండెను.

"కుమార విజయేంద్రసింహా! ఈ సామానులన్నియు నీ కొఱకిందుఁ జేర్పఁబడెను. మడుఁగు నందు జలకమాడి వీని నన్నింటి నుప

యోగించు కొనుము. నేఁడు నీవు మా కతిథివి."

"ఇది యెట్టి విచిత్రము! మిక్కిలి విలువగల సామానుల నిచటఁ జేర్చియుంచిరి కాని, పేరున కొక్క మనుజుఁడేనియుఁ గనిపించుట లేదు. ఈ శృంగారవనము గంధర్వులు విహరించునది కాదుగదా! ఈ యుపవనమం దింకను నెట్టి వింతలు కలవో చుట్టి చూడవలయును. పిదప స్నాన మాచరింపనగును ఇపు డింతప్రొద్దెక్కి యుండినను తెఱువఁబడిన ద్వారమొక్కటేనియుఁ గనిపించుటలేదు. అట్టి ద్వారము గనఁబడిన నే నాద్వారముగుండా వెలుపలకు వెడలి పోయి నాస్కంధావారముకు జేరుకొందును గదా! కాదుకాదు. ఆటుల లోనరింప రాదు. ఈ స్థానమునకు యజమానిమెవరో, నన్నిచటి కేల కొని తెచ్చెనో, యీ విషయములు తెలియుదనుక నీతోఁటనుండి వెడలిపోవుటకు నామానసం బెటుల నిచ్చగించును?" ఇట్టి విధంబులగుఁ బెక్కు సంగతులను దలపోయుచుఁ గుమార విజయేంద్రసింహుఁ డాతోఁట యందు గ్రుమ్మరఁ దొడంగెను.

ఏ గది యందు కుమార విజయేంద్రసింహుఁడు గన్నులఁ దెఱచెనో యా గది యా తోఁటకుఁ బడమటి వైపునఁ గలదు. పూర్వపు దిశయం దెట్టి కట్టడములును లేవు. కుమార విజయేంద్రసింహుఁ డటులఁ గ్రుమ్మరుచు, నుత్తరము వైపున నొకద్వారమును గాంచెను. ఆ ద్వారము తూర్పువైపుగదితో సంబంధించి యుండెను.

కుమార విజయేంద్రసింహుఁ డామార్గమున లోనికేగఁదలంచి యా కవాటమును నెట్టిచూచెను గాని, యది బంధింపఁబడియుండెను. నిరుపాయుఁడయి యతఁడు ముందునకు సాగిపోయెను. పుష్పవృక్షంబులను గుల్మలతాదులను మిక్కిలిసుందరంబగు వృక్షపంక్తులనుఁ జుట్టిపోవుచు నా తోఁటదక్షిణదిశకుఁ బోయి చేరెను. అచట నొక చిన్నకట్టడముగాన్పించెను. దాని ప్రాకారము పయిని పాయఖానా

యని వ్రాయఁబడియుండెను. అచట నొక మ్రానుబల్లపయి జలమునింపిన కలశ మొకండుగలదు.

పగ లొకజాము న్నరకుఁ బయిగాఁ గడచియుండెను. కుమార విజయేంద్రసింహుని దేహము దొక విధంబగు వికారము జనించుచుండెను. తుదకతఁడు కొంతసే పెద్దియో తలపోసి బల్లపయి నుండిన కలశమును దీసికొని పాయఖానా లోని కేగెను. అటు పిమ్మట నతఁడా మడుగు వందు పాదప్రక్షాళనము గావించి మెట్ల కెడమవైపునున్న తిన్నెపయిఁ గూర్చుండి పలుదోముకొనెను. పిదప నా కొలని యందు స్నానమాడి కాష్ఠ్యాసనమున నుంచఁబడియున్న పట్టుధోవతిని ధరించి కుడివైపు వేదికపయిఁ గూర్చుండి సంధ్యపూజ నొనరించెను.

ప్రాతఃకాలీన సకలకార్యములనుండి నిర్వృత్తి బడసిన పిదప కుమార విజయేంద్రసింహుఁడు తాను నిద్దురనుండి మెలకువఁ గని లేచిన గదివైపున కేగెను. కాని, యా గది ద్వార మిపుడు బంధింపఁ బడియుండెను. ఆ ద్వారమును తెఱచుటకుఁ బ్రయత్నించి చూచెనుగాని లాభము గలుగదయ్యెను. ఆ గదికి వెలుపలి వసారాయందు సూర్యరశ్మి బాగుగ వ్యాపించియుండెను. ఆయెండ వేడిమికి సహింపఁ జాలక నెచటనైనఁ గొంత చల్లని ప్రదేశము లభించిన నచటఁ గొంతసేపు విశ్రమించు నుద్దేశ్యముతో నతఁడచటి నుండి బయలుదేరి యుత్తరపు వైపు ద్వారమునొద్ద కేగి చూచెను. ఆ ద్వార మిపుడు తెఱచియుండుటఁ గని కుమార విజయేంద్రసింహుఁడందుఁ బ్రవేశించెను.

ఆ గది యంతయుఁ జలువరాళ్లతో నిర్మింపబడియుండెను. మఱియు నంతకుఁ బూర్వ మాగది నెవ్వరో శుభ్రపరచి పోయినట్లుండునట్లు తోఁచెను. ఆ గది యందొక తావున నొక కాశ్మీరపు తివాచి పఱచఁబడియుండెను. దాని ముందుఁ బలువిధంబులగు భోజన పదార్థములు బంగరు వెండి పళ్లెరములయందు నింపి యుంచఁబడెను. మఱియు

నా తావున నొక జాబును బడి యుండెను. కుమార విజయేంద్రసింహుఁ డాజాబును దీసి చదువుకొనెను. దాని యం దిటుల వ్రాయఁబడి యుండెను.

"మీ రన్యథా తలంపవలదు. ఈ గృహము మీ యొక్క మిత్రునిది. ఇచట మీరన్ని తెఱంగుల సన్మానింపఁబడుదురు. ఇప్పుడు మీరీ భోజన పదార్థముల నారగించి దీనికి పార్శ్వమునఁగల గదిలోని కేగి కొంతతడవు విశ్రమింపుఁడు అచట మీకొఱకొక పర్యంకము పఱచఁబడి యున్నది"

కుమార విజయేంద్రసింహుఁ డా సంగతుల నెఱింగి, "ఇప్పుడే య్యది కర్తవ్యము? ఆఁకలియు నన్ను మిక్కుటముగ బాధించు చున్నది. ఈ గృహ యజమానుఁడు సమక్షమున లేనిదే యీ పదార్థములను భుజింప నా మానసం బొప్పకున్నది. మఱియు నీ గృహ యజమాని యెవ్వరైనదియు నే నెఱుంగు టావశ్యకము. అతఁడు తిరోభావంబున నా కగత్యంబగుఁ బదార్థములన్నియు సమకూర్చుచు, నన్నిటుల సన్మానించుచుండెఁగదా! అతఁడు నాపైఁ బ్రేమము జూపుటకుఁ గతంబేమి? ఎవ్వరే మార్గమున వచ్చుచున్నదియు నేఁగుచుండినదియుఁ దెలియదుకదా? ఎచట నీ భోజన పదార్థములు పచనమ్ముఁ జేయుచుందురు? ఈ గృహమేధి యొక్క దాస దాసీజనంబు లెచట నివసించుచుందురు? వారలే మార్గమున నీ గృహములోని కేతెంతురు? వారిటుల మఱుఁగుపడియుండ నేచిన నన్నేల యిచటికిఁ గొనిరావలయును?" ఇవ్విధంబునఁ బెక్కుసంగతుల నాలోచింపఁ దొడఁగెను.

కుమార విజయేంద్రసింహుఁడు దినకరప్రఖర కిరణజాలంబుల సంతప్తుఁడయి యుండెఁగదా? ఎంత దమకము క్షుద్బాధను సహింపఁగలఁడు! తుదకతఁడు నిరుపాయుఁడై యా యాసనముపయిఁ గూర్చుండి భోజన పదార్థముల వైపుకుఁ జేయఁజాచెను. మరల నన్నిరోత్త

లంచి తన కరము వెనుకకుఁ దీసికొనెను.

భుజించుట కుద్యుక్తుఁడయి కుమార విజయేంద్రసింహుఁడటులఁ దన హస్తము వెనుకకు దీసికొనినంత నొక యట్టహాసము వానికి విని పించెను. ఆతఁడు కలవరపాటుతో నిటు నటుఁ దిలకించెను గాని, వాని దృష్టిపథమునఁ గెవరును జిక్కరైరి. కుమార విజయేంద్రసింహు డింక ను నిటునటు దృష్టిసారించి చూచుచునే యుండెను. అంత వానికివ్విధంబున వినిపించెను:—

"మీరు భుజించుటయందాలసింపవలదు. శంకించుట కిది యెట్టి యపాయకరంబగు స్థానమును గాదు"

క్షుద్బాధాపీడనంబున నతఁడు వికలుఁడై యుండెను. తుద కతఁడు నిరుపాయుఁడై భుజింప నారంభించెను. భోజన పదార్థములన్నియు నొకటికి మించి మఱియొకటి స్వాదిష్టముగ నుండెను. పూర్ణముగ భుజించిన పిదప కుమార విజయేంద్రసింహుఁడు లేచి యచట నొక స్థానమున నుంచఁబడియున్న పాత్రను దీసికొని చేతులను గడుగుకొని, ప్రక్కనుండిన గది లోనికేగెను. కుమార విజయేంద్రసింహున కచట లభించియుండిన లేఖయందు వ్రాసియుండిన విధంబున నా గదియందమూల్యంబగు హంసతూలికాతల్పమొండు బాగుగ నలంకరింపఁబడి యుండెను

కుమార విజయేంద్రసింహుఁ డాశయ్యపయిఁ బరుండి పలు తెఱంగులఁ దలపోయఁదొడంగెను. ఈ గృహ యజమానిమెవరు? ఆ తఁడు నన్నింతగా గారవించియు నా యెదుటికి రాకుంటకుఁ గతంబేమి. నే నెన్నిదినంబు లిబ్బంగి నుండఁ బడియుండవలెను? నా శిరోభాసమున నైనికుల కెట్టి స్థితి యొదవియుండెనో కదా? మిత్రుఁ డభయసింహుఁ డేమని తలపోయుచుండెనో, కటకటా! ఏమి సేయుదు" నని తలంచుచుఁ తుదకు నిద్రాపరవశుఁడయ్యెను.

రాత్రి రెండు గంటలకాలము గతించునంత వానికిఁ గొంత మెలఁకువ గలిగెను కాని, యత్తి డింకను నిద్రామాంపుచేఁ బరుండియుండెను. ఉన్నట్టుండి వీణానినాదముతోఁ గంఠస్వరంబును మేళవించి పాడుచుండిన మధురగానరసము వాని చెవులకు సోకెను. విజయేంద్రసింహుఁడు తెప్పునఁ గనులు విచ్చి యిటునటుఁ బరికింపఁ దొడంగెను. మఱియు నా మందిరము తా భుజించి పరుండిన గది కాదనియు నిపుడు బాగుగ శృంగారించిన యొక బారహాదరీయం దుంటిననియు నతఁడు తెలిసికొనెను.

కుమార విజయేంద్రసింహుఁడు శయ్యనుండి లేచి, బారహాదరీ వెలుపల కేగి యిటునటు దృష్టి నిగుడించి చూడదొడంగెను. మిగుల నంధకారముగ నుండెను. దివ్వెల ప్రకాశము బాగుగ నుండుటచే యా వెలుతురునం దాయుద్యానవనము దాను పగటివేళ స్నానపూజాది కృత్యముల నిర్వర్తించుకొనినది కాదనియు; నది మఱి యొండొక యుద్యానవనమనియు నతఁ డెఱింగెను.

ఇపుడీ చీకటి సమయంబున నా యుపవనమెంత విస్తీర్ణము గలదియో తెలియుటలేదు. దాని రెండవవైపు ప్రాకారముగాని యాతోఁటకు దుదిగాని కనిపించుటలేదు. పెద్దపెద్దవృక్షము లాతోఁట యందధికముగఁ గలవు. అచటఁ బ్రకాశించుచుండిన దీపకాంతులయందుఁ గొంత దూరమున నప్సరసలనుబోలు కొందఱు సుందరీమణు లిటునటు సంచరించుచు నొకప్పుడు పాడుచు మఱియొకమాఱు వాయించుచు దృష్టిఁబడుచుండిరి. ఆ స్త్రీజనంబుల ప్రవర్తనఁ గుమార విజయేంద్రసింహుఁడు కొంత దవ్వున నిలిచి యవలోకించుచుండెను. వారు పరస్పరమునఁ బరిహాసించుకొనుచు నొక వృక్షశ్రేణినుండి మఱియొక వృక్షశ్రేణియందుఁ గ్రిమ్మరుచుండిరి. కుమార విజయేంద్రసింహుఁడు తన మనస్సును బట్టఁజాలక నెమ్మదినెమ్మదిగా వారిని స

మీూపించి యచట నిలిచెను.

ఆ యువతీమణులందరుఁ గుమార విజయేంద్రసింహుని గాంచి నంతనే యచట నిలిచి పరస్పరమున నేద్దియో సంభాషించు కొనఁదొడంగిరి. కాని, వారి ప్రసంగ మించుకేనియుఁ గుమార విజయేంద్రసింహున కవగతము గాక యుండెను. వారి కరపాదంబుల చలనభావంబులఁ దనను గాంచి వార లక్కజ పడుచుండిరని యాతఁ డూహించెను. అంత నొకపడఁతి కొంత ముందునకు వెడలివచ్చి కుమార విజయేంద్రసింహుని సమీపించి, "నీవెవరవు? మా యనుజ్ఞను బడయకయే యీ వనంబునఁ జొచ్చుటకుఁ గతంబేమి? యని వానిని ప్రశ్నించెను.

కుమార విజయేంద్రసింహుఁ డా యంగనామణిని దొలుత బాగుగ నిదానించిచూచి యామె మిగుల సుందరియుఁ జంచలనేత్రియు నని తలఁచెను. పిదప నామెతో, "ఈ యుద్యానవన మెవ్వరిదో నే నెఱుఁగను. విహరించుట యందెట్టి యాటంకము గలుగకుండిన నీ శృంగారవన మెవ్వరిదియో తేటపఱుపు" మని పలికెను.

స్త్రీ:- తొలుత నా ప్రశ్న కుత్తరము నొసంగుము. పిదప నీ ప్రశ్నకుఁ బ్రత్యుత్తరం బిడెదను.

విజయే:- నే నిచటి కెటులవచ్చితినో యించుకేనియు నెఱుఁగను.

స్త్రీ:- "బాగు! బాగు!! ఎంత మాయలమారివి?" యని పలికి తన తోడి వారలవైపునకుఁ గాంచి "నెచ్చెలులారా! ఇటు రండు. ఎంతటి యమాయకుఁడగు చోరుఁడు మన తోఁట యందుఁ జొచ్చెనో చూడుఁడు?" అని కేకలిడెను.

అంత నా యంగనామణు లందఱచటికిఁ జేరి కుమార విజయేంద్రసింహుని జుట్టుకొని నిలిచి వానితో, "నిజం బెఱింగింపుము. నీ వెవరవు?? ఇచటి కేలవచ్చితివని" ప్రశ్నింపసాగిరి.

రెండవస్త్రీ:- ఏమైనను ముచ్చిలించియుండఁడు గదా? అక్కలారా! వీని నడుమును తడవి చూడుఁడు!

మూఁడవస్త్రీ:- తప్పక నేదియో దొంగిలించియే యుండును.

నాల్గవస్త్రీ:- చెలులారా! ఇతఁడు తన రూపమెట్టుల దిద్దుకొనియుండెనో కనుఁగొంటిరా? తనను గాంచి యొక రాజకుమారుఁడని భ్రమింతుమని కాఁబోలు.

ఐదవస్త్రీ:- నిపుణులగు చోరు లిట్టులనే చేయుచుందురు.

మొదటిస్త్రీ:- (విజయేంద్రసింహునితో) బాగు! ఈ దుస్తుల నీవెచట ముచ్చిలించితివో తెలుపుము.

ఆ యువతీగణముల పలుకులన్నియు నాలించి కుమార విజయేంద్రసింహుఁడు మిక్కిలి కలఁతనొందుచు, "అకటా! నేనెట్టి యిక్కట్టులఁ జిక్కుకొంటిని? నా కేమియుఁ దోఁచకున్నది. తప్పక నన్నీకుటిలాలకలే యిక్కడకుఁ జేర్చియుందురు. మఱియుఁ బైపెచ్చు నేనొక దొంగనని పలుకుచున్నారు. ఇపుడు కర్తవ్యంబెద్దియని కొంత తడవు చింతించి, పిదప నా యువతీమణులతో నిట్టులఁ బ్రసంగించెను.

విజయే:- మీరలే నన్నిచటికిఁ గొని తెచ్చితిరనుట నే నిపుడెఱింగితిని.

మొదటిస్త్రీ:- చాలుఁ జాలును. నిన్నిచటికిఁ గొని తెచ్చుటకు మా కగత్యమేమికలదు? నీవు పరితోషించి మాకేమి యొసంగఁబోయెదవు? ఇపు డిట్టి మాటల వలని ప్రయోజనమేమి? నీ వేమో దొంగిలించుటకే యీతోఁట యందుఁ జొచ్చియుంటివి?

విజయే:- నా కిచటికి వచ్చుటకును బోవుటకును మార్గమే తెలియదు. మీరిపుడు మార్గమును జూపించిన నేనిచటనుండి వెడలిపోవుదును.

రెండవ:- ఆహా! ఏమియు నెఱుంగని వానిం బోలి నటించుచుంటివి? నీ విచటికెటు వచ్చి యుండ మార్గమేల తెలియకుండును?

మూఁడవస్త్రీ:- నెచ్చెలీ! నీవు గ్రహించలేదు. ఇతఁడు మనలను జా

గురించి పాటిపోవుటకుఁ దలఁచుచున్నాఁడు.

నాల్గవ స్త్రీ:- అగుచో, వీని నిపుడే బాధించి కొనిపోవలయును.

విజయ:- బాగు! నన్ను బాధించి యెచటికి గొనిపోయెదరు?

మొదట స్త్రీ:- మా మహారాణి సమీపమునకు.

విజయ:- మీ రాణి పేరేమి?

మొ. స్త్రీ:- మా రాణినామమును నోట నుచ్చరించుట కెవ్వరికి సామర్థ్యము గలదు?

విజయ:- మీ రాణి పేరెఱిఁగించుటయందును నాటంకముగలదా?

రెం. స్త్రీ:- ఆటంకమా? ఆమె పేరెత్తిన మాత్రముననే నాలుక తెగి క్రిందఁబడును.

విజయ:- అగుచో, మీ రామెతో నెట్లు సంభాషించెదరు?

రెం. స్త్రీ:- మా యజమానురాలి ప్రతిమతో సంభాషించెదము. మేమామె సమ్ముఖమునకు బోఁగూడదు.

విజయ:- మీ రెవరి సేవకురాండ్రని మిమ్మెవరేనియుఁ బ్రశ్నించిన నేమని తెలుపుదురు?

మూ. స్త్రీ:- మా పూజ్యురాలగు రాకుమారి ఛాయాపటమును మా కంఠములం దలంకరించుకొని యున్నాము. అందువలన మే మెవరి పరిచారకుల మైనది యెఱుఁగఁగలరు.

విజయ:- ఏమి! దాసీ జనులను గుర్తించుటయందును భేదము గలుగుట కిచట నెందఱు రాకుమారిలు గలరు?

మొ. స్త్రీ:- ఇచట నిరువురు రాకుమారిలు గలరు. కాని యెవరును దమ యేలిక నామము నోట నుచ్చరింపరాదు. తమ యేలిక పరిచయమును గలిగించు నగత్యము గలుగునేని కంఠమందలి పటమును జూపించు చుందుము.

విజయ:- మంచిది. నా కాపటమును జూపింపఁ జాలుదురా?

"మంచిది. చూడుండ" ని పలికి యొకతె తన మెడ యందు వ్రేలాడుచుండిన యొక చిన్నపటమును దీసి కుమార విజయేంద్రసింహునకు నగపఱచెను. ఆ ఛాయాపటమును గాంచినంతనె కుమార విజయేంద్రసింహుని స్మృతితప్పిపోయెను. "ఆహా! ఇయ్యది కుమారీ కరుణాదేవి ఛాయాపటము. అట్టులయిన వీరందఱు నామె పరిచారికలగుదురా? కాదు కాదు. కుమారి కరుణాదేవి యిచటి కేల వచ్చును? ఈ భవనమెవ్వరిదో వీరి నడిగి తెలిసికొనియెదగాక యని తలంచి యా మగువలం గని "ఈపట్టణమునకుం బేరేమి? ఈ భవనమెవ్వరిది" యని ప్రశ్నించెను

మొ. స్త్రీ:- ఈ పట్టణమును జత్రి నగరమనియెదరు. కారణమేమన, నిచట నివసించు వారందఱి మెడలయందును రాకుమారి చిత్రపటములు వ్రేలాడుచుండును.

విజయే:- ఈ పట్టణమునకీ నామ మెప్పటినుండి గలిగెను?

మొ. స్త్రీ:- వేయి సంవత్సరములకుం బూర్వము నుండియు నీపట్టణమునకిదియే పేరు. మఱియు నిట్టి ఛాయాపటము లెన్నితరముల నుండియో దాసీజనుల కంఠములయం దలంకరింపం బడుచున్నవి. నా కంఠమందలి చిత్రపటము నా ముత్తవ్వకు సర్కారువారివలన లభించెను. ఇది క్రమముగా నిప్పుడు నా మెడలోనికి వచ్చియున్నది.

విజయే:- అప్పటినుండియు నీ రాకుమారితయే రాజ్యమేలుచున్నదా?

మొ. స్త్రీ:- మాకేమి తెలియును? మే మావిషయమెఱుంగుటకు రాకుమారితో మాకు ప్రత్యక్షములేదు. ఆమె యిప్పుడు యౌవనావస్థయందుండెనో వృద్ధాప్యమునందుండెనో మే మెఱుంగము.

విజయే:- అగుచో, గొలువుం దీర్చువారెవరు?

రెం. స్త్రీ:- మా రాకుమారితకుం బ్రతినిధిస్వరూపంబగు నొక పెద్ద ప్రతి

మగలదు. ఆ ప్రతిమ యెదుటనే దర్బారు కూడుచుండును. మఱియు నేయేయాజ్ఞలుశాసింపఁబడుచున్నవో యాయాజ్ఞావచనంబులన్నియు నా పుత్తళి నోటినుండియే వెడలి వచ్చుచుండును.

విజయే:- మీ పలుకులు నన్నిక పిచ్చివానినిగఁ జేయుచున్నవి. ఎచటను సాధ్యముగాని విచిత్ర వచనంబులఁ బల్కుచుంటిరి? నా బుద్ధి కేమియుఁ దోఁచుటలేదు. మంచిది. మీరు నన్నాదర్బారులోనికి వెంటఁగొని పోఁజాలుదురా?

మా. స్త్రీ:- ఆఁ! నీ వీ విషయమును గోరనక్కఱలేదు. తుదకు నిన్ను బంధించి యీ దర్బారునకే కొనిపోవుదుము. అపుడు నీవు స్వయముగ నంతయు గాంచెదవు గాక.

విజయే:- మీకితర యజమానులెవ్వరును లేరు. ఉన్నదాక ప్రతిమ. నన్ను బాధించి కొనిపోవుటకు మీ రాణికి నేనెట్టి యెగ్గొనరించితిని?

మొ. స్త్రీ:- మా రాకుమారిత యెల్లరి దృక్కులనుండి మఱుఁగుపడి రాజ్యమం దెల్లెడల సంచరించుచుండును. మఱియు తన మందిరమునందును నుద్యానవనమునందును గ్రుమ్మరుచుండును గాని, యెవరికిని గనిపింపకుండును. మేమనుదినముఁ దోఁటయు భవనమును దుడిచి శుభ్రముఁ జేయుచుందుము. ఆమె శయనించుటకు మేము పఱచిన పక్క నలిఁగి మాసియుండుట జూచుచుందుము. ఆ గదియందుంచఁబడిన నితర పదార్థములు నెవరుపయోగించినటులఁ బొడకట్టుచుండును. అందువలన మా రాకుమారి యెల్లరి దృష్టుల నుండి మఱుఁగుపడి తిరుగుచుండెనని దలంచెదము. ఆమెకు దాదాపు వేయి సంవత్సరముల వయస్సుండును. మఱియు నిట్టి విధంబున నామె యెల్ల కాలము జీవించి యుండును.

రెం. స్త్రీ:- నెచ్చెలీ! నీ వెంతదనుక వీని ప్రశ్నలకుఁ బ్రత్యు[illegible] బొసంగుచుందువు? ఇతఁ డేవిధముచేతనయినను [illegible] పాఱిపోవుటకుఁ దలంచుచున్నాఁడు.

మొ. స్త్రీ:- కాదు కాదు. ఇతఁడొక మాననీయంబగు కు[illegible] నకుఁ జెందిన వాఁడుగను రాకుమారుఁడగను దోఁచుచున్నాఁడు. అకారణంబున వీని ప్రశ్నలను సముత్తరమొసఁ[illegible] యుచితము. మఱియు వీనిని సగౌరవముగ [illegible] నకుఁ గొనిపోవలయును.

మూ. స్త్రీ:- బాగు! వీని తలిదండ్రుల నామమును బ్రశ్నించి [illegible] కొనకయే యితఁ డొక రాకుమారుఁడని భావించుట యు[illegible] గతము గాదు. (విజయేంద్రసింహుని జూచి) [illegible] డా! నీ తండ్రిపేరేమి? నీ నివాసమెయ్యది? నీ నామ[illegible]?

విజయే:- దేవీగడాధీశుండగు జగత్సింహభూపాలుని తనయుఁడ. విజయేంద్రసింహనామధేయుఁడ.

విజయేంద్రసింహుఁ డను నామము నాలించి స[illegible] వతీమణు లొండొరుల మొగంబులను జూచుకొనఁ దొడఁగిరి. [illegible] నొక యువతి "చెలులారా! వీనిని తప్పక బంధించి [illegible] తె మోహిలకు గొని పోవలయును. అందువలన [illegible] షికము లభింపఁగలదు. కారణంబేమన, వీనిని బంధించి కొని[illegible] నవారి కధిక బహుమాన మొసంగఁ బడునని మన [illegible] టింపించియున్నది కదా. ఇతఁడే మన సర్కారువారి [illegible] డించి యందలి యసంఖ్యాకమగు ధనమును [illegible] యింటికిఁ జేర్చుకొనియున్నాఁడు. ఇఁకను [illegible]. తత్క్షణము వీని కరపాదంబులను బంధించి మన [illegible] కుఁ గొని పోవలయును. ఇప్పుడితఁ డద్ధరాత్రము [illegible]

డు. దర్బారిపుడు కూడి యుండును. మనమిపు డాలసించితిమేని రేపటి దినమంతయు మనము వీనిని గాచుకొని యుండవలసి వచ్చును. మన సర్కారువారు కొలువుఁ దీర్చుట రాత్రికాలమందే కాని పగటి వేళ కాదుకదా?" అనెను.

ఈ పలుకుల నాలించి కుమార విజయేంద్రసింహుండు చకితుండయ్యెను. ఒకప్పుడు కలవరపాటును నొకప్పుడు పలువిధంబులగు యోజనలును మఱియొకపరి యాశ్చర్యమును వానిని ముట్టడించుచుండుటచే వాని కొకవిధంబగు స్థితియొదవుచుండెను. పిదప నతం డాయువతీమణులతో "మీ రింతటి ప్రయాసమేల కావించుచుంటిరి? నమ్ముడు నా యంతట నేనే మీ రాజమార్గదర్బారున కరుదేర సంసిద్ధుండనయి యున్నాను. ఆమె కొలువెటులుండునో నేనెఱుఁగఁగోరెద" ననెను.

మొ. స్త్రీ:- మీ యంతట మీ రరుదెంచుటకు సిద్ధముగ నున్న మే మధికముగ శ్రమనొందఁ బనిలేదు. నడువుండు.

విజ యేం:- మంచిది. నడువుండు!

ఆయ్యువతీమణులందఱుఁ దాంబూలహస్తలు కలరు. నలువురు కుమార విజయేంద్రసింహునకు ముందునను మఱి నలుగురు వెనుకను నేగుచుండిరి. "మే మొక చోరుని బంధించి తెచ్చుచుంటిమని మన సర్కారున కెఱింగించెదగాక" యని యొకతె ముందుగ వెడలిపోయెను.

అవ్విధంబున నా యువతీమణులా కుమార విజయేంద్రసింహుని వెంట నిడుకొని యాతోఁటయం దొకమూలకుఁ బోయిచేరిరి. అచట నుండి రెండవవైపునకు బోవుట కొకద్వారముగలదు. అయ్యువతీమణు లందఱు కుమార విజయేంద్రునితో సహితముగ నా ద్వారముదాఁటి కొంత యవ్వలకుఁ జనునంత బాగుగ నలంకరింపఁబడిన మఱియొక ప్రాఁదోఁట దృష్టిపడెను. విద్యుద్దీపములకాంతి వలన నాతోఁట యంతయుఁ బగటివేళవలెఁ బ్రకాశించుచుండెను. మఱియుఁ గొందఱు చోబుదారు

లు వెంటఁబెట్టుకొని యింకను సంచరించుచుండిరి. వారితోఁ గాక మఱియుఁ బెక్కుజనులు తమతమ కార్యభారంబులు సంచరించుచు దృష్టిగోచరంబైరి.

అచ్చట సంచరించుచున్న వారిలో నొక్కఁడేనియు నా యువతీమణులతో సంభాషించినవాఁడుకాని వారి కడకు నాటంకము బలికినవాఁడుకాని లేఁడు. పిదప నా యువతీమణులందఱు కుమార విజయేంద్రసింహుఁడు సహితముగ నొక పెద్ద దివానుఖానాలోనికిఁ బ్రవేశించిరి. అచ్చటి యలంకారములను దక్కుంగల విషయములను నవలోకించి కుమార విజయేంద్రసింహుఁడు చకితుఁడయ్యెను.

కుమార విజయేంద్రసింహుని దృష్టితోడుత నొక ఉన్నత ప్రదేశమున నుపవేశించియుండిన ప్రసిద్ధమగు సింహాసనమున కుమారి కరుణాదేవి మకుటధారిణియై కూర్చుండి యుండుటఁ గాంచుచుండెను. ఆ స్వర్ణసింహాసనము నవరత్నఖచితంబయి తన దేదీప్యమానంబుచేఁ జూపఱుల దృష్టిని మిఱుమిట్లు గొల్పుచుండెను. దాని పయిభాగమున నొక ఛత్రము శోభిల్లుచుండెను. ఆ సింహాసనమున కిరుపార్శ్వంబుల సజీవములగు రెండు సింహములు కూర్చుండి యుండి యప్పుడప్పుడు గర్జించుచు భీకరల ధ్వనుల నొసఁగుచుండెను. ఆ సింహాసనమునకెట్టయెదుట గొప్పగొప్ప సర్దారులును, మంత్రులు దండనాయకులు మున్నగు వారలు నవనతవదనులయి వినయము గదురఁ గూర్చుండియుండిరి.

కుమారి కరుణాదేవి ప్రవేశమును యలంకారసమన్వితంబగు నా సభామండపమును, తేజోరాశుల ప్రసరణములను గాంచి, కుమార విజయేంద్రసింహుఁడు నివ్వెఱపడఁ దొడంగెను. మఱియు నతఁడు మానమునూని యా సింహాసనమునకెదురుగ నపరాధునిభంగి నిలువఁబడి యుండెను. కుమార విజయేంద్రసింహునకు నితెచ్చిన యువతీమణులు

వ వ యు లు నీరు నిలువంబడియుండిరి.

అ ప్రతిమనుండి "అతఁడెవ" రని యొకధ్వని వెడలివచ్చెను. అయ్యౌవన కాంతలు పరిభవ! ఇతఁడు సంచరించుచు మా వలన బాధింపఁబడి నా "యనెదవని" మేము ప్రశ్నింపఁ దాఁకేసిగడాఁకేసుండ గు కుమారుని పుత్త్రుఁడనియు విజ యేంద్రనామధేయుఁ డని మఁ యున్నాఁడు. విక్రమ శిలస్మరమును ఖండించి దాని యంతరి ద్విత్యమంతయుఁ గొల్లగొనిన ధిట్టరి యీతఁడే యనియొక ప్రతిజ్ఞయు గల" దని విన్నవించుకొనెను

వెంటనే యా యువతివచనంబులకు బదులుగా నా ప్రతిమ నో డి "ఈ విషయము వాస్తవంబగు నెడల వీనిని గూర్చి కొంత విచా రణ యున్న వీనిపుడు గొనిపోయి సగౌరవముగ సన్మా నింపుఁడు. మరల నాజ్ఞయయిన పిదప వీని నీ కొలువు కూట ము క నా సని" యొక ధ్వని వెడలివచ్చెను.

అ త యువతీమణులు కుమార విజయేంద్రసింహుని బాగు గ నలంకరించి యుండిన నొక గదిలోనికిఁ దీసికొనిపోయి యందుఁ గూ ర్చుండఁబెట్టిరి. యత్రఁడు మున్నొక తోఁటయందలి వింతలను బరి కించి మున్న గానసుఁడయ్యెయుండెను. ఇపు డతఁడు రెండ వ ప్రతిమ దర్బారును నందలిసింహాసనమున గూ ర్చుండియున్న కుమారి కరుణాదేవి ప్రతిస్వరూపమును నా దర్బారునం దలి సభా వృత్తాంతములను దలంచి మఱియు నాశ్చర్యచకి తుఁడై జనానాసాగరమున మునిఁగిపోయెను. ఈ యాలోచనలయం దే కు విజయేంద్రసింహుఁడు శిరమునువంచి యా యువతీమణుల వెంట వెడలివచ్చెను. తా నెచటికిఁ జనుచున్నదియుఁ దన్నెవరు వెంటఁ గొనిపోవు దియు నెచటఁ గూర్చుండియున్నదియు నతఁడెఱుంగఁడు.

భూమిపయి నొకరత్నకంబళము పఱచఁబడియుండెను. ఆ కంబళముపయిఁ బెద్దపెద్దయొఱఁగుదిండ్లును గొన్ని తలగడలును గలవు. కుమార విజయేంద్రసింహుఁ డాచిత్రాసనముపయిఁ గూర్చుండి రెండు గంటలకాలమువఱకు నెద్దియో యోజించుచుఁ దనను దా మఱచియుండెను. పిదప వానికి మిక్కుటముగ దప్పిక దోఁచుటచే శిరము పైకెత్తి చూచెను. మఱియుఁ దన యెదుట నొక యువతీమణి కరములను జోడించి నిలిచియుంటను గాంచెను. అంత నాయువతి వానితో, రాకుమారా! "ఏమి సెలవు? మీ రేమికోరుచుంటిరని" ప్రశ్నించెను. అంత నతఁడు హస్తసంజ్ఞాపూర్వకంబుగ జలమును గోరుట కపేక్షించెను. వెంటనే యా యువతి యచటినుండి వెడలి యొక స్వర్ణపాత్రయందు జలము నింపి కొనివచ్చి వాని కొసంగెను. జలమును గ్రోలినంతనే వాని దేహము గొంతచల్లపడెను. కనులుమూఁత పడసాగెను. తుదకతఁ డాయాసనముపయిఁ బరుండి నిద్రించెను.

పదునాఱవ ప్రకరణము.

స్కంధావారమున గుమార విజయేంద్రసింహుని గానక సందఱుఁ దల్లడిల్లఁదొడంగిరి. అభయమోహనసింహులు కలఁత నొందుచు వానికయి నలుదిక్కులు వెతకిచూచిరి. కాని, కుమార విజయేంద్రసింహుని జాడ దెలియదయ్యెను. ఆ దినమంతయుఁ గుమార విజయేంద్రసింహుని యునికిఁ దెలిసికొను ప్రయత్నముల యందే గతించెను. రాత్రిసమయంబునఁ బండిత యోగీంద్రనాథజ్యోతిష్యుఁడు దన శాస్త్రసాహాయ్యంబున నాయుదంతమును యోజించి యభయసింహునితో, "కుమార విజయేంద్రసింహునకుఁ గొందఱు స్త్రీలు మచ్చుచుదును వాస

జూపించి మూర్ఛాగతునిగ నొనరించి వానిని తమ వెంటఁగొనిపోయి టులను, దేవీగడరాజ్యమం దతఁడు దన మందిరమునందే చెఱఁబెట్టఁబడి యుండినటులను నా శాస్త్రము వలనఁ దెలియుచున్నది. ఇంతకంటె నధికముగ నేమియుఁ దోఁచుట లేదని” తెలిపెను.

యోగీంద్రనాథజ్యోతిష్యుని పలుకుల నాలించి యభయసింహుడు వానితో, “దేవీగడరాజ్యమందుఁ గుమార విజయేంద్రసింహునిఁ జెఱఁగొను వారెవరుకలరు? జగత్సింహభూపాలుని పరిపాలనంబునఁ బౌరులెల్లరు నధిక మోదంబుతోడను సుఖశాంతులతోడను జీవించుచున్నారు. మఱియు నగత్యము గలుగునెడలఁ దమ ప్రాణధనంబులను దృణప్రాయముగఁ దలంచి యర్పించుటకు నిరంతరము సంసిద్ధులయి యుందురు. అట్టి తరుణంబునఁ గుమార విజయేంద్రసింహుని గొనిపోయి చెఱఁబెట్టు వారెవరు కలరు“ అనిపలికెను.

ఇవ్విధంబునఁ జాలసేపటివఱకుఁ దలపోయుచు నభయసింహుడు కుమార విజయేంద్రసింహుని దాపినెఱుంగ నేగుటకు సంసిద్ధుఁడయ్యెను. మోహనసింహ యోగీంద్రనాథులును వానిని వెంబడించిరి. పిదప నా మువ్వురు దేవీగడమునకు దారిపట్టిరి. వారు బయలుదేరునపుడు విక్రమసింహభూపాలుని ప్రధానిని గుమారిగడమునకు వీడ్కొల్పి విక్రమసింహుఁడు బనిచిన కానుకలను, కుమార విజయేంద్రసింహుఁ డదృశ్యుఁడయినపిదప వాని శయ్యపయి లభించిన తిలస్మపుస్తకమును బ్రభాకరసింహ దళవాయి కొప్పగించిరి.

అటు లామైయారులు మువ్వురు దేవీగడమువైపునకుఁ దరలిపోవుసరి కర్ధరాత్రము గడచియుండెను. వా రటుల నైదు క్రోసుల దూరము సరాసరిగఁ బోవునటికి తెల్లవాఱవచ్చెను. పిదప వారలచటి ఘనారణ్యంబునఁ గొంత తడవు నిలిచి తమతమ రూపంబులను మార్చుకొని మరలఁ బయనంబైరి. దినమంతయు నడచి నడచి సాయంకా

లమునకు నాఁకలిదప్పులతోడ వారు దేవీగడ సరిహద్దునందుఁ బ్రవేశించిరి. అచట వారెవరితోడను గలిసికొనకయే, మఱియు జగత్సింహభూపాలుని దర్బారునకుఁ బోవకయే, ప్రచ్ఛన్నంబుగ విజయేంద్రసింహుని జాడ నరయ నొండొరులు తీర్మానించుకొనిరి.

ఐయారులు ముగ్గురు వేర్వేఱుగఁ బోయి కుమార విజయేంద్రసింహుని జాడ నరయనారంభించిరి. కొన్ని గృహంబులందుఁ జొచ్చియు నుపవనంబులందు నూఁగొనియుఁ బురవాసుల యన్యోన్యసంభాషణముల నాలించియుఁ బెక్కువిధంబులఁ బ్రయత్నించి చూచిరి. కాని వాని యడపొడ యెద్దియుఁ దెలియదయ్యెను. మఱుసటి దినంబున నైయారులు ముగ్గురొక సంకేత స్థానంబునఁ గూడుకొని ప్రచ్ఛన్నవేషంబుల జగత్సింహభూపాలుని దర్బారునకుఁ బోయి చేరిరి. మఱియు నాదర్బారునందొక ప్రక్కకొదిగి యచటి సభావృత్తాంతముల నాలించుచుండిరి.

అట్టి సమయంబునఁ గొందఱు వేగులవాండ్రు కొలువు కూటమునకు వచ్చి చేరిరి. వారు మిక్కిలియలసి యుండిరనియు, కలవరపాటు నొందుచుండిరనియు, వారి రూపముల వలన స్పష్టముగ బోధపడు చుండెను. అంత నభయసింహుని జనకుఁడగు పెగ్గడ యజ్ఞసింహుఁడా వేగులఁగని, "సమాచారంబేమి? మీ రటులేల తొట్రుపడుచుంటి" రని వారిని బ్రశ్నించెను.

అంత నొక చారుఁడు కొంత ముందునకుఁజని కరములు జోడించి, మహాప్రభూ! స్కంధావారమునుండి కుమార విజయేంద్రసింహుల సమాచారము గొని వచ్చితి" మని విన్నవించుకొనెను.

"సమాచారంబేమి? శీఘ్రముగ వచియింపు" మని యా మంత్రిపుంగవుఁ డనెను.

"రెండు దినములనుండి కుమార విజయేంద్రసింహుల జాడ తెలి

యుట లేదు."

"ఏమి! నా కెచటికేనియుఁ జనియుండిరా?"

"లేదు. రాత్రి కాలంబున కుమారుఁడు తన గుడారమునందు శయనించి యుండెను. అట్టి తరుణంబునఁ గొందఱు స్త్రీలు కుమారునకు మూర్ఛఁగొల్పి బంధించికొని పోయిరి. వారి నెచటఁ జెఱఁబెట్టినదియుఁ దెలియుట లేదు."

"(దొట్రుపడుచు) వానిని గొందఱు స్త్రీలు గొనిపోయిరని మీ కెటులఁ దెల్లమయ్యెను?"

"కుమార విజయేంద్రసింహులు లదృశ్యులయిన పిదప సైనికులు నాలుగు దిక్కులకుఁ బోయి పలు తెఱంగుల వెదకిరి. కాని యే వెరపునను వారి జాడ తెలియదయ్యె. అపుడు పండిత యోగీంద్రనాథ జ్యోతిష్యులు తమ శాస్త్రమును బరిశీలించి రాకుమారుని గొందఱు స్త్రీలు కొనిపోయిరనియు, దేవీగడ రాజ్యమం దెచటనో చెఱఁబెట్టియుంచిరనియుఁ దెలిపిరి."

"(ఆశ్చర్యముతో) ఏమి! దేవీగడరాజ్యమందునా? ఇచట మాకు శత్రువులెవరును లేరుకదా?"

"ఏది యెటులుండినను, జ్యోతిష్యులుగా రిటులనే తెలిపియుండిరి."

"అభయసింహుఁ డెచటఁ గలడు?"

"కుమార విజయేంద్రసింహుల జాడ నరయ నెచటికో చనియుండిరి. మోహనసింహ యోగీంద్రనాథులును వారి వెంట నుండిరి. మఱియు వారు మన స్కంధావారమును వీడి వెడలినది తడవుగ మన సైన్యమునకొక విపత్తు వాటిల్లినది."

(తుళ్లిపడి) "అదియెటుల? మనరాజపుత్ర కెట్టి యాపద ఘటిల్లినది?"

"కుమార విజయేంద్రసింహులు స్కంధావారమునుండి యదృశ్యుల

యిన సమాచారం బెఱింగి విక్రమసింహభూపాలుఁడు మన శిబిరమును ముట్టడించెను."

ముట్టడి యను పలుకు చెవి సోకినంతనె మాఱు వేషంబుల నా దర్బారునందు నిలిచి యా సంభాషణల నాలించుచుండిన యభయసింహుఁడు మున్నగు వారలు త్రుళ్లిపడిరి. మఱియు నధిక ధ్యానముతో నా చారులు వక్కాణించుచుండిన వృత్తాంతముల నాలింపఁ దొడంగిరి.

"తొలుత విక్రమసింహభూపాలుఁడు కుమార విజయేంద్రసింహునితో సఖ్యమొనరించు కొనెననియు, వాని ప్రధాని యెవ్వియో కానుకలను గొని తెచ్చి యర్పించెననియు మీరలే కదా తెలిపియుంటిరి. ఇపు డిది యేమి?" యని యర్జునసింహుఁ డాచారులను బ్రశ్నించెను.

"ఆ సమయంబున నా సమాచారమును సరియైనదే. తుదకు వారు మనలను వంచించిరి. మఱియు వార లసత్యమందుఁ గటి బద్ధులయిరి"

"సరియే. ఆ ముట్టడి యందలి ఫలిత మేమి?

"ఒక జాముపఱకుఁ బ్రభాకరసింహ సేనాని యతి తీవ్రముగ పోరు సలిపెను. కాని, తుదకతఁడు విక్రమసింహ భూపాలుని వలన గాయములనొంది మూర్ఛాగతుఁడయి సైరులచేఁ బట్టువడెను. తమ దండనాయకుఁడటుల పగతుఱచేఁ జిక్కిన తోడనే నాయకుఁడు లేని మన సైనికులు చెల్లాచెదురుగ బలాయనులైరి."

ఇంతదనుక జగత్సింహభూపాలుఁ డూరక వారి సంభాషణల నాలించుచుండెను. ప్రభాకరసింహ దండనాయకుఁడు సైరులచేఁ జిక్కుటయు సైనికులు పరాయితులగుటయు నెఱింగినంతనే కనులెఱ్ఱఁజేసి పెగ్గడయర్జునసింహునిఁజూచి పలికెను:—

"ఇచట మన యొద్ద సైన్య మెద్దియు లేదు. కాని యిచట మిగిలి యుండిన సిపాయిల నందఱిని వెంటఁగొని నేనిపుడే విక్రమసింహుని

పయి దండువెడలుచున్నాను. విక్రమసింహుని బోలు యొక పాటుఁబోతును బంధించి తెచ్చుటొక ఘనకార్యము కాదని" నుడివెను.

"తప్పక నటులనే కావింపవలయును. ఇపుడు మన వెంట నధిక సైన్యము లేకుండినను సర్కారువారు బయలువెడలిన సమాచారమునాలించి పలాయితులయిన సైనికులెల్లరు వచ్చి చేరుకొనియెద రని" అర్జనసింహుఁడనెను.

ఇవ్విధంబున వారలు సంభాషించుచుండ మఱి యిరువురు చారులు గోరీగడమునుండి వచ్చి యా కొలువుకూటమునఁ బ్రవేశించి జగత్సింహభూపాలునకు మ్రొక్కలిడి నిలువఁబడిరి. అంత నర్జనసింహుఁడా ప్రతాపభానుమహారాజు చారులఁ గని "సమాచారం బేమి" యని ప్రశ్నించెను.

"ప్రభూ! కుమార విజయేంద్రసింహుఁడు శిబిరముల నుండి యదృశ్యులగుటయు నైయూరులు వారి జాడ నరయనేగుటయుఁ బ్రభాకరసింహ దళవాయి వైరులచేఁ జిక్కుటయు, సైనికులు పలాయితులగుటయు మా భూపాలుఁడెఱింగి మహోగ్రుఁడయి గోరీగడమునందలి సైన్యమంతయు వెంటగొని విక్రమసింహుని మదమడంచుటకుఁ గుమాఁగడముపయి దండువెడలిరి."

"తరువాత."

"తరువాతఁ, బ్రభాకరసింహ సేనాని పట్టుఁబడిన పిదపఁ రాత్రికాలంబున రెండుజాములకు విక్రమసింహభూపాలుఁడు మరల నదృశ్యుఁడయ్యెననియు, వాని శయ్యపయి నొక లేఖ లభించెననియు, మా భూపాలుఁడు మార్గమధ్యంబున చారులువలన నెఱింగెను."

"అటుపిమ్మట"

"ప్రభూ! ఆ లేఖయందు "ఈ విశ్వాసఘాతకునకు జన్మాంతముదనుక విముక్తిలాభము గలుగదనియు, నితఁడిపుడు పూర్ణముగ శి

క్షిప్తపఁబడు ననియు" వ్రాయఁబడి యుండెనఁట."

"అటు తరువాత?"

"ప్రభూ! పిదపఁ ప్రభాకరసింహదండనాయకుఁ డెటులనో బంధనా విముక్తుఁడయి కొలస్సమీపమున కేగెననియుఁ బలాయితులయిన సైనికులు మరల వచ్చి కూడిరనియు మా భూపాలుఁ డాలించి యీ సమాచారములు ప్రభువులకు నెఱింగింప మమ్మిటులఁ బనిచి వారు కుమారిగడము వైపునకుఁ దరలి పోవుచున్నారు."

ఈ సమాచారముల నాలించి జగత్సింహభూపాలుఁడు పెగ్గడ యర్జునసింహుని వైపునకుఁ గాంచెను.

అర్జున:- మహారాజా! ఏది యెటులున్నను ప్రతాపభానుమహారాజు కుమారిగడముపయి దాడి వెడలియే యుండెను. అందువలన మనమును బోయి వారిని గలిసికొని కుమారిగడము తగవులను దీర్చుకొనుటయే యుచితము. మనము వారు గావించు యుపద్రవముల కెంతకాలము జాగరూకులమయి యుండగలము?

జగత్సి:- ఔను. నీ పలుకులు వాస్తవములు. అటులనే యొనరింప వలయును. కుమారుని వలననే కుమారిగడము జయింపఁ బడ వలయునని తలంచియుంటిని. అందువలన వాని రణోత్సాహము వృద్ధినొందును. కాని, యిపుడు మన మాలసించుటయుఁ జతురత గానేరదు.

ఆ చారులు గొని తెచ్చిన సమాచారములను సభావృత్తాంతములను నాలించి యాదర్బారునందుఁ బ్రచ్ఛన్నరూపంబుల నిలిచియుండిన యభయమోహనయోగీంద్రనాథు లచటి నుండి వెడలిపోయిరి. మఱియు నేకాంతస్థానంబున గూర్చుండి యన్యోన్య మిటుల సంభాషింపఁ దొడంగిరి.

అభయ:- మన మిపు డేమి సేయవలయును?

మోహన:- ఏదిఎట్లుండినను కుమార విజయేంద్రసింహుని జాడనరయుటయే ముఖ్యాంశము.

అభయ:- నీవిపుడు స్నానసంధ్యాదులకుఁబోయి చేసుకొనుము. మేమిరువురము కుమారుని జాడ నరయనేగెదము.

జ్యోతిష్య:- నా వచనంబులయందు మీకు విశ్వాసముగలదేని తొలుత విక్రమసింహుని జేఁబెట్టియుంచిన తఖ్ఖానాలోని కేగుదము. నడువుఁడు.

అభయ:- దాని ద్వారము తెలియఁబడుట లేదుకదా?

జ్యోతిష్య:- బాగు! నడువుఁడు! పోయిచూచెదము. ఏ యుపాయాంతరముననైన నది తెలియఁబడునేమో!

అభయ:- మీరీ ప్రయత్నమంతయు వ్యర్థముగఁ జేయుచున్నారు. పోనిమ్ము. ఏ యుపాయముచేతనైన నాద్వారము తెలియఁబడునని యే తలంపుఁడు. అంతమాత్రమున నచటమనకార్యమేమి తీరగలదు?

జ్యోతిష్య:- మంచిది. పోయి చూచెదము. ఇందువలన మనకుఁ బోవునదేమి?

అభయ:- మీయిష్టము. నడువుఁడు.

పిదప నా మైయూరులు మువ్వురా తఖ్ఖానావైపునకు బయలుదేరిరి.

పదునేడవ ప్రకరణము

కుమార విజయేంద్రసింహుండు కత్తుల నిద్రాపరవశుండై యట్లు గూ చిత్రాసనమున బరుండి నిద్రించెను. తెల్లవారిన పిదప నాతడు మేలుంకువ గలిగెను. కనులు విప్పి కాంచునప్పటికి తానొక గిరిప్రాంతమునందుం బరుండి యుండుట నెఱిగి తొట్రుపడుచుం నిలుచుండి బాగుగాం జూడసాగెను. నలుదెసల మిగుల నెత్తైన పర్వతశ్రేణులను రమ్యమైన నొక ప్రవాహమును గాంచి మిగుల నబ్బురపడం దొడంగెను. మునుపు దేనియందు పగతుఱ నైయూరులు చెఱంబట్టబడుచుండెనో, యిట్లు ప్రన విక్రమసింహభూపాలుండు తనరాణీసమేతుండై బంధింపంబడియుండెనో, తానచటి పర్వతోపరిభాగమందలి గృహయందు కుమారి కాంతాదేవి సౌదామినులను గాంచియుండెనో, యాతఖ్ఖానా యందలి రహస్యముంటినని యంతయు దలిసికొనెను.

కుమార విజయేంద్రసింహుండు కలవరపాటుతో లేచి యా రాతిపలకపయిం గూర్చుండెను. మఱియు మున్ను తాను కిటికీ తెరచి గాంచిన కొండగుహను గుర్తించుటకయి యచటనుండి లేచి నల్దిక్కుల సంచరింపందొడంగెను. అచటి ప్రతివస్తువును బాగుగం గాంచి గుర్తించుటచే వాని సంశయము వీడిపోయెను. ఇపుడది తన రాజ్యమందలి తఖ్ఖానా యని యతండు నిశ్చయపఱచుకొనెను. కావున నిప్పుడు, తన నైమూరుం దక్షయసింహునిచేం జెఱంబట్టంబడిన విక్రమసింహభూపాలుండొక వృక్షతలమున నొక రాతిపలకపయిం బరుండియుండుటయుం గళావతీరాణి వాని సమీపమునం గూర్చుండి పాదసేవ జేయుచుండుటయుం దిలకించెను. వారిరువురి మొగములు కొండవైపునకుం గలవు. కుమార విజయేంద్రసింహుం డాదంపతులను గాంచెను గాని, వారికి కుమార విజయేంద్రసింహుని సమాచారమే తెలియదు.

కుమార విజయేంద్రసింహుఁడా పర్వతోపరిభాగమందలి గుహ యందుఁ గుమారి కరుణాదేవి సౌదామినులను గాంచి తిలస్మమును ఖండించి వారిని వెడలింప నభిప్రాయముతోఁ దన సైనికులవెంట వెడలి యుండెనో యా పర్వత నిమ్నభాగమునకుఁ బరుగిడుచుఁ బోయెను. ఆసమయంబునను గరుణాదేవి తొంటి విధంబుననే కషాయమాసిన పుట్టము గట్టి యుంటయు నామె దేహమందెల్లెడల ధూళిక్రమ్ముకొని యుంటయుఁ గాంచెను. కాని, శిరోజములు మాత్రము కబరీబద్ధమై యుండెను.

మరలఁ గుమార విజయేంద్రసింహున కామెయందలి మోహము తలకెక్కెను. కుమారి కరుణాదేవి తొల్లిటి విధంబుననే వివశావస్థయందు దీనవదనయై యుంట నవలోకించి కన్నుల నీరునించుకొనెను. కంఠము రుద్ధమయ్యెను. మఱియుఁ గొంత లజ్జించుచు నామె దృష్టినుండి తొలఁగి యొక చెట్టుమఱుఁగున నిలిచి తన మనంబున నిట్టులఁ దలపోయఁ దొడంగెను. అకటా! నే నిపుడే ముఖము పెట్టుకొని కరుణాదేవి యెదుటికిఁ బోవుదును? ఆమెతో నేమని సంభాషింతును? "మీ రిన్నిదినంబులనుండి యెచట నుంటిరి. ఏమి సేయుచుంటిరని" ప్రశ్నించిన నేమని తెలుపువాఁడను? తిలస్మమును ఖండించుచుంటిననియు నింతవఱకు తిలస్మఖండనము ముగియలేదనియు వచియింపవలయునా? హా! నే నట్టులెన్నటికిఁ బలుకఁజాలను. అకటా! వనకన్యకయందలి వలపు పెంపున నాకు తిలస్మమును ఖండించు తలంపు దవ్వైపోవుచున్నది. మఱియు నెన్నిదినముల యవకాశమో యామె జాడనరయుటయందు గతించెను. ఆహా! మీ రిచటికేల యరుదెంచితిరని కరుణాదేవి నన్నుఁ బ్రశ్నించిన నామె కేమని ప్రత్యుత్తరమొసంగువాఁడ. విక్రమసింహుఁ డిచటఁ గనిపించుచునే యున్నాఁడు. అతఁడు బాధనావిముక్తి బడసెనని స్కంధావారమున వినియుంటిఁగదా? వాని ప్రధానుఁడు స్వయముగ

నరుదెంచి కానుకల నర్పించి నా సఖ్యతను బ్రార్థించి యుండెఁ గదా? ఇది యెట్టి విచిత్రము?

ఇవ్విధంబునఁ బెక్కు సంగతుల నాలోచించుచుఁ గుమార విజయేంద్రసింహుఁ డచట నిలిచియుండెను. అంత నభయసింహుఁడు కొంత దూరమున నుండి వచ్చుచుండుట వానికిఁ జూపట్టెను. వాని వెనుక మఱికొంత దూరమున మోహనసింహ యోగీంద్రు లన్యోన్యము సంభాషించుకొనుచు వచ్చుచుండుటయుఁ బొడకట్టెను. కుమార విజయేంద్రసింహుని గాంచినంతనె వడివడిగా వాని వైపునకుఁ బరుగిడసాగెను. అతఁ డటులఁ దన వైపునకుఁ బరుగిడివచ్చుచుండుటఁ గాంచి యభయసింహుఁడును బరుగిడుచు బోయి వాని పాదములపయి వ్రాలెను. కుమార విజయేంద్రసింహుఁడు వాని నతియాదరమున లేవనెత్తి యాలింగనము జేసికొనెను. మోహనసింహుని తోడను గలిసికొని యోగీంద్రనాథ జ్యోతిష్యునకు నమస్కరించెను. పిదప వారందఱొక మ్రాని క్రింద నొకరాతిపలకపయిఁ గూర్చుండి యివ్విధంబున సంభాషింపఁ దొడంగిరి. విజయేంద్రసింహుఁ డభయసింహునితో.—

"మిత్రమా! అభయసింహా! అటు కాంచుము. కుమారి కరుణాదేవి తొల్లింటి విధంబుననే మాసినపుట్టంబులను ధరించి యుదాసీనతతోఁ గూర్చుండియున్నది. ఆమె దాపున నామె కూర్మినెచ్చెలి సౌదామినియుఁ గూర్చుండి తన దుకూలాంచలముతో నామె ముఖమును దుడుచుచున్నది."

"నీవు వారితో నేమయినను సంభాషించియుంటివా?"

"లేదు. నే నిపుడు వారి యెదుటకుఁ బోవుదునా, పోకుందునా, యని తలపోయుచుంటిని."

"ఎప్పటినుండి నీ విటులఁ దలంచుచుంటివి?"

"నే నీ గడియయందే యిచటికిఁ జేరితిని నే నీతఖానాలోని

కరుడొచ్చి యింకను రెండుగడియల కాలమయినను గతించి యుం
డదు."

"(ఆశ్చర్యముతో) ఏమి! నీవు మన స్కంధావారమునుండి యెద
శ్యుఁడవయి నేటికి మూఁడు దినములు కావచ్చినదికదా? ఇంతద
నుక నీ వెచట నుంటివి? నేను నిన్నచట నాకస్మికముగఁ గాంచి
కుమారి యందలి వలపు పొంగున నెవరితోడను దెలుపకయే నీవిచ
టికి వచ్చి యుందువని తలంచితిని."

"నేను నా యిచ్ఛవొప్పక స్కంధావారమును వీడి రాలేదు. న
న్నెవరు గొనిపోయిరో నేనెఱుఁగను."

"(ఆశ్చర్యముతో) స్కంధావారమునుండి నిన్ను గొనిపోయిన వా
రెవ్వరైనదియు నింతదనుక నీ వెఱుంగవా?"

"లేదు. నే నెఱుంగను."

ఇవ్విధంబునఁ బలికి కుమార విజయేంద్రసింహుఁడు దన యనావ
ద్వృత్తాంతము జెప్పి వినిపించెను. అతఁడు దన వృత్తాంతమును వర్ణించు
చుండ నంతవఱకు కైయూరాదులు మున్నెన్నఁడు నాశ్చర్యనిమగ్నమానసుల
యి యాలించుచుండిరి. అతఁడు తన కథను బరిసమాప్తి వఱచిన పిదప
సహాయసింహుఁడు యోగీంద్రనాథ జ్యోతిష్యునిదెసఁగని, "జ్యోతిష్యులు
గారు! "ఈ సమాచార మెద్దియో కొంత యోజించి తెలుపుఁ" డ
నెను.

జ్యోతిష్యు:- (కొంతసేపు యోజించి) కుమార విజయేంద్రసింహుఁ డెచ
టికి గొనిపోఁబడెనో యితఁ డచట గాంచిన వింతలనవను పరి
శీలించితినో నా బుద్ధికేమియుఁ దట్టుటలేదు. ఇవి యంతయు
నింద్రజాలముగ నున్నవి.

విజయే:- ఇంద్రజాలమున నిట్టి విచిత్రమును గల్పించితిమో
నానికి మించిన వింతలు నిన్నటిదినమంతయు నేనచట నవలోకిం

చియుంటిని.

మోహ:- ఏ భీరుండైనను నిట్టి విపత్తులం జిక్కుకొనిన కలవరపాటు వలనం దన ప్రాణములను గోల్పోయియుండును.

జ్యోతిష్మ:- సందేహమేమి?

విజయేంద్ర:- మఱియొక విశేషము గలదు. బంధనావిముక్తుండయి మన సఖ్యతను భంగించిన విక్రమసింహుం డిచటం జూపట్టుచున్నాడు.

అభయ:- ఎచట! ఎచట!!

విజ:- (చేతితోం జూపుచు) అల్లదుగో, ఆ వృక్షతలమున జూడుము

అభయ:- ఔను. ఇది యెట్టి విచిత్రము? నమ్మరాదు. మనము వాని సమీపమున కేగి వానితో సంభాషించిం గొంత రహస్యము వెల్లడి కాగలదు.

విజ:- కాని, వాని సమీపమునున్న పర్వతోపరిభాగమందలి కొండ గుహాంతరమునందే కుమారి కనకాంబయుం గలదు. తొలుత నామె యోగక్షేమంబులను బరిశీలింపవలయును. నా మానసం బిపుడు ఱెక్కలు చిక్కులం దగులుకొనియున్నది. ఆమె నన్నే మని ప్రశ్నించునో, నే నేమి ప్రత్యుత్తర మియ్యవలయునో నే నెఱుంగం జాలకుంటిని.

అభయ:- కాముకుల కిట్టి యిబ్బంది యొదవుట సహజము. ఇది యొక క్రొత్త విషయము కాదు. నడువుము. నేను నీకు బదులుగ నామె ప్రశ్నములకు సమాధాన మొసంగెదను.

పిదప వారందఱును విక్రమసింహుండు కూర్చుండియుండిన వైపునకు బయలుదేరి తొలుతం గనకాదేవి సావాసమునుండిన కొండ దగ్గఱకుం బోయి చేరిరి. వారిని గాంచి సంతసమున సౌదామినిని జేరి యాకుమార విజయేంద్రసింహుని క్షేమమును గూర్చి ప్రశ్నించెను. సౌదామి

ని ప్రశ్నకుఁ గుమార విజయేంద్రసింహుఁడు ప్రత్యుత్తరం బొసంగి కుమారి కరుణాదేవి కుశలమును గూర్చి ప్రశ్నించెను. ఆమె స్థితి యామెను గాంచుటవలననే తెలియఁగఁజాలుదురు. నేను వేఱుగఁ జెప్పఁబనిలేదని" సౌదామిని పలికెను.

కుమారి కరుణాదేవి యింతదనుక నవనతవదనయయి కూర్చుండి యుండెను. ఇపు డామె సౌదామిని సంభాషణను నాలించి శిరముఁ బైకెత్తి చూచెను. మఱియుఁ గుమార విజయేంద్రసింహుని గాంచి సంభ్రమచిత్తయయి లేచి కరములను జోడించి యశ్రుపూరితలోచనయై నిలువఁబడెను.

అంతఁ గుమార విజయేంద్రసింహుఁ డామె వంకఁ బరికించి, "ప్రేయసీ! "నీ వింకను గొన్ని దినములు తాళుకొనుము. తిలసమ్రఖండనము శీఘ్రముగఁ బరిసమాప్తి నొందఁ గలదు. ఇపుడింకను గొలఁది మిగిలి యున్నది. అనివార్యంబగు గొన్ని కారణాంతరముల నే నిట కేతెంచితిని మరల నేనిపుడే యా తిలసమ్రము వైపునకు వెడలుచున్నాఁడ" ననెను.

తదనంతరము సౌదామిని వానితో, "రాజకుమారా!" తన యందు మీకుఁ గలయట్టి మక్కువ మీ హృదయ మందిరమునుండి తొలఁగి పోవుచున్నదనియు, నా స్థానమున మఱియొక సుందరాంగి నివాసమేర్పఱచుకొనుచున్నదనియుఁ దన యంతరాత్మ దెలుపుచుండెనని నా నెచ్చెలి కరుణాదేవి నుడువుచున్నది. మఱియుఁ దానకేకదినములుగ నిచటఁ బెక్కు యిడుములను గుడుచుచుండినను దన కంత విచారము గలుగదనియు నీ నూతనవిషయము దన మానసంబునఁ జనించి మిక్కిలి వేధించుచున్నదనియు దెలుపుచున్న" దనెను.

అంత నజయసింహుఁడు చిఱునగవుతో, గుమార విజయేంద్రసింహుని దెసఁ గాంచి, "మిత్రమా! నీకిట్టు బయలు పలుకుదునా?" అనెను.

కుమార విజయేంద్రసింహుఁడు వాని పలుకులకుఁ బదులుపలుకఁ జాలఁడయ్యెను. వాని నేత్రములనుండి యశ్రుజలము జాలువాఱఁదొడంగెను. అంత నభయసింహుఁడు పశ్చాత్తప్తుఁడగుచు వానిని కౌఁగలించుకొని, సౌదామిని పలుకులకుఁ గుమార విజయేంద్రసింహునకు మాఱుగ నామెతో, "కుమార విజయేంద్రసింహుని విషయమున నెట్టి చింతయు నొందవలదని" కుమారి కెఱింగింపుము. నీ వింత పలికిన మాత్రముననే వానిస్థితి చెడినది" అనెను.

సౌదామి:- మీర లీతావున కేల విచ్చేసితిరి.

అభయ.- విక్రమసింహుని గాంచిపోవుట కరుదెంచితిమి. ఇతఁడు బంధనావిముక్తుఁడయి కుమారిగృహమున కేగెనని కుమార విజయేంద్రునకుఁ దెలియనయ్యెను.

సౌదామి:- నేను వాని ననుదిన మిచటఁ గాంచుచునే యుంటిని. ఐమూరుఁ డెవఁడోయియు విక్రమసింహుని రూపమును దాల్చియుండును.

అభయ:- మంచిది. నేను వానితోఁ గొంత సంభాషించి చూచెదను.

అభయసింహ సౌదామినుల సంభాషణలను విక్రమసింహుఁడు చెవియొగ్గి వినుచుండెను. మఱియు నతఁడు తన స్థానమునుండి లేచి కుమార విజయేంద్రసింహుని సమీపించి వానితో నేదియో వచియింపఁ బోయెను గాని, మరల కుమారి కరుణాదేవి సౌదామినుల నాక వీక్షించి మిన్నకుండెను.

అభయ:- (విక్రమసింహునితో) వచియింపుఁడు. మిన్నకుంటిరేల?

విక్రమ:- నేనిఁకను దెలుపను.

అభయ:- ఎందువలన?

విక్రమ:- ఆ సమాచారమును వచియింపకుండిననే నా ప్రాణములు దక్కఁగలవు.

అభయ:- వక్కాణించిన మీ ప్రాణములను గొనువారెవరు?

విక్రము:- అంతదనుక వివరించిన నంత[illegible]న దేమి గలుగును?

అభయు:- వివాహ [illegible] నేను మాత్రము [illegible]ము విడుతునా?

విక్రము:- మీ యిష్టము చొప్పునఁ గావింపనగును. నే నిపుడేమియు [illegible]ంపను.

అంత నభయసింహుఁడు తన నడికట్టునుండి [illegible] నూడఁబెఱికి విక్రమసింహుని [illegible] గదియఁబోయెను. వెంటనే పర్వత [illegible] పరిభాగమునుండి, "ఆఁ! ఆఁ!! వానిని సంహరింపవలదు" సౌదామిని పలికెను.

అభయసింహుఁడు తన చేయి వెనుకకుఁ దీసికొని సౌదామిని వైపునకు వీక్షించెను.

సౌదామి:- విక్రమసింహునిపైఁ [illegible] జాలిన [illegible] గతంబేమి?

అభయు:- అతని [illegible] తెలుపుట [illegible] మీరు నీవెనఁ గాంచి [illegible]. అద్దాని [illegible] నేమియుఁ బలుకుటలేదు. వచియించిన తన ప్రాణములకు ముప్పు వాటిల్లునఁట. ఈ విషయ మెట్టిది? నీకు మొదటనుండియు నీ విషయమున నాశ్చర్యము నొందుచునే యుంటిని. ఇపుడీ విషయము మఱింత మిక్కిలి యాశ్చర్యమును [illegible] చున్నది.

సౌదామి:- ఈ మనుష్యు వాని మతి ఒడిదుడుకున్నది. [illegible] లోకప్పుడు వె[illegible] బొబ్బలిడుచుఁ బరుగెత్తుచుండును ఒకప్పుడు నాగులు చూచును. [illegible]. వాని లక్షణము లన్నియుఁ బిచ్చివాని వలెనున్నవి. వాని పలుకులపయి మీరు దృష్టినిడ బనిలేదు.

విక్రమ:- (సౌదామిని [illegible]) నీవు మిక్కిలి నన్ను బిచ్చివానిగ నొనరించుచుంటివా?

అభయు:- మరల వచియించెదవా? [illegible]?

మోహన:- ఆహా! ఇతఁడు పిచ్చివాఁడెటులయ్యెను?

విక్రమ:- సౌదామిని పలుకులు యదార్థములు. నేను పిచ్చివాఁడనగుట కెట్టి సందియమును లేదు.

అభయ:- (జ్యోతిష్యుని వంకజూచి) జోస్యులుగారు! ఈ యునశ్శాస్త్రమును గూర్చి కొంత యోజించిపలుకుఁడు?

జ్యోతిష్యు:- ఇతఁడు పిచ్చివాఁడని యాకాశవాణి పలికియే యున్నది కదా? ఇఁక వ్యత్యాసమేమి గలుగు?

విజయే:- నా మానసంబునఁ బెక్కుశంకలు జనించుచున్నవి.

అభయ:- దీని యందేదియో యొకగొప్ప రహస్యమిమిడియున్నది. అయ్యది యెపుడువెల్లడియగునో తెలియఁజాలము నిరుపాయుల ము మన మిపుడేమియుఁ జేయఁజాలము.

మోహన:- మా గురుపత్నికీమర్మమంతయుఁ దెలియును. ఆ భేదము వెల్లడించుట కామె కిష్టములేదు.

విజయే:- నిక్కువము.

మోహనసింహుని పలుకుల కభయసింహుఁడు నవ్వి యూరకుండెను. పిదప విక్రమసింహుఁ డచటినుండి వెడలి తన స్థానంబునఁ గూర్చుండెను. అంత నభయసింహుఁడు కుమార విజయేంద్రసింహునితో:-

"మన మిపుడు స్కంధావారమును జేరుకొనవలయును. ... న దృశ్యుడవగుటయు మేము నీజాడనరయనేగుటయు నాలించి విక్రమసింహుఁడు మనశిబిరమును ముట్టడించెనని విని యుంటిమి. అద్దాన మ కెంతయేనియు ననర్థకము సంభవించియుండును. అచట నేవిక్రమసింహుఁడు గలఁడో తెలియకున్నది. కాని యా విక్రమసింహుఁడును మరల నదృశ్యుఁడయ్యెననియుఁ దెలియుచున్నది.

"ఈ సంగతులన్నియుఁగడు విచిత్రములనుటకు సందియము లేదు కాని నీ వెవరివలన నే యే సమాచారములను వినియుంటివో నా గో

సాంగముగ నెఱింగింపుము?”

అంత నభయసింహుఁడు స్కంధావారము నుండి కుమార విజయేంద్రసింహుఁ డదృశ్యుఁడయిన పిదపఁ దాను మోహనసింహ యోగీంద్రనాథుల వెంట నిడుకొని విజయేంద్రసింహుని జాడ నరయనేగుటయుఁ దాము ప్రచ్ఛన్నరూపంబుల దేవీగడమున జగత్సింహభూపాలుని కొలువుకూటమునఁ బ్రవేశించి యచట చారుల వలనఁ దమ లస్కరునకుఁ గలిగిన దుస్థితి నెఱుంగుటయు, జగత్సింహ ప్రతాపభానుభూపాలుర కుమారిగడముపయి దండెత్తిపోవుటయు మున్నగు సమస్తవృత్తాంతములను వివరించి తెలిపెను. ఆ సమాచారముల నాలించినంతనే కుమార విజయేంద్రసింహుఁ డధిక సంభ్రమచిత్తుఁడయి యా తఖఖానా నుండి వెడలుటకు సంసిద్ధుఁడయ్యెను.

మరలఁ గుమారి కరుణాదేవితోఁ గొంత సంభాషించి, ధైర్యవచనంబులఁ బలికి కన్నులనీరు కాఱ్చుచుఁ గుమార విజయేంద్రసింహుఁ డయ్యారుల వెంట నా తఖఖానానుండి బయలుదేఱెను అప్పటికి సూర్యాస్తమాన సమయంబయ్యెను. అంత నభయసింహుఁడు మోహనసింహుని దెసఁ గాంచి:-

“మే మిచటనే కూర్చొనియుండెదము. నీవు దేవీగడమునకుఁ జని మన యశ్వశాలనుండి యొక పరసీకము విప్పుకొనిరమ్ము. కుమార విజయేంద్రసింహుఁ డద్దానిపయి నధిరోహించి మన వెంట తిలస్మమునొద్దకు రాగలఁడు. కాని మోహనసింహుఁ డశ్వశాల నుండి యొక గుఱ్ఱమును దీసికొనిపోయెనని యెవరికిని దెలియరాదు”

“అటులఁ దెలిసిన నేను బోవుటవలని ప్రయోజన మేమి?”

“నీ వెంత వ్యవధిలో మగిడి రాఁగలవు?”

“తడవగుట కిది యొక గొప్పపనికాదు. ఒకయామము లోపలనే మగిడి వచ్చెదను.”

ఇటులఁ బలికి మోహనసింహుఁ డచటనుండి వెడలిపోయెను. పి దప నా ముగ్గు రొక దట్టంబగు మానుక్రిందను గూర్చుండి సంభాషిం పఁ దొడంగిరి.

విక్ర మే:- జోస్యులుగారు! విక్రమసింహుని వృత్తాంతముఁ గొంత యోజించి తెలుపఁజాలుదురా?

జ్యోతిష్కు:- ఆ తఖఖానా నుండి యెవ్విధంబుననో బంధనావిముక్తుఁడై యి మీా సఖ్యతను బ్రార్థించుచు దన ప్రధాని వెంట కానుక లను బనిచిన విక్రమసింహుఁడు వాస్తవముగఁ గుమారిగడాధిపు డగు విక్రమసింహుఁడే యనుట కెట్టి సందియమును గలుగదు. మఱియు మన మిపుడీతఖఖానాయందు గనివచ్చిన విక్రమసిం హుఁడును గుమారి గడాధీశుఁడే యగు. కాని, యీా మధ్యస మాచారము లెవ్వియు నా బుద్ధికి స్ఫురించుటలేదు

విజ యే:- మంచిది. నా జనకుఁడు కుమారిగడముపై దాడి వెడలి యుం డెను. అందెట్టి ఫలితము చేకూరఁగలదో చూచెదముగదా? మ నమును నచటికి వేగమేపోయి చేరిన శ్రేయోదాయకము.

జ్యోతిష్కు:- ఫలితమునకేమి కలదు? అచట మనవారి కభిముఖులై యు నిలిచి పోరునల్పు వారెవరు కలరు? విక్రమసింహుఁడు మరల నదృశ్యుఁడయ్యెనని మనము వినియే యుంటిమికదా? మఱియు వాని శయ్యపయి లభించిన లేఖవలన మరల నతఁడు బంధింపఁబ డినటులను దెలియుచున్నది.

అభయ:_ ఔను. కుమారిగడముపయి విజయమునుబడయుటకు సందియ మేమికలదు? కాని, మైమూరులక్ష్మీమాత్రము కొలఁదిగఁగలదు.

ఇవ్విధంబున వారలు సంభాషించుచుండ నొక జాముకాలము కంటె నధికముగ గడచిపోయెను. మోహనసింహుఁడును గుఱ్ఱమును గొనివచ్చిచేరెను. పిదపఁ గుమార విజయేంద్రసింహుఁ డాతురంగము

పయి నధిరోహించి తిలస్మమువైపునకుఁ బయనంబయ్యెను. ఐయారు లును వాని వెంట బాదచారులయి పోవుచుండిరి.

పదునెనిమిదవ ప్రకరణము.

కుమార విజయేంద్రసింహుఁడు స్కంధావారమునుండి యదృశ్యుఁడగుటయు నభయమోహనసింహయోగీంద్రనాథులు వాని జాడ నరయనేగుటయు నాలించి విక్రమసింహుని యంతరంగమున మరల దుశ్చింత జనించెను. అతఁ డేకాంతమందిరమున నధివసించి తన యైయారులు ప్రధానులు దండనాయకులు మున్నగువారి నచటికి రావించి వారితో నిటుల సంభాషించెను.

"ఈ సమయంబునఁ గుమార విజయేంద్రసింహుఁడు స్కంధావారమునుండి యదృశ్యుఁడయి యున్నాఁడు. ఐయారులును వాని యునికిన రయఁ నేగి యుండిరి. మన పగ సాధించుట కిదియే మంచితరుణము. కాన, మనమిపుడు దాడివెడలి వానిసైన్యమును నిర్మూలించి తిలస్మమందు వానికి లభించిన సంపదనంతయుఁ గొల్లగొనవలయును."

ఇప్పలుకుల నాలించి వానియైయారులు ప్రధానులు మున్నగు వార లావిక్రమసింహునితో, మహారాజా! కుమార విజయేంద్రసింహునితో సంధిగావించుకొని యుండియు నిటు లొనరించుట పాడిగాదు. మనము వారి సైన్యమును జయించిన మాత్రమున నేమి లాభము చేకూరుచున్నది? మరల వారితో వైరమును దెచ్చిపెట్టుకొనుటయే యగునని పెక్కు భంగులబోధించిరి. కాని, విక్రమసింహుఁడు వారి పలుకులొక్కటియుఁ జెవిఁబెట్టఁడయ్యెను. ఆ స్థానమున దావృాత్రయిబ్రిహీములును గలవు. వారిరువురు మాత్రము విక్రమసింహుని యభి

ప్రియముతో నేకీభవించి కుమార విజయేంద్రసింహుని శిబిరమును ముట్టడించుటకు వానిని బురికొల్పిరి.

తుదకు విక్రమసింహభూపాలుఁడు తన సైన్యమంతయు వెంటఁగొనిపోయి కుమార విజయేంద్రసింహుని స్కంధావారముపైఁ బడెను. మఱియుఁ దాను స్వయముగ యుద్ధరంగమునఁ జొచ్చి ప్రభాకరసింహుని దనతోఁ బవరమొనరింపఁ బిలిచెను. ప్రభాకరసింహుఁడును నతియుత్సాహముతో వెంటనే వానికభిముఖముగ వచ్చినిలిచి యుద్ధమునఁ గడిఁగెను. ఒక జాముకాలము వఱకు వారిరువురు నతితీవ్రముగఁ బోరిరి. తుదకుఁ బ్రభాకరసింహదళవాయి గాయములనొంది విక్రమసింహునిచేఁ బట్టువడెను.

తమ దండనాయకుఁ డిటుల వైరులచేఁ బంధింపఁబడుట నెఱిఁగి కుమార విజయేంద్రసింహుని సైనికులు నిరుత్సాహులయి ధైర్యములనువీడి తమ పిక్కబలమును జూపుచుఁ బలాయితులయిరి. కుమార విజయేంద్రసింహుని గుడారము మాత్రము పగతురచేఁ జిక్కెను. కాని, త్రిలస్మసంపద వానికేమియు లభించలేదు. ఆ ధనమంతయు నదివఱకే తగుఁ గట్టుపాటులతో దేవిగడమునకుఁ జేర్పఁబడియుండెను. కాని, త్రిలస్మపుస్తకమును, కుమార విజయేంద్రసింహుని సఖ్యమును బ్రార్థించుచు విక్రమసింహుఁడు పనిచియుండిన కానుకలును వానికిఁ జిక్కెను. త్రిలస్మపుస్తకమును గాంచినంతనే, యిపుడే త్రిలస్మమును ఛేదించి కుమారి కరుణాదేవిని విడిపించి యామెను వివాహమాడెదను గాకయని తలంచి విక్రమసింహభూపాలుఁ డధికసంతోషమున నుప్పొంగఁ దొడంగెను.

పిదపఁ బ్రభాకరసింహదండనాయకుని కారాగృహమునకుఁ బంపించి తనకుఁ గొత్తగ హస్తగతమైనట్టి త్రిలస్మపుస్తకమును నాగంత్రి యొక్క మహాత్మ్యమును జదివించెను. మఱియు నతఁడు కొంత

కాలము వారాంగనల నృత్యగీతములయందుఁ గడపి తరువాతఁ దన శయనాగారమునకుఁ జని పరుండి నిదురించెను. ఆ దినముననే యతఁడు తన పర్యంకముపైనుండి యదృశ్యుఁడయ్యెను. వాని నెవ రెచటికిఁ గొనిపోయినదియు నెవరు నెఱుంగరు. వాని శయ్యపయిని మాత్ర మొక లేఖ పడియుండెను. ఆ లేఖయందలి వృత్తాంతములను మేము పయి పరిచ్ఛేదమునందు వివరించియే యుంటిమి. విక్రమసింహభూపాలుఁ డటుల నదృశ్యుఁడయిన పిదపఁ బ్రభాకరసింహదళవాయియుఁ గారాగృహమునుండి విడుదల నొందెను. అతఁడు తన కన్నులారఁగ నిబిడారణ్యంబునఁ దెలిచెను. వానిఁ జెఱసాలనుండి యెవరు విడిపించి యా నిర్మానుష్యంబగు నడవియందు విడిచిపోయిరో యెవరికిని దెలియదు. మఱియు నతఁడు విక్రమసింహునితోఁ బోరుసలుపు నప్పుడు వానికిఁ గలిగిన గాయములపయి నెవరో కట్టియుంచిన కట్టులవలనఁ బ్రభాకరసింహసేనానికి బాగుగ నారోగ్యలాభము గలిగియుండెను.

ప్రభాకరసింహదళవాయి తన యెడల నిట్టి యుపకారముగ దయఁజూపిన యా యుదారమానసు లెవరయి యుందురా యని య శ్చర్యపడుచు వారిని మిక్కిలి స్తుతించుచు, నచటినుండి లేచి త్రిలస్మము వైపునకు బయలుదేరెను. వాని సైన్యమందలి కొందఱు భటులు వానిని మార్గమధ్యమునఁ గలిసికొనిరి. ప్రభాకరసింహసేనాని బంధనావిముక్తుఁడయి వచ్చుట నెఱింగి క్రమముగా సైనికులందఱును వచ్చి చేరిరి.

ప్రభాకరసింహుఁ డొంటరిగఁ గొందఱు సర్దారులయందలి విశ్వాసముపయి నాధారపడి తన స్వల్పసైన్యముతోడఁ గుమారిగడముపైఁ దాడివెడల బయలుదేరెను. వారలు త్రిలస్మసమీపమునుండి కుమారిగడమునకు నైపునను కొంతదూరము మేఁగియుండిరి. అంతఁ బ్రతాపభానుమహారాజు ప్రత్యేకసేనాధ్యక్షుఁడుగ యుద్ధము చుండెను

ప్రభాకరసింహదళవాయి తన వారులకు వెళ్ళిని దారుగుమార్గడ మునైపుడు బోవ్వుటనిగిపి ప్రతాపభానుమహారాజును సందర్శించు దలంపున నాహైపుపకుఁ బోయి వానిగలిసికొనెను. మఱియు వారి యభిప్రాయము దన యభిప్రాయముతో నేకీభవించియుండుట నెఱింగి వారివెంటఁ గుమారిగడమునకుఁ బయనంబయ్యెను.

ప్రతాపభాను మహారాజు సేనాసమేతుఁడై యుపమార్గమునఁ బ్రవేశించి కోటను ముట్టడించెను. విక్రమసింహభూపాలుని సిబ్బంది యుఁ బ్రతాపభానుమహారాజు తమ కోటను ముట్టడింప నరుదెంచుచుం డిన వార్త నాలించి తొలుతనే కోటద్వారములను బంధించి బురుజులప యి నెక్కి ఫిరంగులఁ గాల్చుచు యుద్ధము సేయ సంసిద్ధులయి యుండిరి.

పందొమ్మిదవ ప్రకరణము.

కుమారిగడ పడమటి ప్రాంతంబున రెండు పర్వతపంక్తులు కలవు. ఆ పర్వతముల మధ్యభాగమున నొక ప్రవాహము నిర్మలజలపూరితంబ యి నిరంతరము ప్రవహించుచుండెను.

ఒకనాటి సాయంకాలమున నప్రవాహతీరమునఁ బం డితజగన్నాథ మిశ్రుల జాలిను రమేశచంద్రసింహులును దావూత్ఖాని బ్రహీముఁడును గూర్చుండి సంభాషించుచుండిరి.

దావూత్:- (ఇబ్రహీమునకు) సోదరా! ఏమి సంభవించినను, మన రాజపుత్రుఁడు పరలోకమున కేగియున్నాఁడు. మన మిపుడు నెతలఁ గుంపుటకు జీవించియుంటిమి.

ఇబ్రహీ:- నాకేమి వెగటుపుట్టిన వారలనేమి చేయవలెనో నాకుఁ దెలియదయ్యె ను.

జగన్నా:- వానిని వాని దుష్కృత్యముల కెగఁబాల్పెదవి. మిగిలియున్న ఘాతుకును శీఘ్రముగ సత్పస్థితియే సంగ్రహింపఁగలదు. మీరై యోగులమని వినిపించుకొనుచుంటిరి. కాని మిమ్ము త్రలను విశ్వాసఘాతకులనుగాని స్వామిద్రోహులనిగాని పలుకుమండిన నోత మాహాకుండెడిని.

దాప్రుత్త:- ఏమి! మేము విశ్వాసఘాతకులమా! స్వామిద్రోహులమా!

జగన్నా:- తప్పక. ఇందును సంశయముగలదా? మీరెప్పుడు మీ ప్రభువగు ప్రతాపభానుని విడిచి శేరసింహు ననుసరించితిరో యప్పుడే మీ విశ్వాసఘాతుకమును స్వామిద్రోహమును వెల్లడియయ్యెను. మఱియు శేరసింహుని జంపించితిరి. మీరును జెడితిరి. తుదకు మా భూపాలునకుఁగూడ దుస్థితి నొడఁగూర్చితిరి. కారాగృహబద్ధుని గావించితిరి. ఈ చెట్టలన్నింటికి మీరు లేకదా, కారణభూతులు! మిమ్ము రుద్రుపురను వేయువేలుగా ముచ్చెలతోఁ బూజించి మీ ప్రాణములఁ గొన నా హృదయ మెంతేనియుఁ గోరుచున్నది.

ఇబ్రహీం:- కొంచెము యోచించి మాట్లాడుము. అట్లుగానిచో నీకుఁ దగినట్టి బుద్ధిఁజెప్పఁగలము.

ఇబ్రహీమట్లు బల్కినంతనే జగన్నాథుండు కోపోద్దీపితమానసుండై కంపించుచులేచి నిలువఁబడెను. మఱియుఁ దన సమీపమున నున్న నొక రాతిబండ నెత్తి బిట్టుగ వానిశిరముపై మోదెను. తోడనే యిబ్రహీము తలపగుల భూమిపై మూర్ఛనొంది శమనపురికిఁ దరలి పోయెను. తన మిత్రుని యాకస్మిక మరణంబును గాంచి గోడుగోడున దుఃఖించుచు దాప్రుత్ఖానచట్టనుండి పాఱిపోఁదొడంగెను. కాని, జగన్నాథుఁడు తోఁటనుండియు వాని ప్రాణములఁగొనక దప్పకఁగొని

యుండినవాఁడగుట, వాని నేలకుఁ గూలనిచ్చెను. జగన్నాథుఁడొక రాతితునకను దీసి వాని కణతపై స్థిరముగ బలముమెయి గొట్టెను. ఆ యాఘాతమువలన దావూత్‌ఖాను భూమిపయిఁ గూలెను. అంత విఠలుఁడు మున్నగు వారలందఱు దావూత్‌ఖానుని సమీపించి బలత్కారముగఁ జంపి వానిని గూడ నిబ్రహీము వెంట శ్రేత్రసింహుని సేవించుటకై యమపురికిఁ బంపించిరి. ఆ కలుషాత్ములిరువురు మడసిన పిదప నా మైసూరులాం తాపుననే కూర్చుండి సంభాషింపఁ దొడఁగిరి.

విఠలుఁడు:- ఇప్పుడు మన కొలువునందలి శనిగ్రహములు తొలఁగిపోయినవి.

జగన్నా:- ఇపుడెట్టులగునన్నైనను మన రాజ్యసింహాసనము శత్రువుల పాలుకాకుండఁ దగిన యుక్తిని యోజింపవలయును. ప్రతాపభానుమహారాజు మన దుర్గమును ముట్టడించియున్నాఁడు కదా! భూపాలుఁడు లేని మన సైన్యము యుద్ధక్షేత్రమున నిలిచి బవరము గావింపఁజాలదు.

జాలిమ:- అగుచో, మన సైన్య మెన్నిదినంబులు కోటయందు నిలిచి పోరు సలుపఁగలదు? రెండుమాసములకు సరిపడు వస్తుసామగ్రిమాత్రమే కోటయందుఁ గలదు. అది సెలవయినపిదప మనమేమి సేయవలయును?

రమేశ:- మన కింకను వస్తుసామగ్రి కోటయందుఁ జేర్పుటకుఁ దగిన వ్యవధి లభింపదయ్యెను

జగన్నా:- మఱియొక విషయము గలదు. మన మేయుపాయమువలననైన ప్రతాపభాను మహారాజును సైన్యమునుండి మాయము చేయవలెను. అతఁడు మనచేఁ జిక్కినపిదప మనసైన్యము యుద్ధక్షేత్రమునఁ బ్రవేశించి శత్రుసైన్యమును బాఱఁదోలుట యంత కఠినకార్యము గాఁజాలదు.

విరలుడు:- తప్పక వారలనే కాపాడవలయును. మన మెవరి వలన బా
ధింపఁబడుచుంటిమో వారికయి ప్రాణముల నర్పించుటయే వై
...యారుల ముఖ్యధర్మము.

రమేశ:- మన భూపాలుఁ డసత్యమందు కటిబద్ధుఁడయ్యెను. పాప మా
కుమార విజయేంద్రసింహుని యందు దోష మేమికలదు?

జాలిము:- ఏది యెటులుండినను మనము మన భూపాలుని ననుసరించి
యుంటయే కర్తవ్యము.

జగన్నా:- దావూత్ ఖా నిబ్రహీము లిరువురు మన భూపాలునకు దు
ష్టగ్రహములు. ఇపుడవి తొలఁగి పోయినవి. ఈ మాటేరుకక్షు
లకు సంధి యొడఁగూర్చెదను. అటులయినఁ గుమార విజయేం
ద్రసింహుని గొల్చు భాగ్యము మనకు లభింపఁగలదు. వహ్వా!
ఏమి! వాని సుగుణసంపత్తి! అతఁడు మిక్కిలి యెన్నదగిన రా
కుమారుఁడు.

విరలుడు:- ఇపుడు రేయి యర్ధకముగ గడచియున్నది. నడువుఁడు. మన
మిపుడేగి నైయారితనమేదేనియుఁ గావించి ప్రతాపభాను మ
హారాజును వంచించి గుప్తమార్గమున దుర్గములోనికిఁ గొనిపో
యి బాధింతము.

జగన్నా:- నే నొకయుక్తిని యాలోచించియుంటిని. మఱియు నదియే
యుక్తముగఁ దోఁచుచున్నది.

విరలు:- ఆయుక్తి యెట్టిది?

జగన్నా:- మన మిపుడేగి తొలుతఁ బ్రతాపభానుమహారాజు యొక్క
పాచకుని బంధింపవలయును. పిదప వాని రూపమును నే దిద్దు
కొని యచట వంటలఁ జేయుచుందును. మీరలు పాకశాలాధి
కారులనువంచించి వారి రూపములను సవరించుకొని నాకుఁదో
డ్పడుఁడు. నేను భోజన పదార్థములందు మచ్చుమందును గల

పి ప్రతాపభానునకును వానిదేరాయొద్ద నియుక్తులయియుండిన కావలివాండ్రకును భుజింప నొసంగుదును. ఇంక నేమికలదు? అన్నియుం దీరినటులనే తలంపవలయును.

విఠలుఁడు:- మంచిది. నీవు వంటవాఁడవే కదమ్మ. నీవు బ్రాహ్మణుఁడవు. నీ హస్తపాకము ప్రతాపభానుమహారాజు భుజించినను వాని ధర్మమునకెట్టి లోపమును గలుగదు. మన మీ విషయముఁగూర్చి ధ్యానముంచుటయావశ్యకము. మఱియు నింకొక విషయము కలదు. భోజనపదార్థములం దంత తీవ్రమగు మందును గలుపఁగూడదు.

జగన్నా:- నే నంతవెఱ్ఱివాఁడనుగాను. రాజలోకము తాము భుజించు పదార్థములు తొలుత నౌకరిచేఁ దినిపించి కాని తాము భుజింపరు. నే నీవిషయ మెఱుంగనిదికాదు. భుజించిన రెండు గంటలకుఁ బిదప మూర్ఛఁగొల్పునటుల సూక్ష్మమయిన మందును గలిపెదను.

రమేశ:- చాలును. ఈ యుక్తియే తగినది ఇంక లెండు. పోవుదము.

పిదప వారందఱచటినుండి లేచి తమ కార్యావలంబనమునకయి వెడలిరి.

ఇరువదియవ ప్రకరణము.

జగత్సింహభూపాలుఁడు సేనాసమేతుఁడయి దేవీగఢము నుండి తరలి మార్గమధ్యమం దెచటను విడియకయే వడివడిగాఁ బ్రయాణము ను సాగించి రెండుదినములలోఁ గుమారిగడమును సమీపించెను. సాయంకాల సమయంబునఁ బ్రతాపభానుమహారాజు జగత్సింహభూపాలు

నిరాకఁ జారులవలన నెఱింగి తన రాణువయందుండిన ప్రభాకరసింహుని బిలువనంపి, వానితో, నీవు కొంత సైన్యమును వెంటఁగొని ముందుగఁ జని జగత్సింహభూపాలుని స్వాగతమరయుమని యాజ్ఞాపించెను.

ప్రభాకరసింహుని వలన జగత్సింహభూపాలుఁడు సమస్త వృత్తాంతముల నాలించి, యా రాత్రియే యచటనుండి బయలుదేఱి తెల్లవాఱుసరికి కుమారగడమునఁ బ్రవేశించి ప్రతాపభాను మహారాజు స్కంధావారముతోఁ గలిపి తమగుడారములను నెలకొల్పించెను.

పిదప జగత్సింహభూపాలుఁడు ప్రతాపభానుమహారాజుతో సంభాషించివచ్చుటకుఁ బ్రభాకరసింహుని వాని సమీపమునకుఁ బనిచెను.

ప్రభాకరసింహదళవాయి జగత్సింహభూపాలుని శిబిరమునుండి వెడలి కొంత దూరము పోవుసరికి ప్రతాపభానుమహారాజు మంత్రియగు నరిమిత్రసింహుఁడు కతిపయసర్దారులను వెంటనిడికొని మిక్కిలి కలవరపాటుతోఁ దన సైఫునకు నరుదెంచుచుండఁగాంచెను. అట్టి వాని స్థితిఁ బరికించి ప్రభాకరసింహుని హృదయము దడదడ కొట్టుకొనఁదొడఁగెను. అంత నతఁడచటనే నిలిచి వారు తన్ను సమీపించిన పిదప నొక సర్దారునితో, "సమాచారం బేమి? మీర లేకారణంబున నిటుల తొట్రుపడుచుంటిరని" ప్రశ్నించెను.

మొ. సర్దా:- మమ్మేమియుఁ బ్రశ్నింపకుఁడు. ఒక గొప్పవిపత్తు సంభవించినది.

ప్రభాకర:- (కలవరపాటుతో) అది యేమి?

రెం. సర్దా:- జగత్సింహభూపాలుని యొద్దకు నడువుఁడు. అచ్చోట నన్నియుఁ దెల్లముకాఁగలవు.

అంతఁ బ్రభాకర సింహుఁడును వారి వెంట జగత్సింహభూపాలుని గుడారములోని కేగెను. వారలా భూపాలునకు మ్రొక్కులిడి వాని యానతి నచటఁ గూర్చుండిరి.

అవ్విధంబున వారలు సంభ్రమచిత్తులయి తన సమీపమున కరుదెంచుటను గాంచి జగత్సింహభూపాలుఁడు శంకింపుచుఁ బ్రశ్నింప సమితప్రసింహుఁ డిటుల విన్నవింపఁదొడఁగెను.

మహారాజా! నేఁ డుదయమున కుమారగిరి కోట నుండి పిరంగిశబ్దము వినిపించినది. ఆశబ్దము నాలించి యీసమాచారము మీ భూపాలున కెఱింగింప నేను వారి గుడారమునొద్దకు నేగితిని. ఆ గుడారము వెలుపల కావలియందు నియుక్తులయి యుండిన భటులందఱు మూర్ఛితులయి భూమిపయిఁబడియుండుటఁ గని నే నక్కజమునొంది గుడారములోనికిఁ బోయితిని. అచట భూపాలుని జాడయు తెలియదయ్యెను. వారి పర్యంకము రిక్తముగఁ బడి యుండెను. అంతె నా ప్రాణములు మింట కెగసిపోయినట్లయ్యెను. నా వెంటనుండిన [illegible]ర్గాదుఁడు కావలివాండ్రను గాంచి వీరికి మచ్చుమందు దోసఁబడె ననెను. తదుపరి పెక్కుచారులను భూపాలుని జాడ నరయఁ బుత్తెంచితిని గాని, యింతదనుక నే సమాచారమును దెలియదయ్యెను"

ఈ వింత సమాచారము నాలించి జగత్సింహభూపాలుఁడు తన వామపార్శ్వంబున నాసీనుఁడయి యున్న [illegible] నృసింహుని దెసఁ గాంచెను.

అంత నర్జునసింహుఁడు జగత్సింహభూపాలునితో, "మహారాజా! ప్రతాపభానుమహారాజొక్కఁడే యదృశ్యుఁడయి యుండిన నే [illegible]రుఁడో యేయుపాయముచేతనో బంధించికొనిపోయి యుండును గాని యింతదనుక నా గుడారము కావలియందు నియుక్తులయి యుండిన భటులుకూడ మూర్ఛనొంది యుంటవలన నా భూపాలుని [illegible] ములయందు మచ్చుమందు కలపఁబడినటుల విశ్వాసము జనించుచున్నది. కనుక వారి [illegible] చరులు నిటుల నాలించిన [illegible] షఁగల" దనెను.

ఇటుల వినినంతనే జగత్సింహభూపాలుఁడు ప్రతాపభానుమహారాజు యొక్క వంటవాండ్రను గొనివచ్చుటకుఁ దన భటులకు నాజ్ఞాపించెను.

అంతఁ గొందఱు సేవకు లావంటవాండ్రను బిలిచికొని వచ్చుటకుఁ బ్రతాపభానుమహారాజు శిబిరము వైపునకుఁ బరుగిడుచుఁ బోయిరి. భూపాలురిరువురి స్కంధావారము లొకటికొకటి కలిసియుంట వలన నా సేవకు లధిక దూర మేగవలసిన పని లేదుకదా. వెంటనే యా సేవకులు క్రమ్మఱివచ్చి "అచట వంటవాండ్రెవరును లేరని" విన్నవించుకొనిరి.

ఆ సమయంబుననే మఱికొందఱు భటులు పరుగిడుచు వచ్చి "ప్రభూ! ప్రతాపభానుమహారాజుగారి వంటవాండ్రను పాకశాలాధికారులును స్కంధావారమునకు వెలుపలఁ గొంత దూరమున మూర్ఛితులయి పడి యుండిరనియు వారిని కొందఱు సేవకులు డోలికలపై వైచుకొని యిటు వచ్చుచుండిరనియుఁ" దెలిపిరి.

అంత నర్జునసింహుఁ డాభటులతో, "ఆ డోలికలను వెలుపల డించి ప్రధానపాచకుని మాత్ర మిచటికి గొనిరండని" యాజ్ఞాపించెను.

మూర్ఛాగతుఁడయి పడియుండిన వంటవానిని గొందఱు సేవకులు మోసికొనివచ్చి వారియెదుట డించిరి. అంత నర్జునసింహుఁడు వానికొక సీసాను వాసనచూపించి మూర్ఛను బోఁదోలి మూర్ఛాకారణమును వానిని బ్రశ్నించెను. దానికిఁ బ్రత్యుత్తరముగ నా వంటవాఁడు "నిన్నటి రాత్రి యొక జాము గడచినపిదప మా డేరాలయొద్దకు నొక మిఠాయివాఁ డరుదెంచి తన మిఠాయిని పలువిధంబులఁ బొగడఁదొడంగెను. అంత నేను వానియొద్దఁ గొన్ని మోదకములకు వెలకుఁ దీసికొని మెసవితిని. వెంటనే నా తల తిరుగఁ దొడంగెను. నేను వాని కా మోదకముల వెల నొసంగితినో లేదో నాకు బాగుగ జ్ఞప్తియందు లేదు. పి

దప నేమి జరిగెనో నేనెఱుఁగను" అనెను.

అంత నర్జునసింహుఁడు వానితో, "చాలును. ఇంతయుఁ దెల్లమయ్యెను. ఇఁక నీవు నీతావునకుఁ బోవచ్చు" ననెను. అటుపిమ్మట దన యొద్దనుండిన సీసాలోని కొంత ద్రవము మఱియొక సీసాలోఁ బోసి యరిమిత్రసింహుని వెంట నరుదెంచిన సర్దారులలో నొకని కొసఁగి వానితో, "మీరు దీనిఁగొనిపోయి మూర్ఛితులయి పడియుండిన కావలివారలకును వాసనఁజూపించి వారికి తెలివిని గలిగింపుఁడని పలికి, యరిమిత్రసింహునితో మీ రిచటనే కూర్చుండియుండుఁడని" పలికెను.

తరువాతి నా కుటీరములో నిలిచియున్న భటులు మున్నగు వారలందఱును వెలుపలకు వెడలఁగొట్టఁబడిరి. జగత్సింహభూపాలుఁడు ప్రెగ్గడ యర్జునసింహుఁడు నరిమిత్రసింహులు మాత్రమా కుటీరమునందుఁ గలరు.

జగత్సిం:- (అర్జునసింహుని దెసఁగని) ప్రతాపభానుమహారాజును విడిపించుట కేయుపాయాంతరమునైన యోజింపవలయును.

అర్జున:- మన మిపు డేమి యోజింపఁ జాలుదుము! ఇచట మనవాఁ డైనవాఁ డొక్కఁడేనియు లేఁడుకదా! అభయమోహన యోగీంద్రులు కుమార విజయేంద్రసింహుని జాడ నరయ నేగియుండిరి. ఇంతదనుక వారి సమాచారమేదియు మనకు దెలియదయ్యెను.

జగత్సిం:- నీ వేయుక్తి నయిన యోజింపవలయును.

అర్జున:- మేలు! నే నేమి సేయఁజాలుదును. నే నమాత్యపదము విడచి పెక్కుసంవత్సరములు గతించెను. ఏ దినంబున నీ నేర్పునం దభయసింహుని ప్రాడ్వివాకునిగ నొనరించి యేలినవారికి కానుకగ నర్పించియుంటివో యానాఁటినుండియుఁ దమ సేవకునై యారితనమునుండి తొలఁగించియుండిరి. ఇపుడు మరల నాకా

క్షత్రియులనే నటులుగఁ జేయఁజాలుదును? మఱియు నా జీవితాంతమును సేనా నాయకుఁడనై నైయ్యూరతనమునందుఁ బ్రవేశించు నగత్యము గలుగదని తలంచి నాయొద్ద నైయారి కత్తిపాలయు నుంచుకొనలేదు.

జగత్సి:- నీ పలుకులు హాస్యములు. కాని, యిట్టి తరుణంబున నీ నైయూరతనమునఁ బ్రవేశింపుటయందు విముఖతను వెల్లడించుట సముచితము గాదు. మఱియు నైయూరిసామానులను దప్పక నీ వెంటఁగొని తెచ్చి యుంచవనియే నా విశ్వాసము.

అర్జున:- (చిఱునగవుతో) ఏలిన వారి వెంట ప్రయాణము వెడలునపుడా సామానుల నేలకొని రాకుందును?

జగత్సి:- లగుచో, నీక నేల యోజించుచుంటివి? ఈ సమయంబున నీ పురాతన ప్రజ్ఞను జ్ఞప్తికిఁదెచ్చుకొనుము. మఱియుఁ బ్రతాపసింహమహారాజును బంధనావిముక్తునిగ నొనరింపుము.

అర్జున:- దేవర యాజ్ఞ శిరసావహించెదను! (అరిమిత్రసింహుని జూచి, గాంచి) మీరు నాకొక సాహాయ్యమును గావింపవలయును. ఇపుడు మన మిచట సంభాషించిన విషయములను మఱుగుఁ పఱచి యుంచవలెను. మఱియు సాయంకాలసమయంబునఁ బ్రభాకరసింహుని వెంటఁగొని యుద్ధ మారంభము సేయవలయును. పిదప నేమి జరిగినను నీ రాత్రియంతయుఁ బగతుఱకుఁ దెలిపి కలుగకుండ యుద్ధమును జేయుచునే యుండవలయును. మధ్య నొకగడియ కాలమయినను యుద్ధము నిలుపఁగూడదు. ఈ కార్యభారమంతయు మీ శిరమునఁ బెట్టుచుంటిని

అరిమిత్రసి:- మంచిది. తప్పక నటులనే గావించెదను.

అర్జున:- మీ రిపుడేగి యుద్ధసన్నాహములను గావింపుడు. నే నొనరింపఁబూనిన కార్యము పెద్దదిగను వ్యవధానము స్వల్పముగను గ

లదు. నేనును భూపాలుని యానతివడసి నా గుడారములోని కేగెదను.

పిదప నరిమిత్రసింహుఁడు భూపాలుని వలన వీడ్కొల్పఁబడి తన గుడారము వైపునకు వెడలిపోయెను. పెద్దగడ యర్జునసింహుఁడును బ్రభాకరసింహుని బిలువనంపి యుద్ధవిషయమున వానికిఁ బెక్కు సంగతులను బోధించి వీడ్కొల్పెను. అటుపిమ్మటఁ దానును భూపాలుని యనుజ్ఞఁబడసి తన గుడారములోనికిఁ బోయెను. తొలుత స్నానసంధ్యాది కృత్యములఁ దీర్చుకొని మైయారి సామానులను శుభ్రపఱచుకొనుట కిచ్చగించెను.

పెద్దగడ యర్జునసింహునియొద్ద విశ్వాసపాత్రుఁడగు నొక వృద్ధసేవకుఁడు గలడు. అతఁడు వాని నధికముగఁ గోరుచుండుట వలనఁ దన మైయారిసామానులన్నియు వాని స్వాధీనమున నుంచుచుండెను. అర్జునసింహుఁ డైయారితనమును విడచి పెక్కు సంవత్సరములు గతించి యుండెను. కాని తన భూపాలుఁడు యుద్ధయాత్రకు వెడలుచుంట నెఱింగి యిట్లు యోజించుకొనెను. "మన మైయారులందఱుఁ గుమారుని జాడ నరయ నేగియున్నారు. స్కంధావారమున నైయారు లెవరును లేరు. కుమారిగడ మందలి మైయారులును మిగుల చులుకరులును నేర్పుగలవారును నైయున్నారు. ఏ సమయంబున నెట్టి యవసరము సంభవించునో యని" తలంచి తాము దేవీగడమునుండి బయలుదేరునపుడు తన మైయారి సామానులన్నియు శుభ్రపఱచి వెంటఁగొని తెచ్చుట కా వృద్ధున కాజ్ఞాపించెను. ఇపు డావృద్ధుని యొద్దనుండి తన కగత్యంబనితోఁచిన మైయారిసామానులను దీసికొని వానిని శుభ్రపఱచుకొని తన మైయారి కక్షపాలయందు నింపుకొనెను. జాముపగలుండగనే యర్జునసింహుఁడు తన రూప మొక జమీందారుని విధముగ దిద్దుకొని స్కంధావారమునుండి వెడలి కుమారగడ దుర్గమునకు దక్షిణము

గఁ బర్వతములవైపునకు వెడలిపోయెను. మఱియు నచట నొక నిర్జన మైదానంబున నొక రాతిపలకపయిఁ గూర్చుండి తన కక్షపాలనుండి సిరాబుడ్డి కలము కాగితములను వెడలించి వాని పయి నిట్టుల వ్రాయఁ దొడంగెను.

“నా ముందు మీ నేర్పెద్దియుఁ బనికిరాదు. తుదకు నేను కోటయందుఁ బ్రవేశించితిని. ఇపు డెట్టివిపత్తును గలిగించెదరో చూతుము. మీరు నలుగు రైయారులు కలరు. నా కైయారితన మేమియుఁ దెలియకుండినను నన్ను మీరు పట్టఁజాలరు ఇఁక మీ యైయారితనము గాల్పనా! ఏమి ప్రయోజనము.”

ఇవ్విధంబునఁ బెక్కు కాగితములపయి వ్రాసి వానిని దన కక్షపాలయందిడుకొని పిదపఁ గోటవైపునకుఁ బయలుదేరెను. అతఁడు కోటను సమీపించు సరికి సాయంకాలసమయంబయ్యెను. అతఁ డా కోట సమీపమున నిటునటు సంచరించుచు బాగుగఁ జీకటిపడిన పిదప కోట వెనుకవైపున గొంచెము కూలియుండిన యొక ప్రాకారముపయి వితంసమును విసరి దాని సాయమున నా గోడపయి నెక్కి లోపల నిశ్శబ్దముగ నుండుట నెఱింగి క్రిందికిదిగి యిటు నటు సంచరింపఁ దొడంగెను.

ముందుభాగమున మంత్రియగుమిత్రసింహుఁడును బ్రభాకరసింహదండనాయకుఁడును గోటను ముట్టడించి హోరాహోరిగ యుద్ధము జేయుచుండిరి. శతఘ్నుల ఢాం. ఢాం. నినాదములును సైనికుల కోలాహలములును శూరశిఖామణుల సింహనాదములును మత్తేభంబుల ఘీంకారములును ఘోటకంబుల హేషారవంబులును దిక్కుల పిక్కటిల్లుచుండెను. విక్రమసింహుని సైనికులు బురుజులపైనను మినారులపైనను నెక్కి యగ్నివర్షమును గురియించుచుండిరి. మఱియుఁ బెక్కు సర్దారులు. ఐయారులు ఉగ్రులు మున్నగు వారందఱు యుద్ధఫలితము నెఱుంగఁగోరి కోట సింహద్వారమువైపునఁ జేరి యుండిరి.

ఐయూర గురుకుల భూషణుఁడగు నర్జునసింహుఁడు కోటయందుఁ బ్రవేశించి మైయూరితనమును గావించుచుండెనని యెవరెఱుంగుదురు? అంత విస్తీర్ణంబును దీర్ఘంబును గల యీ దుర్గమందెచట ప్రతాపభానుమహారాజు చెఱఁబెట్టఁబడియుండెనో మన మైయూర గురుకుల భూషణుఁడగు నర్జునసింహుడే యెఱుంగును? "తొలుత నా భూపాలుఁ డెచటఁ జెఱఁబెట్టఁ బడి యుండెనో యా స్థాన మేయుక్తిచేతనైనను నెఱింగి వానిని విడిపించి విక్రమసింహుని మైయూరులందఱ నొక్కమాఱుగ బాధించి కొనిపోవలయును. ఇచట నొక మైయూరునేనియు విడిచిపోయిన నతఁడు తన యనుచరులను విడిపించి కొనిపోవుటకుఁ బ్రయత్నించును లేక విడిపించుకొనిపోవునని" యర్జునసింహుఁడు తలపోయుచు నా కోటయందుసంచరింపఁ దొడంగెను

ఇరువదియొకటవ ప్రకరణము.

ప్రభాకరసింహదండనాయకుఁడును మంత్రి యరిమిత్రసింహుఁడును దమ పలుకులవలన సైనికులకు రోషావేశమును గొల్పుచుఁ దెగవుతోఁ బోరుసల్పుచుండిరి. వైరివీరు లట్టుల సాహసముతోఁ దమ కోటను ముట్టడించి పోరుసల్పుచుంటయు శతఘ్నులతో నా కోట ద్వారమును గూలనేయఁ బ్రయత్నించుచుంటయుఁ గాంచి పండిత జగన్నాథుఁడు మున్నగు మైయూరులును దమ సైనికులను బురికొల్పుచుఁ దొట్రుపాటుతో నిటునటు సంచరించుచుండిరి. అంత నొక క్షతగాత్రుఁడగు చోబువారుఁడు జగన్నాథుని సమీపించి గోడుగొనుచు నేడ్వదొడంగెను. వాని ముఖమండలి గాయముల నుండి రక్త మధికముగ స్రవించుచు, నతఁ డెవఁడయినదియు గుర్తించుట కనువుగాక యుండెను.

జగన్నా:- (కలవరపాటుతో) ఇదియేమి నిన్నిటులఁ గాయపఱచిన వారెవరు?

చోబుదా:- మీ రందఱట యుద్ధమందలి ధ్యానమున నితర విషయములను మఱచియుండిరి. కోట వెనుక తట్టున నుండి కుమార విజయేంద్రసింహుని ప్రజలరుదెంచి లోనఁ బ్రవేశించిరి. మఱియు నలువైపులఁ దిరిగితిరిగి వార లేమి సేయుచుండిరో నే నెఱుఁగఁజాల. నేను వారిలో నొక్కని నెదిరించితిని గాని, యతఁడు నా కంటెఁ బలాఢ్యుఁడగుటచే నన్ను గాయపఱచిపోయెను. నేను దాదాపు రెండుగంటలనుండి మూర్ఛాగతుఁడనై భూమిపయిఁ బడి యుంటిని. ఇప్పుడు కొంచెము తెలివిరాఁగ యధిక కష్టంబున మీ కాసమాచార మెఱింగింప నిటువచ్చితిని. మఱియు నే నిటు వచ్చుచుండ దారిలో నొకఁడు కొన్ని కాగితములు గోడలకు నంటించుచుంటయుఁ గాంచితిని. కాని భీతిచే నే నేమియుఁ బలుకలేను.

విఠ్ఠలుఁడు:- తుదకుఁ జెడువార్తయే వింటిమి.

జగన్నా:- (చోబుదారునితో) వా రెందఱుకలరో నీ వెఱుంగుదువా?

చోబుదా:- ఎందఱో కొందఱు మనుష్యులు ప్రాకారముపయినుండి దిగివచ్చి నటులఁ దోఁచెను గాని, నే నొకని తోడనే కలసికొంటిని.

జగన్నా:- నీవు వానిని గుర్తింపఁ జాలుదువా?

చోబుదా:- ఎందుచేకాదు? నేను వానిని వెలుతురునందుఁ బాగుగ వీక్షించియుంటిని.

జగన్నా:- మే మిపుడు వారిని వెదకుటకు నేగుచుంటిమి. నీవును మా వెంటరాఁ జాలుదువా?

చోబుదా:- తప్పకవచ్చెదను. అతఁడు నన్ను మిక్కుటముగ బాధించియుండెను. నే నిపుడు వానిని బట్టనిదే నా కెటుల నూరటఁ

గలుగును?

జగన్నాథ విఠల జాలిమ రమేశచంద్రులు కోట వెనుక తట్టునకుఁ బోవుచుండిరి. వారి వెనుక క్షతగాత్రుఁడగు చోబుదారుఁడును నేగుచుండెను. వారటుల నంతఃపుర సమీపమునకుఁ జేరునంత నచట నొకఁడు మూర్ఛితుఁడయి భూమి పయిఁ బడియుండుట వారికిఁ జూపట్టెను. కొంచెము కొంచెముగ వెలుగుచుండిన కాగడా యొకటి వానికిఁ గొంతదూరమునఁ బడియుండెను. వాని సమీపమున నొక యాముదపుసిద్దెయుఁ గలదు. అంత నా చోబుదారుఁడు త్రుళ్లిపడి, "అయ్యలారా! ఇటు చూడుఁడు. చూడుఁడు. ఆ దుష్టుఁడు మన దివిటీవానినిగూడఁ గొట్టి క్రిందఁబడవైచెనని" పలుకుచు నా కాగడాను స్వయముఁ దీసికొనెను. మఱియు నా కాగడాపయి నాసిద్దెనువంచి చమురు వెలువరించి బాగుగఁ బ్రకాశముగలిగించి యా కాగడాను నచట క్రిందఁబడియుండిన వాని ముఖము వైపునకుఁ బట్టిచూపించెను. జగన్నాథుఁడా వెలుతురున వానిని బాగుగగాంచి వాఁడు తమ దివిటీవాఁడని గుర్తించెను. మఱియు వాని నాసికారంధ్రములయొద్దఁ జేయియునిచి వానికి మత్తుమందొసంగఁబడెనని యాతఁడు దెలిసికొనెను. అంత నా చోబుదారుఁడు జగన్నాథునితో, "అయ్యా! వీని నిచటనే వదలివేయుఁడు. తొలుత మన మా తులువలను బాధించికొని రావలయును. నే నీ కాగడాను మీ వెంటఁగొని తెచ్చెదను. ప్రతాపభానుమహారాజును వారు విడిపించుకొని పోయియుండరు కదా" అనెను.

అంత జగన్నాథుఁడు తనతోడివారితో, "మిత్రులారా! మనము తొలుత ప్రతాపభానుని బంధించియుంచిన తావునకుఁ బోయి చూడవలయు" ననెను. ఆ విషయమున నందఱు సమ్మతించిరి. పిదప వారందఱుఁ బ్రతాపభానుమహారాజును బంధించియుంచిన చోటునకుఁ బోయి కాంచ నతఁడు శృంఖలాబద్ధుఁడయి పరుండి నిద్రించుచుండెను.

అంత నాచోబుదారుఁ డాస్థానమును ద్వారమును బాగుగ నిదానించి చూచి వారితో, "లేదు వాఁ డీతావునకు రాలేదు. మేలేయయ్యెను. నడువుఁడు. మఱియొక వైపున వారిని వెదకుదము" అనెను. పిదప వారలు నలువైపులఁ దిరుగుచు పగతుఱను వెతకఁదొడంగిరి. వారందఱు సంచరించుచుఁ గోడలపయినను తలుపులపయినను నంటించియుండిన కాగితములను గాంచిరి. మఱియు నాకాగితములపయి వ్రాయఁబడి యుండిన విషయములను జదువుకొని నివ్వెఱపడుచు నచటనే నిలిచి యా మైయారులు యోజింపసాగిరి. అంత నా చోబుదారుఁడు "అయ్యలారా! ఇటుచూడుఁడు. ఇటుచూడుఁడు! (తనచేతి వ్రేలితో నొక గదివైపునకుఁ జూపుచు) ఇపుడే యొకఁ డీగదిలోనికిఁ బోయెను. అతఁడే నన్ను గాయపఱచినవాఁడై యుండునని" పలికి యా గదివైపునకుఁ బరుగెత్తిపోయెను. కాని ద్వారమునొద్దనే నిలిచిపోయెను. అంత నైయారులును వచ్చి యచటికి చేరిరి.

జగన్నా:- (చోబుదారునితో) నడువుము. లోనికేగుము.

చోబుదా:- తొలుత మీరు ఖడ్గములను దూసి యుంచుకొనుఁడు. వాఁడు బ్రహరింపక మానఁడు.

జగన్నా:- మేము జాగరూకులమయి యుంటిమి. నీ చేతిలో కాగడా యున్నదికదా. నీవు ముందుగ లోనికి నడువుము.

చోబుదా:- అయ్యా! నేను లోనికిఁబోఁజాలను. ఒకమాటెటులనో ప్రాణములు దక్కినవి. ఇపు డెఱింగియు గోతఁ బడుటకంత తెలివిహీనుఁడనుగాను.

జగన్నా:- వహ్వారే! పిఱికిపంథా! నీ విట్టి సాహసమ్ముతోడనే భూపాలుని గొల్చుచుంటివా? ఇటు తెమ్ము. ఆ కాగడా నాకొసగుము. నీవు లోనికి మాత్రము బోవకుము.

చోబుదా:- ఇదిగో! మీరీకాగడాను దీసికొనుఁడు. ఔను! నేను ని

జరుగ పిలికినాడనే. ఇంతింత గాయములనొందియుఁ దుదకు పిలికినాడనే నైతిని. మీ కాగాయములు తగిలియుండిన దెలియవచ్చును. నే నింతసాహసముజూపితిని. నా యుద్యోగమున కిదియే యధికము.

ఇవ్విధంబునఁ బలుకుచు నాచోబుదారుఁడు తన చేతియందలి కాగడాను సిద్దైరు జగన్నాథునికొసంగి తాను తొలఁగిపోయెను. పిదప నామైయూరులు నలువు రాగదిలోఁ బ్రవేశించి కొంత దూరముజని యుందురు. తోడనే యాచోబుదారుఁడు వెలుపలనుండి యాగది తలుపులను మూసి గొళ్లెమును దగిలించెను. మఱియు దన నడికట్టునుండి యొక్కముక్కయుఁ జెకుముకిరాయియుఁ దీసి వాని వలన నొక నూలువత్తిని వెలిగించెను. ఆగది కొక వైపున లోనుండి నీరు వెళుటకొక చిన్నతూము కట్టఁబడియుండెను ఆ తూములోనుండి యొక కాగితపు వత్తి వెలుపలకుఁ జెలిగియుండెను. పిదప నాచోబుదారుఁడా కాగితపు వత్తికి మండుచున్న యానూలువత్తిని దగిలించినంతనే యది తుఱతుఱ మండుచు లోనికిఁబోయెను.

ఆ చోబుదారుఁ డెవరయినదియు నీ పాఠక మహాశయులు గ్రహించియుందురు. చోబుదారుని రూపమును దిద్దుకొని మైయూరులకు భీతిఁగొల్పి తన వెంట వారిని గొనివచ్చిన యాతఁ డైసూర గుపతుల బ్రాహ్మణుఁడగు ప్రెగ్గడ యజ్ఞనసింహుఁడు. ఆతఁడు వారల నిటునటుఁ దిప్పితిప్పి ప్రతాపఖానుమహారాజును జెఱఁబెట్టియుంచిన తావును దన యుక్తిచాతుర్యంబులఁ దెలిసికొని మరల నా మైయూరులకన్నుబ్రామి నారి నందఱ నొక్కమాటుగ నా గదియందు బంధించివైచెను.

అజ్ఞనసింహుఁ డటుల వితంససాయమునఁ గోటలోనికిఁ దిగిపోయెనుగదా? అపుడా స్థానము నిశ్శబ్దముగ నుండుట నెఱింగి యిటునటు సంచరించుచుఁ దన యుక్తిపాఱుటకుఁ దగిన సమపాయముల నాలో

చించుచుఁ బదకా గదిఁ జొచ్చి దానికి మఱియొక వైపునకు మార్గములే కుండుట నెఱింగి సంతసించుచుఁ దన కక్షపాలనుండి పొగవలన మూర్ఛ గలుగు మందు నా గదియందు నాలుగు మూలలను నుంచి దానితో మ ఱియొక దానికి సంబంధముండునటులఁ జేర్చియుంచి పిదప నా తూము లోనుండి తుపాకిమందుకూరిన నొక కాగితపువత్తిని వెడలించియుంచెను

దోబుదారు రూపమున నుండిన యర్జునసింహుఁ డా కాగితపువత్తి ని వెలిగించి ద్వారమునటులనే బంధించివిడచి ప్రతాపభానుమహారా జును జెఱఁబెట్టియుంచిన తావునకుఁబోయి చూచెను. అచట బాగుగ నిశ్శబ్దము వ్యాపించియుండుట నెఱింగి యా గది ద్వారమును దెఱచి ప్రతాపభానుమహారాజు కరపాదంబులకు దగిలియున్న శృంఖలములను వెడలించి తన నామము వ్రాసి కెఱింగించి వానితో, "మహారాజా! ఆలసింపవలదు. శీఘ్రముగ నడువుఁడని" పలికెను. పిదప నతఁడు ప్ర తాపభానుమహారాజును దన వెంటఁదీసికొని తానే వైపునుండి వితంసస హాయమునఁ గోటలోనికి దిగెనో యా మార్గమునఁ బ్రతాపభానుమ హారాజును కోట వెలుపలకు డించెను. మఱియు వానితో, "మహారా జా! మీ రిచట నిలిచియుండుఁడు. నే నిచటి సైయూరులనందఱిని మూర్ఛాగతులనుగ నొనరించియుంటిని. నేను వారి నొక్కొక్కరిగ నీ వి తంసమునకుఁగట్టి క్రిందికి దింపుచుందును. మీ రా వితంసమును విప్పి యొక్కొకనిని గ్రిందఁబరుండఁబెట్టుచుండుఁడు. తుదకు నేను దిగివచ్చి మీ వెంట స్కంధావారము జేసెదు" ననెను. ప్రతాపభానుమహారా జందుల కియ్యకొనెను

అర్జునసింహుఁడచటనుండి క్రిమ్మఱి జగన్నాథుఁడు మున్నగు సైయూటులను బంధించిన గది యొద్దకుఁ బోయి గొళ్లెముదీసి యా గ ది తలుపుఁను దెఱచెను. తన నాశికారంధ్రముల నొక విధంబగు నర కునందుఁ దడపఁబడిన దూది నునిచికొని లోనఁబ్రవేశించెను. ఆ గది

యంతయుఁ బొగచే నిండియుండెను. పిదప నతఁడు జగన్నాథుఁను మున్నగు మైయారులను మూటగట్టి వెలుపలకుఁ గొనివచ్చెను. మఱియుఁ గోట వెనుకవైపు ప్రాకారముమీఁదనుండి క్రమముగా నొకొకనిని కోట వెలుపలకు డించి పిదపఁ దానును క్రిందికిఁ దిగెను. తరువాత నా నలువురైయారుల నొక మఱుఁగు తావున డాఁచియుంచి ప్రతాపభానుమహారాజును స్కంధావారమునకుఁ జేర్చెను. పిదపఁ గొందఱు బోయిలను వెంటనిడుకొని యా నలువురైయారులను డాఁచియుంచిన తావునకుఁబోయి వారిని డోలికలపైఁ బరుండఁబెట్టించి స్కంధావారమునకుఁ గొనితెచ్చెను. మఱియు వారి కరపాదములకు శృంఖలములను దగిలించి యొక గుడారమందు బంధించి దానిచుట్టు దిట్టంబగుఁ గావలి నియోగించెను.

ఇరువదిరెండవ ప్రకరణము.

అభయసింహుఁడు మున్నగు మైయారులవెంటఁ గుమార విజయేంద్రసింహుఁ డాతఖఖానా యొద్దనుండి బయలుదేరి తిలస్మను వైపునకేగుచుండెను. వారి కా రాత్రి మార్గమందుఁ గతించెను. తెల్లవాఱిన పిదప నిత్యకృత్యములను నిర్వర్తించుకొని మరలఁ బైనంబయి పోవుచుండఁ గొంత దూరమునుండి తమవైపున కరుదెంచుచుండిన యొక యాశ్వికుని గాంచిరి. కొంతసేపటి కాయాశ్వికుఁడు వారినిగొంత సమీపించి గుఱ్ఱమునుండి దిగి భూమిపయి నేదియో యునిచి మరల దానిపయి నెక్కి తన మార్గమునుబట్టి వెడలెను. కుమార విజయేంద్రసింహుఁ డాతావును సమీపించి యా యశ్వారోహకుఁ డచట నొక లేఖను తిలస్మపుస్తకమును బెట్టియుండుటఁ గనుగొనెను. మఱియు నధిక సంతు

స్థాంతరంగుఁడయి యభయసింహుని దెస గాంచి. "మిత్రమా! యభయసింహా! ఆ వనకన్యక నిరంతర మిట్టి యుత్కృష్టోపకారముల, నేలచేయుచుండెనో తెలియఁజాలకుంటిని. తిలస్మపుస్తకమును మన మార్గమందునిచి తొలఁగిపోయిన యీ యాశ్వికుఁడా వనకన్యక పరివారములోనివాఁడనుట కెట్టి సందేహమును గలుగదు. ఆహా! ఆమె యందలి ప్రియము నన్నొక పనికిమాలినవానిఁగఁ జేయుచున్నది. ఈ లేఖయందేమి లిఖించి యుండెనో చూచెదనని పలికి" కుమార విజయేంద్రసింహుఁడా జాబును విప్పి యిట్టులఁ జదివెను.

"ఒకానొకవిధంబున నీ తిలస్మపుస్తకము నాచేఁజిక్కినది దీని నిపుడు మీకొసంగుచుంటిని. ఇఁక మీరలు శీఘ్రముగఁ దిలస్మమును ఖండించి కుమారి కరుణాదేవిని విడిపింపుఁడు. పాపమామె యధిక సంకటములఁ జిక్కియుండును. మఱియు మీ పరాక్రమును జూపి కుమారిగడముపయి విజయమును బడయుఁడు."

ఇట్లు,

భవదీయ చరణదాసి

ఆ వియోగినియే

విజయే:- మిత్రమా! అభయసింహా! ఈ లేఖయందలి వృత్తాంతముల, నాలించితివికదా?

అభయ:- ఆ వనకన్యక మానవాంగనయో లేక అప్సరాంగనయో తెలియఁజాలకుంటిని. ఆమె వలన నెట్టి ఘనకార్యములు సమకూరుచున్నవి!

విజయే:- (నిట్టూర్పుబుచ్చి) హా! ఒక్కకార్యమేనియుఁ గొనసాఁగుట లేదు. అన్నియు నాటంకములే, విపత్తులే.

మోహన:- నా యభిమతంబేమన, మీరందఱు నిచట నిలిచియుండుఁడు. నేను దొలుతఁ గుమారిగడమునకుఁ జని యచటి వృత్తాం

తమ్ముల నారసి వచ్చెదను.

విజయే:- ఇపు డిచటికి గుమారిగడ మైదుక్రోసులు దప్ప మాత్రము గలదు. నీ విపుడేగి యచటి సమాచారములను దెలిసికొని రమ్ము. పిదప మనము దండము గలిసి యచటి కేగుదము. కారణంబేమన, మన మెద్దియో యొక ఘనకార్యమును గావించి మన వారిని గలిసికొనిన మిక్కిలి సమంజసముగ నుండును.

అంత మోహనసింహుఁడు కుమారిగడము వైపునకుఁ దరలి పోయెను. కుమార విజయేంద్రసింహుఁడును మైమూరులును మార్గమధ్యమందు మఱియొక దినము నిలువ వలసివచ్చెను. మఱునటి దినమున మోహనసింహుఁడు క్రమ్మఱివచ్చి వారిని గలిసికొనెను. మఱియుఁ గుమారిగడమందలి యుద్ధ సమాచారములను, బ్రతాపభానుమహారాజు వైరులచే వంచింపఁబడుటయు, నర్జనసింహుని మైమూరితనపు ప్రావీణ్యమును, వర్ణించి యుద్ధమింకను దీవ్రముగ జరుగుచున్నది. మన సైనికు లెన్నియో మాఱులు కోటద్వారమును సమీపించిరి కాని, యచటనిలిచి కోటద్వారమునుఁ గూలనేయఁ జాలకైరి. కోటయందలి పిరంగులవలన మన సైన్యమున కధిక నష్టము సంభవించియున్నది" అనెను.

పయివృత్తాంతముల నాలించి కుమార విజయేంద్రసింహుఁ డభయసింహునితో, "మిత్రమా! మన మేయుపాయముననైనఁ గోటయందుఁ బ్రవేశించి కోటద్వారమును దెఱవఁగలిగితిమా, మన మొక సాహసకార్యము గావించినవార మగుదుము.

అభయ:- ఇది మిక్కిలి సాహస కార్యమనుటకు సంశయము లేదు. వీలు చేఁ జిక్కిన కోట ద్వారమును దెఱవఁగలము. లేకుండిన మన ప్రాణములకు జేతులు కడుగుకొందుము.

విజయే:- మనకు సంగరరంగమున మరణించుటకంటె మంచి తరుణమేమి లభింపఁగలదు? మన మేయుపాయముననైనఁ గోటలోనికిఁ బ్ర

వేశించి ద్వారమును దెఱవఁగలిగితిమా మనమా కుమారిగద సింహాసనమును దక్కించుకొనిన వార మగుదుము. కాదేని, శ్రీ వైకుంఠధామమందలియున్న తాసన మధిరోహింపఁగలము. ఎట్టుల యినను నివిరెండును జేతియందలి మోదకము లేకదా?

అభయు:- సేబాసు! దీనికి మించిన సాహసము మఱియొండు కలుగదు. నడువుఁడు. మనము రూపములను మార్చుకొని కోటయందు బ్రవేశింతము. కాని యీ కార్యము పగటివేళ కాఁజాలదు.

విజయే:- మన కిపుడు పోవున దేమి? రాత్రి కాలముననే వెడలుదము. రాత్రియంతయుఁ గోటయందు డాఁగి యుందము. తెల్లవాఱిన పిదప యుద్ధము తీవ్రముగ జరుగుచుండు తఱుణము గనిపట్టి మన మా కోటద్వారముపయిఁ బడుదము. అపుడు సైనికులందఱుఁ గోట బురుజులపయి నుండి పవరము గావించుచుందురు. మన మొకయాబదినూర్గురు సైనికులతోఁ బోరుసలిపి ద్వారమును దెఱచుట యొక గొప్పవిషయముకాఁజాలదు.

మోహన:- మీ యోజన మిగుల సరియైనది. కాని జ్యోతిష్యులుగారిని మాత్రము వెలుపలనే విడిచిపోవలయును.

జ్యోతిష్య:- ఎందువలన?

మోహన:- మీరు బ్రాహ్మణోత్తములు. మిమ్ము మా వెంటఁ గొనిపోయిన బ్రహ్మహత్యపాతకము మమ్ములఁ జుట్టుకొనును. ఈ కార్యము క్షత్రియుల కోగ్యమయినది కాని, మిముబోలు జన్నిగట్టుల కుపయుక్తమైనదికాదు.

విజయే:- ఔను. జోస్యులుగారు! మీరు కోటలోనికి రావలదు.

జ్యోతిష్య:- నే నైయారితనమును నేర్చియుండనిచో మీ పలుకులు సముచితములుగ నుండును. ఎవఁడైయారితనమును నేర్చియుండె నో వాని ముందు ధైర్యసాహసములు చేతులుజోడించుకొని ని

లిచి యుండును.

మోహన:- మంచిది. నమువ్వుఁడు. మా కేమిపోవును? మాకు కొంచె
ముగనో గొలఁదిగనో లాభమే చేకూరఁగలదు.

విజయే:- మన కేమిలాభము గలుగఁగలదు.

మోహన:- జోస్యులుగారు మన కంతరంగమిత్రు లనుటకు సందియ
ము లేదు. అక్కారణంబున వారు మనవెన్నాఁడు కొనఁటికి
మానరనుట నిర్వివాదాంశము. వారొకవేళ మరణించిన ద
శ్వక బ్రహ్మరాక్షసి యగుదురు. మఱియు వారికి మనయం
దుఁగల స్నేహవాత్సల్యముల మనకార్యములన్నింటిని దృఢముగా
సిద్ధించులాగున నొనరింతురు.

జ్యోతిష్యు:- నా కట్టి యవగతియే సంభవించిన నిన్నుమాత్రము వీడ
కుందును. కారణంబేమన, మన మిరువురియం దధికస్నేహ
ము గలిగియున్నది.

వారిరువురి సంభాషణలకుఁ గుమార విజయేంద్రసింహుఁడు స
్వచ్ఛందన గుఱ్ఱముపయి నధిరోహించి మైమారులు వెంటరా కుమా
రిగడము వైపునకుఁ దరలి సాయంకాలమునకుఁ గుమారఁగడమున
బ్రవేశించెను. మఱియు రాత్రికాలంబునఁ దరుణముఁగని వితంసనామ
మున వారందఱు కోటలోనికిఁ బ్రవేశించిరి.

ఇరువదిమూఁడవ ప్రకరణము.

ప్రభాకరసింహుని యాధిపత్యమునఁ గల సైనికులు సైరేపేక ల
ప్రహారములకుఁ దప్పుమఁ గోట సింహద్వారముచు సమీపించునరికి ప
గ లొకజాముకాలము గడచి యుండెను. విక్రమసింహుని సైనికులుబ

గోట బురుజులపయి నెక్కి యగ్ని వర్షమును గురియించుచు వారిని వెడలఁ దోలుటకుఁ బెక్కు భంగులఁ బ్రయత్నించుచుండిరి. అంత నాకస్మికముగాఁ గోట ద్వారము తెఱవఁబడెను. మఱియు నాద్వారములోపల నాలుగు పసుపుపచ్చని జెండాలు చూపట్టెను. వానిని ప్రతాపభాను జగత్సింహభూపాలురును వారి సైనికులును దవ్వుననుండి గాంచి యధిక సంతసమునఁ బెల్లుబ్బఁ దొడఁగిరి. వెంటనే ప్రభాకరసింహ దళవాయి వడివడిగాఁ దన సైనికులతోఁ బోయి యాకోటయందుఁ బ్రవేశించెను. అటుపిమ్మటఁ గొదువసైన్యమును జయజయధ్వానములు దిక్కులు పిక్కటిల్లునటుల నఱచుచుఁ గ్రమక్రమముగాఁ గోటయందుఁ జొచ్చెను. విక్రమసింహుని సైనికులు చేతులు కట్టుకొని నలువైపులఁ జూపట్టుచుండిరి. కాని, వాని నెదిరించి నిలుచువారెవరు నచటఁ గలుగరైరి. పిదపఁ బ్రభాకరదండనాయకుఁడు బురుజులపయి నుండిన విక్రమసింహుని యాకుపచ్చని జెండాలను గూలఁద్రోసి యా స్థానంబున పసుపుపచ్చని జెండాలను నెలకొల్పెను. మఱియు నా టెక్కెముల క్రింద నుండియున్న ఢంకాపయి కఱ్ఱతోఁ గట్టిగాఁ బలుమాఱులు గొట్టెను. ఆ జయధ్వానముల నాలించి నంతనే కోట యందుఁగల విక్రమసింహుని పరిజనుల హృదయంబులు విదారితంబులయ్యెను. మఱియు వారి మానసంబులఁ గుమార విజయేంద్రసింహునిపయి భక్తివిశ్వాసములు సహజముగ నాటుకొనెను.

కోట ద్వారమందు లోపలివైపున గావలియుండిన నలుబదిమంది సిపాయిలను గుమార విజయేంద్రసింహుఁడు తెగటార్చెను గాని, తన మైమఱువుల సహితముగ నతఁడును బెక్కుగాయముల నొందెను. జగత్సింహభూపాలుఁడు కోటయందుఁ బ్రవేశించియే యుండెను. కుమార విజయేంద్రాభయ మోహనసింహులు తమకరములందు జయ పతాకములను ధరించి వాని చరణములపయి నొఱిగిరి. యోగీంద్రనాథజ్యో

లిప్పుడు వారి నాశీర్వదించెను. పిదప వారలు తమకుఁ దగిలిన గాయంబుల వలన బాధ నొందుచు, భూమిపయిఁబడి యొకరివెనుక నొకరు మూర్ఛాగతులయిరి. వారి దేహములనుండి రక్తమింకను స్రవించుచుండెను.

అంతఁ బ్రెగ్గడ యజ్ఞసింహుఁ డచటి కేతెంచి వారి గాయములపయి పలాస్త్రి పట్టీలను వైచెను. మఱియు వారి ముఖములను జలముతో బాగుగ కడిగి, వారి పరిచయములను గలిగించుకొనెను. కొంతసేపటికిఁ గ్రమక్రమముగాఁ గుమార విజయేంద్రసింహుఁడు మున్నగు వారలు తెలివినొంది లేచి కూర్చుండిరి. జగత్సింహభూపాలుఁడు చాల సేపటివఱకుఁ దన యనుఁగు కుమారుని దన హృదయమునకుఁ జేర్చిపట్టియుంచెను. మఱియు నా వైయూరులు మువ్వుర వైపునకుఁ గృపాకలితదృష్టిఁ బరికింపఁ దొడంగెను. ప్రతాపభాను మహారాజు కుమార విజయేంద్రసింహుని ధైర్యసాహసంబులఁగని మోహితుఁడయి వానిని బలుతెఱంగుల నగ్గింపసాగెను. కుమార విజయేంద్రసింహుఁడు వాని చరణములు తాఁకి నమస్కరించెను. మఱియు నధిక సంతసమునఁ గొదువ వారితోడను గలిసికొనెను.

కుమారిగడ దుర్గము జయింపఁ బడెను. జగత్సింహ ప్రతాపభాను మహారాజు లిరువురు నాదినముననే కుమార విజయేంద్రసింహుని గుమారిగడసింహాసనారూఢునిగ నొనరించి వారముదినములవఱకు నధిక వైభవముతో బట్టాభిషేకమహోత్సవములను గావించిరి. విక్రమసింహుని సైనికులందఱుఁ గుమార విజయేంద్రసింహుని కొలువు నిర్మలమానసంబుల స్వీకరించిరి.

అంతఃపురములోని కెవరికి బోనీయక నచటి వారలకెట్టి కష్టములు గలుగకుండునటులఁ దగిన యేర్పాటులను గావించి, యచట పహారా నియమించియుంచిరి.

కొన్ని దినములు గతించిన పిదపఁ బ్రతాపఖాను జగత్సింహభూపాలుఁడు కుమార విజయేంద్రునకుఁ దిలస్మము ఖండించుట కాజ్ఞనొసంగి యధిక సంతసమును బొందుచు దేవిగడ గౌరిగడములకుఁ దరలి పోయిరి. పిదపఁ గుమార విజయేంద్రసింహుఁడు తన మైయారులతోడను మఱికొంతపౌరులతోడను దిలస్మము వైపునకుఁ బయలుదేరెను.

ఇరువదినాల్గవ ప్రకరణము.

తిలస్మసమీపంబున గుడారములు నెలకొల్పఁబడెను. ఆ తిలస్మమందలి సంపదనంతయుఁ దొలుతనే కొనిపోయి యుండిరికదా? ఇపుడింక తిన్నెపయి రాతిమనుజుఁడు పరుండియుండిన దొక్కటియు ఘటసర్ప ద్వారమును ఖండించి కుమారి కరుణాదేవి సౌదామినియు నుండిన తావునకుఁ జేరుటకొక్కటియుఁ దిలస్మఖండనమున నీ రెండు భాగములు మిగిలియుండెను. తిలస్మపుస్తకము మరలఁ గుమార విజయేంద్రసింహునకుఁ జిక్కియుండెను గదా? ఆ పుస్తకమందలి కొన్ని పత్రములు మాత్రము వారు చదువవలసియుండెను. నేఁడు కుమార విజయేంద్రసింహుఁ డాపుస్తకమునందలి కొదువపుటలను మిక్కిలి ధ్యానపూర్వకముగఁ జదివి కుమారి కరుణాదేవిని జేరుటకుఁ దాము గావింపవలసిన కార్యములన్నింటిని జ్ఞప్తియం దిడుకొనెను గాని, రాతి మనుజుఁడు పరుండియుండిన తిన్నెను ఖండించు విధ మా పుస్తకమందు వ్రాయఁబడి యుండలేదు. దాని విషయమున నింతమాత్రము లిఖింపఁబడి యుండెను.

“రాతి మనుజుఁడు చేతియందుఁ బుస్తకమునుగొని పరుండియుండిన తిన్నె మఱియొక తిలస్మమునకు ముఖద్వారము. దానియం దీ తిలస్మమునకంటె నధిక సంపదగలదు. కాని దానిని నిర్మించుటయందిం

తటి కౌసల్యము వెచ్చింపఁబడి యుండలేదు. దాని యందలి ప్రతి పదార్థము మిగుల విలువగలదియు విచిత్రభావనలతోఁ గూడియుండినదియు నగును. ఆ యద్భుత పదార్థములను గని యెంతటి ధీరుని చిత్తమైనను యుఁ జకితముగాక మానదు. ఆ తిలస్మమును ఖండించు విధము వేఱు కలదు. దాని తాళపుజేతులా తిన్నెపయిఁ బరుండియుండిన రాజకుజుని స్వాధీనముననే కలవు."

ఇవ్విధంబునఁ జదివి కుమార విజయేంద్రసింహుఁడు జోస్యుని దెసఁ బరికించి,:-

"జోస్యులుగారు! ఈ రెండవ తిలస్మ మెవనిచే ఖండింపఁబడును? ఇది నాచే ఖండింపఁ బడదా?"

"పిదపఁ జూచెదముగాక! తొలుతఁ గుమారి కరుణాదేవిని విడిపింపుము,"

"మంచిది. నడువుఁడు. ఆ కార్యము నేటితోఁ దుదికొనఁగలదు."

పిదప నా యైయారుల వెంటఁ గుమార విజయేంద్రసింహుఁడా తిలస్మమందుఁ బ్రవేశించి తిలస్మపుస్తకమున వ్రాయఁబడియున్న రీతిఁ గార్యావలంబనమునఁ బ్రవృత్తులయిరి.

అటుపిమ్మట వారలు రాతిమనుజుఁడు పరుండియుండిన చావడిలోఁ బ్రవేశించి మామూలుగా వచ్చుచుఁబోవుచుండిన యా రాతిపలక ద్వారమును దెఱచిలోనికిఁ దిగిరి. మఱియు నచటనుండి గదిద్వారము గుండా శృంగారవనములోనికేగి, గోడ క్రిందనుండి ప్రవహించుచున్న ప్రవాహమునొద్దకుఁబోయి దానియందుమునిఁగి సౌదామినివలనే వారును నా గోడ వెలుపలకు వెడలిరి. మఱియు నట్టివిధంబుననే కొంతదూరము జనిన పిదప దేనియందు ఘటసర్పము గలదో, దేనినోటియందు సౌదామినియాక్షేపింపఁబడెనో యా చావడియందు వారు ప్రవేశించిరి.

ఆ చావడియం దొకవైపున గోడయందు మూఁడడుగులు పొడ

వుగల నల్లనిరాయి యొకటి తాపింపఁబడియుండెను. కుమార విజయేంద్రసింహుఁడా రాతిపై నొక దెబ్బ గట్టిగఁగొట్టినంతనే యా రాయి యొక తలుపువిధంబున భూమిలోనికిఁ దిగిపోయెను మఱియుఁ గ్రిందికి దిగి పోవుటకు మెట్లు దృష్టిగోచరంబయ్యెను.

పిదప నొక కరదీపికను వెలిగించుకొని వారలా మెట్లపైనుండి క్రిందికి దిగిరి. ఆ ఘటసర్పము యొక్క శిల్పకళానైపుణ్యమంతయు వారికచటఁ జూపట్టెను. కొన్ని చక్రములు పరికరములు మున్నగు వానితో సంబంధము గలిగి భోజపత్రములతో నిర్మింపఁబడిన యొక పెద్ద తిత్తి కలదు. ఘట సర్పమునకు సమీపమున నున్న రాతిపయిఁ బాదమిడిన తోడనే యా చక్రములు తిరుగ నారంభించి యాతిత్తి యతితీవ్రముగ గాలిలోనికిఁ బీల్చుట మొదలిడును. మఱియు నా గాలితోపాటు యా రాతిపలకపయి నిలిచియుండిన మనుజుఁడుగాని మఱియే యితర బరువుగల పదార్థముగాని యా ఘటసర్పము నోటిలోని కాకర్షింపఁబడును.

దాని యందొక గది కలదు. దాని తలుపులు బంధింపఁబడి యుండెను. మఱియు నా ద్వారము సమీపమున నొక తాళపుచెవియు గలదు. వారలా తాళపుచెవిని దీసికొని దానితో నా ద్వారమును దెఱచి యా నలువురా గదిలోని కేగిరి. అచటనుండి పైకెక్కిపోవుటకు మెట్లుకట్టఁబడి యుండెను. వారు పయికిఁ బోయినంతనె సొరంగమును బోలు నొక గుహ వారికిఁ జూపట్టెను. ఎచటఁ గుమారికరుణాదేవి సోదాములు వివశులయి పడియుండిరో, యా స్థాన మొకసొరంగమును బోలి యుండుననియుఁ దామిపుడు కనుంగొనినమార్గమే యచటికిఁ గొనిపోవుననియు, వారు తిలస్మపుస్తకమందుఁ జదివియుండిరి.

ఇపుడు కుమారి కరుణాదేవి ప్రత్యక్షము గాఁగలదని తలంచినంతనే కుమార విజయేంద్రసింహుని హృదయము దడదడఁ గొట్టుకొనఁ

దొడంగెను. సౌదామిని యందలి ప్రేమయు, నభయసింహుని నడక యందుఁ దోట్రుపాటును గలిగించెను. పరమానందభరితులయి వారు ముందునకు సాగిపోవుచుండిరి. ఆహా! నేఁటి యేకాంతమునఁ గుమారి కరుణాదేవిని గలిసికొను భాగ్యము నాకు లభించె గదా? మున్నెన్నఁడిట్టి తరుణము లభించి యుండలేదు. నేఁడు నాకరములతో నిటునటుఁ జెదరి యాడిన యామె ముంగురులను జక్కనొత్తుదును. నా వలువతో నామె దేహమందలి ఘర్మాంబువంతయుఁ దుడిచివైచెదను. ఆహా! నేనెంత యవివేకిని! ఆమెకట్టనిచ్చుట కొక చీనాంబరమునయినను వెంటఁ గొనితేనైతిని. నేనేమోముతో నామె సమ్ముఖమున కేఁగుదును? ఆమె చినిఁగిన పుట్టంబులవలన నెంత పరితపించుచుండెనో కదా? నే నామెకయి యొక కట్టుపుట్టంబయినను గొనిపోకుండుటచే నామె తప్పక గోపించును. మఱియు నన్ను స్వార్థపరాయణునిగఁ దలంచును. కాదు కాదు. ఆమె యటులెన్నటికిఁ దలంపదు. నా యందామె కధికానురాగముగలదు. ఆమె నను గాంచినంతనే యధికముగ సంతసించునే కాని, యిట్టి స్వల్ప విషయముల దృష్టినిడదు. నే నీపచ్చడమును గట్టుకొని యామె ధరించుటకు నాధోవస్త్రము నొసంగెదను గాక. ఈ సమయమున గార్యము గడచిపోవును. అహో! ఇదియేమి? ఇచట నడుగులసవ్వడి వినఁబడుచున్నదే! ఔను. నేనరుదెంచుచుండిన సమాచారమెఱిఁగి నన్నుఁ గలిసికొనుటకుఁ గుమారికరుణాదేవి సౌబాలుడు లిటు వచ్చుచుండవలెను. కాదు. అటులఁగానేరదు. నేనిచ్చోటునకు వచ్చి చేరితినని వారలే మెఱుంగుదురు?

ఇవ్విధంబునఁ బెక్కుసంగతులను దలపోయుచు, నెమ్మదిని నెమ్మదిగా ముందునకు సాగిపోవుచుండెను. అంతఁ గొంత దూరమున కొందు చిఱుతపులు లన్యోన్యమునఁ గలహింపుచుండిన శబ్దము నాతని వినిపించెను. ఆ పులుల ఘర్జనారవంబుల నాలించినంతనే కుమార విజయేంద్ర

సింహునిపాదములు రెండేసి మణుగుల భారమును వహించినవయ్యెను. అంత నతఁ డభయసింహుని దెసఁగాంచి యేదియో వచియింపఁబోవును గాని, వాని నోటనొక శబ్దమయినను వెడలకుండెను. ఎట్టెట్టో ముందునకేగి కుమారి కరుణాదేవి సౌదామినులను దాము తఖ్ఖానాలోనుండి చూచిన గృహద్వారమునొద్దకుఁ బోయిచేరిరి.

కరుణాదేవి సౌదామినులను స్వల్పకాలములోనే కలిసికొనఁ జాలుదుమని వారికిఁ బూర్ణవిశ్వాసము, కాని, వారి యాశ బొత్తిగా నడుగంటిపోయెను. ఇంతటిపరిశ్రమనొందిన పిదపయు వారి యదృష్టదేవత సాక్ష్యమొసంగలేదు. అచటఁ గుమారి కరుణాదేవి సౌదామినులలో నొకరును వారికిఁ గనుపించలేదు అకటా! కరుణాదేవి సౌదామినులకు మాఱుగ నచట రెండు శవములు మాత్రము వారికిఁ జూపట్టెను. ఆ శవముల దేహమందలి మాంసమంతయు బాగుగ హరించి యుండెను. అవి యాపాదమస్తకము కుళ్లి దుర్గంధమయంబై కడురోఁత జనింపఁజేయుచుండెను. కొలఁదిగ మాంసమును ఎముకలును గనుపించుచుండెను. ఆ శవముల మొగములు బాగుగఁ జెడియుండుటవలనఁ బోల్చుట కనువుగాక యుండెను.

ఇపుడు కుమారవిజయేంద్రసింహున కెట్టిస్థితి యొదవెనో యాతఁడే యెఱుంగును. ఇతరు లావిషయము నూహించు టశక్యము. కుమారవిజయేంద్రుని స్వరూపము యున్మత్తుని భంగి మాఱిపోయెను. మఱియుఁ బెద్దపెద్దకేకలిడుచు, హా! కరుణాదేవి! నీవెచటి కేగితివి? అయ్యో! నిన్నెవరుకొనిపోయిరి? నిన్నెవరుకొనిపోవుదురు! నీవు మరణించి యుంటివి. నే నిపుడే పులుల గర్జనారవంబుల నాలించి యుంటినో యవి యే తప్పక మన యిరువురకు వియోగమును సంఘటింపఁజేసి యుండును ఆహా! ఆచిఱుతపులులెట్టి యనుచితకార్యము నొనర్చినవి? అవి తమ భక్షణమునకేల వేగిరపడవలయును? ఇపుడు వానికి నాహారముగ

నేనును వచ్చిచేరితిని గదా? నారక్తమునుగ్రోలి యవి మిగుల సంతుష్టి నొందగలవు. కారణంబేమన, నా నెత్తురునందు మోహ మాత్సర్యములు నిండి యున్నవి. కరుణాదేవి యందేమి మిగిలియున్నవి? ఆమె తొలుత నుండియు విచారాతిశయంబునఁ గృశించి యొక శుష్కకాష్ఠమువలె నుండియుండును. అహహా. కరుణాదేవి! నిజముగ నిన్నవి పులే భక్షించి యుండెనా, లేక నేను పొరపడుచుంటినా? ఇపుడు నే నిలిచియున్నది మఱియొక స్థానముగాదుకదా? కాదు కాదు. అల్లదిగో! క్రింద ప్రవాహము గనిపించుచున్నది. అదుగో! ఆదుష్ట విక్రమసింహుడొక చెట్టుక్రింద గూర్చుండియున్నాఁడు. హా! నేనిపుడు జీవించుటవలని ప్రయోజనమేమి? ఇఁక నా జీవన మేకార్యమున కుపయోగపడును కరుణాదేవీ! కరుణాదేవీ!! వేగిరపడకుము. నెమ్మదినెమ్మదిగా నడువుము. నేనును నీ వెనువెంటవచ్చుచున్నాఁడను. నీవు మృతినొందియుండినను నేను నీవెన్నువీడువాఁడనుగాను. నేఁడు దేవీగడ, నారీగడ, కుమారిగడములు, మూఁడును స్థిరపడియున్నది. నేను నీవెంట నరుదెంచెదను. నా వెంట మఱికొందఱు విచ్చేయుదురు. నీ యూడిగమునకయి వారలెక్కువయే యగుదురు. అహా! సత్యనాశిని యగుఁ దిలస్త్రము యీ దుష్ట విక్రమసింహుఁడు, యీ ఘాతుకమృగంబులగుఁ జిఱుతపులులు, కూడి నేఁడు పేరెన్నికగనిన గొప్పగొప్ప పరాక్రమవంతులను మంటిపాలు చేయుచున్నవికదా! చాలును. ఇకనేమికలదు? ప్రపంచమంతియే కలదు. ఇపుడది యంతమొందుచున్నది. అయ్యో! కరుణాదేవీ! పరుగిడుచుంటివేమి? నేనిపుడే వచ్చుచుంటిని. నిలువుము. నిలువుము.

ఇవ్విధంబునఁ బలికి కుమారవిజయేంద్రసింహుఁ డాపర్వతాగ్రభాగమువైపునకు వీక్షించుచుఁ గ్రిందికి దుమికి తన ప్రాణములను గోల్పోవుటకు నుంకించుచుండెను వాని వెంటనుండిన మెయిగాపులందఱును స్తబ్ధులయి శిలా విగ్రహములఁబోలి నిలిచియుండిరి. అంత నొకసా

ధ్వనితో నచటి గోడనుండి యొక మార్గ మేర్పడ దానిలోనుండి యొక వృద్ధమహాపురుషుఁడు వెడలివచ్చి క్రిందికి దుముక శంకించుచున్న కుమారవిజయేంద్రసింహుని చేయిఁ బట్టుకొని నిలిపియుంచెను.

అంతఁ గుమార విజయేంద్రసింహుఁడు వెనుకకు మరలి చూచెను. ఆవృద్ధునివయస్సు దాదాపెనుబదియేండ్లుపయిఁబడి యుండెను. తెల్లనిగెడ్డము నాభిస్థానమువఱకు వ్రేలాడుచుండెను. శిరోజములు జటాబద్ధములయి భూమిని తాఁకుచుండెను. వాని విశాల నేత్రము లెఱ్ఱబాఱి విస్ఫారితములయి యుండెను. క్రోధావేశమున వాని మేనెల్లఁ గంపించుచుండెను. అతఁడుతన దక్షిణకరమున నొక త్రిశూలమును ధరించి సాక్షాత్ తామసరూపుండగు కైలాసపతి శంకరునిఁబోలి యుండుటఁ గుమార విజయేంద్రసింహుఁడు కనుగొనెను.

అంత నావృద్ధుఁడు గంభీరస్వరముతో, "జాగ్రత్త! నీ వేయబలామణిని-నిరపరాధిని-వితంతువుగఁ జేయఁ దలంచుచుంటివి" అనెను.

ఆ వృద్ధుని పలుకులచే నాగుహ మాఱుమ్రోగుచుండెను. ఐయారులు మువ్వుర హృదయములు భీతిచే దడదడఁ గొట్టుకొనఁ దొడంగెను. కుమార విజయేంద్రసింహుని చేరియుండిన మనస్సిపుడు కుదుటబడెను. అతఁడు కొంత సేపటివఱకా వృద్ధుని యాపాదమస్తకము వీక్షించి పిదప నిటులఁ బలికెను.

"మహాత్మా! నే నెఱింగితిని. మీరు సాక్షాత్ భవానీపతియగు శంకరులో లేక నొకానొక యోగీంద్రులో యయియుండవలెను. నా క్షేమమును దలంచి మీరిచటఁ బ్రత్యక్షమైతిరి. ఆహా! మీరనుడొంచి మంచి కార్యమును గావించితిరి. నాధర్మమును గాపాడితిరి. నేనొక క్షత్రియుఁడనై యుండియు నాత్మఘాతము జేసికొనఁ జాలనైతిని ఇపుడు మీతో నొకమాఱు పోరసలిపి మీ యద్భుత త్రిశూలమునకు నా ప్రాణంబుల బలిదాన మొసంగెదను. కాని, మహాత్మా! నే నెవరిని

వితంతువుగ, నేనాదరింపఁ దలంచితిని? మీ రిట్టి మహాత్ములయ్యు ననృతము లేల భాషించుచుంటిరి? నాకెవరుకలరు? నే నెవ్వని వివాహ మాడియుంటి" నని ప్రశ్నించెను.

అంత నా వృద్ధమహాపురుషుఁడు గంభీరస్వరముతో, "నీవేమంటివి? నే ననృతవాదినా? నీవు క్షత్రియుఁడవా? క్షత్రియునకు క్రమ మిట్టిదియే యగునా? వారు తమ ప్రతిజ్ఞను మఱువఁజాలుదురా? నీ వెవరితోడను బరిణయము గావించుకొనుటకు వచన మొసంగియుండలేదా? ఈ లేఖ నెవరు లిఖించినదో చూడుమని" తన జటలుక్రిందనుండి యొక లేఖను దీసి కుమార విజయేంద్రసింహుని కొసంగెను.

కుమార విజయేంద్రసింహుఁడా లేఖను జదువుకొని చకితుఁడగుచు, "ఔను. ఇది నేను వ్రాసినదేయగు. దీని యందు వ్రాసియుండిన విషయములన్నియు నాకు సమ్మతములే! దీనికి రెండవవైపున నెవరి వ్రాత గలదు! ఆఁ! జ్ఞప్తికి వచ్చినది. ఇది వనకన్యక జాబు దీని యందామె తనను వివాహమాడుటకుగాను నాకు వ్రాసియున్నది. దీని ప్రత్యుత్తరమున నే నామె కోరిక నంగీకరించితిని. ఈ జాబు మీకెట్లు లభించినది? వనకన్యకతో నీతని కెట్టి సంబంధము గలదు?"

ఇవ్విధంబునఁ గొంతతడవు యోచించి పిదప నా వృద్ధమహాపురుషునితో "మీరా వనకన్యక నెఱుఁగుదురా?" అని ప్రశ్నించెను. దానికిఁ బ్రత్యుత్తరమున నావృద్ధయోగి గంభీరస్వరంబుతో, "ఇంకను నెఱుంగుదువాయని" ప్రశ్నించుచుంటివా? ఆమెను నీ యెదుటికి రావింతునని పలికి, భూమిపయి నొకతాపు తన్నెను. వెంటనే యచటి భూమి విచ్చిపోయెను. దానిలోపలినుండి వనకన్యక వెడలివచ్చి కుమార విజయేంద్రసింహుని చరణములను దనచేతులతోఁ బట్టుకొని యవనతవదనయై కూర్చుండెను.

ఇరువదియైదవ ప్రకరణము.

అవ్విధంబున నాకస్మికముగా వనకన్యక భూమినుండి వెడలివచ్చి తన పాదములను బట్టుటఁగాంచి కుమార విజయేంద్రసింహుఁడు సంభ్రమచిత్తుఁడయి, "ఇది యేమివిచిత్రము. ఇచ్చటి కీవనకన్యక యెటుల రాఁగలిగినది ఈమెకుఁ దోడ్పడుచుండిన యీ వృద్ధయోగి యెవరని" చాల సేపటివఱకు యోజించి, పిదప నావృద్ధయోగిదెసఁ బరికించి, మహాత్మా! నే నీవనకన్యక నెఱుఁగుదును. ఈమె నా కనేక యుపకృతుల నొనర్చియున్నది. నే నీమెతోఁ గొంచెము గొప్ప ప్రతిన జేసియుంటయు నిక్కువము. కాని, యా ప్రతిజ్ఞావచనంబులు కుమారి కరుణాదేవి జీవించియుండినగదా నెఱవేఱుట? తన తోడను గుమారి కరుణాదేవి తోడను నొక్క దినంబున నొక్క ముహూర్తమందు వివాహములను గావించుకొనవలయునని యీమె యీ జాబునందు వ్రాసియున్నది. నేను దానికి సమ్మతించియుంటిని. ఇపుడు కరుణాదేవి యీ ప్రపంచమునుండి తరలి స్వర్గలోకము జేరియున్నది. నే నిపుడెవరితోడ నీమె నొక్క ముహూర్తమున వివాహమాడవలయునో తెలియకుంటి" ననెను.

యోగి:- (వనకన్యక వైపునకుఁ గాంచి) ఏమి! నీవు నన్నసత్యవంతునిగఁ జేయఁదలచితివా?

వనకన్య:- (కరములు జోడించి) లేదు మహాత్మా! నేను మిమ్మెటుల నసత్యవాదిగఁ జేయఁజాలుదును? కరుణాదేవి మరణించెనను వార్త నెటుల నెఱింగియుండిరో వీని బ్రశ్నించి తెలిసికొనుఁడు!

యోగి:- (విజయేంద్రసింహునితోఁ) వింటివి గదా? ఈ బాలిక వచనంబులు కరుణాదేవి మరణించెనను వార్త నీ వెటుల నెఱింగితివి?

విజ యే:- (కొంచెము నివ్వెరపాటుతో) ఏమి? కరుణాదేవి జీవించియుం

డెనా? మహాత్మా! వేగము వచియింపుము

యోగి:- నే నడిగిన దానికిఁ దొలుతఁ బ్రత్యుత్తరం బొసంగుము.

విజయే:- తొలుత, నే నాతఖఖానాలోని కేగినపు డీగుహాయందే కుమారి కరుణాదేవి సౌదామినులను గాంచి వారితో సంభాషించి యుంటిని. నేఁ డీస్థానమున రెండు ప్రేతములను గాంచుట చే వారినుపురుచు ... ..."

యోగీ:- (అభయసింహునిఁ జెసఁ గాంచి) ఏమి! నీ బుద్ధిచాతుర్యంబులు నేఁడేమయ్యెను? ఈ మృతకళేబరములు పురుష శవములయినదియు స్త్రీ శవముయినదియు గుర్తింపఁజాలనైతివి!

అభయ:- (సంభ్రమముతో నా శవములవంకఁ బరికించి) మహాత్మా! నా వలన నధిక ప్రమాదమే సంభవించినది. నే నీశవములను బాగుగ వీక్షించియుండలేదు. కుమార విజయేంద్రసింహుని తోపాటు నేనును గలఁతనొందుచుంటిని. నిజముగ నీ రెండు శవములు పురుషశవములుగాని స్త్రీ శవములు గావు.

యోగీ:- ఐయూరుల వలన నిట్టి ప్రమాదములు తొడరు టెంత లజ్జాకరంబగు విషయము! ఇట్టి స్వల్ప ప్రమాదము వలన నేఁడు కుమార విజయేంద్రసింహుని ప్రాణములు బోవ సమకట్టినవి. (వేలితో నొక వైపునకుఁ జూపుచు) ఆ పర్వతములు రెండింటిమధ్యను జూడుము. ఇంత మాత్రపు సంజ్ఞ నీకయి యధికము. నీ వాతఖఖానా స్థితినంతయుఁ బాగుగ నెఱింగియున్నావు. దాని మర్మమంతయు మీ గురువుగారివలన వినియుంటివి.

అభయసింహుఁ డావైపునకుఁ దదేకదృష్టిఁ బరికించుచు (లొట్టిపాటుతో) నిదియేమి? ఎంత పనిజరిగినది" అనెను. ఈ పలుకుల నాలించినంతనే కుమార విజయేంద్ర మోహన యోగీంద్రుల చూడ్కులా వైపునకుఁ బరుగిడెను. కొంతసేపయిన పిదప నభయసింహుఁ డా

వృద్ధయోగి నెద్దియో ప్రశ్నింపఁదలంచి వానినెపుడును ముఖమును ద్రిప్పెనుగాని, యచట నా వృద్ధయోగిగాని, వనకన్యకగాని, చూపట్ట రయ్యెను. వార లేమార్గమున నటకరుదెంచియుండిరో యిపుడే మార్గమున వెడలియుండిరో వారికిఁ దెలియకుండెను. వృద్ధయోగి వనకన్యక లిరువురా స్థానమున నున్నంతకాల మా కుద్యమంగలి మార్గమును భూమివిచ్చియుంటయు నెల్లరకుఁ జూపట్టుచుండెనుగాని, యవి యిపుడ దృశ్యములయ్యెను. అట్టి చిహ్నములేవియు వారికందుఁ జూపట్టకుండెను.

ఇరువదియాఱవ ప్రకరణము.

కుమార విజయోద్ధసింహుఁ డభయసింహునిదెసఁ గాంచి, "మిత్రమా! ఆ వృద్ధయోగి తనచేయిఁజూపి నీ కెయ్యది చూపించి యుండెనో నా కించుకేనియుఁ దెలియదయ్యెను. మఱియు నింతదనుక నీ దృష్టియెచటనో దవిలి యున్నది. నీవిపు డేమికాంచితివి! ఆ యిరువురు నెటు లదృశ్యులైరి" అని ప్రశ్నించెను.

"వారెటు లదృశ్యులయినది నే నెఱుఁగను. సంపూర్ణ వృత్తాంత మెద్దియు వారి వలన మనకుఁ దెలియదయ్యెను. ఇపుడు కొంచెము గొప్ప సందియము మాత్రము నొందవలసి వచ్చినది."

"నీ విపుడేమి గాంచియుంటివో, నీ వేవిషయమున సంశయించుచుంటివో కొంచెము వివరింపరాదా?"

"నే నావిషయమును వివరించుటయం దధికకాలము పట్టును. ఇపుడీశవముల దుర్గంధముచే నిచట నిలువఁ జాలకుంటిమి. మన మీ తిలసన్నమునుండి మేగమె వెడలి పోవలయును. పిదప మన గుడార

రములయం దావృత్తాంతమంతయు సమగ్రముగ వివరించెదను. మన మిచటినుండి వెడలుటకు మున్నె నే నింతదనుక దేని నాశ్చర్యభావముతోఁ బరికించుచుంటినో యద్దానిని మాత్రము మీ రిపుడవలోకింపుఁడు. అవిగో! చూడుఁడు. ఆ రెండు పర్వతములకు మధ్య రెండు ద్వారములు తెఱవఁబడి యున్నవి. అవి తొలుత బంధింపఁబడియుండెడివి. ఇయ్యదియే యాశ్చర్యకరంబగు విషయము. ఇఁక నడువుఁడు. మనము రేపటి దినమున నిచటినుండి వెడలిపోవలయును. ఈ తిలస్మము లోపలి మార్గమునుండి యాతెఖానాలోని కేగుట కైదుక్రోసులు దవ్వుగలిగియుండును గాని, వెలుపలి మార్గమునఁ బదునైదు క్రోసులదూర మేగవలసియుండును."

"మంచిది. నడువుఁడు. ఈ సమస్త వృత్తాంతములు నీ వలన నాలించుటకు నాడెంద మెంతేనియు నాతుర నొందుచున్నది"

ఎవ్విధంబున వార లాతిలస్మమార్గమున నిచటి కరుదెంచియుండిరో యటులనే వార లాతిలస్మమునుండి వెలుపలకు వెడలిపోయిరి. వార లాతిలస్మమును దాఁటి తమ గుడారములను జేరునకి కర్ధరాత్రము గడచియుండెను.

ఇంతదనుకఁ గుమార విజయేంద్రసింహుఁడు మున్నగువారలు మగుడి రాకుండుటజే సైనికులెల్లరుఁ దల్లడిల్లుచుండిరి. మున్ను వారలొకజాము పగలుండగనే తిలస్మమునుండి వెడలి వచ్చుచుండెడి వారు. నేఁ డేల తడవయ్యెనని భీతిల్లఁదొడంగిరి. తరువాతఁ గొంతసేపటికిఁ గుమార విజయేంద్రాభయసింహులు మున్నగువారు గుడారములను జేర వారి ప్రాణములు గుదుటఁబడెను. పిదప నభయసింహుఁడు విజయేంద్రసింహునితో, "మిత్రమా! నీ విపుడు విశ్రమింపుము. ఆ యుదంతమంతయు రేపటి దినమున వివరింతు" ననెను.

ఇరువది యేడవ ప్రకరణము.

“కుమారి కరుణాదేవి జీవించి యున్నది, కాని యామె యిపు డెచటఁగలదు? ఈ తిలస్మమునుండి కరుణాదేవి యెటుల నెచటికి వెడలియున్నది? వనకన్యక యెవరు? ఆ వృద్ధయోగి యెచటినుండి వచ్చెను. అభయసింహున కాయోగి యేమి చూపించె” నను విషయములను దలపోయుటయందుఁ గుమార విజయేంద్రసింహున కారేయి యంతయుఁ గడచెను. ఒక నిముసమయినను, వానికి నిద్దుర గలుగదయ్యెను. బాగుగఁ దెల్లవాఱుటకుమున్నె కుమార విజయేంద్రసింహుఁడు దన శయ్యనుండి లేచి పయి విషయముల నన్నింటిని దెలిసికొనను నభిలాషతో నభయసింహుని డేరాలోనికేగి, యతఁడింకను నిద్రించుచుండుటఁ గాంచి వానిని మేల్కొల్పెను.

అభయసింహుఁడు గన్నులు నులుముకొనుచు లేచి కూర్చుండి విజయేంద్రసింహుని గాంచెను. మఱియు నతఁడు నిన్నటి విషయభేదముల నెఱుంగుటకయి తన యొద్ద కరుదెంచెనని యెఱింగియుండియు, నేమియు నెఱుంగనివాని విధంబునఁ గుమార విజయేంద్రసింహునితో, “మిత్రమా! ఇంత వేకువనే యిటులేల వచ్చితివని” ప్రశ్నించెను.

“నాకు రాత్రియంతయు మేలుకోలనందే గతించినది. ఇపుడు నిన్నటి యుదంతమంతయు సమగ్రముగ వివరింపుము. విన నాత్మోత్సాహమగుచున్నది.”

“మంచిది. కూర్చుండుము. వివరించెదను”

అంతఁ గుమార విజయేంద్రసింహుఁ డొక యాసనముపయి సుఖాసీనుఁడయ్యెను. పిదప నభయసింహుఁడు మోహనయోగీంద్రనాథుల నచటికిఁ బిలువనంపి వారలరుదెంచిన పిదప నిటులఁ జెప్పఁ దొడంగెను.

"కుమారి కరుణాదేవి నెవ రెచటికిఁ గొనిపోయినదియు, వనకన్యక యెవ్వరైనదియు, నామె కావృద్ధయోగి యేల సాయపడుచుండినదియు నే నెఱుఁగను గాని, నా కావృద్ధయోగి యగుపఱచినది మిక్కిలి యావశ్యకంబగు విషయమగుటచే నే నద్దాని నవలోకించుటయందు మగ్నచిత్తుఁడనయి వాని నేమియుఁ బ్రశ్నింపఁజాలనైతిని. వారును తద్విషయమున నద్దియు వివరింపకయే యదృశ్యులయిరి. తొలుదొల్త నిన్ను నా తఖఖానాలోనికిఁ గొనిపోయినపుడు నా గురువుగారి వలన నెఱింగి యుండిన యచటి రహస్యములను నీకుఁ దెలిపి యుంటిని. అవి నీకు జ్ఞప్తియందుఁగలవా?"

"ఔను. అవి నాకు బాగుగ జ్ఞప్తిఁగలవు".

"నే నేమి తెలిపితిని?"

"దానియం దధిక సంపద గలదనియు, నదియొక విధంబగుఁ దిలస్మముచేఁ బంధింపఁబడి యుండెననియు, నద్దాని నతి సులభముగ ఖండింపనగుననియు, దానిని ఖండించు విధానము మాగురువుగారి వలన నే విని యుంటిననియుఁ దెలిపితివి."

"ఔను. నే నటులనే వివరించియుంటిని. నిన్నటిదినమున మీ కా రెండు పర్వతముల మధ్య రెండు ద్వారములు తెఱచియుండుటను జూపించి యుంటిని. ఆ ద్వారములనే యా వృద్ధయోగి సంజ్ఞాపూర్వకముగ నాకుఁ జూపించినది. అవి యిపుడు తెఱవఁబడియుండుట నెఱింగి యా తిలస్మము నితరులెవరో ఖండించి యందలి ధనమంతయుఁ గొల్లగొని యుందురనియు, నతడే కుమారి కరుణాదేవిని గూడ నిచటినుండి కొనిపోయి యుండుననియుఁ దలపోయుచుఁ దదేకదృష్టి నా ద్వారముల వైపునకుఁ జూచుచు నిలిచియుంటిని. కాని నేను వెనుకకు మరలి చూచునంత నా వృద్ధయోగి వనకన్యకలదృశ్యులైయుండిరి."

అభయసింహుని పలుకుల నాలించి ముహూర్తకాలము కుమార విజయేంద్రసింహుఁడు మైమఱచి యచ్చట కూర్చుండియుండెను. అటుపిమ్మటఁ దెలివినొంది యభయసింహునితో, "మిత్రమా! అటులయినఁ గుమారి కరుణాదేవి మఱియొక నూతన విపత్తునందుఁ జిక్కుకొని యుండెననియే తలంపవలయు" ననెను.

"అటులనే తోఁచుచున్నది."

"ఆ జాడ యెటులఁ దెలియఁగలదు? మన మిపు డేమి సేయవలయును."

"తొలుత మన మా తఖ్ఖానాలోనికిఁజని యచటి తిలస్మమెవ్వరేనియు ఖండించి యుండిరేమో తెలిసికొనవలయును. కుమారి కరుణాదేవిని మన మచట గలిసికొనుటగాని యామె చిహ్న మెద్దియేనియు నందు లభించుట గాని సంభవము. అటుపిమ్మట మన మందఱము యోజించి తదనుగుణ్యంబగుఁ గార్యముల నాచరింపవలయు."

"మంచిది అటులనే కావింపనగు. ఈ సమయంబున నాకు మఱియొండు విషయము జ్ఞప్తికి వచ్చినది."

"అది యెట్టిది?"

"నీ వొకనాఁడు జగన్నాథుని జెఱఁబెట్టుట కా తఖ్ఖానా యొద్దకేగి ద్వారము బంధించి యుండుటచేఁ గ్రమ్మఱి వచ్చితివి. ఆ సమయంబున నా తిలస్మమును ఖండించు నాతఁడు లోపలివైపునుండి యా ద్వారమును బంధించి యుండవలెను."

"నీ యోజన మిగుల సరియైనది. తప్పక నటులనే జరగియుండును అం దెట్టి సంశయమును గలుగదు. మఱియు నాతఁడే విక్రమసింహుని గూడ వీడిపుచ్చి యుండును"

"సత్యము. కాని విక్రమసింహుఁడు విముక్తి నొందినపిదప నతఁ

ను తనను సఖ్యతను బ్రార్థించియుండెను. నేను స్వీయాధికారమునుం
డి నష్టకష్టుఁడనగుట నెట్లైనను ద్రోహచింత మన ప్రాణమును ముట్టడిం
చుటచే మరల నాతఁడే వానిని బాధించి యా తఖఖానాయందుఁ
జెఱఁబెట్టవలయును. మఱియు వాని పర్యంకమునుపయు లభించిన క
మ్మయు నతఁడు వ్రాసినదే కావలయును."

"అటులనే కావచ్చును."

"అగునో, నతఁడు మనకు హితుఁడనియే భావింపవలెను. ఆతఁ
డు మన మిత్రబృందములోనివాఁడే యగునెడ కుమారి కిసుమాదేవి
నిచటి నుండి యేల కొనిపోవలయును?"

"దీనికిఁ బ్రత్యుత్తరం బొసఁగుట మిగుల కఠినము. నా కేమియు
దోఁచుటలేదు. ఇంతియగాక విక్రమసింహుఁడు విడుదలనొందిన
పిదప నీ వా తఖఖానాలోని కరుగుటయు సంభవించినది. మేమును
నీ పోబడి నరయుచు నా తఖఖానాలోని కరుదెంచితిమి. అప్పు డా
తఖఖానాలోనికి నొరులు వచ్చియుండినటుల సౌదామిని మనకుఁ
దెలిపి యుండలేదు. ఎవ్వరేనియు నొక మహావిక్రమసింహుని
విడిపించి మరలఁ జెఱఁబెట్టినటుల విశ్వసించుటకును వీలుచి
క్కకున్నది. కారణంబేమన, విక్రమసింహుని నిరంతర మా తఖఖా
నా యందు గాంచుటినని సౌదామిని తెలిపి యున్నది. మ
ఱియు మన కామె యెట్టి విశేష విషయములను వివరించి యుండ
లేదు."

"ఇవి యన్నియు నొండొంటితో సంబంధములేక పలుచిక్కులుగఁ
దోఁచుచున్నవి. కాని నీ వొక తప్పిదము మాత్రము గావించి
యుంటివి" "నే నెట్టిదోష మొనరించితిని?"

"నిన్నటి దినమున నే నా కొండగుహను డీకొంటిని. వ మికి ప్రాణ
ములను బాయ సంసిద్ధుఁడనయి యుంటి నంతలో నొక యోగి వెడలి

వచ్చి నన్నదిమిపట్టె నా యుద్యమము నాటంక పఱచియుండెను గదా? అటుపిమ్మట నతండచటి భూమిపయి దక్షిన పార్శ్వమున నది విచ్చిపోవుటయు దానినుండి వసకన్యక వెడలివచ్చుటయు సంభవించినది. పాదతాడనము వలననే భూమి వ్రక్కలించుకొనిపోవుట కతం డొక మానవమాత్రుండు గాని యేవేలుపుం బెద్దయుం గాడు. తప్పక నచటి భూమియం దెట్టిదియో శిల్పకళానైపుణ్యము గలిగి యుండవలెను. మనమును నటులనే యాస్థానమున నొక తాపుం దన్నిన నది విచ్చునో లేదో పరీక్షించుట నీ కార్యమయి యున్నది.

"సక్కవము. మన మిపుడేమి సేయుదము"

"నేడు మన మచటికి మరలం బోవలయును. అచట మన కార్యమె ద్దియేనియు సఫలీకృతంబగునెడ మన మాతఖఖానాలోనికి బోవున గత్యము గలుగదు కదా?"

"అటులయిన, నసువుడు"

నేడు మరలం గుమార విజయేంద్రసింహుం డైయారుల వెంట నా తిలస్మములోని కేగెను. మూమూలు మార్గము గుండా యోగి వెడలివచ్చిన గుహాలోనికిం జేరుకొనిరి. కుళ్ళి దుర్గంధపూరితములగు శవములు రెండు నేడచటలేవు. అచటి భూమియంతయు జలముతోం గడగి శుభ్రపఱచినటులం దోంచుచుండెను. వారలచటంగొంత సేపటివఱకు నాశ్చర్య నిమగ్నమానసులయి నిలిచి యుండిరి. పిదప నభయసింహుం డాస్థానమును బాగుగ నిదానించిచూచి యోగి తన్నిన స్థానమున నొక తాపుదన్నెను.

తత్క్షణ మచటి భూమి యట్టివిధముననే విడిపోయెను. మఱియుం గ్రిందికి దిగిపోవుట కనువగు చిన్న చిన్న మెట్లు వారికి దృగ్గోచరం బయ్యెను. అధిక సంతసముతో వార లామెట్లుపయినుండి లోనికి దిగిరి. అచట నంధకారబంధురంబగు నొక గది కలదు. దానియం దిటు

నటుఁ దిరిగి చూచిరి. కాని, ముందునకు సాగిపోవుటకు ద్వారముగాని మఱియెట్టి మార్గముగాని వారికందుఁ జూపట్టదయ్యెను. తుదకు వారలు నిరుపాయులయి మరల పోయినదారినే వెలుపలకు వెడలి వచ్చిరి. కాని యటుల విచ్చియుండిన భూమి మరల నతుకుకొనదయ్యెను. "ఏది యెటులుండినను నిచట మన కార్యమెద్దియుఁ గొనసాగిరాలేదు. మన మిపుడాతఖఖానాలోని కేగుటకు వెలుపలి మార్గము దక్క నితర ప్రయత్నము లెవ్వియు సిద్ధిలాభము నందఁజాలవని" యోచించుకొని వారలాతిలస్మమునుండి వెలుపలకు వెడలిరి.

ఒక దిన మచట నిలిచి తనకు మాఱుగ కుమారిగడ రాజ్యకార్యముల నిర్వహించుటకుఁ బ్రభాకరసింహదళవాయిని నియోగించి కుమార విజయేంద్రసింహుఁ డైయారులవెంట దేవీగడమునకుఁ బయనంబయ్యెను. కొన్ని దినములకు దేవీగడమునందుఁ బ్రవేశించి జగత్సింహభూపాలుని సందర్శించి తమ తమ నివాసములకేగిరి. పిదప నొకనాఁడు రాత్రికాలంబున జగత్సింహభూపాలుని యానతి నగ్గనసింహుఁ డాతిలస్మవిషయమును గూర్చి కుమార విజయేంద్రసింహునితో ముచ్చటించెను. దానికి బదులుగఁ గుమార విజయేంద్రసింహుఁడు కలతెఱఁగంతయు వివరించి చెప్పెను.

అగ్గనసింహుఁ డాతావున కభయసింహుని బిలువనంపి యతఁడరుదెంచిన పిదప వానితో, "మీ యైయారులు ముగ్గురు కుమార విజయేంద్రసింహుని వెంట నాతఖఖానాలోనికేగి యచటి తిలస్మము గూడ వానిచే ఖండనము గావింపింపుఁడు. ఆ తిలస్మవృత్తాంతమంతయు నీ గురువుగారి వలన వినియుంటివి కదా? మీ వెంటఁగొండఱు భటులను గొనిపోయి విక్రమసింహుని వానిరాణీసమేత మిచటికిఁ బుత్తెంపుఁడు. మీర లాతఖఖానాయందుఁ బ్రవేశించిన తోడనే లోపలినుండి ద్వారమును బంధించుకొనుఁడు. ఈ కార్యములు రెండింటిని

తిలస్మమును ఖండించుటకుమున్నె కాపింపవలయును. మీ రిపుడు మన భూపాలుని సందర్శించి వారి యనుమతి నభిలషించు నగత్యమెద్దియుఁ గలుగదు. మీర లిప్పుడే యిచటనుండి పయనంబయి పోవుఁడు. విక్రమసింహుని రాణికయి డోలీను వెంటఁగొనిపోవుటమాత్రము మఱువవలదని” తెలిపెను.

అంతఁ గుమార విజయేంద్రసింహుఁ డైయాయలసహిత మా సమయముననే కొందఱభటులను వెంటనిడుకొని యా తఖ్ఖానా వైపునకుఁ దరలిపోయెను. బాగుగఁ దెల్లవాఱునకి వార లాతఖ్ఖానా సమీపమునకుఁ బోయిచేరిరి. భటులనందఱను గొంత దూరమున విడిచి కుమార విజయేంద్రాభయ మోహనయోగీంద్రనాథు లాతఖ్ఖానా ద్వారమును దెఱచి లోనికిఁబోయిరి.

కొంతసేపయిన పిదప నభయసింహుఁడు విక్రమసింహుని వాని రాణీసమేతము తఖ్ఖానా వెలుపలకు వెంటఁగొని తెచ్చి తమ భటులకు స్వాధీనపఱచెను విక్రమసింహుని పాదచారిగను వాని రాణిని డోలిక పయినను దేవీగడమునకు వెంటఁ గొని పోవుట కాభటులకు నాజ్ఞాపించి యభయసింహుఁడు మరల నాతఖ్ఖానా లోనికేగెను.

ఇరువదియెనిమిదవ ప్రకరణము.

జగత్సింహభూపాలుని భటులటుల విక్రమసింహుని వాని రాణిని వెంటఁగొని జాముప్రొద్దుగడియునకి దేవీగడమందుఁ బ్రవేశించిరి. అర్జునసింహుని బోధనవలన వారిరువురు నివసించుట కొక సుందర మందిరము వారి కొసంగబడెను. వారి కరపాదములకుఁ దగిలియుండిన శృంఖలములను వెడలించి కేవలము జాగ్రత్తకయి యా మందిరము జు

ట్టు దిట్టమగు కావలి నేమించియుంచిరి.

మఱునాఁటి దినంబున జగత్సింహభూపాలుఁ డర్జునసింహులిరువురుఁ బరస్పరము గొంత సంభాషించుకొని, పండిత జగన్నాథ,జాలిమ, విఠల, రమేశచంద్రసింహులను వెంటనిడుకొని, విక్రమసింహుఁడు నివసించియుండిన మందిరమున కేగిరి.

జగత్సింహభూపాలుని రాక నెఱిఁగి విక్రమసింహభూపాలుఁడు రాణీద్వితీయుఁడయి ద్వారమునొద్దకు నెదురేగి యత్యాదరమున వారిని లోనికిఁగొనిపోయి కూర్చుండఁజేసెను. మఱియు నా రాజురాణులిరువురు జగత్సింహభూపాలునకు నొక ప్రక్కను వినయము గదురఁగూర్చుండిరి. శృంఖలాబద్ధులగు నైయారులు నలువురు వారి కట్టెదుటఁ గూర్చుండఁబెట్టఁబడిరి. పిదప విక్రమసింహభూపాలుఁడు జగత్సింహనరపాలునితో, "రాజోత్తమా! తమ రిటుల శ్రమగొనిరాఁ గతంబెయ్యదియో తెలియఁగోరుచుంటి" ననెను

అంత జగత్సింహభూపాలుఁడు వానితో:- "నేఁటి దనుక మీ యిచ్చచొప్పునఁ గార్యముల నొనరించి యుంటిరి. ఒక యయోగ్యుఁడు ఖేతసింహుని స్తోత్రపాఠంబులకు మదిమెచ్చి యకారణముగ మమ్ములఁ జిక్కు యిక్కట్టులకుఁ బాల్పఱచితిరి. యుద్ధమును గల్పించితిరి. కాని, పరమ న్యాయమూర్తియగు నప్పరమేశ్వరుఁ డింత దనుక మమ్ములను గాపాడియుండెను. ఖేతసింహ దావూత్ ఖా నిబ్రహీములను దమ దుష్కృతికిఁ దగిన నిష్కృతిఁ బడసియుండిరి. వారలు మాకు చెఱుపులను దలంచుచునే కడతేరిరి. ఇపుడు మీ యభిమతంబెయ్యది? ఇట్టి విధంబున బంధనావస్థయందుండుటయా, లేక మఱి యెద్దియేనియు యోజించుకొని యుంటిరా?" అనెను.

"మీ యొక్కయు, కుమార విజయేంద్రసింహుని యొక్కయు బలపరాక్రమములం దెట్టిన్యూనతయుఁ గలుగదు. మేమావిషయము

న నెంతవర్ణించినను, నది స్వల్పమే యగును. భగవంతుఁడు మీకు నిరంతరము ముదంబొడఁగూర్చుఁగాత. పౌత్రలాభమును బడసి చిరకాలము మనియుదురుగాక. నా కిపుడు రాజ్యాభిలాష యిసుమంతయుఁ లేదు. కుసూరిగడముపయి మీ రెటుల విజయము బడసినదియు, నచటి విశేషవృత్తాంతములను, నేను బాగుగ నెఱింగియున్నాను. నా యపరాధములన్నింటిని మన్నించి నా యొక్క ప్రార్థనను స్వీకరింపుఁడు. అయ్యది భగవంతుని ప్రీత్యర్థమును మీ మగటిమియందలి విశ్వాసమునను నా కోరిక నెరవేర్పుఁడు" పలికి కరములను జోడించి లేచినిలిచెను.

"మీ కోరిక యెట్టిదో వ్యక్తీకరింపుఁడు. సాధ్యమగునంతలో దానిని నెరవేర్చుటకుఁ బాటుపడియెదను"

"నా కోరిక నాలింపుఁడు. నే నొకరికయి చింతించుటకు నా కట్టి సంతతియు లేదు. కాని, కుసూరిగడమునందు నాకు ముఖ్యబాంధవులగు గొందఱు వితంతువులు గలరు. వారి పాలనపోషణలు నావలననే కడచుచున్నవి. వారి జీవితాంతముదనుక సుఖపూర్వకముగఁ గాలముగడచుటకుఁ దగు నేర్పాటులను గావించుటకు మాత్రము వేఁడుచుంటిని. ఇంకను గొందఱు బంధువులు గలరు. కాని, వారికై నేనెట్టి యనురోధమును గావింపను. మఱియు వారి నామములయినను దెలుపఁగోరను. వారలు పురుషులు గాన, నన్నివిధంబుల నార్జించి తమ జీవితమును గడుపుకొనఁ జాలుదురు. మఱియు మమ్ములను బంధనావిముక్తులనుగ నొనరింపుఁడు. నేను పత్నీసమేతుఁడనయి యొక సాంద్రారణ్యమున నివాస మేర్పరుచుకొని పరమార్థచింతయందు మిగిలి యుండిన నా జీవితమును వ్యతీతమొనరింతును. ఇపుడు నా మోమెవరికిని జూపఁగోరను. చాలును. ఇయ్యదియే నా ప్రార్థన."

"కుమారిగడమునందుఁగల మీబంధువులగు స్త్రీజనంబెల్లరు యథోచితరీతి సన్మానింపఁబడుదురు. వారి కయి మీరు వేఱుగ నుడువ నగత్యములేదు. కాని మిమ్ము విడిచిపుచ్చుటయందు మాత్రము కొన్ని సందియములు వొడముచున్నవి."

"సందియమునొంద నగత్య మెద్దియును లేదు. (జందెమును జేతఁ బట్టుకొని) నా ధర్మముపయి నాన బెట్టుకొనుచుంటిని. మీ కెట్టి చెఱుపును గలిగింపకుందునని నిష్కాపట్యహృదయముతోఁ బలుకుచుంటిని."

"తప మొనరించుటకు మీ వయస్సింకను యోగ్యమయినది కాదు."

"వేయేల? మీ బలపరాక్రమములపయి మీకు విశ్వాసముగలదేని మమ్ములను వీడిపుచ్చుఁడు"

"మీ బాసపయి నాకించుకేనియు విశ్వాసము జనించుటలేదు. నా బలపరాక్రమములపయి నాకుఁగల నమ్మికతోడనే మిమ్ములను విడిచి పుచ్చుచుంటిని. ఇపుడు మీ యిష్టము గలిగిన తావునకుఁ బోవచ్చును. మీ జారి బత్తెమున కగత్యంబగు పైకమును మావలనఁ గైకొనుఁడు"

"నాకు పైక మెద్దియు నగత్యము లేదు. మఱియు నా పత్నిదేహమందలి యలంకారములన్నియు మీ కొసంగుచుంటి" నని పలికి" విక్రమసింహుఁడు దన రాణి వైపునకుఁగాంచెను. అంతఁ బతిభక్తిపరాయణయగు నా రాణి తన మేనునందలి తొడవులను నలచివైచెను.

"ఈ కాంతారత్నము తన దేహమునందలి యాభరణములను దీసివేయుట సముచితముగాదు."

"మే మొకయరణ్యమందు నివసింపఁగోరుచుండినపుడీ హాస్యను

మా వెంట నేల కొనిపోవలయును? చోరభీతివలన రేయి యంతయు సుఖనిద్రకు వంచితులము గావలసియుండునుగదా?”

“(ఉదాసీనతతో) విక్రమసింహా! ఇటు చూడుము. మీరింతకుఁ బూర్వ మొక సింహాసనమున కధికారులు. నేఁడు మీ రిట్టి దైన్యముతో నేగుట నాకు మిగులఁ జెడ్డగాఁ దోఁచుచున్నది. మీరు మాకుఁ బగతురైయుండినను నీ నిర్దోషియు సుకుమారియునగు మీరాణిని గాంచి నా హృదయమున జాలిపొడముచున్నది. నేను మిమ్ములను విడిచి పుచ్చితిని. మీ యిష్టము గలిగిన తావునకు నేగవచ్చును. మీ రిచట నుండుటకు నిచ్ఛగింతురేని మీకు కోరు పదవి నధిక సంతసముతో నొసంగుచుంటిని.”

“వలదు. నాకిచట నిలువ నిచ్ఛలేదు. మమ్ముల వీడిపుచ్చుఁడు. ఈ మందిరమునకు నియమించి యుంచిన పహరాను దొలఁగింపుఁడు నే నీరాత్రియే నా యిచ్ఛగలిగిన తావునకు వెడలిపోవుదును.”

“మంచిది. మీయిష్టము”

విక్రమసింహుని వైమనూరులు నలువురు నూరకఁ గూర్చుండియుండి వారి సంభాషణము నాలించుచుండిరి. వారి సంభాషణము ముగిసె జగత్సింహ విక్రమసింహ భూపాలురు మౌనము నూనిన పిదపఁ బండిత జగన్నాథుఁడు విక్రమసింహనరపాలుని దెసఁ గాంచి, “ప్రభూ! మీ రిపుడు తపస్సునకేగుచుంటిరి. మా కేమి యాజ్ఞ విధించుచుంటిరో తెలియఁగోరుచుంటి” ననెను.

“మీ యిచ్ఛచొప్పున వర్తింపుఁడు. మీకు నా కొలువునుండి విడుదల నొసంగితిని. మఱియుఁ గుమార విజయసింహుని కొలువు నాశించుట మీకు శ్రేయోదాయకముగఁ దలంచుచుంటిని. అట్టి పరాక్రమశాలియు ధర్మచింతనపరుండునగు, నరపాలుఁడు మీకు లభించుట దుర్లభము.“

"పరమేశ్వరుఁడు మీకు కుశలము గలిగించుఁగాత! నేఁటినుండియు మేమందఱము కుమార విజయేంద్రసింహుని సేవకులమైతిమి. మీ రిపుడు మీ హస్తములతో మా శృంఖలములను విడదీయుఁడు."

విక్రమసింహుఁ డామైనూరుల కర పాదములకుఁ దగిలి యున్న సంకెళ్లను దీసివైచెను. వారి శృంఖలముల నేల విడదీయుచుంటివని జగత్సింహభూపాలుఁడుగాని, యజ్ఞసింహుఁడుగాని పలుకలేదు.

అటుపిమ్మట నా మైనూరులు నల్వురు జగత్సింహభూపాలుని వెనుకకుఁ బోయి నిలువఁబడిరి. అంత యజ్ఞసింహుఁడు వారలఁగని, "మీ రొకసారి నా యెదుటికి రండు" పిదప నచట నిలిచెదరుగాక. తొలుత మీ సాంప్రదాయకముల నెరపుఁ" డనెను.

అంతఁ బండిత జగన్నాథ రమేశ విశాల జాలిను సింహులు నగుచు యజ్ఞసింహుని యెదుటి కరుదెంచి యేమియుఁ బ్రశ్నింపకయే తమ యజ్ఞోపవీతములను మైనూరికక్షుపాలలను జేతఁబూని యివ్విధంబునఁ బ్రమాణపూర్వకవచనంబులను బలికిరి.

"నేఁటినుండి మేమందఱము జగత్సింహభూపాలునకును వారి కుటుంబమునకును సేవకులము. మే మధిక విశ్వాసముతోడను బరిశ్రమతోడను వారి కార్యములను నిర్వహింపుచుందుము. అభయమోహన యోగీంద్రనాథులను మా సహోదరులుగ భావించి ప్రేమించెదము. చాలును. మా సాంప్రదాయకములు పూర్ణమయ్యెను. మేమిఁక నేమయినను జేయవలసియున్నదా యని" ప్రశ్నించిరి.

చాలును. ఇఁక నేమియు నగత్యము లేదని పలికి యజ్ఞసింహు డామైనూరులను కంఠాలింగనము గావించుకొనెను. పిదప నా మైనూరులు నల్వురు జగత్సింహభూపాలుని వెనుకకుఁజని నిలువఁబడిరి.

తదనంతరము జగత్సింహభూపాలుఁడు విక్రమసింహుని దెసఁ బరికించి, "మంచిది. నే నిపుడు వీడ్కొనియెదను. ఈ మందిరమునకు నే

మించి యుంచిన పహారాతొలగింపఁబడును. మీ యిష్టముగలిగినపుడు వెడలిపోవచ్చును. ఇటు విచ్చేసి నాకుఁ గంఠాలింగనమొసంగుఁ" డనెను.

అంత విక్రమసింహభూపాలుఁడు కరములను జోడించి "మిమ్ము గంఠాలింగనము గావించుకొనునంతటి యోగ్యత నాయం దిపుడు లేదని" బదులు పలికెను.

"కాదు. తప్పక నటుల గావింపవలయునని పలికి జగత్సింహ భూపాలుఁడు బలాత్కారపూర్వకముగ వానిని గౌగలించుకొని యుదాసీనతగూడిన మోముతో నచటినుండి తన దివానుఖానా వైపునకు వెడలెను. మఱియు విక్రమసింహుఁడు నివసించు మందిరము చుట్టునుండిన పహారాయుఁ దొలగింపఁబడెను.

ప్రెగ్గడ యర్జునసింహుఁడు పండిత జగన్నాథ విఠల రమేశజాలిమ సింహులను దన వెంట నిడికొని జగత్సింహభూపాలుని కొలువుకూటము లోని కేగి తన స్థానమున గూర్చుండి యియ్యరులకును దగు నాసనములను జూపించి యందుఁ గూర్చుండఁబెట్టెను. వారల కొక గంటకాలముదనుక విక్రమసింహ భూపాలునిగూర్చి ప్రసంగించుట యందు గతించెను. పిదప నర్జునసింహుఁడు సమయంబరసి జగత్సింహభూపాలుని తో నిటుల విన్నవించుకొనెను.

"మహారాజా! మన కొలువునందు మఱి నలువురైయ్యరులు కూడిరి అందువలన నా కధికసంతసము గలుగుచున్నది. ఇపుడు మీ సేవకునకు బదునైదు దినములు సెలవు లభించిన మేలయ్యెడిని. మిక్కిలి యావశ్యకమగుఁ గార్యవశంబున నేనొక తావున కేగవలసియున్నది."

"ఈ మధ్య నెన్నియోమాఱులు నాలుగుమూఁడు దినములు సెలవులను గైకొనుచునే వచ్చితివి!"

"చిత్తము. గృహమందుఁ గొన్ని తొందరపనులు గలుగుట వలన

సెలవులను గైకొనుచు వచ్చితిని. ఇపుడు దూరదేశ మేగవలసియుండుటచేఁ బహునైదుదినములు సెలవు వేఁడుచుంటిని. ఇపుడు నాస్థానమునఁ బండిత జగన్నాథుఁడుగారు కార్యవాహినంతయు నరపుచుందురు. వారి వలన నెట్టికార్యహానియుఁగలుగఁ జాలదు."

"మంచిది. పోయిరమ్ము. సాధ్యమగునంత త్వరితముగ మగిడి రావలయుఁజుమా!"

జగత్సింహభూపాలునిచే వీడ్కొల్పఁబడి యర్జునసింహుఁడు తన గృహమున కేగెను. మఱియుఁ బండితజగన్నాథుఁడు మున్నగు నైయారులకుఁ గొంచెము గొప్ప బోధించుటకు వారిని దన వెంటఁ దీసికొని వెళ్ళెను.

ఇరువైతొమ్మిదవ ప్రకరణము.

కుమార విజయేంద్రసింహుఁడటుల నైయారుల వెంట నాతఖఖానాయందుఁ గ్రుమ్మరుచుండెను. అభయసింహుఁడచట నొప్పుచుండిన కొలఁది చిహ్నములను గాంచి, కుమార విజయేంద్రసింహునితో, "మిత్రమా! ఈ తిలస్మమును నెవరో ఖండించి యిందలి సంపదనంతయు గొనిపోయి యుండిరి. మఱియు వారలే కుమారి కరుణాదేవినిఁ జెఱఁగొని యుందురు. ఈ తిలస్మమందుఁ గొన్ని కట్టడములు నుపవనములు గలవని, మా గురువుగారి వలన వినియుంటిని. బహుశః యీ చోరుఁడు మన కిందుదొరకునేమో యెవరెఱుంగుదురు?"

"ఇపుడు మనము సాధ్యమగునంత శీఘ్రముగఁ గార్యావలంబనమున కుద్యమింపవలెను?

"నా వెంటరండు. మన మిపుడే కార్యావలంబన మొనరింతము."

ఇవ్విధంబునఁ బలికి యభయసింహుఁడు గుమార విజయేంద్ర మోహనయోగీంద్రనాథుల వెంటనిడికొని బయలుదేరెను. ఆ తఖఖానా యందలి ప్రవాహ మేకొండపయినుండి ప్రవహించుచుండెనో దాని సమీపమున కేగి యచటినుండి యుత్తరదిశగా నలుబదిమూరలు కొలిచి యచటి భూమిని త్రవ్వుట కభయసింహుఁ డారంభించెను. అటుల కొంతసేపు త్రవ్వినపిదప నభయసింహుఁడు విజయేంద్రసింహుని నైపునకుఁ బరికించి, "మిత్రమా! ఈ తిలస్మమును ఖండించు విధమంతయు నొక తామ్రపత్రముపయిఁ జెక్కఁబడి యిచటఁ బాతిపెట్టఁబడి యుండెడిది. ఇపుడది కనిపించుటలేదని పలికి, మరల నా భూమిని త్రవ్వనారంభించెను. అటులఁ గొంతసేపటివఱకుఁ ద్రవ్వినపిదప వారికందొక కాగితము జూపట్టెను. తోడనే కుమార విజయేంద్రసింహుఁ డాకాగితమును దీసికొని యిటులఁ జదువ నారంభించెను.

"ఇపు డెందులకు వ్యర్థముగ శ్రమనొందుచుంటిరి? ఇచట మీకుపయోగకరంబగు పదార్థమెద్దియు లేదు. ఈ తిలస్మము ఖండింపఁబడి యిచటి ధనమంతయు వెడలింపఁబడియున్నది. మీ రిపుడు చేతులను నలుచుకొనుచుఁ బశ్చాత్తాపము నొందవలసినదే."

అంత నభయసింహుఁడు గుమార విజయేంద్రసింహునితో, "మిత్రమా! తిలస్మము ఖండింపఁబడినటుల దీనికంటె నధిక దృష్టాంత మేమి కావలయును?" అనెను.

"తిలస్మము ఖండింపఁబడిన దాని ద్వారములన్నియుఁ దెఱచియుండునుగదా?"

"సందేహమేమి? ద్వారములన్నియుఁ దెఱచియుండునని" పలికి యభయసింహుఁడు వారలందఱిని వెంటనిడికొని యా పర్వతముపయి నెక్కి పలుచిక్కుదారులఁ ద్రిమ్మరుచుఁ దుదకొక కొండగుహా సమీపమునకుఁ బోయిచేరెను. పిదప నభయసింహుఁడు దన యను

చరులతో, "ఈ గుహ ద్వారము మిగులఁ జిన్నది. మన మొకరి వెనుక మఱియొక రీద్వారముగుండా ప్రాకులాడుచు లోని కేగవలయు" నని పలికెను.

అట్టివిధంబున వార లొకరి వెనుక మఱియొక రాకాండగుహ యందుఁ జొచ్చిరి. కొంత దవ్వఱిగిన పిదప నా స్థానమున నిలిచి నడచుట కనువగురీతి విశాలము గలిగియుంట వారలెఱింగిరి. కాని యా గుహాయందున్న గాఢచీఁకటి దట్టముగఁ గ్రమ్ముకొనియుండుటచే నెటు పోవుటకును దోఁపకఁ దొట్రుపడఁ దొడంగిరి. పిదప వార లొకరి చేయి మఱియొకరు పట్టుకొని తమకు లభించిన మార్గమును బట్టి పోవ దొడంగిరి. అవ్విధంబున వారలు కొంత దవ్వఱిగిన పిదపఁ గుమార విజయేంద్రసింహుని కర మొక ద్వారముపయిఁ బడెను. అంత నతఁడు దన యనుచరులతో నిచట నిలువుఁడని పలికి, తా నా ద్వారగవాక్షమును గెంటి చూచెను. తోడనే యా గవాక్షము తెఱవఁబడెను. ఆ ద్వారము గుండా ప్రకాశము లోనఁబ్రవేశించుటచే నచటి ప్రతి వస్తువును స్పష్టరూపమున వారికిఁ జూపట్టఁ దొడంగెను.

దానియందచటను కసవుగాని పండియెండిరాలిన యాకులుగాని లేక పరిశుభ్రముగ నుండెను. మఱియు నా పూఁదోఁట నెవ్వరో యప్పుడే తుడిచి యుండినటులఁ బోధపడుచుండెను. ఆ యుపవనమునం దెట్టి కట్టడములు లేవు. ఆ శృంగారవనమునకు మధ్య నొక జలయంత్రము మాత్ర మొప్పుచుండెను.

ఆవ్విధంబున వార లాయుద్యానవనమునఁ బ్రవేశించి యిటునటుఁ బరికించి తా మొక పర్వతాగ్రమున నుండినటులఁ దెలిసికొనిరి. మఱియు వార లందుసంచరించుచు జలయంత్రమును సమీపించి నంత నచట నొక స్వర్ణకంకణము బడియుంటఁ గాంచి యెల్లరు విస్మయచిత్తులయిరి. కుమార విజయేంద్రసింహుఁ డాకరభూషణము కుమారి కను

ణాదేవిదిగ గుర్తించి తత్క్షణము దానిని దీసికొనెను. వాని నేత్రములశ్రుపూరితములయ్యెను. పిదప నతఁ డభయసింహుని దెసఁ గాంచి "మిత్రమా! అభయసింహా! ఈ కరకంకణము కరుణాదేవిది. నేను దీనిని బాగుగ గుర్తించితిని. ఇది యీస్థానమున బడియుండుటకుఁ గతంబేమి? మన మీ విషయమెటుల తలంపవలయు" ననెను. అభయసింహుఁడు కుమార విజయేంద్రసింహుని పలుకులకు బదులేదియో పలుకఁ దలంచుచుండెను గాని, యంత వాని దృష్టి సమీపమున బడియుండిన యొక కాగితముపయిఁ బడెను. అభయసింహుఁ డాకాగితమును దీసి చదువ దానియం దిటుల వ్రాయఁబడి యుండెను.

"ఐయూరులు మీవెన్నంటి రాఁగలరు. కావున, మిగుల జాగరూకతతో మెలంగవలెను. వారికి మీజాడ తెలియరాదు. అటుకానిచో, కుమార విజయేంద్రసింహునకును మీకును నధికయనర్థకములు వాటిల్లకమానవు. వీలుచేఁజిక్కిన రేపటిదినమున నరుదెంచి మిమ్ముల ను గలిసికొనియెదను."

ఇట్లు
అతఁడే.

ఇవ్విధంబునఁ జదువుకొని అభయసింహుఁడు యోజనానిమగ్న మానసుఁడయ్యెను. అతఁడు కొంతసేపటివఱకు నట్టె నిలిచి పెక్కు విషయములను దలపోయఁ దొడంగెను. తుదకుఁ గుమార విజయేంద్రసింహుఁడు మనసుబట్టఁజాలక వానితో "మిత్రమా! నీ వేమి యాలోచించుచుంటివి. నీ చేతియందలి కాగితమెట్టిది?" అని ప్రశ్నించెను.

అంత నభయసింహుఁ డాకాగితమును గుమార విజయేంద్రసింహున కొసంగెను. అతఁ డద్దానిని జదువుకొని చకితుఁడయి, దీని యందలి విషయములను బట్టి యోజింప, నియ్యది వనకన్యకకు సంబంధించినదిగాఁ దోఁచుచున్నది. కాని, దీని నెవరు వ్రాసినదియుఁ దెలియకుండె" న

నెను.

"నీ పలుకులు యదార్థములు. నేను మఱియొక విషయము నాలో చించుచుంటిని. అది మిగుల నాశ్చర్యకరంబగు విషయము."

"అది యెట్టిది?"

"దీని యందలి యక్షరముల పోలిక నే నిదివఱకెచటనో కాంచి యుండినటులఁ దోఁచుచున్నది. కాని, బాగుగ గుర్తింపఁ జాలకుంటిని. దీనిని వ్రాసినవాఁడు తన యక్షరములను గుర్తింపకుండునటులఁ దన వ్రాతయందు భేదము గలుగునటుల లిఖించి యుండెను."

"మంచిది. ఈ కాగితము నీ యొద్ద నుంచుము. ఏ దినముననో దీనిభేదమును దెలియఁగలము. ఇపుడుమనకు కర్తవ్యం బెద్దియో యోజింపుము."

ఇవ్విధంబున వారలు సంభాషించుచు మరల నా శృంగారవనంబునఁ గ్రుమ్మరుటకు నారంభించిరి. అందుఁ గొంత దవ్వేగినపిదప నా తోఁటయుదొక వైపున నాలుగు ద్వారములు వారికి దృష్టిగోచరంబయ్యెను. ఆ ద్వారము లొకటితో నొకటి మిక్కిలి సమీపముగ నుండెను తొలుత వార లెడమవైపు ద్వారముగుండా లోనఁ బ్రవేశించి కొంత దూరముజనినంత వారికి మఱియొక ద్వారము గనిపించెను. కాని ముందునకు సాగిపోవుటకెట్టి మార్గమును వారికందు లభించలేదు. ఆ ద్వారమొక యేటవాలుగ నుండు పర్వతమునకుఁ దుది గవాక్షమయి యుండెను.

ఇటునటుఁ గాంచుటవలనను బాగుగఁ బరీక్షించుటవలననుఁ గుమారి కరుణాదేవి సౌదామినులతోఁ దాము తఖఖానాలోనుండి సంభాషించిన కొండగుహాయందు వృద్ధయోగి సుజ్ఞానపూర్వకముక నభయసింహునకుఁ జూపించిన ద్వారము లివియే యని వారు గ్రహింపఁగలిగిరి

పిదప వారలచటినుండి క్రమ్మఱి యా శృంగారవనములోని కేగిరి. మఱియు దానికి దాపుననుండిన మఱియొక ద్వారమందుఁ జొచ్చిరి. అది యొక సొరంగమువలె నుండి మిగుల నంధకారబంధురమై యుండెను గాని కొంత దవ్వఱిగిన పిదప వారికిఁ బ్రకాశము బాగుగాఁ గాన్పింప సాగెను. మఱియు దాని తుదివఱకుఁ జనిన పిదప మఱియొక ద్వారము జూపట్టెను. వారలాద్వారమునుదాఁటి వెలుపలకుఁబోయి నిలిచి నలువైపుల దృష్టిసారించి చూడఁ దొడఁగిరి.

అది మిగుల విస్తీర్ణమును దీర్ఘమును నగు నొక మైదానము. వారి కచట నెట్టి వింతయుఁ గంటఁబడలేదు. ఆ మైదానమందు సంచరించి దాని స్థితినరయ నభయసింహుఁడు దలంచెను గాని సూర్యరశ్మి మిగుల దీక్ష్ణముగ నుండుటచేతను గుమార విజయేంద్రసింహుఁడు గ్రుమ్మఱుట కిచ్చగింపకుండుటవలనను నటులఁ గాఁజాలదయ్యెను. కుమార విజయేంద్రసింహుఁ డభయసింహునితో, "మిత్రమా! మఱియొకతఱి సమయము దటస్థించినపు డీమైదానమంతయుఁ గ్రుమ్మఱి చూడ నగును. మన మీ సమయంబున మూఁడు నాల్గవ ద్వారములందుఁ బ్రవేశించి వాని యందేమి కలదో పరికింపవలయు" ననెను.

కుమార విజయేంద్రాభయమోహనయోగీంద్రనాథు లచటినుండి మరలి మూఁడవద్వారమందుఁ బ్రవేశించిరి. అందుఁగొంత దవ్వఱిగిన పిదప, వనకన్యక కతిపయచెలికత్తెలవెంట నచటి శృంగారవనమందు విహరించుచుంట వారికి దృష్టిగతంబయ్యెను. ఆమె కుమార విజయేంద్రసింహుఁడు మున్నగు వారిని గాంచినంతనే తన సఖులతో నడివడిగా నా తోఁటయందొక మూలకుఁజని యదృశ్యయయ్యెను.

కుమార విజయేంద్రసింహుఁడును దన మైత్రులవెంట నా యువతీమణుల వెన్నంటి యేగెను. కాని, వారి జాడ యిసుమంతయుఁ దెలియదయ్యెను. తుద కొక బంధించియుండిన ద్వారమును గాంచి

దానిని దెలిసికొనుటకుఁ బెక్కు విధంబులఁ బ్రయత్నించిరి. వారికందు సఫలత గలుగలేదు.

ఆ పూఁదోఁటయందు దొక్క నైపున నొక చిన్న బారహదరీకలదు. నిరుపాయుఁడై కుమార విజయేంద్రసింహుఁడు దన మైమాఁగులతోడ దానియందుఁ గూర్చుండి వారితో నిట్టుల సంభాషింపఁ దొడంగెను. "ఆ వనకన్యక యిచటికి యేల యరుదెంచెను. ఆమె నివాసస్థాన మెయ్యదియే యగునా? మనలను గాంచి యామె యట్టులఁ దొలఁగి పోవుటకుఁ గతంబేమి? ఆమె యింకను నాయెదుటఁబడుటకు నిచ్ఛగించుటలేదా?" ఇట్టి విధంబులగుఁ బెక్కు సంగతులను యోజించుటయందు సాయంకాలమయ్యెను. కాని, వారిలో నొకరి బుద్ధియు నీ విషయమునను నించుకేనియుఁ బనిసేయదయ్యెను.

ఆ శృంగారవనంబున ఫలవృక్షములు మెండుగఁగలవు. మఱియు నందొక చిన్న తటాకమును గలదు. వారలా వృక్షములనుండి ఫలములను గోసి తమ యుదములనింపుకొని యా పుష్కరిణియొద్ద నిర్మలజలమును గ్రోలిరి. ఆ రేయియంతయు నచటనే గడపి తెల్లవాఱిన పిదప నేకార్యమునయిన నొనరింపనగునని నిశ్చయించుకొని వార లచటి బారహదరీయందుఁ దమ వస్త్రములను బఱచుకొని పవ్వళించిరి.

మోహనసింహుఁడు దన మైమాఁటికక్షపాలనుండి సామానుల ను వెడలించి యొక దివ్వెను వెలిగించెను. అటుపిమ్మట వార లిట్టుల సంభాషింపఁదొడంగిరి:—

విజయే:— (అభయసింహునితో) మిత్రమా! కుమారి కరుణాదేవియందలి మోహము నా కెట్టిదుర్దశను గలిగించుచున్నది? మఱియు నామె లభించుననెడు యాశయుఁ గ్రమముగఁ దొలఁగిపోవుచున్నది.

అభయ:— ఆమె యెచటనో సురక్షితముగ నున్నది. మఱియు నామె

నీకుఁ దప్పక దక్కఁగలదు. శంకనొందఁ బనిలేదు. ఎంతటి యధిక పరిశ్రమవలన నొక పదార్థ మొకనికి బ్రాప్తించునో యంత యధిక సంతసమున వాని జీవితాంశము గడచిచనును.

విజయే:- ఔను. సౌదామిని నీకయి యెట్టి కష్టములకుఁ బాల్పడలేదు?

అభయ:- సౌదామిని నాకయి యెట్టి సంకటములను గుడువలేదు. ఆమె యేకొంచెము గొప్ప వెతలకుఁ జిక్కెనో యవియన్నియు కుమారి కరుణాదేవి కొఱకనుభవించెను.

యోగీంద్ర:- (అభయసింహునితో) ఏమి! అభయసింహా! సౌదామిని మీ జాతిబాలికయేనా?

అభయ:- ఆమె యేజాతికన్యకయో నే నెఱుంగను. మోహముగలిగి యుండినపిదప నేకులమయిననేమి!

యోగీంద్ర:- ఆమెకుఁ దలిదండ్రులుగాని యితర బాంధవులుగాని లేకుండిరా? ఆమె మీ కులబాలిక గానిచో మీ వివాహమునకామె తలిదండ్రులెటు లంగీకరింతురు?

అభయ:- దానియం దెట్టివ్యత్యయము సంభవించినను దొలుత నామెను దెగటార్చి పిదప నా ప్రాణములను గోల్పోవుదును.

విజయే:- (నవ్వుచు) మిత్రమా! నే నామె జన్మవృత్తాంతమంతయు నఱింగి చెదను. నా కేమి బహుమాన మొసంగెదవు!

అభయ:- సౌదామినినే నీకుఁ బారితోషికముగ నర్పించెదను.

విజయే:- బాగుగ జ్ఞప్తియందిడవలయుఁజుమా! ఆమె నాదైపోవును. పిదపఁ బశ్చాత్తాపమునొందిన ఫలముగలుగదని యుల్లసములాడఁ దొడంగెను.

అభయ:- ఔనౌను. నీయదియేయగును.

విజయే:- వినుము. సౌదామిని మన కులమందే జనియించినది. ఆమె తండ్రి యొకజమీందారుఁడు. మఱియుఁ బేరెన్నికగనిన వై

యాఁడు. సౌదామిని నేఁడు దినముల బాలికగ విడచి యామె తల్లి స్వర్గవాసినియయ్యెను. తరువాత సౌదామిని తండ్రి యామె నతిగారాబమునఁ బెంచి మైయూరితనమందుఁ బ్రావీణ్యురాలిగ నొనరించెను. ప్రతాపభాను మహారాజునకుఁ గలుగు చుండిన గొప్పగొప్పకార్యముల నతఁ డతివిదగ్ధతతో నెరవేర్చుచు వచ్చుట వలన నా భూపాలుఁడు వాని నధికముగఁ గోరుచుండెడివాఁడు. వానికి సన్నిహిత బాంధవు లెవ్వరును లేకుండుటచే మరణకాలంబున దన సంపదనంతయు సౌదామిని సహితముగఁ బ్రతాపభానుమహారాజున కర్పించియుండెను. ప్రతాపభానుమహారాజును సౌదామిని నధిక వాత్సల్యముతో సాఁకుచు వచ్చెను. మహారాణియు నామె నధికముగ యాదరించుచుండెను. కరుణాదేవి సౌదామినులిరువురుఁ జిన్ననాఁటినుండియు నొకస్థానంబున గలసి మెలసి యుండుటచే వారిరువుర కొండొరులపై గాఢానురక్తి కలదు.

అభయః:- నేఁ డధికసంతోషజనకంబగు శుభవార్తను వినగలిగితిని. ఈ సందేహము చిరకాలము నుండియు నా మానసంబును వేధించుచున్నది. కాని కొండొక కారణంబున నిన్నుఁ బ్రశ్నింపనైతిని. బాగు! ఈ సంగతులన్నియు నీవెటు లెఱింగియుంటివి?

విజయః:- "కరుణాదేవి వలన"

అభయః:- అగుచో నివి సత్యములేయగును.

ఆ రేయియంతయు నిట్టి సంభాషణమునందే వారికి గడచెను. వారలు తెల్లవాఱినంతనే లేచి ప్రాతఃకాలికకృత్యములను దీర్చుకొని పుష్కరిణియందు స్నానమాడి సంధ్యపూజలనొనర్చిరి. పిదపఁ గొన్ని ఫలంబులను మెసవి తా మీతోఁటలోని కరుదెంచిన మార్గముననే మగిడి చని నాల్గవద్వారమందుఁ జొచ్చిరి. వారలందుఁ గొంతదవ్వటి

గిన పిదప వారి కొక పచ్చనిపూఁదోఁట దృష్టిగోచరంబయ్యెను. ఆ యుద్యానవనమును గాంచినంతనే కుమార విజయేంద్రసింహుఁడు త్రుళ్లి పడెను.

ముప్పదియవ ప్రకరణము.

అభయసింహుఁడు కుమార విజయేంద్రసింహునితో, "మిత్రమా! నీ వీతోఁటను గాంచి యేల కలఁత నొందుచుంటివి? దీనియం దట్టి యద్భుత పదార్థమేమి కలదని" ప్రశ్నించెను.

"నే నీయుపవనమును గుర్తించితిని"

"(ఆశ్చర్యముతో) నీవు దీని నెపుడు కాంచియుంటివి?"

"నేను స్కంధావారమునుండి కొని తేబడిన పూఁదోఁట యిదియే. దీని యందలి మందిరమున నొక గదియందు నా కన్నులు తెఱవబడినపుడు కుమారి కరుణాదేవి ప్రతిమను కాంచియుంటిని. ఇచటనే నధికముగ సన్మానింపఁబడితిని. ఆతిథ్యమును స్వీకరించియుంటిని. ఇచటి మందిరమున బరుండి మేల్కాంచి కాంచునంత వేఱొక తోఁటలోనికిఁ జేర్పఁబడితిని. అటుచూడుఁడు. మన యెదుట నొక కమలాకరముగలదు. నేను దానియందు స్నానమాచరించియుంటిని. అ తటాకతీరమున నొకప్రక్క మిక్కిలి గుబురుగాఁ బెరిగియుండిన టేఁకుమ్రాను లెటులఁ శోభావంతముగనున్నవో పరికింపుఁడు."

"మేమును నీతోఁటను జుట్టిచూచిన బాగుండును."

"నడువుఁడు. అటులనే కావింతము. బహుశః కుమారి కరుణాదేవిప్రతిమను గాంచియుండిన గదిద్వారము లిపుడు తెఱచియుండునే

మో కనుగొందము."

కుమార విజయేంద్రాభయ మోహన యోగీంద్రనాథు లా శృంగారవనంబున సంచరింపఁదొడంగిరి. ఆ యుద్యానవనము యొక్క సంపూర్ణవృత్తాంత మీభాగమందువ్రాసియుంటిమి. పునరుక్తి గావించుట పాఠకమహాశయుల యమూల్యసమయము వ్యర్థపఱచుటయే యగును.

కుమార విజయేంద్రసింహునకు దొలుత నేగదియందుఁ దన నేత్రములను దెఱచెనో యాగది తలుపు లిపుడు తెఱవఁబడియుండెను. మఱియు దానియందుఁ గుమార విజయేంద్రసింహుఁ డేయేపదార్థములను గాంచియుండెనో యవి యన్నియు నేఁడు వానికిఁజూపట్టెను గాని, కుమారి కరుణాదేవి ప్రతిమ మాత్రమందులేదు. ఆ గది యంతయు మిగులఁ బరిశుభ్రముగ నుండెను. కుమార విజయేంద్రసింహుఁడు మొదటిపర్యాయ మీస్థానమున కరుదెంచినపుడు వాని స్థితి మఱియొండువిధముగ నుండెను. అతఁ డపుడాశ్చర్యనిమగ్నమానసుఁడయి యుండెను. వాని దేహము తల్లడిల్లుచుండెను. పెక్కుతలంపులు వాని మానసమున బెనుగొనియుండెను. అందువలన నతఁ డాసమయంబున నాతోఁట యంతయు బాగుగఁ దిరిగి చూడఁజాలఁడయ్యెను. నేఁ డతఁడు తన మైత్రయూరుల వెంటఁగలఁడు. వాని కెట్టి చింతయులేదు. వాని కార్యముల న్నియుఁబూర్ణలాభము నొందు విశ్వాసము వానికి బాగుగగలదు. అతి ముదంబున నతఁ డైత్రయూరులవెంట నా స్థానమున పరిభ్రమించుచుండెను. కుమార విజయేంద్రసింహుఁ డన్నితావులను బాగుగ వీక్షించుచుఁ దన మైత్రయూరులకుఁ జూపించుచు, "నే నీతావున గూర్చుంటిని. నే నిచ్చోట భుజించితిని. నే నీస్థానమున బయుండి మఱియొక తోఁటలోనికిఁ గొంపోఁబడితి నని" ఆయా స్థానములు సమీపించినపుడు వారికి వివరించుచుండెను.

పిదప నభయసింహుఁడు కుమార విజయేంద్రసింహుని తోఁ

"మిత్రమా! నీ వానాఁడు రెండుజాముల వేళ భుజించి పరుండినప్పిద ప మఱియొక తోఁటయందలి బారహాదరీ యందుఁ జేర్చఁబడితివిక దా? ఆ తోఁటలోనికిఁ బోవు మార్గము దీని యందెచటనో యుం డవలెను. మనము బాగుగ వెదకి దానిలోనికిఁ బోవు మార్గమును గనిపెట్టవలెను."

విజయే:- నేను దానినే వెదకుచుంటిని.

మోహన:- (విజయేంద్రసింహునితో) తొలుత మీరీస్థానమున బాగు గ సన్మానింపఁబడియుండిరి. స్నానమాడి ధరించుటకు వస్త్ర ములు లభించెను. పూజాద్రవ్యములు సిద్ధముగ నుండెను. భు జించుటకు రుచికరంబులగుఁ బదార్థములు లభించెను. నేఁడెవ రును మీ సమాచారమునే యడుగకుండిరి. ఇది యేమి? మిగు ల వింతగనున్నదే!

విజయే:- "అది మీ పాదముల చలువ"

ఇవ్విధంబున వారలు సంభాషించుచుఁ బరిహసించుకొనుచు నా తోఁటయందు సంచరించుచుండఁ గొంత దూరమున వారి కొక ద్వా రము జూపట్టెను. పిదప వార లాద్వారమునొద్ద కేగి దానిని దెఱచి మఱియొక తోఁటలోని కేగిరి.

అంతఁ గుమార విజయేంద్రసింహుఁ డభయసింహుని దెసఁ బరి కించి "మిత్రమా! నా కనులు దీనియందే తెఱవఁబడినవి. ఇచటనే న న్నాయువతులు చెఱఁబట్టినది. నేఁ డెవరిరూపము లిందుఁ జూపట్టుట లే దు. అయ్యారే! చిత్రనగరమా! తొలుత నీ వొక విధముగ నుంటివి. నేఁడు మఱియొక తీరుగ నుంటివి. మిత్రులారా! నడువుఁడు. ఇపుడా ప్రతిమ దర్బారు స్థితియెటులుండెనో కొంత యవలోకింతము. మనమ చటి కేగు మార్గము నాకు బాగుగ జ్ఞప్తియందుఁగలదని పలికి కుమా ర విజయేంద్రసింహుఁడగ్రేసరుఁడయ్యెను. వాని వెన్వెనుక నైదుగురు

లును బోవఁదొడఁగిరి.

ముప్పదియొకటవ ప్రకరణము.

తిలస్మఖండనము పరిసమాప్తినొందినను గుమారి కరుణాదేవి జాడ తెలియలేదనియు, నామె యెచటనో జీవించియే యుండెననియు, నామె జాడ నరయుటకయి కుమార విజయేంద్రసింహుఁడు సైన్యముల వెంటఁ దక్షిణానాలోని కేగియుండెననియుఁ బ్రతాపభాను మహారాజునకును నంతఃపుర స్త్రీజనంబులకును దెల్లమయ్యెను.

ఈ సమాచారముల నాలించి ప్రతాపభాను మహారాజధిక యుదాసీనుఁడయ్యెను. ప్రభావతిరాణిస్థితి తొలుత నుండియుఁ జెడియే యున్నదికదా! తన యనుంగుపుత్రిక యెడయికచే నామె తల్లడిల్లుచుఁ గంటికి మంటికి నేకధారగా వాపోవుచు నన్నపానీయంబులరోసి శల్యావశిష్టయయి యుండెను. అంతఃపురమందలి యితర స్త్రీజనంబు లుపవాసనతోడను దుఃఖముతోడను దమ కాలము వెళ్లబుచ్చుచుండిరి.

ఒకనాఁడు ప్రతాపభానుమహారాజు దర్బారునందుఁ గొలువుదీర్చికూర్చుండి యుండెను. మంత్రియగు నరిమిత్రసింహుఁ డావశ్యకముగు విన్నపములఁ జదివి వినిపించుచు వానికి దగు నుత్తరవులను బడయుచుండెను. అంత నొక చోబుదారుఁడు చేతియందొక కాగితమును గొని యా సభామండపమునకు వచ్చిచేరెను.

అంత నొక చోబుదారుఁ డాచారుని చేతియందలి కాగితమును గైకొని తన ప్రభువు సమక్షమునం దిడెను. అరిమిత్రసింహుఁ డాచారుని దెసఁ జరికించి, "దానియందేమి కలదు? నీ వేమి కోరుచుంటి" వని ప్రశ్నించెను

తదనంతర కూంచాయఁడు కరములు జోడించి, ప్రభూ! ఇట్టివి ధంబగుఁ బెక్కు కాగితములు పట్టణమునందెల్లెడల గోడలయందును స్తంభములయందును నతికింపఁబడియున్నవి. ఆ కాగితములం దేమి వ్రాయఁబడి యుండెనో యని తలంచి నే నొకనిచే నొక కాగితమందలి సమాచారములను జదివించితిని. దాని యందుఁగల సంగతుల నాలించి నంతనే నా కధికభీతి జనించినది. వెంటనే నే నొక కాగితమును బెఱికి యేలిన వారి సమక్షమునకుఁగొని తెచ్చితిని. బజారు నందంటించి యుండిన కాగితములను జదువుకొని పురజనులెల్లరు తల్లడిల్లు చుండిరని విన్నవించు కొనెను.

అనిరుద్ధసింహుఁ డాకాగితమును దీసికొని దాని యందలి సమాచారములను జదివి భూపాలున కివ్విధంబున వినిపించెను.

"దేవీగడ గాఁగడాధీశు లిపుడు మిగులఁ గర్వపూరితులయి యున్నారు. మేము కుమారిగడముపయి విజయము నొంది నిష్కంటకుల మైతిమనియు, మనకిఁక శత్రువు లెవ్వరు లేరనియు నధిక సంతసమున నుప్పొంగు చుందురు. ఇత్తెఱంగున నే విజయేంద్రసింహుఁడును బ్రమోద భరితుఁడయి తన మైయూరులవెంటఁ దఖ్ఖానాయందలి చల్లని గాలి సేవించు చుండును. కాని, భీకరశాత్రవుఁడనగు నే నింకను జీవించియుంట — ఆహాహా! పాపము వారికి దెలియదు కాఁబోలును. మంచిది. మేము నేఁటినుండి మా కార్యక్రమము నారంభించుచున్నారము. దేవీగడ గాఁగడములందలి భూపతులను సర్దారులను శ్రీమంతులను వెదకి వెదకి తెగటార్చెదము. మఱియు నీ రెండు రాజ్యములను విధ్వంసమొనరించి మంటిగలపివైతుము. మేము పట్టువడకుందుము. మాయొద్ద ఘనతవహించిన మైయూరులు కలరుగదా యని తలంపకుఁడు. అది కేవలము భ్రాంతిమాత్రము. మే మెట్టిప్రావీణ్యులగు మైయూరులనైనఁ దృణప్రాయులుగఁ దలంతుము. నే నొక ప్రఖ్యాతిగాంచిన మైయూ

ఱం డన్నేనను వైయారి నియమములను బాటింపక చేఁజిక్కినవారినెల్ల మట్టుబెట్టుటయే నా కార్యము. ఇపుడు ప్రాణసంరక్షణము నభిలషించు వారలీపురమునుండి వేగమే వెడలి పొండు. జాగ్రత్త! జాగ్రత్త!!

ఇట్లు,

వియార గుణవరేణ్యుఁడు,

జాలిమ్‌ఖానుఁడు.

ఈ ప్రకటన కాగితమందలి వృత్తాంతములు నాలించి ప్రతాప భాను మహారాజు మిగులఁ దొట్రుపడఁ దొడంగెను. మంత్రియగు న రిమిత్రసింహుఁడు జ్ఞానశూన్యుఁడయ్యెను. దర్బారుసందలి ప్రజలెల్లరు భీతిచే వడఁకదొడంగిరి. వారలకు ధైర్యమును బురిగొల్పుటకయి ప్ర తాపభానుమహారాజు జలదగభీరస్వరంబున, పౌరులారా! మీరు భీతి ల్లవలదు. మే ముత్తమ క్షత్రియ వంశ సంజాతులము గాని యిట్టి తు లువుల బెదిరింపులకు భీతిల్లువారముగాము. జాలిమఖానుని బంధించు టకు సర్కారు ప్రయత్నించు నని పలికి, యరిమిత్రసింహుని దెసఁగాంచి, మంత్రివరా! పౌరులు తమ గృహములను త్యజించి పలాయితులు కాఁ గూడదని పురమునం దెల్లెడలను జాటింపింప వలయును. పట్టణమం దెల్లె డల పహరా నియమించి యుంచవలెను ఆ నరపిశాచముల జాడన రయుటకయి గూఢచారుల నలుగడలఁ బుత్తెంపవలయునని" యాజ్ఞా పించెను.

కొంతసేపయిన పిదప నా నరపాలుఁడు కొలువు చాలించి లేచె ను. అరిమిత్రసింహుఁడును భూపాలునకుఁ జేమోడ్చి తన గృహమున కేగదలంచుచుండెను గాని భూపాలుని సన్ననెఱింగి నిలిచియుండెను.

పిదపఁ బ్రతాపభాను మహారా జరిమిత్రసింహుని వెంటనిడికొ ని నిహాస్యాలోచనమందిరమున కేగి కూర్చుండెను. మఱియు వానితో జాలిమఖానుని గూర్చి సంభాషింపఁ దొడంగెను. కొంతసేపటివఱ కె

ద్దియో యోజించి యరిమిత్రసింహుఁడ భూపాలునితో, "మహారాజా! మన యొద్ద సిపు ధైర్యశాలుఁ డొకఁ డైనను లేఁడు. మనకు వాని యావశ్యక మధికముగఁ గలదని మనవి జేసికొనెను.

"మంచిది. నీ విపుడీ చటి సమాచారములన్నియు జగత్సింహ భూపాలున కందజేయుము. మఱియు జాలిమఖానుని ప్రకటన పత్రమును నీవు వ్రాయులేఖతో జతపర్చి పుత్తెంపు మని" ప్రతాపభాను మహారా జాజ్ఞాపించెను.

భూపాలుని యాజ్ఞానుసార మరిమిత్రసింహుఁ డొక లేఖను వ్రాసి సిద్ధపఱచెను. మఱియు దాని నొక చారున కొసఁగి వానితో, "నీ వతిగూఢముగ దేవిగడమున కేగి యీ లేఖ జగత్సింహభూపాలుని కొసంగి రమ్మ"ని పలికి వానిని వీడ్కొల్పెను. తదనంతరము మహలుచుట్టు కావలివాండ్రను వృద్ధిపఱచుట కరిమిత్రసింహునకు మండలించి ప్రతాపభానుమహారాజు మహలలోనికి వెడలెను. మఱియుఁ దన రాణికా యుదంతమంతయు వివరించెను. జాలిమఖానుని వృత్తాంతము నాలించి యామె మిగుల దిగులొందెను. అంతఃపుర స్త్రీజనంబులందును వ్యాకులత వ్యాపించెను. నాఁటిదివారాత్రము లీశంకయందే గతించెను.

మఱుసటిదినమునఁ బ్రతాపభాను మహారాజు పేరోలగమున నున్న తఱి మఱియొక చారుఁడు నిన్నటివలెనే మఱియొక కాగితమును గొనితెచ్చి దాని నా భూపాలుని సమ్ముఖమున నిడి "మహాప్రభూ! పట్టణమందెల్లెడల నిట్టి కాగితములు స్తంభములకును గోడలకును నంటింపఁబడి యున్నవని" విన్నవించుకొనెను. మంత్రియగు నరిమిత్రసింహుఁ డా కాగితమును దీసికొని చదివి భూపాలునకు వినిపించెను. దానియందిటుల వ్రాయఁబడి యుండెను.

"అహా! అహా!! అహా!!! మీ వలన నేమియుఁ గాఁజాలక దేవీగడమునుండి సాయమును గోరుచుంటిరా? దేవీగడమునందును నిట్టి

యుత్పాతములనే కలిగించియుంట మీరెఱుంగరు కాఁబోలు. వారు తమ్ములను గాపాడుకొసనగదా మీకుఁ దోడ్పడుట! సెబాసు. మీ చారుఁడు నూఱు మఱుఁగుపడి యెందేనియుఁ బోఁజాలునా? ఎంత వెఱ్ఱి మాట! మేము వానిని దెగటార్చితిమి. ప్రోలు వెలుపల నొకక్రోసు దవ్వున వాని శవము లభింపఁగలదు శవమును దెప్పించి చూడుఁడు”

ఇట్లు,

ఆ జాలిమఖానుఁడే.

నేఁటి ప్రకటనము నాలించినంతనే ప్రతాపభానుమహారాజు హృదయము గంపింపఁదొడంగెను. దర్బారునందలి జనులెల్లరు చకితులయి తమ తమ రక్షణమునకయి పరిపరివిధంబుల యోజింపఁ దొడంగిరి. భూపాలుని యానతిచొప్పునఁ గొందఱు భటులు లాచార్యుని మృతకళేబరము గొనితెచ్చుట కాపురి వెలుపల కేగిరి. వారు మగిడి వచ్చుదనుక భూపాలుఁడు సభాసదులు మున్నగువారెల్లరు పేరోలగముననే కూర్చుండియుండిరి. కొంతసేపటికా భటులు లాచారుని మృతకళేబరమును బట్టించుకొని వచ్చిచేరిరి. వారి వెంట వేలకొలఁది పురజను లావింత నవలోకింప వచ్చి యచట గుమికూడిరి. అందఱి నాలుకలపయి నొక్క జాలిమఖానుఁడు నర్తనము జేయు చుండెను. ప్రజలెల్లను జాలిమఖానుని గూర్చి పలుతెఱంగుల ముచ్చటించుచుండిరి. ఎవరికి దోఁచినవిధమున వార లాఖానుని దెగదిట్టఁదొడంగిరి. వానినామ మాలించినమాత్రముననే ప్రజలకు రోమాంకురములు జనించుచుండెను. చారునిశిరము మాత్రము వారి కందు లభించలేదు. వాఁడు దేవీగడమునకు గొంపోవుచుండిన లేఖ వాని మణిబంధమున బంధింపఁబడియుండెను.

ప్రతాపభానుమహారాజు బహిరంగమున స్వస్థచిత్తము గలవాఁడుగఁ జూపట్టుచున్నను వాని మానసమున కట్టి స్థితిలేదు. అతఁడు సభాసదులతో ధైర్యవచనములను బలుకుచు వారి భీతిని బాపుచుండెను.

గాని, వాని యంతరంగమున మాత్రము ప్రాణభీతి గలిగియుండెను. తుద కతఁ డరిమిత్రసింహుని వైపునకుఁ గాంచి, "జాలిమఖానుని బంధించి తెచ్చినవారికిఁ బదివేలరూప్యములు పారితోషిక మొసంగబడుననీ" మన ప్రోలునం దెల్లెడల చాటింపింపుము. మఱియు నిచటి యద్భుత చారిత్రము నంతయు నొక లేఖ వ్రాసి దాని నైదుగు రాశ్వికులవెంట దేవీగడమునకుఁ బుత్తెంపుమని" యాజ్ఞాపించి కొలువు చాలించి లేచెను.

లేఖను గొనిపోవుటకయి నిర్దేశింపఁబడిన యాశ్వికులు ప్రాణభీతిఁ దల్లడిల్లుచుండిరి. వార లేమిసేయుగలరు? వారు తమ ప్రాణములందలి మమతను విడనాడి, పురముచు దాఁటిన పిదప దమ యశ్వములచు జంటగాఁ బర్వెత్తించి పోవుటకు నొండొరులు కూడ బలుకుకొని నిశ్చయించుకొనిరి కాని, యటులఁ గాఁజాలదయ్యెను.

మఱుసటిదినమున నొక ప్రకటన పత్రమును జేతఁగొని యొక భటుఁడు దర్బారునకు వచ్చిచేరెచు. అరిమిత్రసింహుఁడు వాని చేతి యందలి ప్రకటన పత్రమును దీసికొని చదివెను. దానియం దిటుల వ్రాయఁబడి యుండెను.

"మా చేతులనుండి దాఁటిపోవుటకు మీ యాశ్వికుల కేమి సామర్థ్యముగలదు? నేఁడు వారిపయి గడచినది. రేపటినుండి మీ మహాలునం దాహ్లాదెదము జాగ్రత్త గలిగియుండుటకు మిమ్ములను హెచ్చరించుచున్నాము. జాలిమఖానుని బంధించి తెచ్చిన వారికిఁ బదివేలరూప్యములు బహుమాన మొసఁగఁబడుననికదా చాటించియున్నారు. ఇదిగో! వినుఁడు! వినుఁడు!! నన్ను బట్టువారి కిరువదివేలరూప్యములు పారితోషిక మొసఁగుచుంటి నని యిదే ప్రతిన జేయుచున్నాడను."

ఇట్లు,

ఆ జాలిమఖానుఁడే.

నేటి ప్రకటనమువలనఁ బ్రజల కేట్టిస్థితి యొదవియుండెనో దానిని వర్ణింప నలవికాదు. అది వారలే యెఱింగియుందురు. ప్రతాపభానుమహారాజునకు బుద్ధి చాంచల్యము జనించెను. ఏమి సేయుటకును వానికి దోఁపకుండెను. ఒకస్థానమునుండి మఱియొక స్థానమునకొక లేఖను జేర్చుటకు దన సైన్యమంతయు సహాయముగ బంపుటెంత లజ్జాకరంబగు విషయము! అయ్యది తన శౌర్య బల పరాక్రమములకు వెలియగు కార్యమని యతఁడు బాగుగ నెఱింగియుండెను. ఇంతియగాక జాలిమఖానుని భీతిచేఁ దల్లడిల్లుచు పౌరులెల్లరు మఱియొండు దేశమునకు వెడల సంసిద్ధులయి యుండిరనియుఁ జారులువలనవిని యా భూపాలుఁడు దిగులొంది యుండెను.

ప్రతాపభానుమహారాజు తన భటులతో, నా యాంగ్లేయుల మృత కళేబరములను గొని తెచ్చుటకు నాజ్ఞాపించెను. ఆ స్థానమున కేగుటకా భటులు తల్లడిల్లుచుండిరి. కాని భూపాలుని యాజ్ఞ నెట్లుఁ ద్రోసిపుచ్చఁగలరు? తుదకు వారచటి కేగవలసియే వచ్చెను.

శవములైదును గొనితేబడినవి. వాని శిరములు ఖండింపఁబడి యుండలేదు. వారిని మరణసాధనరజ్జువులచే దోరించి నట్లుఁ దోచుచుండెను. కారణంబేమన, నా శవముల కంఠములందు త్రాడు బిగిసిన గుఱుతులు బాగుగఁ జూపట్టుచుండెను.

ఇట్టి స్థితిఁదిలకించి ప్రతాపభానుమహారాజు సంభ్రమచిత్తుఁడయి మిన్నకఁగూర్చుండియుండెను. ఇట్టి విషమపరిస్థితినుండి విముక్తిబడయు తరుణోపాయమెద్దియు వానికి దోఁపకుండెను. అతఁడు విషణ్ణవదనుఁడయి— కింకర్తవ్యతావిమూఢుఁడయి యుండెను. అంత వానిదృష్టి, కొంత దూరము నుండి తన సభామండపమువైపున కరుదెంచుచుండిన పండిత జగన్నాథుని పయిఁబడెను.

నేఁడు పండిత జగన్నాథుని యాకృతి చూచుట కోగ్యమైనది.

వాని దేహమందలి యంగప్రత్యంగములు సుపుష్టములయి యొప్పారు చుండెను. అతఁడు తన శిరమునఁ బారశీకదేశపు తలపాగ జుట్టియుండెను. వాని భుజమున నైయారికక్షుపాలయు కటిప్రదేశమున నొక కృపాణమును వ్రేలాడుచుండెను. వాని చేతియందు వితంసమును లాటీకజ్జియుఁగలవు. అతఁడు పూర్ణరూపమున నైయారుదుస్తులను ధరించియుండెను. అతఁడు క్రమముగాఁ బ్రతాపభాను మహారాజు కొలుపుకూటమునకు వచ్చి చేరెను.

విక్రమసింహభూపాలుఁడు తపంబొనరించుఁ దలంపున బత్నీసమేతుఁడయి యడవికిఁబోయియుండెననియుఁ బండితజగన్నాథుఁడు మున్నగు వాని మైయారులు జగత్సింహభూపాలుని కొలువునఁ జేరియుండిరనియుఁ బ్రతాపభానుమహారాజు దొలుతనే యెఱింగియుండెను.

అట్టి విపత్సమయంబున జగన్నాథునిరాక ప్రతాపభానుమహారాజునకు మృతప్రాయునిపయి నమృతము వర్షించినట్లయ్యెను. అతఁ డధిక ప్రమోదభరితుఁడయి మొగమున వికాసముదోఁపజగన్నాథునకు నమస్కరించి "కూర్చుండుఁ" డనియొక యాసనమును జూపించెను. పండిత జగన్నాథుఁడు భూపాలుని నాశీర్వదించి సుఖాసీనుఁడయ్యెను. పిదపఁ బ్రతాపభానుమహారాజు వానితో, "పండితులుగారు! తలవనితలంపుగా నేఁడు మంచితఱిణమునకు విచ్చేసితి" రనెను.

"చిత్తము. మీరిపు డేవిషయమునను జింతింపవలదు. రెండుమూఁడు దినములలోఁ దప్పక యాతులువ జాలిమఖానుని బంధించి వెంటఁగొని తెచ్చెద."

"జాలిమఖానుని సమాచారము మీ కెటులఁ దెల్లమయ్యెను?"

"వాని వృత్తాంతము జేపీగడమునందుఁ దెలిసెను. ఆ సమాచారమంతయు మఱియొక తరుణంబున వినరింతును. నే నీ ప్రోలునందుఁ బ్రవేశించి యిచటి పురజనులెల్లరు దిగుల నుదాసీనతతోడను భీతి

తోడను దల్లడిల్లుచుండుటను గాంచితిని. మా[illegible]
కొనిన వారితోఁ మీరిక భీతిల్లఁబనిలేదు. నే[illegible]చ్చెదెతి
నని ధైర్యవచనములను బలుకుచువచ్చితిని. కొదువ వృత్తాంత
ములను నేకాంతమందు విన్నవించుకొందును. మఱియు నే నొన
రింపవలసిన కార్యములను మీసమక్షమునను నరిమిత్రసింహుని యె
దుటను మఱియొక సమయంబున సంభాషించి నిశ్చయ పఱతును.
కారణం బేమన, నే నింతదనుక స్నానసంధ్యాదికృత్యములను నిర్వ
హించుకొనలేదు. ప్రాతఃకాలకృత్యములనుండి తీఱికఁగనిన పిదప
నేకార్యము నైనను గావించెదను.

అంతఁ బ్రతాపభానుమహారాజు మిత్రసింహుని దెసఁగాంచి,
"మంత్రివరా! పండితులు గారిని నీ గృహమున విడియఁజేయుము. వా
రి కగత్యంబగు సమస్తపదార్థముల నాయత్తపఱచుము. వారి కెట్టి
శ్రమయుఁగలుగగూడదుసుమా! నేనిఁక కొలువు చాలించెద" ననెను

అంతఁ బండిత జగన్నాథుఁ డాభూపాలునితో:—

"సాయంకాలమున ప్రభువులదర్శనమెచటలభింపఁగలదో తెలియ
గోరుచుంటిని"

"మీరు కోరినపుడెల్ల నాసందర్శనము మీకు లభింపఁగలదు"

ఇవ్విధంబున సంభాషణముముగిసినపిదపఁ బ్రతాపభానుమహారా
జు కొలువుచాలించి శుద్ధాంతమందిరములోనికేగెను. అరిమిత్రసింహుఁ
డు పండితజగన్నాథయ్యగారిని తనగృహమున విడియించి వాని కావ
శ్యమగుఁ బదార్థములను సేకరించి యొసంగెను.

మిగిలియుండిన పగలంతయుఁ బండిత జగన్నాథుఁడు జాలిమబా
నుని నేమరించుటకుఁ దగు నుపాయములను యోజించుటయందుఁ గడ
పెను. సాయంతనసమయంబున జగన్నాథుఁ డరిమిత్రసింహుని వెంటఁ
బ్రతాపభానుమహారాజును సందర్శించుటకుఁ గోటలోనికేగెను మఱి

ద్యానవనమున విహరించుచుంట నెఱింగి వారిపువు
రు నచట

ఆ సమయంబున నుద్యానవనమందు భూపాలుని సమీపమున పెక్కుఁ పరిచారకులును భటులును గలరు అరిమిత్రజగన్నాథులను గాంచినంతనే ప్రతాపభానుమహారాజు వారలందఱిని దూరముగఁ దొలగిపొండని యాజ్ఞాపించెను. ఇపు డరిమిత్రసింహ జగన్నాథులు మాత్రము భూపాలుని చెంతనుండిరి.

వారు కొంతసేపటివఱకుఁ గుమారిగడాధీశుఁడగు విక్రమసింహునిగూర్చి ముచ్చటించిరి. తదుపరి ప్రతాపభానుమహీపాలుఁడు జగన్నాథునితో నిటుల సంభాషింపఁదొడంగెను.

"పండితులుగారు! దేవీగడమునందు జాలిమఖానుని సమాచారము లెటుల తెలిసినవి?

"దేవీగడమునందును నిట్టివిధంబుననే ప్రకటన పత్రములనంటించి యుండెను. ఆప్రకటనమును జదువుటవలన గౌరీగడమునందును వాఁడుపద్రవములను గలిగించుచుండునని తలఁచి మా భూపాలుఁడు నన్నిచటికిఁ బుత్తెంచెను"

"ఆ దుష్టుఁడు జాలిమఖా నచట నెవరి ప్రాణములను గొనియుండఁడు గదా?"

"లేదు. ఇపుడింకను నతఁడచట నిట్టి యుపద్రవములను గలిగించి యుండలేదు."

"ఇచట వాఁడు కొన్ని హత్యలను గావించియుండెను."

"నేనా సమాచారములన్నియు నీ పురమున నడుగిడిన వెంటనే వినియుంటిని."

"జోస్యులుగారిని గూడ మీ వెంటఁగొనివచ్చిన వారి శాస్త్రసాహాయ్యమున వాఁడు త్వరితముగఁ బట్టుపడును గదా"

ముప్పదియొకటివ వ

"మహారాజా! వాని ప్రకటనము పయిఁ గొంచెము
కటన పత్రములను నలుగడల నంటించి బందిపోటు
ర్యములను గావించుచున్నాఁడు. అట్టి వానిని బంధించుటయు నట్టి విధముననే జరుగవలయును. జోస్యులుగారి సాహాయ్య మిందపేక్షణీయముగాదు"

"వాని నెటుల బంధించి తెచ్చెదరో చూచెదముగదా! ప్రోలతయు వానిభీతిచే దల్లడిల్లుచున్నది."

"కలఁత నొందవలదు. రేపు సాయంకాలములోపుగా వారిలో నొకనినైన బంధించి తెచ్చెదను."

"ఏమి! వారెందఱు కలరు?"

"వారెందఱో కొందఱుందురు. ఇవి యన్నియు నొక్కని కార్యములుకావు. ఇచటినుండి దేవిగడమువఱకు సమాచారములను తెచ్చుటకును రెండు రాజ్యములను నిర్మూలించుటకును వాఁడొక్కఁడే సరిపడఁడు"

"మంచిది. ఏది యెటులుండినను మీ రాకవలన మాకుఁ గొంచెము గొప్ప ధైర్యము చేకూరినది. అటుకానిచో, భయాతిరేకమున మేము దల్లడిల్లుచునే యుందుము"

"నే నిపుడు పనివినియెదను. నే నేగి కొన్ని కార్యముల నొనర్పవలసి యున్నది."

అంత నరమిత్రుఁడు జగన్నాథునితో, "పండితులుగారు! మీ రిపుడు బసకేగవలయునా?" అనెను.

"లేదు. నాకెట్టి యగత్యమును లేదు. నే నన్నివిధంబుల సంసిద్ధుఁడనై వచ్చితిని. నా మనస్సెటుల బోయిన నా తెరవునట్లె పోవుదు" నని పలికి, ప్రతాపభానుమహారాజు వలన వీడుకోలుబడసి లిమఖానుని జూడ నరయఁ బండితజగన్నాథుఁడచటినుండి తరలిపోయెను,

యూముయి.

ంతరేయి గడచి యుండెను.

ఇది రెండవ భాగము.

మనసు ఫౌండేషన్ పుస్తకాల పరిశీలనాపట్టిక

పుస్తకం సంఖ్య	TPLA116B176
పుస్తకం పేరు	మావో సేటుంగ్ జీవితచరిత్ర
తారీఖు	26/10/24
ముందు అట్ట	NO
వెనుక అట్ట	NO
మొత్తం పేజీలు	213
పెద్ద సైజు పేజీలు	No
ఖాళీ పేజీలు	NO
లేని పేజీలు	No
తయారు చేసినది	Nandini
పేజీలు విడదీసినది	Nandini
స్కాన్ చేసినది	Hema
పరీక్ష చేసినది	DAVEED
పేజీలు సరిచూసినది	
బైండింగు చేసినది	
ప్యాకింగు చేసినది	
పరిస్థితి	good